సమావేశము – V
వాల్యూం – I
నెం. 11

వెల : రూ. 140–00
27 మార్చి, 2025
గురువారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

I. సభాసమక్షంలో ఉంచే పత్రాలు ... 1

II. జీరో అవర్ ... 1

III. ప్రభుత్వ బిల్లు ... 22

2025, తెలంగాణ మానవ అవయవాల మార్పిడి (రద్దు)

బిల్లు – ప్రవేశపెట్టుట, పరిశీలన మరియు ఆమోదం.

IV. ప్రభుత్వ తీర్మానాలు ... 35

V. వాయిదా ప్రతిపాదనలు 42

VI. ప్రభుత్వ బిల్లులు ... 43

1. 2025, తెలంగాణ ద్రవ్య వినియోగ బిల్లు (2025 సం.పు.ఎల్.ఎ. బిల్లు నెం.10) – ప్రవేశపెట్టుట, పరిశీలన మరియు ఆమోదం.
2. 2025, తెలంగాణ ద్రవ్య వినియోగ (నెం.2) బిల్లు (2025 సం.పు.ఎల్.ఎ. బిల్లు నెం.11) – ప్రవేశపెట్టుట, పరిశీలన మరియు ఆమోదం.

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎన్.ప్రసన్నకుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎన్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్ శ్రీ సి.కె. వినోద్‌కుమార్ శ్రీమతి బి. ప్రమీల శ్రీ ఆర్. రమణయ్య శ్రీ సిహెచ్. నాగరాజు శ్రీ పి. వెంకటేశం శ్రీ మహమ్మద్ హమీదుద్దీన్ శ్రీ పి. వి.సునీల్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వరరెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(ఐదవ సమావేశం – పదకొండవ రోజు)

గురువారం, మార్చి 27, 2025

(సభ ఉ.గం. **10.00** లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

***

MR.SPEAKER: All the papers listed in the Agenda are deemed to have been laid on the Table of the House.

PAPER LAID ON THE TABLE

1. A copy in each of the Reports of the Comptroller and Auditor General of India on the **Finance Accounts (Volume – I & II)** and **Appropriation Accounts** for the year, 2023-24 as required under Article 151(2) of the Constitution of India.

Now, I will take up Zero Hour Mentions.

జీరో అవర్

శ్రీ పి.సుదర్శన్ రెడ్డి:- అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలో 1937లో బోధన్‌లో షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించడం జరిగింది. దీనిని ఆ రోజు నిజాంగారు 16 వేల ఎకరాలలో సొంత స్థలంలో కేన్‌ను అభివృద్ధి చేసుకుంటూ, రైతులకు సూచనలిస్తూ, ఆ ప్లాంట్‌ను ప్రారంభించడం జరిగింది. ఆ విధంగా ప్రారంభించిన తరువాత 1937 నుండి ఈ రోజు వరకు 87 సంవత్సరాలు పూర్తి అయ్యింది. 87 సంవత్సరాల నుండి కొనసాగుతున్న ఫ్యాక్టరీ గత 10 సంవత్సరాల నుండి మూతపడిపోయింది. దానిని తెరిచే విధంగా చూడాలని సంబంధిత మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

ఆ ఫ్యాక్టరీ కేవలం షుగర్ ఫ్యాక్టరీతో కాకుండా ఆ ఫ్యాక్టరి విత్‌ఔట్ కోల్ కేవలం బగాజ్‌తోనే నడుపుతూ, ఆ టర్బన్‌తో వచ్చిన పవర్‌తో ఫ్యాక్టరీ నడుపుతూ, దానితో వచ్చిన మొలాసిస్‌ను కూడా ఎక్కడ కూడా వేస్ట్ కాకుండా, ఆ మొలాసిస్‌తో కూడా మనకు కావాలసిన స్పిరిట్‌లు గాని, ఇథనాల్ గానీ.., ఈ రోజుల్లో వెహికల్స్‌కి ఇథనాల్ వాడుతున్నాము. ఆ విధంగా అన్ని రకాలుగా పనికి వచ్చే విధంగా చేసుకుంటే, దీని నుండి వచ్చిన వేస్టేజ్‌ను రైతులు ఎరువులుగా వాడేవారు. షుగర్ ఫ్యాక్టరీలో ఏది కూడా వేస్ట్ కాదు. బయటినుంచి పవర్ తీసుకోవాల్సిన అవసరం లేదు. కేవలం రైతులు దీనిపై ఆధారపడి టన్నేజ్ పెంచుకుంటూ, ఆ రోజుల్లో ఈ ఫ్యాక్టరీకి కొంత ఇబ్బంది ఏర్పడింది. గత 20 సంవత్సరాల నుండి రైతులకు రూ. 800/- ఉన్న షుగర్ కేన్ రేటు రూ. 3,300/-కు అయింది. దానిని షుగర్ కేన్ వచ్చిన తరువాత కేన్ మట్టుకు కేవలం రూ. 3,300/-కే అమ్ముతున్నాము. అంటే కేన్ ధర ఎంత ఉంటే, ఆ ధరకే

షుగర్ అమ్ముతున్నాము. ఆ ఎక్స్‌పెండీచర్ గానీ అది కాక గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో, టన్నేజ్ రాక, మంచి సీడ్ సప్లై చేయకపోవడంతో రైతులకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దానిని దృష్టిలో పెట్టుకొని మేము ఈ ఫ్యాక్టరీని స్టార్ట్ చేయాలని మెదక్, జహీరాబాద్ వంటి కొన్ని ఏరియాల్లో 12 నుండి 13% రికవరీ ఉంది. జనరల్‌గా వేరేచోట 9 నుండి 10% వస్తుంది. అంటే ఒక టన్నుకు 30 కిలోలు 1% 10 కిలోలు వస్తుంది. ఆ విధంగా 30 కిలోలు అంటే రూ. 1000/– ఎక్కువ వస్తుంది. దానిని బట్టి, కేన్ సీడ్‌ను బట్టి ఈ ఫ్యాక్టరీ స్టార్ట్ చేయాలని, అదేవిధంగా ఈ ఫ్యాక్టరీకి ఎక్కడ కూడా ఎటువంటి లోన్లు లేకుండా కొనసాగాయి.

గతంలో 20 టీయంసీలతో ఒక పవర్ ప్లాంట్ స్టార్ట్ చేశాము. ఆ పవర్‌ప్లాంట్‌కు కేవలం రూ. 96 కోట్లు అయ్యాయి. గతంలో కొనసాగుతున్న ఫ్యాక్టరీని మన కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రభుత్వ పరంగా నడిపిద్దాం, ప్రైవేట్ వారికి ఇచ్చింది కూడా తీసేద్దామని చెప్పారు. తప్పనిసరిగా కేసీఆర్ గారు మళ్ళీ ఫ్యాక్టరీ నడిపిస్తారేమోనని మేము ఆశించాము. కేసీఆర్ గారు ఇటువంటి ఫ్యాక్టరీని.., ఆ ఫ్యాక్టరీలో వచ్చిన లాభాలతో ఆ రోజుల్లో గత 80 సంవత్సరాల క్రితం స్కూల్స్, కాలేజీలు, హాస్టిటల్స్ కట్టారు. అటువంటి ఫ్యాక్టరీలు కూడా తప్పనిసరిగా నిర్మిస్తారని అనుకున్నాను.

10.10 ఉ. అంతే కాకుండా కవిత మాకు కోడలు అవుతుంది. అది కవిత అత్తగారి ఊరు కాబట్టి, కేసీఆర్ గారికి నిజామాబాద్ జిల్లా మీద ప్రేమ ఉంటుంది కాబట్టి తప్పకుండా చేస్తారని మేమంతా ఓపిక పట్టాము. గతంలో కేసీఆర్ గారు అన్నారు. ఒక్క ఎకరాలో కోటి రూపాయల పంటలు పండిస్తున్నామని చెప్పారు. బహుశ ప్రేమతో ఆ పంటను పండించారేమో అనుకున్నాము. అది లేదు, ఇది లేదు సార్. లేకపోగా సంబంధిత మంత్రి గారిని రేవంత్ రెడ్డి గారిని పట్టుకొచ్చి ఆర్థిక శాఖా మంత్రి భట్టి విక్రమార్క గారు 200 కోట్ల రూపాయలు కట్టావు. తప్పని సరిగా మా ప్రజాప్రతినిధులకు రైతులను నిర్లక్ష్యం చేశామని పేరు వస్తుంది కాబట్టి, వెంటనే అక్కడ కొత్త ఫ్యాక్టరీ పెట్టాలని కోరుతున్నాను.

అదే విధంగా, దానికి తోడు టెక్నాలజీ బాగా పెరిగింది. పెట్రోల్, డీజిల్, క్రూడ్ అయిల్ వంటివి ఫ్యూయల్స్‌ను సంవత్సరానికి ముప్పై లక్షలకు పైన తెచ్చుకుంటున్నాం. షుగర్ కేన్ నుండి ఇథనాయిల్ కూడా వస్తుంది కాబట్టి తప్పని సరిగా ఆ ఫ్యాక్టరీ కొత్తది పెట్టాలని, దాంతో ఇథనాయిల్ ఫ్యాక్టరీకి మన ప్రభుత్వంపై కూడా బర్డెన్ పడదు. అక్కడ భూమిని అమ్మినా 60 కోట్ల పైన వస్తుంది కాబట్టి తప్పని సరిగా కొత్త ఫ్యాక్టరీని పెట్టాలని డిమాండ్ చేస్తున్నాను.

అదే విధంగా, రేవంత్ రెడ్డి గారు పిసిసి ప్రెసిడెంట్ కాకముందు పెద్దలు కీర్తిశేషులు జైపాల్‌రెడ్డిగారు, నేను కూర్చొని తెలంగాణలో మా పిసిసి ప్రెసిడెంట్‌గా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గారి టైం అయిపోతుంది కాబట్టి, రేవంత్ రెడ్డి అయితేనే రేపు మన ప్రభుత్వానికి అవకాశముంటుంది, వీరైతేనే గట్టిగా ఉంటారని ఆ రోజు నిర్ణయం తీసుకున్నారు. ఏదో పైరవీ చేసో ఇంకొకటో కాదు, ఆ విధంగా అప్పుడు రేవంత్ రెడ్డి గారికి పిసిసి ప్రెసిడెంట్ ఇవ్వడం జరిగింది. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ పాన్నం ప్రభాకర్:- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము అధ్యక్షా.

శ్రీ బండారి లక్ష్మారెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. వరంగల్ ఉప్పల్ హైవే మీద రోడ్‌కి సంబంధించిన పనులు గత మూడు సంవత్సరాల నుండి జరగడం లేదు. ఇప్పటికీ ఆర్ అండ్ బి మినిస్టర్ గారు రెండుసార్లు వచ్చారు. వచ్చినప్పుడల్లా ఒకటి, రెండు నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు కానీ ఇప్పటి వరకు కూడా పనులు జరగడం లేదు. వరంగల్ నుండి హైదరాబాద్‌కి రావడానికి ఎంత సమయమైతే పడుతుందో, హైదరాబాద్ నుండి లోపలికి రావాలన్నా 2 గంటల సమయం పడుతున్నందున బ్రిడ్జి పనులు కొంచెం సమయం తీసుకొని పూర్తి చేసినప్పటికీ ముందు క్రింద బ్లాక్ టాప్ పనులు పూర్తి చేయాలని మీ ద్వారా ఆర్ అండ్‌బి మినిస్టర్‌గారిని కోరుతున్నాను.

చెర్లపల్లి, నాచారం, కుషాయిగూడలలో చెరువులు ఎక్కువగా ఉన్నందున ఆయా ప్రాంతాలను బ్యూటిఫికేషన్ చేయాలని కోరుతున్నాను.

మొన్న జరిగిన మహాకుంభమేళా సందర్భంగా మా నియోజకవర్గం నుండి ప్రయాగ్‌రాజ్‌కి వేల మంది భక్తులు వెళ్లిన సమయంలో దాదాపు 15 మంది భక్తులు చనిపోయినందున వారికి ఏమైనా నష్టపరిహారం ఇప్పించాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను.

శ్రీ విజయుడు:- ధన్యవాదాలు అధ్యక్షా. నా ఆలంపూర్ నియోజకవర్గంలోని నడిగడ్డ ప్రాంతంలో మిర్చీ ఎక్కువగా పండించినందున వాటికి క్వింటాల్‌కు కనీసం రూ.20 వేలు గిట్టుబాటు ధర కల్పించాలని మీద్వారా కోరుతున్నాను. మాది బ్లాక్ సాయిల్ అయినందున ఎక్కువగా మిర్చీని సాగు చేస్తారు. ఆర్టీసీ బస్సుల సర్వీసులు తక్కువగా ఉన్నాయి. ఎక్కువ బస్సులను శాంక్షన్ చేసి ఆలంపూర్ చౌరస్తాలో మినీ బస్‌డిపోను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా, మా తాలూకాలో రుణమాఫీ పూర్తి కానందున దానిని పూర్తి చేయాలని, మా రోడ్లు కూడా అధ్వాన్న స్థితిలో ఉన్నందున వాటికి నిధులు కేటాయించి రోడ్లకు మరమత్తులు చేయించాలని కూడా కోరుతున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క :- సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా చేస్తాము.

శ్రీ గండ్ర సత్యనారాయణరావు:- అధ్యక్షా, ఈ రోజు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేసులో వామనరావు దంపతుల హత్యతోబాటు మా నియోజకవర్గంలో రాజలింగమూర్తి అని ఒక వ్యక్తి, అతను మేడిగడ్డ మీద గాని, అప్పుడు స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేల మీద పోలీస్ స్టేషన్‌లో కేసులు పెట్టారు. కోర్టులో పిల్ వేస్తే ఆయన మీద ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించడమే కాకుండా, అనేక రకాల కేసుల పెట్టారు. ఆయనకు ప్రాణ భయం ఉందని పోలీస్ స్టేషనులో కూడా పిటిషన్‌ను ఇచ్చారు. ఆయనను గొడళ్ళతో అతి దారుణంగా నరికారు. మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి ఆత్మ మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా ఉన్నటువంటి హరిబాబు నిందితుడుగా దొరికి ఈ రోజు జైలులో ఉన్నారు. దాని మీద సమగ్రమైన విచారణ జరపాలని కోరుతున్నాను.

మండల కాంగ్రెస్ అధ్యక్షులను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను అనేక మందిని మరియు కౌన్సిలర్ల మీద కేసులను పెట్టించడమే కాకుండా పోలీసులను ఉపయోగించుకొని వందలాది మంది మా కార్యకర్తల మీద కేసులు పెట్టడం జరిగింది.

మా నియోజకవర్గానికి సంబంధించిన 58,000 ఎకరాల భూమి ఏదైతే ఉన్నదో మా భీమ్ ఘన్‌పూర్ చెరువు నుంచి రామప్ప, రామప్ప నుంచి చలివాగు, మా నియోజకవర్గంలో రెండు రిజర్వాయర్లు ఉన్నాయి. ఆ రిజర్వాయర్లలో నీళ్ళు ఎక్కువగా ఉండడం వల్ల వర్షాకాలం నీళ్ళు నిండి వెనుక ఛానెల్స్ అన్ని తెగి 3,500 ఎకరాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఘన్‌పూర్ కూడా రిజర్వాయర్ అయింది. దానికి కూడా కెనాల్స్ కావాలని ప్రతిపాదనలు పంపారు. అదే విధంగా, డీబీఎమ్-38 క్రింద 44,700 ఎకరాలు ఉంది, దానికి బీఆర్ఎస్ ప్రభుత్వంలో 220 కోట్లతో సిల్ట్ తీసారు. మన ప్రభుత్వంలో కూడా 34 లక్షలతో సిల్ట్ తీసినా కూడా అది టెయిల్ ఎండ్‌కు పోవడం లేదు. దయచేసి దీన్ని అర్థం చేసుకొని, దీనికి ప్రతిపాదనలు చేయాలి. గ్యాప్ ఆయకట్టును మంజూరు చేస్తే దాని ద్వారా సీతక్క నియోజకవర్గానికి 10,000 ఎకరాలకు, అలాగే మంథని నియోజకవర్గానికి 1000 ఎకరాలు మరియు భూపాలపల్లికి 27,000 ఎకరాలకు మొత్తం 35000 ఎకరాలు సాగులోకి వస్తాయి. నీటిని డీబీఎమ్ 38 వద్ద గానీ, చెక్‌డ్యామ్ దోర్నపల్లి దగ్గర కట్టినట్లైతే పంటలు ఎండిపోకుండా ఉంటాయని మీద్వారా ఇరిగేషన్ మంత్రిగారిని అలాగే ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క:- సత్యన్న చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ అరెకపూడి గాంధి:- అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. అధ్యక్షా, మా దగ్గర కొన్ని రోడ్లకు సంబంధించిన సమస్యలు ఉన్నాయి. దేశంలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం పెద్ద నియోజకవర్గం. బాంబే హైవే పక్కన ఒక

భాగం, రెండవ పక్క ఒక భాగం ఉంది అధ్యక్షా. గత ప్రభుత్వంలో గానీ, ఈ ప్రభుత్వంలో గానీ, ఒక భాగంలోనే అభివృద్ధి జరుగుతోంది. ముఖ్యమంత్రి గారు రాగానే గచ్చిబౌలీలోనే 1605 కోట్లు అభివృద్ధికి ఇచ్చారు. ధన్యవాదాలు.

అలాగే రెండవ భాగంలో ఉషాముళ్ళపుడి రోడ్డు, కుత్బుల్లాపూర్ టూ జెఎన్‌టియు రోడ్డు, నిజాంపేట్ రోడ్డు, అపర్ణ టు గంగారం రోడ్డులు హయ్యస్టు ట్రాఫిక్ ఉంటున్న ప్రాంతాలు అధ్యక్షా. చాలా కాలం నుంచి సమస్య బాగా మెండుగా ఉంది. మీ ద్వారా మున్సిపల్ మంత్రి గారు ముఖ్యమంత్రి గారే కాబట్టి దీని మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, నిధులు కేటాయించి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని మీ ద్వారా కోరుతున్నాను.

10.20 ఉ. రెండవది అధ్యక్షా, గత 30 సంవత్సరాల నుండి సఫాయి కార్మికుల సమస్య తీవ్రంగా ఉంది. ఒక సర్కిల్‌లో 500 ఉన్న కార్మికులు ఉంటే ఇప్పుడు 200, 250 కు చేరినటువంటి పరిస్థితి వచ్చింది. అన్ని ప్రాంతాలు విస్తరించి ఉన్నాయి శేరిలింగంపల్లి, చందానగర్, కూకట్‌పల్లి మూడు సర్కిల్స్‌లో కూడా 50శాతం కార్మికులు ఉన్నటువంటి పరిస్థితి లేదు. ఏరియాలు పెరుగుతున్నటువంటి పరిస్థితి గతంలో రిటైర్‌మెంట్ అయినా, చనిపోయినా, వారి కుటుంబంలో ఉన్న వారికి జోనల్ స్థాయిలో అపాయింట్ చేసే అవకాశం ఉండేది ఆ పరిస్థితులు ఇప్పుడు లేకుండా గత రెండు, మూడు సంవత్సరాలుగా ఆపి పరిశుభ్రత లేని విధానంతో నడుస్తున్న పరిస్థితులు ఉన్నాయి కాబట్టి ఈ విషయంలో ప్రతేక శ్రద్ధ తీసుకొని కార్మికులను అపాయింట్ చేసి ఆ ప్రాంతాలను మంచి ప్రాంతాలుగా చేసే కార్యక్రమంలో కీలక పాత్ర పోషించాలని కోరుతున్నాను.

ఒక రెండున్నర సంవత్సరాలుగా ఎల్ఈడి వ్యవస్థ మనం స్టార్ట్ చేశాము. మొదట్లో బ్రహ్మాండంగా పని చేసింది కానీ రిపేరు చేసే నాథుడు రెండున్నర సంవత్సరాలుగా లేడు. లాస్ట్ టైమ్ ముఖ్యమంత్రి గారు చెప్పాగానే 20 కోట్ల రూపాయలు కేటాయించి వెంటనే కొత్త లైట్లు తెప్పించారు. కొంత వరకు మెరుగైంది. కానీ వేల కోట్ల రూపాయలు కేటాయించి ఎల్ఈడి వ్యవస్థను రిపేరు చేసే విధానం లేకుండా పోయింది. అదేకాకుండా ఎలక్ట్రిసిటీ బోర్డు నుండి జి.హెచ్.ఎం.సికి అధికారులు బదిలీపై వస్తున్నారు ఎస్‌సి, డీఈ లెవల్‌లో వస్తున్నారు తప్ప ఏఈ లెవల్‌లో ఒక్క అధికారి కూడా రావడం లేదు గత రెండు సంవత్సరాలుగా మొత్తం మూసి వేసే పరిస్థితి వచ్చింది. అన్ని ప్రాంతాలు చీకటిమయమై ఇబ్బంది పడే పరిస్థితి వచ్చింది. డబ్బులు ఖర్చు పెట్టాము కానీ వ్యవస్థను రిపేరు చేయించి మళ్లీ మాములు స్థాయికి తెచ్చే పరిస్థితి లేదు కాబట్టి దీని మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ దనసరి అనసూయ సీతక్క :- గౌరవ సభ్యులు గాంధీ గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులకు ఒక సూచన సభ్యులు ఒక్కప్రశ్నకు మాత్రమే పరిమితమైతే మిగతా అందరి సభ్యులకు అవకాశం లభిస్తుంది. దయచేసి ఒకటే ప్రశ్నను అడుగవల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- ధన్యవాదాలు అధ్యక్షా, ఇది ఇరిగేషన్ శాఖకు సంబంధించిన విషయం. బాల్కొండ, నిజామాబాద్, ఆర్మూర్, మెట్‌పల్లి నియోజకవర్గాలు.. ఈ నాలుగు నియోజకవర్గాలలో రెండు లక్షల పన్నెండు వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి పోచంపాడ్ ప్రాజెక్టు నుండి, ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టు నుండి ప్యాకేజి 20, ప్యాకేజి 21, 21A కింద మొదలు పెట్టిన ప్రాజెక్టు ఇది. 4,800 కోట్లతో మొదలు పెట్టబడి దాదాపు 3,300 కోట్ల రూపాయల ఖర్చుతో 70శాతం వర్క్స్ ఇప్పటికే పూర్తి చేయడమైంది. ఇంకా కొద్దిగా మిగిలి ఉంది కాబట్టి అది తొందరలో పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీంట్లో ముఖ్యంగా ఈ ప్యాకేజి 21A దీన్ని మెట్‌పల్లి సెగ్మెంట్ అంటారు. ఇది మాబాల్కొండ నియోజకవర్గంలో బీమ్‌గల్, వేల్పూరు, కమ్మరిపెల్లి, మోర్తాడ్ మండలాలకు సంబంధించి 80 వేల ఎకరాలు, నిజామాబాద్ రూరల్‌కు సంబంధించి జక్రాన్‌పెల్లికి సంబంధించి 28వేల ఎకరాలు, ఆర్మూర్ నియోజకవర్గానికి సంబంధించి 6 వేల ఎకరాలు, మెట్‌పల్లి నియోజకవర్గానికి సంబంధించి 12 వేల

ఎకరాలు. ఈ ప్యాకేజి 21A దీంట్లోనే మెట్‌పల్లి నియోజకవర్గం దీంట్లో 80శాతం పూర్తయినవి. హెడ్‌వర్క్స్,నెట్‌వర్క్స్, పంప్‌హౌజ్‌లు , డిస్ట్రిబ్యూటర్లు, మెయిన్ లైన్‌లు అయినవి డిస్ట్రిబ్యూషన్ లైన్‌ల వేయాలి. ఇవి వేస్తే ఆ 20శాతం పని కూడా పూర్తవుతుంది. దీనికి ఫండ్స్ కూడా ఇబ్బంది లేదు ఎందుకంటే బ్యాంకు టైఅప్ అయి ఉంది కాబట్టి ఈ ప్రభుత్వాన్ని, గౌరవ మంత్రి గారిని మీద్వారా కోరుతున్నాను. తొందరలో ఈ పనులు వేగవంతం చేసి పూర్తి చేస్తే లక్షా ఇరవై వేల ఎకరాలకు ఆరు నెలల్లో నీళ్లు ఇచ్చే అవకాశం వస్తుంది కాబట్టి టేకప్ చేయాలి. అదేవిధంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుంచే ఇంకొక లిఫ్ట్ చిత్తాపూర్, సిర్పిరాల లిఫ్ట్, ఫత్తేపూర్, సిర్పిరాల లిఫ్ట్‌లు 150 కోట్లతో 9,274 ఎకరాలకు ఉద్దేశించబడి పనులు జరుగుతున్నవి. బాల్కొండ, నియోజకవర్గంలో చిట్టాపూర్, శ్రీరామ్‌పూర్, బాల్కొండ ఇది 60కోట్లతో 3,474 ఎకరాలు, ఆర్మూర్ నియోజకవర్గంలో ఫత్తేపూర్‌లో, సిర్పియాల్ ఇది 90కోట్లతో5,470 ఎకరాలు మొత్తంగా 9,274 ఎకారాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఈ పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని ఇరిగేషన్ మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క:- గౌరవ శాసనసభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా, గతంలో ఫార్మాసిటీలో దాదాపు 14,000 ఎకరాల భూమిని తీసుకున్నాము గత ప్రభుత్వ హయాంలో 1500 కోట్ల రూపాయల ఖర్చు పెట్టి ఎక్వైర్ చేశాము. ఇప్పుడు ఫ్యూచర్ సిటీ అంటున్నారు. ఈల్యాండ్ అంతా ఇచ్చిన తరువాత అక్కడ మొత్తం డెవలప్ అవుతుంది కాబట్టి రైతులందరికి కూడా అక్కడ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కేసీఆర్ గారు డిసైడ్ చేసి ప్రతి ఒక్క రైతుకు ఒక గుంట భూమిని వారికి ఇళ్ల స్థలాల చొప్పున ఇచ్చాము. 300 ఎకరాలలో లేఅవుట్ కూడా స్టార్ట్ చేశాము. డ్రెయిన్ కానీ హెచ్ఎండీఏ లేఅవుట్ కంప్లీట్ కావచ్చింది కాబట్టి వారికి పొజిషన్ అప్పజెప్పమని గౌరవ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా చేవెళ్ల నియోజకవర్గం, షాబాద్‌లో TGIIC వాళ్లు చేస్తున్నారు. షాబాద్‌లో కూడా సీతారామపురంలో భూమి తీసుకోవడం జరిగింది. అక్కడ కూడా ఇళ్ల స్థలం ఒక గుంట భూమి ఇచ్చాము. లే అవుట్ కంప్లీట్ అవుతుంది, అక్కడ కూడా ఇవ్వండి. మూడవది మీ నియోజకవర్గం అధ్యక్షా, మోమిన్‌పేట్‌లో ఎంకతల విలేజ్‌లో 1200 ఎకరాలు తెలంగాణ మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేశాము. అక్కడ కూడా సేమ్ అదేవిధంగా రైతులకు ఒక గుంట భూమి ఇవ్వాలని మీ ద్వారా గౌరవ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ దనసరి అనసూయ సీతక్క:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.

డా. పాల్వాయి హరీష్‌బాబు:- అధ్యక్షా, కాగజ్‌నగర్ పారిశ్రామిక పట్టణంలో సిర్పూర్ పేపర్‌మిల్లు ఉన్నది, 2018లో పునర్ ప్రారంభమైంది. 2018 నుండి 2025 వరకు ఏడు సంవత్సరాలలో గుర్తింపు కార్మిక సంఘం నిర్వహించలేదు. కారణం ఏందనేది లేబర్ డిపార్ట్‌మెంట్ గానీ, లేబర్ కమిషనరేట్ గానీ ఇప్పటికి చెప్పలేదు. కార్మికులను యాజమాన్యం అరిగోస తీస్తుంది. ఒక క్యాంటీన్ లేదు, లీవ్‌లు ఇవ్వడం లేదు. ఊరికనే వారిని సతాయిస్తున్నారు, ఉద్యోగం నుండి తీసేస్తున్నారు. వారి సాధకబాధకాలు తీరాలంటే తప్పకుండా దీనికి ఒక యూనియన్ ఎలక్షన్ నిర్వహించాలి. నేను మంత్రి శ్రీధరుబాబు గారికి కూడా ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. లేబర్ కమిషనర్ గారిని కూడా కలువడం జరిగింది. లేబర్ డిపార్ట్‌మెంట్‌లో కింది స్థాయి అధికారులు కుమ్మక్కై ఎలక్షన్‌లు వాయిదా వేస్తున్నారు కాబట్టి వెంటనే ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇంకొక చిన్న విషయం అధ్యక్షా, నేను డాక్టర్‌ను కాబట్టి ఎమర్జెన్సీ గురించి మాట్లాడుతున్నాను. రాష్ట్రంలో రోజుకు 70 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి 20 మంది చనిపోతున్నారు. మరణాల రేటు కూడా పెరుగుతుంది. ఈ సంవత్సరమైతే 7,773 మంది చనిపోయారు. మనం ఈ మధ్యనే చూశాము గతంలో మన గౌరవ మంత్రి కుమారుడే ఔటర్ రింగ్‌రోడ్డు ప్రమాదంలో చనిపోయారు, తోటి యంగ్ శాసనసభ్యురాలు ఆమె కూడా ఈ ఫ్యాటల్ యాక్సిడెంట్‌కు

గురై చనిపోయారు. కాబట్టి ఈ హైవేస్ మీద ట్రామా కేర్ సెంటర్లు నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. గత ప్రభుత్వంలో 20 పెడుతామన్నారు, 30 పెడుతామన్నారు, 70, 72 పెడుతామన్నారు కానీ ఒక్క ట్రామా సెంటర్ పెట్టలేదు. ఈ మధ్య వెంకట్‌రెడ్డి గారు కొర్లపాడు దగ్గర ఒక ట్రామా సెంటర్‌కు శంఖు స్థాపన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. Golden hour is very important. Within one hour if we can shift a victim or an accident victim, ఎవరైతే విక్టిమ్ ఉంటారో వారిని ఆసుపత్రికి చేరిస్తే బతికే అవకాశం ఉంటుంది. ఆ ట్రామా కేర్ సెంటర్‌లో ఒక ఎమర్జెన్సీ ఫిజిషియన్, ఒక ఆర్థోపెడిక్ సర్జన్, జనరల్ సర్జన్, ఒక న్యూరో సర్జన్‌ను పెట్టాలి. ప్రతి జిల్లా కేంద్రంలో ఒక మెడికల్ కాలేజి ఉంది దానికి అనుబంధంగా ఒక ట్రామా కేర్ సెంటర్ మనకు పెద్ద ఖర్చు కూడా లేదు. Just a matter of our commitment కాబట్టి దయచేసి రాష్ట్రవ్యాప్తంగా కొత్త ట్రామాకేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని, గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు :- గౌరవ సభ్యులు ట్రామా కేర్ సెంటర్ల గురించి చెప్పడం జరిగింది. ఆ అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది.

10.30 ఉ. **SRI JAFFAR HUSSAIN :-** Hon'ble Speaker, thank you very much for giving me this opportunity. My issue relates to the GHMC. Yakutpura is my Assembly Constituency where the work of Ganga Nagar Nala is going on since last 3 years. I have taken Sri K.Ilambarithi, IAS, Commissioner, GHMC along with me for a visit there. He himself has seen that the residents of that area are facing inconvenience even to walk there. It had been assured that the Contractor will speed up the work and complete the same before the onset of monsoon. If the funds are released to the Contractor, he will speed up the said work. The Commissioner, GHMC had given the commitment, but since last one week, the Contractor is threatening to stop the work an account of non-payment of money to him. The Contractor is being assured of getting a loan from the Bank. Sir, you may do anything but please ensure that our works are done well before the commencement of the rainy season. If the said works are not done in time, poor residents of that locality will have to face inconvenience. In addition to this, work of the Murki Nala is also going on in my constituency. That work is also required to be speeded up. Similarly, the ongoing works of all the Nalas in the old city of Hyderabad are also required to be completed soon. Desilting work is also necessary Sir. If proper desilting is not done now, people would have to face much hardship in the ensuing rainy season. Sir, you know very well that 4 years back, boats had to be run in the city of Hyderabad on account of stagnation of flood waters. I would like to inform you that there was a rainfall for half an hour a few days back. At that time, you know how the people had to face inconvenience in the city. The said works are required to be taken up well within the time. Sir, most of the developmental works in the old city of Hyderabad are not being taken up by the GHMC in spite of the fact that the said works are very essential. Sir, I request the concerned Officers to come and visit and take up the essential works. If there is a limitation, then how will the works be executed? For example, there is an Assembly Constituency of the city. If it is said that the works should be taken up only to a tune of Rs.1 crore. There are many remote areas in the old city of Hyderabad and all the works could not be taken up by spending only Rs. 1 crore. Sir, you kindly see the state of affairs of garbage in the city. In the event of rains, this garbage is likely to flow on the roads. So, proper lifting of the garbage is very necessary.

Lastly Sir, we had CRMP roads in our localities. The contract for the main roads has expired. When are you going to start the second phase of the works? Whether the roads would be given under the CRMP or the GHMC would take up the said works? This also needs to be clarified. I thank you very much for giving me this opportunity. Thank you very much Sir.

శ్రీ సి. దామోదర రాజనరసింహ:- గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ టి. ప్రకాశ్ గౌడ్ :- అధ్యక్షా, శంషాబాద్ మండలంలో పాతగూడ గ్రామం అని ఉంటుంది. అక్కడి సర్వే నెంబర్ 1 నుండి 77లో 1355 ఎకరాల భూమి ఉంటుంది. రైతులకు ఇంచుమించు యాభై సంవత్సరాల క్రితం నుండి పాత పాస్ బుక్‌లు ఉన్నాయి, ధరణిలో పేరు కూడా ఉంది. వారికి పట్టాలు ఇవ్వడం లేదు. నిన్న, మొన్న ఏదో initiate తీసుకుంటున్నామని అధికారులు చెప్పినారని తెలిసింది. Initiate తీసుకునేటప్పుడు అధికారులతోని రైతులను కూర్చోబెట్టి, స్థానిక ఎమ్మెల్యేను కూర్చోబెట్టి రైతులకు ఏవిధంగా న్యాయం చేస్తున్నాము, దాని ద్వారా రైతులకు ఏవిధంగా ఉపయోగం ఉందనేది చెప్పి నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

నిన్న, మొన్న అక్కడికి అధికారులు వెళ్లి బోర్డులు పాతి పెట్టడం జరిగింది. బోర్డులు పాతిపెట్టగానే అక్కడున్నటువంటి రైతులు బయపడుతున్నారు. అందుగురించి దానిని ఏవిధంగా చేస్తే బాగుంటుంది? ఎట్ల చేస్తే బాగుంటుంది, రైతులకు ఏవిధంగా న్యాయం చేయగలుగుతాము అనేది ఆలోచించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గతంలో పెద్దలు కెసిఆర్ గారు కూడా వారికి పట్టాలివ్వాలని మొత్తం లిస్ట్ కూడా తయారు చేయడం జరిగింది. కానీ, అది ఎందుకో మధ్యలో ఆగిపోయింది. కాబట్టి, సంబంధిత లిస్ట్ తెప్పించుకొని రైతులకు న్యాయం చేసేట్లుగా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

గతంలో కూడా మా ప్రాంతంలోని భూమిని ఎయిర్ పోర్ట్‌కి ఇవ్వడం జరిగింది. ఆనాడు ఎయిర్‌పోర్ట్‌కి భూములు తీసుకున్నప్పుడు భూములు ఇచ్చినటువంటి వారికి మంచి, మంచి ఉద్యోగాలు వస్తాయి, మంచి మంచి ఉద్యోగాల్లో ఉంటారు. మీరంతా ఏ.సి. గదుల్లో ఉంటారని చెప్పారు. కానీ, ఈరోజు మా పిల్లలు రూ. 11,000/- జీతాలతో అంతా కూడా సూట్‌కేసులు మోస్తున్నారు. ఈరోజు మేమంతా భూములిచ్చి గలాంటి పనులు చేసేందుకా సార్?

అలాగే, కొత్వాల్ కూడా, ఎంబి ప్రాపర్టీ సార్. అది 650 ఎకరాలు ఉంటుంది. వారికి కూడా ధరణిలో పేరు ఉంది, పాస్‌బుక్‌లు ఉన్నాయి సార్. దానికి సంబంధించి సుప్రీంకోర్టులో కేసు నడుస్తోంది. అది కూడా గత ప్రభుత్వం చేస్తా అని చెప్పి మాట ఇచ్చింది. అలాగే మాదగ్గర జి.ఓ.నెం.111 అని ఉంది సార్. International Air Port Sir. ప్రపంచంలోనే పేరు ఉంది. జి.ఓ.నెం.111 అనేది ఏంది సార్ అసలు. మొన్న కూడా పెద్దలు కెసిఆర్ గారు తీస్తా అని చెప్పి మాట ఇవ్వడం జరిగింది. అది ఎందుకు ఆగిపోయిందో, దానిని ఫాలోఅప్ చేసి ఈ అంశాన్ని క్లియర్ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రస్తుత ముఖ్యమంత్రి గారు చేస్తారని ప్రజలందరు నమ్ముతున్నారు. దానిని చేయాలని కోరుతున్నాను. గత ప్రభుత్వం ఏదైతే మాట ఇచ్చిందో, ఈ ప్రభుత్వం కూడా మాట నిలబెట్టుకొని ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, మమ్మల్ని ప్రజలు అడుగుతారు సార్. అడిగినప్పుడు మనం చేయాలి కదా సార్. ఎన్నికల్లోకి వెళ్లినప్పుడు ప్రజలను ఉద్దేశించి మనం చాలా మాట్లాడుతాం. అన్ని పార్టీల వాళ్లు కూడా పోయి మీకు తెల్లారే ఇస్తామని చెబుతారు. కాబట్టి, ప్రభుత్వ అధికారులు ముఖ్యమంత్రి గారితో మాట్లాడి సంబంధిత ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ సి. దామోదర రాజనరసింహ:- గౌరవ సభ్యులు తెలియజేసిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ :- అధ్యక్షా, హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గడచిన అనేక సంవత్సరాల నుండి చిరు వ్యాపారులు రోడ్ల మీద వ్యాపారం చేసుకుంటున్నారు. వీరికి ముద్రా పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ. 10,000/- సపోర్ట్ చేయడం జరిగింది. జంట నగరాల్లో ఉన్నటువంటి సికింద్రాబాద్, హైదరాబాద్ ప్రజలే కాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని జిల్లాల ప్రజలు ఉపాధి కోసం హైదరాబాద్ నగరానికి వచ్చి అన్ని ప్రాంతాల్లో చిరు వ్యాపారులు, వ్యాపారం చేసుకుంటారు, ఇది మనందరికీ తెలిసిందే.

కానీ, ఈమధ్య కాలంలో నిర్దాక్షిణ్యంగా వారిని తీసివేయడం జరుగుతోంది. ఒకవైపున పోలీస్ యంత్రాంగం, రెండో వైపున మున్సిపల్, మూడో వైపున హైడ్రా. ట్రాఫిక్ విషయంలో ప్రజలకు ఏదైనా inconvenience జరిగితే తొలగిస్తే బాగుంటుంది. కానీ, ఫుట్‌పాత్ మీద వ్యాపారం చేసుకునేటువంటి చిరు వ్యాపారులు హైదరాబాద్ నగరంలో కొన్ని వేలాది మంది ఉన్నారు. మనకు తెలిసి వారు 30, 40 సంవత్సరాల నుండి వ్యాపారాలు చేసుకుంటున్నారు. పోలీస్ ఫోర్స్ పెట్టి ఈ మధ్య కాలంలో వారిని తీసేయడం మూలానా వారి ఉపాధికే ఇబ్బంది కాకుండా వారి పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటి కిరాయిలు కట్టలేకవారు దర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారు.

దానిపై ప్రభుత్వం standing instructions ఇవ్వాలని మీద్వారా ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఎందుకంటే డి.సి. ఆధ్వర్యంలో కమిటీ కూడా ఉన్నది. ఆ కమిటీని కూడా consider చేయకుండా ఇష్టానుసారంగా తీసివేయడం జరుగుతోంది.

ఈమధ్య కాలంలో చింతల్‌బస్తీ ప్రాంతంలో కూడా తొలగిస్తూ ఉంటే అక్కడికి కార్వాన్ మరియు ఖైరతాబాద్ ఎమ్మెల్యేలు వెళ్లి అక్కడి పేదవాళ్ల పక్షానా నిలబడేటువంటి ప్రయత్నం చేసినా గానీ వారిని కూడా దౌర్జన్యంగా తీసివేయడం జరిగింది. అలా పేదవాళ్ల మీద మన ప్రతాపం ఎందుకు చూపిస్తున్నారో అర్థం కావడం లేదు. కాబట్టి, దయచేసి ప్రభుత్వం వైపు నుండి అధికారులకు standing instructions ఇచ్చి ఆ పేదవాళ్లను ఆదుకోవాలని చెప్పి మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే ఈ మధ్యకాలంలో జరిగినటువంటి దసరా గానీ, దీపావళి గానీ, రంజాన్ గానీ, శివరాత్రి కావచ్చు. ఏ పండుగలకు కూడా వ్యాపారం లేకుండా వారు అయోమయం అవుతున్నటువంటి పరిస్థితి ఉంది. దయచేసి ఆ పేదవాళ్లను ఆదుకోంటూ, వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగుజేయకుండా వ్యాపారం చేసుకొనే విధంగా డైరెక్షన్ ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినటువంటి చిరు వ్యాపారుల అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ డి. సుధీర్ రెడ్డి : అధ్యక్షా, హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో అనేక చెరువులు ఉన్నాయి. కొన్ని చెరువులకు మాత్రమే ఈరోజు treatment plants ఏర్పాటు చేయడం జరిగింది. దాదాపు హైదరాబాద్ నగరంలో ఉన్నటువంటి చెరువులన్నీ కూడా live septic tanks. ఆ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు వాడిన సివరేజ్ వాటర్ అంతా కూడా ఈ సెప్టిక్ ట్యాంక్‌లుగా మారినటువంటి చెరువులల్లో నిండి ఆ భూగర్భ జలాలన్ని కలిషితం అయిపోతే చుట్టుపక్కల బోరింగ్‌లు వేసుకున్న వాళ్లందరు కూడా అవే నీళ్లు తాగుతూ చాలామంది జీవనం సాగిస్తున్నారు.

అయితే, గత ప్రభుత్వం హయాంలో చాలామట్టుకు ఈ చెరవులన్నింటికీ కూడా సివరేజ్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి శుద్ధి చేసిన నీళ్లు మాత్రమే బయటకు వదిలి అది నాగోల్లో ఉన్నటువంటి STP వద్దకు చేరాలని చెప్పి ఒక ప్రయత్నంలో భాగంగా అన్ని చెరువులకు ఒక డిజైన్ చేసించి దాదాపు మూసీ నది ఒడ్డున పక్కపాంటి వేసిన పెద్దలైన్‌లో కలపాలని చెప్పేసి నిర్ణయం చేయడం జరిగింది.

అధ్యక్షా, నా నియోజకవర్గంలో దాదాపు 6 చెరువులున్నాయి. 1.కుమ్మరికుంట 2.బాతుల చెరువు 3.మన్సూరాబాద్ పెద్ద చెరువు 4.నాగోల్ చిన్న చెరువు 5.బండ్లగూడ చెరవు 6.మన్సూరాబాద్ చిన్న చెరువు అలాగే సరూర్‌నగర్ చెరువులున్నాయి. వీటన్నింటిలో వేటికి కూడా ఎస్.టి.పి.లు లేవు. కేవలం సరూర్‌నగర్ చెరువుకు మాత్రమే ఎస్.టి.పి. ఉంది.

10.40 ఉ. అయితే, సరూర్‌నగర్ చెరువుకి ఎప్పుడో 2005 లోనో, 2006లోనో పెట్టిన ఎస్టీపీ, అప్పుడు చుట్టుప్రక్కలా అంతగా డెవలప్‌మెంట్ ఎక్కువ లేకుండె కాబట్టి, చుట్టుప్రక్కల నుండి వచ్చే డ్రైనేజీకి అనుగుణంగా ఆరోజుల్లో 2 ఎం.ఎల్.డి. కెపాసిటీతో ఎస్టీపీ పెట్టడం జరిగింది. ఇప్పుడు చుట్టుప్రక్కలా, దానిపైనున్న చెరువులన్నీ కూడా, జిల్లేళ్ళగూడ చెరువు గానివ్వండి, లేకపోతే పైనున్న మీర్‌పేటలో అనుకోండి... ఇవన్నీ కూడా బాగా డెవలప్ అయ్యి, చాలా సీవేజ్ వాటర్ అంతా కూడా ఈ సరూర్‌నగర్ చెరువులోకి రావడం, తద్వారా సరూర్‌నగర్ చెరువు అంతా కూడా కలుషితమైపోయి, ఇప్పుడు అక్కడికి ఒక మనిషి వెళ్ళి ఒడ్డుకు పోయి నిలబడితే ఊబిలో పడిపోయినట్లు లోపలికి పోయే పరిస్థితి ఉంది అధ్యక్షా.

గతంలో అందులో నేను రెండుసార్లు బోటు షికారుని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. చిన్న బోట్లు పెట్టడం వల్ల ఆ రోటర్‌కు అంతా కూడా ప్లాస్టిక్ కవర్లు, బస్తాలు తట్టుకొని ఆ బోట్లు పనిచేయకుండా అయ్యింది. మరి, చిన్న బోట్లు పనిచేయడం లేదని చెప్పి, టూరిజం డిపార్ట్‌మెంట్ నుంచి పెద్ద బోట్లు ఏర్పాటు చేస్తే, దానికి రోటరు పెద్దగా ఉంటుంది, ఒకవేళ తట్టుకున్నా గానీ సర్వైవ్ అవుతుందని టూరిజం డిపార్ట్‌మెంట్ నుండి ఒక పెద్ద బోటుని ఏర్పాటుచేస్తే, ఆ బోటు కూడా నడిచే పరిస్థితి లేదు.

కాబట్టి, ఇప్పుడు నేను చెప్పిన బాతులూరు చెరువుకి గానీ, కుమ్మరికుంటకు గానీ, మన్సూరాబాద్ పెద్ద చెరువుకు గానీ, మన్సూరాబాద్ చిన్న చెరువుకు గానీ, నాగోలు చెరువుకు గానీ, సరూర్‌నగర్ చెరువుకు గానీ, వీటన్నింటికీ కూడా కొత్త ఎస్టీపీలు ఏర్పాటుచేయాలి. సరూర్‌నగర్ చెరువులో ఉన్న 2 ఎం.ఎల్.డి. కెపాసిటీతో ఉన్న ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ని 20 ఎం.ఎల్.డి. కెపాసిటీకి పెంచాలి. అలాగే, మిగతా ప్రతి చెరువుకీ ఎస్టీపీ పెట్టాలని గత ప్రభుత్వంలో కేసీఆర్‌గారి నాయకత్వంలో ఒక డెసిషన్ తీసుకున్నాం. ప్రాజెక్టు రిపోర్టు కూడా రెడీ అయ్యింది. ఈ ప్రభుత్వంలో 15, 16 నెలల నుంచి అటకెక్కింది. దానిగురించి పట్టించుకున్న నాథుడే లేడు. కాబట్టి, మురికికూపాలుగ చుట్టుప్రక్కల నివశిస్తున్న ప్రజలకి హాని కలుగకుండా, రేపొద్దున్న కాలుష్య జలాలు త్రాగకుండా తగు చర్యలు తీసుకోవాలని మీద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన చెరువులకు సంబంధించిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ కాటిపల్లి వెంకటరమణారెడ్డి: అధ్యక్షా, ఈరోజు ప్రస్తుతం జరుగుతున్నటువంటి విషయాన్ని మీకు వెల్లడించాలని జీరో అవర్‌లో అవకాశం తీసుకున్నాను.

గ్రామల్లో గానీ, పట్టణాల్లో గానీ చేబదులు ఇవ్వడం గానీ, ఎవరికైనా రాత్రిపూట దవాఖానకు అవసరం పడ్డా, లేకపోతే సడెన్‌గా పెళ్ళి కుదిరినా, వాళ్ళకి బ్యాంకు లోన్లు ఎక్కడా దొరకవు. ఎందుకనంటే, ఇన్‌కంట్యాక్స్ రిటర్న్స్ ఉన్నవాళ్ళకో, లేదా శాలరీ సర్టిఫికేట్లు ఉన్నవాళ్ళకో బ్యాంకుల్లో లోన్లు దొరికే అవకాశముంటుంది గానీ, సామాన్య ప్రజలు, నిరుపేదలు అయినటువంటి వాళ్ళకి, ఊర్లలో వాళ్ళూ, వీళ్ళూ అప్పులు ఇవ్వడమనేది సహజంగా తాతముత్తాతల కాలం నుంచి వస్తున్నది.

కానీ, ప్రస్తుతం జిల్లా ఎస్పీలు ఈ రాష్ట్రం మొత్తం మీద వడ్డీ వ్యాపారం చేస్తున్నారనిచెప్పి రైడ్లు చేసుకుంటూ, గ్రామాల్లో వాళ్ళ దగ్గరికి పోయి వాళ్ళను పట్టుకువచ్చేసి కేసులు చేస్తున్నారు. ఉదాహరణగా కామారెడ్డి జిల్లాలోనే నిన్న ఒక్కరోజులో 69 రైడ్లు చేసి, 15 కేసులు చేశారు.

మరి, ఎమర్జెన్సీ ఉండి, రాత్రికి రాత్రే దవాఖానాకు వెళ్ళవలసి వస్తే, ఒకవేళ హైదరాబాద్‌కే రావలసి వస్తే, ఒక లక్ష రూపాయలు అప్పు అవసరం పడితే, మరి ఆ అప్పుని రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులిస్తారా? లేకపోతే పోలీసు అధికారులిస్తారా? ఎవరిస్తారు? బ్యాంకు అధికారులివ్వాలంటే ఇన్‌కం ట్యాక్స్ రిటర్న్స్ ఉండాలి, లేదంటే శాలరీ సర్టిఫికేట్స్ ఉండాలి. ఇన్‌కంట్యాక్స్ రిటర్న్స్ ఉన్నవాళ్ళు, శాలరీ సర్టిఫికేట్స్ ఉన్న వాళ్ళకు డబ్బులు ఎట్లాగూ ఉంటాయి, ఆస్తులు ఎట్లాగూ ఉంటాయి.

మరి వ్యవసాయ కూలీలు, వ్యవసాయ ఆధారిత ప్రజలు, వ్యవసాయం మీద ఆధారపడ్డవాళ్ళు..., బిడ్డ పెళ్ళి కుదిరిందని ఒక లక్ష రూపాయల అవసరమున్నా, లేకపోతే హార్ట్‌స్ట్రోక్ వచ్చిందనే ఎమర్జెన్సీలోనో, క్యాన్సర్ వచ్చిందని హైదరాబాద్ హాస్పిటల్స్‌కు వచ్చేందుకు రెండు, మూడు లక్షలు కావాలంటే గ్రామాల్లో ఉన్నవారే ఇస్తారు. అటువంటి వాళ్ళను కూడా భయభ్రాంతులకు గురిచేసి, కేసులు చేసి, కేసులు మాఫీ చేయడానికి వాళ్ళ దగ్గరి నుండి మళ్ళీ పైసలు వసూలు చేసే పోలీసు అధికారులు, ఇండ్ల మీద రైడ్లు చేసుకుంటూ వాళ్ళను భయభ్రాంతులకు గురిచేస్తే రేపొద్దున్న అవసరముంటే ఎవరు అప్పులిస్తారనేది... ఇది పైనుంచి వచ్చిందని ఎస్పీలు చెప్తున్నారు. పైనుంచి అంటే మరి ప్రభుత్వం నుంచే వచ్చి ఉంటుంది. మరి ఇలాంటి కార్యక్రమాలు చేస్తే, రేపొద్దున్న ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ఎవ్వరికీ ఒక్క రూపాయి కూడా దొరకదు. అందరూ కూడా ఇబ్బంది పడతారు. అది మీరైనా, నేనైనా, ఎవ్వరమైనా.. అవసరానికి అడుక్కుంటాము. అడగ్గానే డబ్బులిచ్చే వాళ్ళని ఇబ్బంది పెట్టి,

వాళ్ళను ఇవాళ అరెస్టు చేస్తున్నారు. దానిమీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ:- అధ్యక్షా, థ్యాంక్యూ. మా మానకొండూరు నియోజకవర్గంలో గన్నేరువరం మండలం కొత్తగా ఏర్పడింది. ఏర్పడినప్పటి నుండి ఇంత వరకు కనీస సౌకర్యాలు లేవు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత, చాలావరకు..., ఎం.పి.డి.ఓ. ఆఫీసు, ఎం.ఆర్.ఓ. ఆఫీసు, పి.హెచ్.సి. గానీ... ఏదీ కూడా ఆ మండలానికి లేదు. కరీంనగర్‌కు కూతవేటు దూరంలో కూడా లేదు, దూరంలో ఉన్నది. కాబట్టి, మీ ద్వారా మంత్రివర్యులకు ఒక్కటే మనవి చేస్తున్నాను. తక్షణమే వాటికి శాంక్షన్ చేసి వాటిని నిర్మించాలని కోరుతున్నాను.

అదేవిధంగా గుండ్లపల్లి నుంచి కొత్తూరు రోడ్డు వేశాము. రూ.74 కోట్లు శాంక్షన్ అయ్యింది. ఆ కాంట్రాక్టరు చేయట్లేదు. డబ్బులు శాంక్షన్ లేవని. కాబట్టి, తప్పకుండా ఆ రోడ్డుకు శాంక్షన్ చేసి, తప్పకుండా...

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది.

డాక్టర్ సంజయ్:- ధన్యవాదాలు అధ్యక్షా,

జగిత్యాల జిల్లా కేంద్రానికి గత ప్రభుత్వ హయాములో మెడికల్ కాలేజ్ మంజూరయ్యింది. గౌరవ వైద్య శాఖామంత్రి దామోదర రాజనరసింహ గారిని కూడా కలిసి అక్కడున్న సమస్యల గురించి వివరించడం జరిగింది. 320 పడకల ఆసుపత్రి రావలసిన అవసరముంది.

అదేవిధంగా క్రిటికల్ కేర్ యూనిట్ కంప్లీట్ అయ్యింది. దానికి ఎక్విప్‌మెంట్, అదేవిధంగా స్టాఫ్ శాంక్షన్ ఇస్తే అది ఇమ్మీడియట్‌గా ఫంక్షన్‌లోకి వస్తుంది. అక్కడి నుంచి 3 జాతీయ రహదారులు పోతాయి. మెయిన్ సెంటర్ అది. మంచి ప్లేస్‌లో ఉంది. అది పూర్తయింది. ఆ క్రిటికల్ కేర్ యూనిట్ ఇమ్మీడియట్‌గా ఫంక్షన్ చేయడానికి రెడీగా ఉంది.

అదేవిధంగా మెడికల్ కాలేజి ఇవాళ 4వ సంవత్సరానికి వచ్చింది. అయితే, హాస్టల్స్‌గానీ, కాలేజ్ బిల్డింగు గానీ కంప్లీట్ కాలేదు. కాంట్రాక్టరు చాలా రోజుల నుంచి ఆ వర్కులని ప్రోగ్రెస్‌లో పెట్టలేదు. నేను గౌరవ మంత్రిగారికి కూడా చెప్పాను. దయచేసి, మీద్వారా మరొక్కసారి గౌరవ మంత్రిగారినీ, అధికారులని కోరుతున్నాను. ఈ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ కె. మాణిక్‌రావు:- ధన్యవాదాలు అధ్యక్షా.

నా నియోజకవర్గంలో జహీరాబాద్‌లో నిమ్స్ అనే ప్రాజెక్టు వచ్చింది. 2016 నుంచి ప్రజలందరూ కూడా ఎప్పుడొస్తది ఎప్పుడొస్తదని ఎదురు చూస్తున్నారు. ఇది రెండుసారి చెప్పడం సార్. గతంలో కూడా అక్కడ బెన్‌టెక్ అనే కంపెనీ రావడం, అప్పటి ఇండస్ట్రీస్ మినిస్టరు కె.టి.రామారావు గారు కూడా భూమిపూజ చేయడం జరిగింది. కానీ, ఇప్పటి వరకు ఒక్క ఇంచ్ కూడా ఏమీ జరగలేదు. నా రిక్వెస్ట్ ఏమంటే, ఆ ఇండస్ట్రీస్ ఏవైతే ఉన్నాయో, ఏవైతే కంపెనీలు వస్తున్నాయో తొందరగా జహీరాబాద్‌కు ఆ కంపెనీలు వచ్చేట్లు చేసి ప్రజలకు ఉపాధి కల్పించాలని కోరుకుంటున్నాను.

ఇంకొకటి సార్, నా దగ్గర ఉర్దూమీడియం జూనియర్ కాలేజీలున్నాయి. మహిళల జూనియర్ కాలేజీలు. అక్కడ లెక్చరర్స్ లేక పిల్లలు డ్రాపవుట్ అవుతున్నారు. కాబట్టి, అక్కడ రెగ్యులర్ ఉర్దూ మీడియం లెక్చరర్స్‌ని ఇవ్వాలని మీ అందరినీ కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ రామ్‌రావ్ పవార్:- ధన్యవాదాలు అధ్యక్షా. ముథోల్ నియోజకవర్గంలో **పిం**ప్రీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము దాదాపు పూర్తికావచ్చింది. రూ.18 కోట్లు అడిషనల్ జీఓ ఇంతవరకు ఇవ్వలేదు. ఈరోజు మన ఇరిగేషన్ డిమాండ్స్‌లో Revised Estimates were submitted to Government for Rs.77 Crores, and is under examination అని ఉంది. Targeted Date of completion is 30.06.2025. అంటే, ఇంకా 3 నెలలే మిగిలుంది. కాబట్టి, దయచేసి ఆ జీఓని తొందరగా విడుదల చేసి, దాదాపు 4200 ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు :- ధన్యవాదాలు అధ్యక్షా. పినపాక నియోజకవర్గంలో మణుగూరు, పినపాక మండలాలు గోదావరి పరీవాహక ప్రాంతంలో ఉన్నాయి. ఆ రెండు మండలాలలో కూడా సాగునీటి వనరులు చాలా తక్కువున్నాయి. ప్రక్కన్నే గోదావరి ఉంది. కానీ, పినపాక, మణుగూరు మండలాలలో బయ్యారం, చింతల బయ్యారం, భూపతిరావు పేట, అన్నారం గ్రామాలలో ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయాలి. అదేవిధంగా పినపాక మండలంలో కూడా పెదవాగు పైన ఐలాపురం, తోటపల్లి గ్రామాల వద్ద కూడా ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయాలి. కరిపూడ మండలంలో పుల్లతోగుపైన పడిగాపురం, రేగళ్ళ గ్రామాల వద్ద కూడా ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయాలి.

ఆళ్ళపల్లి, గుండాల మండలాలు పూర్తిగా వర్షాధారంపైన ఆధారపడి పంటలు పండే పరిస్థితి ఎక్కువగా ఉంది. నీటి వనరులు 70% సైతం లేవు. బాగా కరువుకాటకాలు వచ్చే ప్రమాదం, ఆళ్ళపల్లి, గుండాల మండలాలలో కూడా నీటి వనరులు, సాగు వనరులు ఉన్నప్పటికీ సరైన స్థాయిలో పంటలు పండేటువంటి పరిస్థితి లేదు. ఆ రెండు మండలాలలో కూడా కిన్నెరసాని వాగు, జల్లేరు వాగు, మల్లన్న వాగు, ఏడుమెలికల వాగులపైన ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయాలి.

అదేవిధంగా మణుగూరు మండలంలో గత ఆగష్టు నెలలో వచ్చిన వర్షాలకు స్లమ్ ఏరియా పూర్తిగా, దాదాపు రెండు వేల కుటుంబాలు వరద ముంపుకు గురైనాయి. అందుకు ప్రధాన కారణం కట్టువాగు, మొట్లవాగు, కోడిపుంజుల వాగులు పూర్తిగా మట్టితో నిండిపోయి ఉన్నాయి. సిల్ట్ తొలగించి, రీటెయినింగ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే, శాశ్వత పరిష్కారం చేసి, ప్రజలను వరదల నుంచి కాపాడిన వారమవుతాము. కాబట్టి, ఇప్పుడు నేను చెప్పినటువంటి ఎత్తిపోతల పథకాలు, అలాగే కట్టువాగు, మొట్లవాగు, కోడిపుంజుల వాగులలో సిల్ట్ తొలగించి, రీటెయినింగ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది.

10.50 ఉ. డా. తెల్లం వెంకటరావు:- ధన్యవాదాలు అధ్యక్షా. భద్రాచలం ఒక పవిత్రమైన స్థలం. అక్కడ శ్రీ సీతారాములస్వామి దేవాలయం ఉంది. ముఖ్యమంత్రిగారు దేవాలయం అభివృద్ధికి రూ.33 కోట్లు మంజూరు చేస్తూ జి.ఓ. విడుదల చేసినందుకు ముఖ్యమంత్రిగారికి మరియు రాష్ట్ర మంత్రివర్యులందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అక్కడ అభివృద్ధి త్వరితగతిన చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా, ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు భద్రాచలంలో శ్రీ రాములవారి కళ్యాణానికి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రిగారు తలంబ్రాలు, దానితోబాటు పట్టువస్త్రాలు తీసుకువచ్చి చేయడం సాంప్రదాయం. దానితోబాటు అక్కడ రెండవ రోజు పట్టాభిషేకం ఉంటుంది. పట్టాభిషేకంలో కూడా గవర్నరు గారొచ్చి పాల్గొంటారు, ఈ కార్యక్రమాన్ని చేయించాలి.

భద్రాచలంలో దేవాలయంతోబాటు పర్ణశాల ఉంది. అనేక మంది భక్తులు, టూరిస్టులు వస్తుంటారు. భద్రాచలం నుంచి పాపికొండలు చూడడానికి అనేకమంది వస్తుంటారు. కావున, భద్రాచలం టెంపుల్‌ను అభివృద్ధి చేయగలిగితే మనకు అనేక అవకాశాలుంటాయి.

కళ్యాణానికి పట్టువస్త్రాలతోబాటు, రాష్ట్రవిభజన తరువాత పాలకమండలి మనం వేయలేదు. ఖచ్చితంగా ఈసారి భద్రాచలం పాలకమండలి వేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా, స్పీకర్‌రైన తమరు, కేబినెట్ మంత్రులు, ఎమ్మెల్యేలు, అందరికీ ఇదే నా ఆహ్వానం. అందరు భద్రాచలం శ్రీరాములవారి కళ్యాణానికి రావాలి. యావత్ భారతదేశంలో అందరూ రావాలని మీ ద్వారా తెలియజేసుకుంటూ, ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ జూపల్లి కృష్ణ రావు:- నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ అనిల్ జాదవ్: ధన్యవాదాలు అధ్యక్షా. మా నియోజవర్గంలో చాలా పురాతనమైన ఆడెల్లి పోచమ్మ

దేవాలయం ఉంది. గతంలో కేసీఆర్‌గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అదిలాబాద్ నుండి బోథ్, ఆడెల్లి కొరకు రూ.18 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అది దాదాపు 90-95 శాతం పూర్తయింది. ఇంకొక్క నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేస్తే, 70 కి.మీ.ల భారం తగ్గుతుంది, ప్రజలకు అందుబాటులోకి వస్తుంది కాబట్టి తప్పకుండా మంజూరు చేయాలి.

ఇచ్చోడ మండల కేంద్రంలో షాదీఖానా కొరకు రూ.4 కోట్లు కోరుతూ ప్రభుత్వానికి ఎస్టిమేట్ పంపడం జరిగింది. ఇప్పుడు ఈద్ పండుగ కాబట్టి ఆ నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేసి 10 వేల మంది మైనారిటీ సోదరులను ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణా రావు:- నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ కడియం శ్రీహరి:- ధన్యవాదాలు అధ్యక్షా. ధర్మసాగర్ మండలం, రాంపూరు కేంద్రంగా డంపింగ్ యార్డ్ ఒకటి ఏర్పాటు చేశారు. ఆ డంపింగ్ యార్డ్ వలన రాంపూరు, ధర్మసాగర్, మడికొండ, ఉనికిచర్ల దాని చుట్టూ ఉన్న 10,12 ఊర్లలో చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు air pollution, water pollution, ground water pollution కూడా జరుగుతోంది. దానిని అక్కడి నుంచి తొలగించాలని గత ప్రభుత్వంలో కూడా అనేక సార్లు విజ్ఞప్తి చేసినాం. కాలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా మా వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలందరం గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళాం. వారు త్వరలోనే ఆ డంపింగ్ యార్డ్‌ను అక్కడి నుండి షిఫ్ట్ చేస్తామని చెప్పారు. కరీంనగర్, వరంగల్, హుజూరాబాద్, పరకాల.. ఈ నాలుగు రెండు కార్పొరేషన్‌లు, రెండు మున్సిపాలిటీలకు ఉపయోగపడే విధంగా ఒక పెద్ద ఏరియాను గుర్తించండి, డంపింగ్ యార్డ్‌ను షిఫ్ట్ చేద్దామని చెప్పారు. ఆదేశాలిచ్చారు కానీ ఇంతవరకు ఇంకా ఆ పనులు ఏవి ప్రారంభం అవలేదు. సాయంకాలం పూట ఆ డంపింగ్ యార్డ్‌లో ఉన్న చెత్తను dispose చేయటానికి నిప్పు అంటిస్తే, ఆ పొగతోని 10,12 ఊర్లలో ఊపిరి కూడా పీల్చుకోలేని పరిస్థితి ఉన్నది. చాలా ఇబ్బందికరమైన వాతావరణం ఆ ప్రాంతంలో నెలకొన్నది కాబట్టి, దయచేసి నేను పరిశ్రమల శాఖా మంత్రిగారిని, ఎల్.ఎ.మినిస్టర్‌గారిని దీని మీద స్పందించాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణా రావు:- నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ దానం నాగేందర్:- ఇవాళ మీరు కొంచెం లిబరల్‌గా లేనట్లు కనపడుతోంది. కట్‌షార్ట్ చేస్తున్నారు, చాలా మల్టిపుల్ ఇష్యూస్ ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్: ఒక్క ప్రశ్నకు పరిమితమై మాట్లాడండి.

శ్రీ దానం నాగేందర్:- మొన్న మల్టిపుల్ ఇష్యూస్ మీద మాట్లాడించారు.

గతంలో SRDP క్రింద కె.టి.రామారావుగారు కొన్ని ప్రపోజల్స్ ఇచ్చారు. అవి టెండర్ కూడా అయ్యాయి. స్పెషల్లీ మా నియోజకవర్గంలో రాజ్‌భవన్ నుండి పాటిగడ్డ, గ్రీన్ ల్యాండ్స్ నుండి నెక్లెస్ రోడ్డు, వెల్కిన్ పార్క్ నుండి నెక్లెస్ రోడ్డు ఇవన్నీ ప్రపోజల్స్ ఇచ్చారు. టెండర్స్ కూడా అయాయి. టెండర్స్ అయిన తరువాత పనులు మొదలు కాలేదు. ఎందుకు కాలేదనేది ఒకటి.

ఇంకొకటి, మా నియోజకవర్గంలో ముఖ్యమంత్రిగారి దగ్గరికెళ్లి Special Development Fund క్రింద మనం ప్రపోజల్ పంపించాము. అది ఇప్పటికీ ప్లానింగ్‌లో పెండింగ్ ఉంది. మరి ప్లానింగ్ నుండి ఏందుకొస్తలేదు?

Overseas Scholarship.. చాలా మంది విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొద్దున్నే ఇంటి దగ్గరకు వచ్చి వాళ్ళ తల్లిదండ్రులు ఏడుస్తా ఉన్నారు. ఆ Overseas Scholarship అనేది.. మనకు ఎడ్యుకేషన్ అనేది ఎంత important అనేది తెలుసు. Wealth and health రెండింటికీ మనం ఇస్తా ఉన్నాం. మరి అలాంటప్పుడు Overseas Scholarship కు ఎందుకు లేదు, నిన్న నేను సంబంధింత మంత్రిగారిని అడిగితే ముఖ్యమంత్రిగారికి చెప్పానంటున్నారు. నేను లిఖిత పూర్వకంగా కూడా ఇచ్చాను. ఇవన్నీ ప్రజలకు సంబంధించిన ఇష్యూస్ కాబట్టి ..

హైదరాబాదు సిటీలో, GHMCలో మాత్రం వర్క్స్ జరగడం లేదు. మేము మళ్ళీ ఇప్పుడు ఎన్నికలకెళ్లాలి.

మొన్న రైజ్ చేసిన ఈద్గా గ్రౌండ్స్ ఇప్పటివరకూ క్లియర్ చేయలేదు. రేపు నమాజ్ చదువుకునేందుకు, రెండురోజుల్లో

ఈద్ వస్తోంది కాబట్టి, నేను నిన్న Z.C. గారితో నిన్న కూడా మాట్లాడాను. ఆ రెండు గ్రౌండ్స్ కూడా వెంటనే రెగ్యులర్‌గా ఏదైతే ప్రాక్టీస్ ఉందో, వాళ్ళు డెవలప్ చేసి ఈద్గాకు కావలసిన ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతూ ఉన్నాను.

ఈరోజు చివరి రోజు కాబట్టి, అందరికీ అవకాశమివ్వండి, వాళ్ళ యొక్క ఆవేదన వ్యక్తం చేసుకునేందుకు అవకాశం ఇవ్వండి.

శ్రీ జూపల్లి కృష్ణా రావు:- నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ వుక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్:- ధన్యవాదాలు అధ్యక్షా. రామగుండం నియోజకర్గం మొదటి నుంచి కూడా భారతదేశానికి వెలుతురిస్తున్నటువంటి చారిత్రాత్మకమైన ప్రాంతం. నిజాం విద్యుత్‌ను ప్రారంభిస్తే ఆ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం 62 మెగా వాట్లతో ప్రారంభించింది. గత ప్రభుత్వంలోని నాయకులు దాని తీసి కొత్తది 1 x 800 mw కడ్తామని చెప్పారు. కట్టలేకపోయారు. యాదాద్రిలో కట్టారు. ఏదో కారణంగా అది పూర్తిగా కట్టలేదు.. ఈరోజు అనేక పోరాటాలు చేసిన తరువాత, దీక్షలు, ధర్నాలు ప్రభుత్వాన్ని అనేకసార్లు అడిగితే ఆరోజు ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు, రేవంత్ రెడ్డిగారు, భట్టి విక్రమార్కగారు, శ్రీధర్ బాబుగారు అందరూ కూడా అది కావాలని దీక్ష చేశాం. ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు అక్కడ ఏర్పాటు చేస్తామనడం జరిగింది. స్వయంగా మా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కగారు, సంబంధిత మంత్రిగారు అక్కడికి వచ్చి అనౌన్స్ చేశారు. భావోద్వేగాలతో కూడినటు వంటి, ఒక అనుబంధం ఉన్నటువంటి ప్రాంతం. ఒక emotional touch ఉన్న రామగుండానికి అక్కడ 1 x 800 mw పవర్ ప్లాంట్ కడ్తామని చెప్పి అక్కడికి వచ్చి అనౌన్స్ చేయడం జరిగింది. నిన్నా మొన్న టెండర్స్ వేయడం జరిగింది, inauguration చేస్తామని చెప్పడం జరిగింది. కాబట్టి, త్వరితగతిన చేయవలసిందిగా కోరుతున్నాం, మా ప్రాంత ప్రజలందరూ కూడా గట్టిగా అడుగుతా ఉన్నారు.

GENCO Artisans వారికి రెగ్యులరైజ్ చేయిస్తామని మాటిచ్చినాం. ఆ రెగ్యులరైజ్ చేసే కార్యక్రమాన్ని పూర్తి చేయాలి, వారికి ఉపాధి కల్పించాలని కోరుతున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క:- గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

11.00 ఉ. **శ్రీ కూనంనేని సాంబశివరావు:-** థాంక్యు సార్. ఆర్.టి.సికి సంబంధించిన అంశాన్ని మీ దృష్టికి తీసుకురావాలి అనుకుంటున్నాను. ఆర్.టి.సి అనేది మన ప్రభుత్వ రంగ సంస్థ. కొన్ని లక్షల కోట్ల మందికి అది రవాణా సాధనం. మనం దాన్ని బ్రతికించుకోవలసిన అవసరం ఉంది. ఆర్.టి.సి క్రింద లక్షల కోట్ల విలువైన సంపద ఉంది అధ్యక్షా. అన్ని నగరాలలో, నగర కేంద్రాలలో, సెంటర్లలో ఆస్తులు ఉన్నాయి. దాన్ని ఎలా బ్రతికించుకోవాలి అనేది ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచన చేయాలి. వారికి సంబంధించినటువంటి పి.ఆర్.సిలు.. గత ప్రభుత్వం నుంచి ఉన్న బకాయిలు రాలేదు. ఇప్పుడేదో ఒక పి.ఆర్.సి ఇచ్చాము అంటున్నారు. అదేవిధంగా ఆర్.టి.సిని విలీనం చేస్తామని అప్పుడు హామీ ఇచ్చారు. విలీనం జరగడం లేదు. ముఖ్యంగా వారికి సంఘాలు లేవు. కార్మిక సంఘం లేకుండా ఏదీ కూడా నడవదు. దిక్కులేని అనాథల్లాగా ఏదైనా బాధ వస్తే ఎవరితో చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో వాళ్ళు ఉన్నారు. అందువల్ల మీద్వారా మీ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంత గొప్ప సంస్థ. ఈరోజు మహాలక్ష్మి పథకం క్రింద లక్షలాది మంది మహిళలను కూడా చేరవేసేటువంటి సంస్థ. అది ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు వాళ్లకి పోవద్దు. అదేవిధంగా ఆర్.టి.సి క్రింద ఉన్నటువంటి ఇబ్బందులన్నీ.. వారు సమ్మె నోటీసులు కూడా ఇచ్చారు. సమ్మె జరగకుండా వారిని పిలిచి ఏ మేరకు మనం పరిష్కారం చేయగలుగుతామో, పరిష్కారం చేయలేనటువంటి అంశాలకి టైం తీసుకుని ఆ విధంగా చర్చలు జరిపితే బాగుంటుంది. సమ్మె వరకు వెళ్ళకుండా ఉండాలి. ముఖ్యంగా యూనియన్ లాంటి అవకాశం కల్పించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీమతి డి. అనసూయ:- గౌరవ సాంబశివరావుగారు చెప్పిన అంశాన్ని నోటు చేసుకోవడం జరిగింది.

శ్రీ పాయల్ శంకర్:- థాంక్యు సార్. నా ఆదిలాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన సమస్య. ఆర్.యు.బి., ఆర్.ఓ.బి లను కేంద్రప్రభుత్వం మంజూరు చేసింది. అందులో రాష్ట్రప్రభుత్వ వాటా ఇప్పటివరకు కట్టని కారణంగా ఆదిలాబాద్

ప్రజలంతా చాలా ఇబ్బందికి గురవుతున్నారు. ప్రతి పది, పదిహేను రోజులకు ఒకసారి ఒక యాక్సిడెంటు అవుతున్నది కాబట్టి ప్రభుత్వానికి మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం కట్టాల్సిన డబ్బును వెంటనే విడుదల చేసి ఆదిలాబాద్‌కి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి డి. అనసూయ: గౌరవనీయులు పాయల్ శంకర్ గారు చెప్పిన అంశాన్ని నోటు చేసుకోవడం జరిగింది.

SRI MOHAMMED MUBEEN: Thank you Speaker Sir. In Bahadurpura Assembly Constituency, a flyover has been constructed from Zoo Park to Aramgarh X Roads. Land acquisition for 7 major properties and certain other properties is required to be done for the service road. 24 properties are required to be acquired immediately as lot of traffic jam is being experienced there. Secondly, the road widening work from Engine Bowli to Nice Hotel, Vattapally is going on in a very slow pace on account of not payment of the cheques to the Contractor, which is required to be expedited. Similarly, proposals for road widening from R.K.Medical Hall, Bibi ka Chashma to Teegalkunta and from Teegalkunta to Irfan Hotel, Nawab Saheb Kunta have been submitted. In the same way, in Bahadurpura Assembly Constituency proposals for many road widening works have been submitted. RDPs have been prepared but sanctions have not been given for the road widening works till date. Hence, through you, I would like to demand the Government to accord sanction for the said road widening works so that the issue of traffic is resolved. Thank you very much.

శ్రీమతి డి. అనసూయ:- గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోటు చేసుకోవడం జరిగింది.

శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి:- థాంక్యు సార్. మా నియోజకవర్గంలో రెండు మండలాలకు సంబంధించిన ఇష్యూ సార్ ఇది. దాదాపు ఏడెనిమిది సంవత్సరాల నుంచి అల్వాల్, మెట్టు రోడ్డు మధ్యలో కూడవెల్లి వాగు ఉంటుంది. దానిమీద 2017వ సంవత్సరంలో ఆర్ అండ్ బి వాళ్ళు ఆ కూడవెల్లి వాగు మీద బ్రిడ్జి నిర్మాణం కొరకు పిల్లర్లు వేసిన తరువాత ల్యాండు అక్విజిషన్ మూలంగా ఆగిపోయింది. ఇపుడు ఆ ల్యాండు అక్విజిషన్ ప్రాబ్లం కూడా సాల్వ్ అయింది సార్. ఆ బ్రిడ్జిని తొందరగా పూర్తి చేస్తే నాలుగైదు మండలాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది సార్.

ఇంకొక చిన్న విషయం సార్. మేము ఏ గ్రామానికి వెళ్ళినా, గ్రామంలోకి ప్రవేశించగానే మహిళా సంఘం వాళ్ళు ఫిర్యాదులు చేస్తున్నారు సార్. ముఖ్యంగా ఈ బెల్టు షాపుల వల్ల నష్టపోతున్నాము. ఆ బెల్టు షాపుల వల్ల చాలా యాక్సిడెంట్లు కూడా అవుతున్నాయి అంటున్నారు. ఆ బెల్టు షాపులను నిరోధిస్తే ఆ గ్రామ మహిళా సంఘాల తరపున చాలా లాభం చేసినట్లు అవుతుంది. మహిళలను కోటీశ్వరులను చేస్తామని మనమే చెప్తున్నాము. ఇది పెద్ద సమస్య సార్. పిల్లలు కూడా చాలా మంది రాత్రిపూట యాక్సిడెంట్లకు గురై ఆసుపత్రుల పాలు అవుతున్నారు. దీన్ని పరిశీలించవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

శ్రీ కోరం కనకయ్య:- ధన్యవాదాలు అధ్యక్షా. నా నియోజకవర్గంలో గత ప్రభుత్వం 2016వ సంవత్సరం పెద్దలు కేసీఆర్ గారు ఎల్లందు నియోజకవర్గంలో గొల్లపాడు గ్రామంలో సీతారామ ప్రాజెక్టు శంకుస్థాపన చేశారు అధ్యక్షా. అది ఇప్పుడు టేకులపల్లి మండలం. ఆ ప్రాజెక్టు ద్వారా మూడు జిల్లాలకు 6 లక్షల 74 వేల ఎకరాల సాగునీరు అందివ్వాలనే లక్ష్యంగా ఆనాడు శంకుస్థాపన చేశారు. కానీ ఎల్లందు నియోజకవర్గంలో, ఆ నియోజకవర్గానికి రాకుండా సింగరేణి మండలం చేవుల పాడు టెన్నల్ ద్వారా డైవర్షన్ ఇవ్వడంతో ఇల్లందుకు తీవ్ర అన్యాయం జరిగింది అధ్యక్షా. గోదావరి ప్రవహించే గిరిజన ప్రాంతాలకు సీతారామ జలాలు ముందుగా అందించకుండా నాగార్జునసాగర్ జలాలు పారుతున్న సాగుభూములకే గోదావరి జలాలు తొలుత అందించడం జరుగుతూ వుంది అధ్యక్షా. సీతారామ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినటువంటి ఎల్లందు నియోజకవర్గంలో గోదావరి జలాలు అందించేందుకు అనుకూలంగా అలాట్‌మెంట్ జరిపించాలని గిరిజన ప్రాంతాల రైతులందరూ కూడా సాగునీరు పథకాన్ని అందించాలని కోరుతున్నారు అధ్యక్షా. అదేవిధంగా సుమారు 80 శాతం గిరిజనులు ఉన్నటువంటి మూడు జిల్లాలు విస్తరించి ఉన్న నా నియోజకవర్గంలో రైతులకు పంట సాగునీరు అందిస్తామని టేకులపల్లి మండలంలో రోళ్లపాడు పై రిజర్వాయర్ చేయాలని ఆనాటి సి.ఎం గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది అధ్యక్షా. కానీ ఎల్లందు నియోజకవర్గంలో ఉన్నటువంటి మూడు జిల్లాలు విస్తరించినటువంటి గిరిజన

రైతాంగానికి ఒక్క చుక్క కూడా రాకుండా తీవ్ర అన్యాయం జరిగింది అధ్యక్షా. కావునా, ప్రజా ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యం మన ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతు సోదరులకు సాగునీరు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా. థాంక్యు.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

SRI KAUSAR MOHIUDDIN: Speaker Sir, through you, I would like to inform the Government that earlier during the year 2018, G.O.No.118 had been issued with regard to the lands being claimed as Defence lands by the Defence personnel in Hyderabad and Telangana. We had represented the issue not only of Karwan Assembly Constituency but 4-5 places of Hyderabad Parliamentary Constituency. In my constituency there is Mohammedi Lines and Nizam Military Quarters, at Golconda there is Saber Nagar Kancha, at Nampally there is A.C. Guards and Basheerbagh Band Lines and at First Lancer there is an Eidgah. At 4-5 places, people had applied online for regularization of their houses under that G.O. A joint survey was conducted 3-4 times by the Government of Telangana wherein the District Collector, Hyderabad, Defence and Revenue officials came there for that joint survey. However, the issue is still pending. Earlier during the regime of Dr.Y.S.Rajasekhara Reddy, I think that about 60-70 acres of land at Jawahar Nagar near Shah Meer Pet had been given by the State Government to the Army personnel. In spite of this, the Army personnel are coming here and disturbing the civilian residents of the locality. Regularization of the houses was required to be done under the said G.O. Through you, I would like to inform the Government that earlier too, our party President, Janab Asaduddin Owaisi saheb has represented the issue with the present Chief Minister of Telangana to kindly arrange implementation of the said G.O.

జూపల్లి కృష్ణారావు :- గౌరవ సభ్యులు చెప్పిన అంశాలన్నీ నోట్ చేసుకున్నాను అధ్యక్షా.

11.10 ఉ. **శ్రీ రేవూరి ప్రకాష్‌రెడ్డి:-** అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, మా పరకాల నియోజక వర్గము, గీసుకొండ మండలం, కోనాయిపేట. స్వర్గీయ డా. వై .ఎస్. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న 2007లో ఆ ప్రాంతంలో కోనాయిపేటలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకి శంకుస్థాపన చేయడం జరిగింది. ఇప్పటివరకు 95 శాతం పనులు పూర్తి అయినాయి. ఇంకా సబ్‌స్టేషన్ నిర్మాణమే పెండింగ్ ఉన్నది. కాబట్టి గౌరవ ఇరిగేషన్ మినిస్టర్‌గారిని మరియు ఆర్థిక శాఖామాత్యులను ఈ ప్రాజెక్టును ప్రయారిటీ ప్రాజెక్టుల్లో పెట్టుకుని, మినిమం బిల్స్ పెండింగ్ ఉన్నాయి. అవి రిలీజ్ చేస్తే, మేలో ఇనాగురేషన్ చేయడానికి సిద్ధంగా ఉంది. జస్ట్ ఫైవ్ పర్సెంట్ పనులు పెండింగ్ ఉంది కనుక, మీ ద్వారా గౌరవ మంత్రులిద్దరినీ కూడా నేను రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

శ్రీ చింతకుంట విజయరమణారావు:- అధ్యక్షా, ఇది పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన అంశం. SRSP D.86 and D.83 రెండు కాలవలకి సంబంధించి మరి మా పక్కనే D.83కి మంథని, రామగుండం వస్తుంది. D.83 and D.86కు పెద్దపల్లి నియోజక వర్గం వస్తుంది. ఆ పైన ధర్మపురి నియోజక వర్గానికి ధర్మారం, వెల్కటూరు రెండు మండలాలు వస్తాయి. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం జరగాలని చెప్పి చాలా సంవత్సరాల నుండి మా ప్రాంత రైతులందరూ కూడా డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశం చాలా సంవత్సరాల నుండి పెండింగ్ ఉంది. మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే పత్తిపాక నిర్మాణం జరిగితే, tail end ప్రాంతానికి ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది కాబట్టి చివరి ఆయకట్టుకి యాసంగి పంటలప్పుడు నీళ్లుఅందక చాలా ఇబ్బంది అవుతున్నది. చాలా సంవత్సరాల నుండి రైతులు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి మీ ద్వారా సంబంధిత మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమిటంటే తప్పకుండా ఈ నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

డా. కల్వకుంట్ల సంజయ్:- ధన్యవాదాలు అధ్యక్షా. ఇంతకుముందు పెద్దలు సుదర్శన్‌రెడ్డి గారు మాట్లాడినారు. అదే విషయం గురించి అధ్యక్షా. నిజాం షుగర్ ఫ్యాక్టరీ నా నియోజకవర్గంలోకి కూడా వస్తుంది. ఇక్కడ ఇండస్ట్రీస్ మినిస్టర్‌గారు ఉన్నారు కాబట్టి, మీ ద్వారా చిన్న విన్నపం

ఏమిటంటే షుగర్ ఫ్యాక్టరీ అంతకుముందు ప్రభుత్వంలో ఒకసారి ప్రైవేట్ అయింది. కేసీఆర్‌గారు 2014-15లో ఏం చేశారంటే రైతులు సహకార సంఘంగా ఏర్పడి, దాని మీద ఆధిపత్యం రైతులకే ఇద్దాము అని ఆలోచన చేశారు. ఇప్పుడు మీ ద్వారా వారిని కోరేది ఏమిటంటే మీరు కమిటీ ఫామ్ చేస్తామని చెప్పారు. కమిటీలో మీరు లోకల్ ఎమ్మెల్యేను పెట్టలేదు. అంతకుముందు మా దివంగత కొమ్మిడి రాములు గారు ఉన్నప్పుడు వారిని కూడా కమిటీలో పెట్టలేదు. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీకి ఏం జరిగిందో మీకు తెలుసు. సో దయచేసి మిమ్మల్ని కోరేది ఏమిటంటే మళ్లీ మా రైతులకు కష్టం రాకూడదు. దాని మీద మా నాన్నగారు నిరాహార దీక్ష చేశారు, చాలా గొడవలు జరిగాయి. భవిష్యత్తులో రైతులకు కష్టం రాకూడదు. వెంటనే షుగర్ ఫ్యాక్టరీ ఓపెన్ చెయ్యండి, దయచేసి కమిటీలో స్థానిక శాసన సభ్యుడిని కూడా ఇంక్లూడ్ చేస్తే దానికి తగు సూచనలు ఉంటే చెబుతాము కాబట్టి శ్రీధర్ బాబుగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:-అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ పాడి కౌశిక్‌రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. మా హుజూరాబాద్ నియోజక వర్గం, జమ్మికుంట మండలం, ఇల్లంతకుంట మండలం నుండి నాగంపేటకి పోయే బ్రిడ్జి శాంక్షన్ చేశారు. కాని దాన్ని క్యాన్సిల్ చేశారు. దయచేసి ఆర్ అండ్ బి మంత్రిగారు దాన్ని శాంక్షన్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీమతి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. ఇది ఆర్థిక శాఖ మంత్రిగారికి మరియు ఇరిగేషన్ మంత్రిగారికి చెందిన అంశము. మా నర్సాపూర్ నియోజకవర్గంలో కొల్చారం గ్రామంలో ఒక ఆనకట్టు ఉంది. ఆ ఆనకట్టుకి సంబంధించి కెపాసిటీ పెంచాలనే ఆలోచనతో దాన్ని .3 టిఎంసికి పెంచడం జరిగింది. పనులు ప్రారంభించారు, రైతులకి సంబందించిన దాదాపు 800 ఎకరాల భూసేకరణ జరిగింది. అయితే దానికిసంబంధించిన నష్టపరిహారం రిలీజ్ చేయడం కోసం BRO కూడా రిలీజ్ చేశారు గాని, ఇంతవరకు డబ్బులు రిలీజ్ చేయలేదు. కాబట్టి మీ ద్వారా నేను మంత్రిగారిని కోరేది ఏమిటంటే వెంటనే ఫండ్స్ రిలీజ్ చేయాలి. ఆ మొత్తం దాదాపు రూ.7 కోట్లు ఉంది. రైతులు బాగా ఇబ్బంది పడుతున్నారు. అటు పంటలు వేసుకోలేక, ఇటు వ్యవసాయం చేసుకోలేక పోతున్నారు. మరోపక్క వారికి కంపెన్‌సేషన్ కూడా రావడం లేదు. అలాగే కాంట్రాక్టర్లు పనులు చేసినా, బిల్స్ రాక ఇబ్బంది పడుతున్నారు. వాటిని కూడా వెంటనే రిలీజ్‌చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ జి.వివేక్ వెంకటస్వామి:- అధ్యక్షా, సింగరేణి సంస్థలో ఆఫీసర్స్‌కి performance related pay 2023 నుండి ఇవ్వడం లేదు. ముఖ్యమంత్రి గారి దగ్గర ఫైల్ ఉంది. అది త్వరగా క్లియర్ చేయాలని కోరుతున్నాను. అలాగే సింగరేణి సంస్థలో 5 సంవత్సరాల క్రితం అప్పుడు కేసీఆర్‌గారు ఒక మాటిచ్చారు. Name change గురించి త్వరలో నిర్ణయం తీసుకుంటాము. అలాగే వాలంటరీ రిజైన్ చేసిన వారిని ఆదుకుంటామని మాటిచ్చారు. కాని అప్పుడు ఏమి చేయలేదు. ప్రభుత్వానికి వాళ్లందరూ కూడా రిప్రజెంట్ చేస్తున్నారు. వారి విషయం గురించి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు :- నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

శ్రీ కుంభం అనిల్‌కుమార్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. ఇది ప్రతి గ్రామంలో ఉన్న సమస్య, రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉన్న సమస్య. గ్రామాలకు సంబంధించి గ్రామ సేవకులు or Village Helpers వాళ్లు గ్రామాలకు సంబంధించిన సఫాయి కార్యక్రమాలు, మురికి కాలువలుగాని, నీటి వ్యవస్థగాని, Waterman గాని, Electric Manగాని లేదా ట్రాక్టర్ నడిపేవారు గాని ఇలా ప్రతి గ్రామంలో ఐదారు మంది మినిమంగా ఉంటారు. వాళ్ల జీతాలు చూస్తే గత పదేళ్ల నుండి ఒక ధనిక రాష్ట్రమైన మనం, వాళ్లకిచ్చిన జీతాలు చూస్తే, వాళ్లు మూడు వేలు, నాలుగువేల రూపాయలకు పని చేశారంటే వాళ్ల బాధ వర్ణనాతీతం. మన ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ

కార్యక్రమాలు అమలుచేస్తుంటాయి. ఈ సంక్షేమ కార్యక్రమాలు ఎందుకంటే ప్రజలు బాగుండాలి, కరెంటు ఉచితంగా ఇవ్వాలి, 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇవ్వాలి ఆ డబ్బుని ఆదాచేసుకుని, ప్రజలు ఇతర అవసరాలకు ఖర్చుపెట్టుకుంటారు, వాళ్ల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఉద్దేశం. అంటే సంక్షేమం అనేది వాళ్లు అడగకుండా ఇచ్చి,ప్రజలు బాగుండాలని ప్రభుత్వం భావిస్తుంది. కాని ప్రజలు కష్టపడ్డా ముఖ్యంగా దళితులు, బీసీలు, బలహీన వర్గాలు ఎక్కువగా ఈ గ్రామ సేవకులుగా ఉంటారు. వాళ్లకు మూడు వేలు, నాలుగు వేల జీతాలు ఉంటే, గత పదేళ్ల నుండి వాళ్లు ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు మనకి వాళ్లు అప్పుల రాష్ట్రంగా మిగిల్చినప్పటికీ ఒక్కొక్కటీ చేసుకుంటూ పోతున్నాం. దీని మీద ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెట్టి, రాష్ట్రం మొత్తం మీద ఒక లక్షమంది ఈ గ్రామ సేవకులు ఉంటారని నేను అనుకుంటున్నాను. వాళ్లకు వచ్చే జీతాలు సరిపోవడం లేదు. ఆ జీతాలు కూడా మూడు, నాలుగు నెలల వరకు ఇవ్వడం లేదు. ప్రభుత్వం ఆ గ్రామాలకు consolidated గా కొంత మొత్తం ఇస్తే, వాళ్లకు కొంత మెరుగ్గా ఉంటుంది. ఎందుకంటే Minimum Wages Act అని ఉంటుంది. కాబట్టి కొంత consolidated గా వాళ్లకు ఆదాయం ప్రత్యేకించి దీని మీద కేటాయిస్తే, ఆ గ్రామ సేవకులు చాలామంది ఉన్నారు, వాళ్లకు మేలు జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- గౌరవ సభ్యులు చెప్పిన అంశం నోట్ చేసుకున్నాము.

శ్రీ తూడి మేఘారెడ్డి:- అధ్యక్షా మా వనపర్తి నియోజకవర్గంలో వేరుశెనగపంట చాలా ఎక్కువగా ఉంటుంది. దానికి సంబంధించి వీరాయిపల్లిలో పరిశోధనకేంద్రం కొరకు భూమికేటాయింపు కూడా జరిగింది. ఈ విషయం గతకొంత కాలంగా పెండింగ్‌లో ఉంది. దానిని పరిశీలించి, త్వరగా ఏర్పాటు చేయాలని కోరుకుంటూ, దానితోపాటు ఏదుల, శ్రీరంగాపూర్ మండలాలకు ఎమ్మార్వో ఆఫీసులకుగాని, ఎండివో ఆఫీసులకు గాని స్వంత భవనాలు లేవు. అది కూడా కన్సిడర్ చేయాలని కోరుతున్నాను. అలాగే ఘన్‌పూర్ మండలలో ఒక డిగ్రీ కాలేజీఅవసరం ఉంది. అది కూడా దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి, కృష్ణారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశం నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి:- అధ్యక్షా, ఈరోజు outsourcing ద్వారా చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో మెయిన్ పోస్టులు, అంటే మున్సిపాలిటీల్లో గాని, అదే విధంగా కలెక్టరేట్‌లలో గాని చాలామంది మెయిన్ పోస్టుల్లో ఉన్నారు. ఈ outsource ఉద్యోగులు అవినీతికి పాల్పడుతున్నారు. దాని వలన ప్రభుత్వానికి నష్టం అవుతున్నది. కాబట్టి రెగ్యులర్ అధికారులను ఆ పోస్టుల్లో పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ, అదే విధంగా ఆశావర్కర్లు, అంగన్‌వాడి సిబ్బంది జీతాలు అందకపోవడం వలన ధర్నాలు చేసే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ చామకూర మల్లారెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా, రెండు విషయాలు చెబుతాను. ఒకటి ప్రభుత్వానికి రూ.1100 కోట్లు లాభం వచ్చేది చెబుతాను. రెండవదేమో మా మేడ్చల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, సర్పంచ్‌ల బాధలు చెబుతాను. ఒకటి మాకు దిష్టి తగిలిందా, ఏం తగిలిందో మా మేడ్చల్ నియోజకవర్గానికి 61 గ్రామాలు మున్సిపాలిటీలో కలిసాయి. మూడు కార్పొరేషన్లున్నాయి, ఏడు మున్సిపాలిటీలున్నాయి, ఇంకా ఏడు మున్సిపాలిటీలు చేశారు. మాకు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు అంతా కూడా పదేళ్ల కోసం రిజర్వేషన్ తెచ్చారు మా టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు. ఇప్పుడు ఐదేళ్లలోనే మొత్తం సమాప్తి చేశారు కాబట్టి, వాళ్లంతా బాధపడుతున్నారు. Save Reservations, Save Councilors, Save Municipalities. పదమూడు మున్సిపాలిటీలను జీహెచ్ఎంసిలో కలపకుండా, అట్లనే పెట్టాలన్నా. దయచేసి శ్రీధరన్నా ఒక్కటే మనవి. రెండవది మీకు లాభం వచ్చేది చెబుతా .. (మైకు కట్ చేయబడింది)

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

శ్రీ మందుల సామేల్: ధన్యవాదాలు అధ్యక్షా. మా నియోజక వర్గంలో ముద్దిరాల మండలంలో అక్కడున్న చిన్న,

సన్నకారు రైతులు దొరల దగ్గర దాదాపు మూడు వేల ఎకరాలు కొన్నారు. ఇంతవరకు వారికి పట్టాలు లేవు. చాలా ఇబ్బంది పడుతున్నారు. కనుక వారికి పట్టాలు ఇప్పించాలని మనవి చేస్తున్నాను.అలాగే ఎస్సారెస్పి కాలువలకు లైనింగ్ చేయాలని కోరుతూ, ఇప్పుడు వచ్చే నీళ్లు, వృథా పోతున్నాయి. కనుక ఈ పనులను కంప్లీట్ చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

11.20 ఉ. **శ్రీ మాలోత్ రాందాస్:-** ధన్యవాదాలు అధ్యక్షా, వైరా పూర్తిగా తండాలు, గూడెంలతో నివసిస్తున్న నియోజకవర్గము‌ది. అక్కడ జూలూరుపాడు పిహెచ్‌సిని అప్‌గ్రేడ్ చేయడం కోసం 20 సంవత్సరాల క్రితం భవనాలు, ఎక్విప్‌మెంట్, స్టాఫ్ నియామకాలు చేశారు కానీ, ఇప్పటి వరకు అప్‌గ్రేడ్ చేయనందున మీద్వారా ఆరోగ్యశాఖ మంత్రిగారికి, ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ రేకులపల్లి భూపతి రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. నిజామాబాద్‌లో 2008లో రాజశేఖర్ రెడ్డిగారు ప్రారంభించిన ప్రాణహిత–చేవెళ్ల 2021–2022 ప్యాకేజీలలో 2020, 2021 ప్యాకేజీలు 80 శాతం పూర్తి కాగా, 2021 A అనేది లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఇది ఎక్స్‌టెన్షన్. అప్పుడు గోదావరి బ్యాక్ వాటర్ శ్రీరాంసాగర్ నుండి 25 టీఎంసీలను కేటాయించి పెద్దలు సుదర్శన్ రెడ్డి గారు ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో 80 శాతం పనులు పూర్తి అయ్యాయి 10 సంవత్సరాలలో రీ మాడిఫికేషన్ పేరు మీద ట్యాంక్ కెపాసిటీని పెంచి పైప్‌లైన్ ద్వారా ఇవ్వాలని రీ–డిజైస్ చేసి కాస్ట్ క్యాలిక్యులేషన్స్ పెంచడం జరిగింది కానీ, అనుకున్నంత పని జరగలేదు. 20శాతం పని పెండింగ్‌లో ఉన్నందున మా నియోజక వర్గంలో 6 మండలాలు దగ్గర దగ్గర 1లక్షా20 వేల ఎకరాలకు సాగునీరు అందించిన ప్రాజెక్టు అది, ఎన్నికల ముందు కూడా దీనిని సందర్శించడానికి ముఖ్యమంత్రిగారు కూడా వచ్చారు. దీని విషయం ఉత్తమ్ కుమార్ రెడ్డిగారికి, మా ఇంచార్జ్ మంత్రిగారికి కూడా తెలుసు. ట్యాంక్ సైజ్‌ను పెంచనందున పెండింగ్ ప్రాజెక్టు క్రింద.., ప్రభుత్వ పాలసీ కూడా తక్కువ ఖర్చుతోనే ఎక్కువ ఆయకట్టు వచ్చేటటువాటికి టాప్ ప్రాయారిటీ ఇస్తామన్నందున, ఈ ప్రాజెక్టును దాని క్రింద తీసుకొని సుమారు రూ. 1500 కోట్లు ఖర్చు పెట్టినట్లైతే 2లక్షల ఎకరాలకు నీటిని సరఫరా చేసే అవకాశం ఉన్నందున వెంటనే ఒక రూ. 400 కోట్లు కేటాయించినట్లైతే 80 వేల ఎకరాలకు నీటిని సరఫరా చేయవచ్చని, దీనికి బ్యాంక్‌లోన్ ఉందని, ఎటువంటి ఆర్థిక ఇబ్బంది లేనందున దీనికి టాప్ ప్రయారిటీ ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీమతి మామిడాల యశస్విని:- ధన్యవాదాలు అధ్యక్షా, మా పాలకుర్తి నియోజకవర్గంలో టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఎందుకంటే ప్రసిద్ధి చెందిన పాలకుర్తి సోమేశ్వర దేవాలయాన్ని దర్శించుకోవడానికి శివరాత్రి, కార్తీకమాసంలో భక్తులు ఎక్కువగా వస్తున్నందున ఆ దేవాలయాన్ని అభివృద్ధి పరచడానికి అదనంగా నిధులను మంజూరు చేయాలని తమరి ద్వారా సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీమతి మట్టా రాగమయి:- ధన్యవాదాలు అధ్యక్షా, డయాలసిస్‌ను తప్పకుండా వారానికి మూడు సార్లు చేయించుకోకపోతే వారికి ప్రాణాపాయ స్థితి ఏర్పడుతున్నందన మా సత్తుపల్లి నియోజక వర్గంలో ఒకటే డయాలసిస్ సెంటర్ ఉన్నందున దాదాపు 50 మందికి పైగా పేషంట్లు క్యూ కట్టవలసిన పరిస్థితి వస్తుంది, లేదంటే సత్తుపల్లికి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖమ్మంలోని ప్రైవేటు హాస్పిటల్‌కు వెళ్లాలి. కాబట్టి కల్లూరు, పెనుబల్లి మండలాల్లో 50 పడక గదుల ఆసుపత్రులను కట్టినందున వాటిల్లో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తే పేద వ్యాధిగ్రస్థులకు ఉపయోగకరంగా ఉంటుందని మీద్వారా మంత్రిగారికి విన్నవించుకుంటున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క :- సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ బీర్ల ఐలయ్య(గవర్నమెంట్ విప్):- గ్రామాలలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు లేకపోవడం వల్ల నీటి ఎద్దడి పరిస్థితి మొదలైంది. మన ప్రభుత్వం ఈ ఎండాకాలంలో సెక్రటరీల మీద ఎక్కువ భారం పడుతుందని వారు చేయలేమని చెబుతున్నందన నిధులను కేటాయిస్తే మంచి నీటి ఎద్దడి తీరుతుందని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

గ్రామాలలో గ్రామ సిబ్బందికి గ్రామ పంచాయతీ వర్కర్లకు జీతాలు రానందున ఇబ్బందులు పడుతున్నారు. మన ప్రభుత్వం నుండి వారికి జీతాలను తొందరగా మంజూరు చేయాలని మరియు మా ప్రాంతంలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉందని, పిలిగ్రమేజ్‌కి భక్తులు ఎక్కువగా వస్తారు, మిషన్ భగీరథ కోసం మంత్రిగారు ఇప్పటికే సుమారు రూ.200 కోట్లు ఇచ్చినా ఇంకా పని పూర్తికాలేదు. కాబట్టి.., సమ్మర్ యాక్షన్ ప్లాన్ క్రింద నీటి ఎద్దడి విషయంలో ఎక్కువ నిధులు కేటాయించి తగిన చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క :- సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ బి.మనోహర్‌రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. మా తాండూరు నియోజకవర్గంలో మైనార్టీ సోదరులు ఎక్కువగా ఉన్నందున అక్కడ మైనార్టీ పాలిటెక్నిక్ కాలేజీ కావాలని గతంలో కూడా చెప్పాము. ఇప్పుడు కూడా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

హైదరాబాద్‌లో ఈరోజు చాలా వరకు చెరువులను సుందరీకరణ చేస్తున్నట్లుగా వికారాబాద్‌లో ఉన్న శివరెడ్డి పల్లి చెరువును, తాండూర్‌లో గొల్లచెరువును.. ఈ రెండింటిని హెచ్‌ఎండీఏ సంస్థ ద్వారా సుందరీకరణ చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క :- సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది.

11.30 ఉ. డా.వల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా ధన్యవాదాలు. జనగాం నియోజకవర్గంలో ఆర్ అండ్ బి, ఐటీడీఏ, పీఆర్ ఈ మూడు డిపార్ట్‌మెంట్‌లో రోడ్లు శాంక్షన్ అయ్యి, టెండర్ పూర్తి చేసి కంకరపోసి ఉన్నాయి. ఇందులో చాలా ఇబ్బంది పడే విషయం ఏమిటంటే, షాబాజ్‌గూడ నుండి సాల్వాపూర్‌కి పోయే రోడ్డులో గజ్వేల్ నియోజకవర్గం కూడా కొంత వస్తుంది. అక్కడ ఇవాళ కంకర పోయడం వల్ల చాలా ఇబ్బందులు జరుగుతున్నాయి. రెండో రోడ్డు దూల్‌మిట్ట మండలం కొండాపూర్ నుండి రామవరం వయా బెక్కల్ తండా రోడ్లకు కూడా కంకర పరిచారు. మూడవ అంశం ఏమిటంటే, జనగాం మండలంలో గానుగపాడు దగ్గర బ్రిడ్జ్ అర్థాంతరంగా నిలిచిపోయింది. దానికి మట్టి రోడ్డు వేస్తే కొట్టుకొనిపోయి.., జనగాం నుండి హుస్నాబాద్‌కి పోయే మెయిన్ రోడ్డు అధ్యక్షా. వెంటనే చేస్తామని అన్నారు కానీ, చేయలేదు. కలెక్టర్ గారి వద్ద ధర్నాలు కూడా జరిగాయి. దానితోపాటు జనగాం మండలంలో ఉండే చితకోడురుకు కూడా బ్రిడ్జ్ కావాలి. కాబట్టి, రోడ్లు శాంక్షన్ అయ్యి కంకరపోసి పూర్తి కాని రోడ్లను వెంటనే పూర్తి చేయాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క :- అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ గంగుల కమలాకర్:- ధన్యవాదాలు అధ్యక్షా. లోయర్ మానేరు డ్యాం ద్వారా కరీంనగర్ కార్పొరేషన్‌కు ప్రతిరోజు నీటిని సరఫరా చేస్తారు. దీనితోపాటు లోయర్ మానేరు డ్యాం ద్వారా మిషన్ భగీరథలో భాగంగా 6 మండలాలకు త్రాగునీటిని అందిస్తారు. అందుకే గత ప్రభుత్వం 11 టీఎంసీలకు తగ్గకుండా లోయర్ మానేరు డ్యాంలో నీళ్ళుండాలని క్లియర్‌గా జీఓ విడుదల చేయడం జరిగింది. కానీ, ఈరోజు చూసినట్లైతే, లోయర్ మానేరు డ్యాంలో నీటి మట్టం 5.8 టీఎంసీలు ఉంది. అందులో రెండున్నర టీఎంసీలు సీల్డ్ తీసివేస్తే, మూడున్నర టీఎంసీల నీరు మాత్రమే ఉన్నాయి. ఇప్పటికే బూస్టర్‌పంప్స్ ఆన్ చేశారు కాబట్టి, వెనువెంటనే ఎల్లంపల్లి నుండి మిడ్‌మానేరు, మిడ్‌మానేరు నుండి ఎల్లంపల్లి నీటిని నింపేసి 12 టీఎంసీల నీరు తగ్గకుండా ఈ 3 నెలలు త్రాగునీటికి, సాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క :- అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ పైడి రాకేష్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. ముఖ్యంగా నిజామాబాద్ జిల్లాలో, తెలంగాణలో ఈ రేషన్ బియ్యాన్ని ప్రతిరోజు పది పది టన్నులు నాలుగు నాలుగు లారీల్లో తరలిస్తున్నారు. దీనివల్ల ప్రతి ఊరిలో ప్రతి వీధి వీధిలో మాఫీయా పెరుగుతుంది. ఈ మధ్య కొందరూ 30 తారీఖు నుండి సన్నబియ్యం ఇస్తామని అంటున్నారు. ఉగాది పండగ అంటే స్మగ్లర్లు, మాఫీయా అందరూ పండగ చేసుకుంటారు. ఎందుకంటే, రూపాయికి కొన్న కిలో బియ్యాన్ని 15 రూపాయలకు అక్కడే షాపులో అమ్ముతున్నారు. 15 రూపాయలకు కొన్నవారు 30 రూపాయలకు అమ్ముకుంటున్నారు. ఇది రాష్ట్రానికి బాగా ఉపయోగపడే అంశం అధ్యక్షా. ఈనెల 30 తారీఖు నుండి సన్నబియం ఇస్తామని అంటే, రూపాయికి కొన్న బియ్యాన్ని 40 రూపాయలకు అమ్ముకోవచ్చని స్మగ్లర్లు కలలుకంటున్నారు. దీనిపై ప్రభుత్వం.., అనర్హులకు రేషన్ కార్డులివ్వడం వల్ల ఈ సమస్య ఏర్పడింది. వేలాది కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతుంది. ఆకలితో ఉన్నవారికి బియ్యం ఇవ్వండి. కానీ, అమ్ముకునే వారికి బియ్యం ఇవ్వకూడదని తమద్వారా ప్రభుత్వానికి తెలుపుతున్నాను. ఈనెల 30 తారీఖు నుండి సన్నబియం ఇస్తామని అంటే, రూపాయికి కొన్న బియ్యాన్ని 40 రూపాయలకు అమ్ముకుంటారు. రోజుకు 8 టన్నులు నిజామాబాద్‌లో మహారాష్ట్ర బార్డర్‌లో ఉన్న కొన్ని గ్రామాల్లో బహిరంగంగా బెదిరిస్తున్నారు. కొంతమంది చైతన్యవంతులైన యువకులు రేషన్ బియ్యం అమ్ముకుంటున్న వారిని పట్టుకుంటే, ఏం చేసుకుంటారో చేసుకోండని వారు బెదిరిస్తున్నారు. ప్రతి పౌర సరఫరా దుకాణంలో.., దాని ముందే.., దయచేసి ఇది రాష్ట్రానికి సంబంధించినది. దీనిని అదుపు చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి వేలాది కోట్ల రూపాయలు మిగులుతాయి. సన్నబియ్యం అంటే స్మగ్లర్లంతా పండగ చేసుకుంటున్నారు. దీని వెనకాల చాలామంది రాజకీయ నాయకులున్నారు. రైస్ మిల్లు మెయిన్‌టేయిన్ చేసుకుంటూ, ఈ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసుకుంటూ, ఈ మధ్య కొంతమంది విదేశాలకు పారిపోయారు. మా నిజామాబాద్ జిల్లాలో సుమారు 200 వందల కోట్లు ఎగ్గొట్టి పోయిండు. రాజకీయ నాయకుల ప్రమేయం ఉంది. దాదాపు 20, 30 వేల కోట్ల మంది పేద ప్రజలకు పనికొస్తుంది. దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించి.., ఉగాది నుండి గౌరవ ముఖ్యమంత్రి సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్నారు. ప్రత్యేక కమిటీ వేసి ఏ విధంగా కంట్రోల్ చేస్తారో సీనియర్ మంత్రులు మేధావులతో, అధికారులతో కమిటీ వేసి స్మగ్లింగ్‌ను, మాఫీయాను అరికట్టాలని తమద్వారా కోరుకుంటున్నాను.

శ్రీమతి దనసరి అనసూయ సీతక్క :- అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది.

SRI T HARISH RAO:– I draw the attention of the L.A. Minister Sir, అందరూ సమస్యల గురించి మాట్లాడారు, నేను సభ్యుని గురించి మాట్లాడదామని అనుకుంటున్నాను. ఈ శాసనసభలో క్వశ్చన్ అవర్ అనేది మ్యాండేటరీ అధ్యక్షా. ఏదైనా ఎక్షెప్షనల్ ఉన్నప్పుడే క్వశ్చన్ అవర్ క్యాన్సిల్ చేస్తాము. దురదృష్టం ఏమిటంటే, ఈ సభలో ఒక్క రోజు మాత్రమే క్వశ్చన్ అవర్ పెట్టి ఎత్తివేయడం అనేది చాలా బాధాకరమైన విషయం. క్వశ్చన్ అవర్ అంటే ఏమిటంటే, వెంటనే మనకు సమాధానం వస్తుంది. ఇంకేదైనా క్లారిఫికేషన్ అడిగి ప్రజా సమస్యలు చర్చకు వచ్చేటువంటి అవకాశం ఉంటుంది. దయచేసి క్వశ్చన్ అవర్ అనేది తప్పకుండా పెట్టాలి. ఈరోజు చివరిరోజు దానిపట్ల మా నిరసన..,

రెండో అంశం ఏమిటంటే, జీరో అవర్ అనేది మీరు ఇస్తున్నందుకు చాలా సంతోషం. అందుకు మీకు ధన్యవాదాలు కూడా తెలుపుతున్నాను. కానీ, ఇదొక ప్రహసనంగా మారకూడదు. రూల్ పొజిషన్ ఏమిటంటే, జీరో అవర్‌లో సభ్యులు మాట్లాడిన దానికి ఖచ్చితంగా ప్రభుత్వం నుండి ద్రాతపూర్వకంగా సమాధానం పంపాలి. కానీ, ఇప్పటివరకు గడిచిన ఏడాదిన్నర కాలంలో ఏ జీరో అవర్‌కు కూడా ఒక సమాధానం రావడం లేదు. ఇదేదో మాట్లాడినమంటే, మాట్లాడినట్టు కాదు. మంత్రులు నోట్ చేసుకొని డిపార్ట్‌మెంట్‌కు పంపించి సమాధానం తెప్పించి గౌరవ సభ్యులకు ప్రతి దానిలో సమాధానం వచ్చే విధంగా దయచేసి మీరు, ఎల్ఏ మినిస్టర్ గారు డైరక్షన్ ఇవ్వాలని మీ ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, ప్రధానంగా డిమాండ్స్‌కు సంబంధించిన అంశం వచ్చినప్పుడు వారు లేవనెత్తే ప్రతి

క్వశ్చన్‌పై సమాధానం చెప్పడం జరుగుతుందనే ఉద్దేశంతోనే, సభా సమయం వృథా కాకుండా ఉండాలని ఈ పవిత్రమైన అసెంబ్లీలో కొంతమంది గౌరవ శాసన సభ్యులు సభా సమయాన్ని వృథా చేస్తున్న సందర్భంలో డిమాండ్స్ పరంగా ఎప్పుడు లేని విధంగా రాత్రి 12 గంటల వరకు, ఒంటిగంట వరకు సభను కొనసాగించి ప్రతి ఒక్కరికి అవకాశమిచ్చి, జవాబుదారీతనంతో పని చేయాలని ముందుకు పోతున్నాము. ఈరోజు గౌరవ హరీష్‌రావు గారు లేవనెత్తిన రెండో అంశం జీరో అవర్‌కు సంబంధించి.. మీరు ఇచ్చిన ఆదేశానుసారం మా ప్రభుత్వ అధికారులు అన్నింటినీ నోట్ చేసుకొని సంబంధిత శాఖలకు పంపించడం జరిగింది.

శ్రీ టి.హరీష్ రావు:- (మైకు లేకుండా) ఒక్క ఆన్సర్‌కి కూడా సమాధానం రాలేదు.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- తప్పకుండా మీకు సమాధానాలు వస్తాయి. చీఫ్ సెక్రటరీ గారితో మొన్న జరిగిన సమావేశంలో జీరో అవర్‌కు సంబంధించి సభాపతి గారికి మీరే చెప్పడం జరిగింది. తప్పకుండా ప్రభుత్వ పరంగా సమాధానం పంపించడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలుపుతున్నాను.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు.. మీరు కూడా డైరెక్షన్ ఇవ్వాలని స్పీకర్‌ను కోరగా, స్పీకర్ గారు డైరెక్షన్ ఇవ్వడం జరిగింది.)

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావు గారూ, మీరు అడిగిన ప్రశ్నకు సంబంధించిన అంశం.. అసెంబ్లీ స్టార్ట్ కాకముందే అధికారులను, సీఎస్ గారిని పిలిచి, ఎల్.ఏ మినిస్టర్ గారు, నేను, కౌన్సిల్ ఛైర్మన్ గారు చర్చించి, 15 నెలల ప్రభుత్వ పాలనలో జరిగిన సమావేశాలకు సంబంధించిన జీరో అవర్ అంశాలపై ప్రతి సభ్యునికి సమాధానాలు అందేట్లు చేయాలని చాలా సీరియస్‌గా చెప్పడం జరిగింది.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు స్పీకర్ గారికి ధన్యవాదాలు తెలిపారు.)

శ్రీ కె.ఆర్. నాగరాజు, కె.:- ధన్యవాదాలు అధ్యక్షా, ప్రధానంగా ఎస్ఆర్ఎస్పీ కాకతీయ కెనాల్ డీపీఎం 48 దీనిని వెన్నవరం కాలువ అని కూడా అంటారు. కడియం శ్రీహరి గారు మినిస్టర్‌గా ఉన్నప్పుడు ఈ కెనాల్ రావడం జరిగింది. ఇది ఒక వర్ధన్నపేటకే కాకుండా మహబూబాబాద్ అండ్ డోర్నకల్ ఈ 3 నియోజకవర్గాలకు సుమారుగా కోటి యాభై లక్షల ఎకరాలకు వాటర్ సప్లై అవుతుంది. దీనిని రీ-జనరేషన్ చేయాల్సిన బాధ్యత ఉంది. ఎందుకంటే, గతం అంటే మళ్లీ వారు బాధ పడతారు అధ్యక్షా. పదేళ్ళ పాటు ప్రభుత్వంలో ఉన్నప్పటికీ, పూడిక తీయకపోగ కెనాల్స్‌ను క్లీన్ చేయలేదు. దీనితో వాటర్ పెర్కొలేట్ అయిపోతుంది. కెనాల్ నుండి టెయిలెండ్ వరకు పోలేకపోతున్నాయి కాబట్టి, దయచేసి మీ ద్వారా గౌరవ మంత్రి ఉత్తమన్న గారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది.

11.40 ఉ. శ్రీ ఆది శ్రీనివాస్ (గవర్నమెంట్ విప్):- మాట్లాడేందుకు అవకాశమిచ్చినందుకు తమరికి ధన్యవాదాలు అధ్యక్షా. మా వేములవాడ నియోజకవర్గంలో రెండు కొత్త మండలాలు ఏర్పడ్డాయి. వాటికి ఎమ్మార్వో, ఎండీఓ ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. వేములవాడలో మోడల్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ, సిఐ, ఎస్ఐ కార్యాలయాలకు మరియు ఇతర నివాసాలకు సంబంధించి నిధులివ్వాలని లేఖ ఇవ్వడం జరిగింది. అవి కూడా రావాలని కోరుతున్నాము.

వేములవాడ రాజన్న ఆలయానికి ప్రతిరోజు ఎక్కువ సంఖ్యలో భక్తులు వస్తుంటారు కాబట్టి, మహిళా పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇవ్వాలని, వేములవాడ అర్బన్‌లోని పదకొండు గ్రామాలకు కొత్తగా పోలీస్ స్టేషన్ ఇవ్వాలని, రుద్రంగిలో ఒక ఫైర్ స్టేషన్ కావాలని, అదేవిధంగా మోహన్‌రావుపేట, వల్లంపల్లి, కల్వకుంట్ల, దమన్నపేట, మన్నెగూడెం, ఏ.వి.లింగపేట, దేశాయిపేట వరకు డబుల్ రోడ్డు కావాలని, గంబీర్‌పూర్, తాండ్యాల, రావిలింగంపేట, పసునూరు, గోవింద లింగంపేటకు రోడ్డు కావాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

అధ్యక్షా, ఇక్కడ నిన్నటి రోజు శాసనసభకు సంబంధించి, సాంప్రదాయాలను పక్కన పెట్టి, బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నాయకత్వం చేసిన కార్యక్రమాలను మీ దృష్టికి తీసుకొస్తున్నాను. శాసనసభ జరుగుతున్న సమయంలో

శాసనసభ ఆవరణలో గానీ, శాసనసభ లోపల గానీ స్పీకర్ గారి అనుమతి లేకుండా ఏ కార్యక్రమాలు చేపట్టకూడదని, పార్లమెంట్ రూల్స్ బుక్ Kaul and Shekdharలో ఉన్న దానిని మీకు ఒకసారి చదివి వినిపిస్తాను. At Page No.1152, "It is not permissible to Film or Photograph or sketch the Chamber, while the House is in Session." అంటే శాసనసభ నడుస్తున్న సమయంలో పార్లమెంట్ రూల్స్ ప్రకారం సమావేశాల సమయంలో ఫోటోగ్రఫీ, స్కెచ్ వేయడం వంటి నిషేధాలున్నప్పటికీ, గత పది సంవత్సరాలుగా ప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దలు, మంత్రులుగా పని చేసిన అనుభవం ఉన్న వాళ్ళు, శాసనసభ వ్యవహారాల మంత్రులుగా చేసినవారు శాసనసభ లాబీలో నినాదాలు చేయడం, శాసన సభ జరుగుతున్న సమయంలో ఎమ్మెల్యే ఎంట్రెన్స్ పాయింట్ దగ్గర ధర్నాలు చేయడం, ఆ ఫోటోలన్నింటినీ కూడా ఈ రోజు బయట ప్రపంచంలోకి గ్రూపుల్లో పెట్టి పంపడం అనేది మీకు చూపించడం జరిగింది (ఈ సమయంలో సభలో కొన్ని ఫోటోలు చూపించారు). The Estate అన్న దానిలో వీరు పోస్ట్ చేసిన దాన్ని తప్పు అని నిన్నటి సభలో కూడా చెప్పడం జరిగింది.

అంతేకాకుండా రాత్రిపూట శాసన సభ జరుగుతోంది. పెద్దలు హరీష్ రావు గారు తమ సెల్‌ఫోన్ ద్వారా ఇందులో ఉన్నటువంటి ఫోటోలు కూడా చిత్రీకరించారు. ఇది సభను తప్పు దోవ పట్టించే విధంగా, ఈ రోజు స్పీకర్ గారి ఛైర్ అంటే లెక్క లేదు, గౌరవ ముఖ్యమంత్రి గారంటే ఈర్ష్యా భావము, మా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారి మీద కూడా నిందారోపణలు ఈ ప్రభుత్వాన్ని బద్నామ్ చేయడానికి చేస్తున్న ప్రయత్నాలు తప్ప మాట్లాడితే అబద్ధాలు, మాట్లాడితే సభను తప్పు దోవ పట్టించడం, ప్రజలకు ఈ ప్రభుత్వం పదిహేను మాసాల్లో చేస్తున్నటువంటి కార్యక్రమాలను ఈ సభ ద్వారా నిజాలను ఈ ప్రభుత్వం బయటకు చెప్పే ప్రయత్నంలో, హరీష్ రావు గారు మాట్లాడితే ప్రతీది అబద్ధం, ఈ రోజు వారు మాట్లాడే విధానం కూడా సరైనది కాదని అనేక సార్లు చెబుతున్నపటికీ కూడా, ఈ రోజు శాసన సభ వ్యవహారాలకు సంబంధించి మీరు ఈ రోజు కొరడా కురిపించవచ్చని నేను అనవచ్చో, కాదో కాని మీరు అధ్యక్షా, మీరు ఇప్పటి వరకు బ్రహ్మాండంగా నడుపుతున్నారు, అందరి సభ్యులకు విలువైన సమయాన్ని మీరు ఇస్తున్నారు. నియోజకవర్గసమస్యలతోబాటు, పాలసీల మీదకూడా మాట్లాడే అవకాశం ఇస్తున్నారు.

ఆ పది సంవత్సరాల్లో ఒక్క పాలసీ కూడా లేదు, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అనేక పాలసీలు తీసుకొని ముందుకుపోతున్న క్రమంలో మా గౌరవ మంత్రులు శాసనసభ ద్వారా ప్రజలకు ఈ ప్రభుత్వం యొక్క మేలైన కార్యక్రమాలు చెప్పే సందర్భాన్ని కూడా వాళ్ళు రన్నింగ్ కామెంట్రీ ద్వారా చెప్పే కార్యక్రమం, క్లారిఫికేషన్‌కు అవకాశమిస్తే అబద్ధాలను ప్రజలకు గందరగోళం చేసి తీసుకుపోయే కార్యక్రమాన్ని చేస్తున్నారు. ఇది సరైనది కాదని మీకు చెప్తూ, ఈ రోజు నిన్నటి రోజు జరిగిన దానిపైన మీకు వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగింది. దానిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఈ విషయాన్ని ఎగ్జామిన్ చేసి తగిన నిర్ణయం తీసుకుంటాను.

సభ్యులందరికీ విజ్ఞప్తి. ఇప్పుడు ఏదైతే ఆది శ్రీనివాస్ గారు మాట్లాడారో ఈ సభా సంప్రాదాయాలను, ఈ సభా గౌరవాన్ని, ఈ సభ ప్రతిష్ఠని పెంచాలంటే అలాంటి కార్యక్రమాలను చేయకూడదని చెప్పి నేను మీ అందరికి సభాముఖంగా తెలియజేస్తున్నాను. Zero Hour is over.

MR.SPEAKER:- Now, I will take-up Government Bills.

GOVERNMENT BILL:

THE TELANGANA TRANSPLANTATION OF HUMAN ORGANS (REPEAL) BILL, 2025

MR. SPEAKER: Now, I request the Minister for Health, Medical and Family Welfare to move the motion:

SRI C.DAMODAR RAJANARASIMHA (MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE):- Hon'ble Speaker Sir, I beg to move:

"That sub-rule(4) of Rule 90 and the Rules of 97, 98 and Second Proviso to 99 of Rules of Procedure and Conduct of Business in Telangana

Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to "The Telangana Transplantation of Human Organs (Repeal) Bill, 2025" listed in the Agenda for today, the 27th March, 2025 for Introduction, Consideration and Passing."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the sub-rule(4) of Rule 90 and the Rules of 97, 98 and Second Proviso to 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to:

The Telangana Transplantation of Human Organs (Repeal) Bill, 2025" listed in the Agenda for today, the 27th March, 2025 for its Introduction, Consideration and Passing."

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the sub-rule (4) of Rule 90 and the Rules of 97, 98 and Second Proviso to 99 are suspended for the time being in its application for the aforesaid Bill.

Now, I request the Minister for Health, Medical and Family Welfare to move the Motion for leave to introduce "The Telangana Transplantation of Human Organs (Repeal) Bill, 2025."

SRI C. DAMODAR RAJANARASIMHA: (MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE):- Hon'ble Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce "The Telangana Transplantation of Human Organs (Repeal) Bill, 2025."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Transplantation of Human Organs (Repeal) Bill, 2025, be introduced."

Those who are for the Motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is introduced.

MR. SPEAKER:- Now, I request the Minister for Health, Medical and Family Welfare to move the Motion for taking into consideration of "The Telangana Transplantation of Human Organs (Repeal) Bill, 2025."

SRI C.DAMODAR RAJANARASIMHA: (MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Transplantation of Human Organs, (Repeal) Bill, 2025, be taken into consideration."

MR. SPEAKER:- Motion moved. Now Discussion on the Bill.

Minister for Health, Medical and Family Welfare may explain the salient features of the Bill.

SRI C.DAMODAR RAJANARASIMHA:- (MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE):- Hon'ble Speaker Sir,

"The Andhra Pradesh State enacted the Andhra Pradesh Transplantation of Human Organs Act, 1995 (Act No.24 of 1995), which was in force in the combined State of Andhra Pradesh as on 02.06.2014, has been adopted to the State of Telangana vide G.O.Ms.No.34, Dated 25.05.2016 Health, Medical and Family Welfare Department, under Section 101 of the Andhra Pradesh Re-organization Act, 2014 (Central Act, No.6 of 2014).

The Transplantation of Human Organs and Tissues Act, 1994 (Central Act, No.42 of 1994) was enacted by the Parliament of India on 8th July, 1994. The Central Act, came into force w.e.f. 4th February, 1995, in the States of Goa, Himachal Pradesh, Maharashtra and all the Union Territories. Thereafter, it has been adopted by several States except the States of

Jammu and Kashmir and Andhra Pradesh which have enacted their own Legislation to regulate transplantation of human organs vide Notification No.S.O.80(E), dated the 4th February, 1995, vide Gazette of India, Extraordinary, Par-II, Sec.3(ii). The main purpose of the Act, is to regulate the removal, storage and transplantation of human organs for therapeutic purposes and to prevent commercial dealings in human organs.

The Telangana Transplantation of Human Organs Act, 1995 (Act No.24 of 1995) is in force in the State of Telangana, for the regulation of removal, storage and transplantation of human organs for therapeutic purposes and for the prevention of commercial dealings on human organs made on the similar lines of the Transplantation of Human Organs Act, 1994 (Central Act, No.42 of 1994.)

The Central Act, was further amended in 2011 regulating the transplantation of tissues of the human body and is now comprehensively addresses various aspects.

The Central Act has not been adopted by the State of Telangana and it is expedient to adopt the Central Act, in its entirety, for the purposes of curbing commercial transactions in organ transplant in the State.

The Government of Telangana have decided to adopt the Transplantation of Human Organs and Tissues Act, 1994 (Central Act, No.42 of 1994), in its application to the State of Telangana under Clause (1) of Article-252 of the Constitution of India.

To that effect, the resolution for said adoption has been passed by the Legislative Assembly on 24.03.2025 and the Council on 26.03.2025 and the same has been published in Part-I, Extraordinary issue of the Telangana Gazette, vide Gazette No.1038, dated 26.03.2025.

Subsequent to the adoption of Transplantation of Human Organs and Tissues Act, 1994 to the State of Telangana, the purpose of the Telangana Transplantation of Human Organs Act, 1995 (Act No. 24 of 1995) has become obsolete.

Therefore, it is proposed to repeal the Telangana Transplantation of Human Organs Act, 1995 (Act No.24 of 1995) in its application to the State of Telangana so as to apply the provisions of the Transplantation of Human Organs and Tissues Act, 1994 (Central Act, No.42 of 1994) to the State of Telangana.

This Bill seeks to give effect to the above decision."

11.50 ఉ. **శ్రీ టి. హరీష్ రావు (సిద్ధిపేట) :-** అధ్యక్షా, గౌరవనీయులు ఆరోగ్య మంత్రి గారు రాజనరసింహా గారు తెచ్చిన ఈ బిల్లును బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తోంది, సంపూర్ణంగా సమర్థిస్తోంది. ఈ బిల్లు ముఖ్యంగా రాష్ట్రంలో ఎంతో మంది కిడ్నీ, లివర్ అదేవిధంగా వేరియస్ అవయన మార్పిడి కోసం ఎదురుచూస్తున్న వాళ్లకు త్వరితగతిన ఆర్గాన్స్ పొందడానికి ఫెసిలిటేట్ చేస్తుంది. ముఖ్యంగా ఈ రాష్ట్రంలో ఇప్పటికీ 3724 మంది ఆర్గాన్ కోసం దరఖాస్తు చేసుకొని బ్రెయిన్ డెడ్ కేసు ఏదైనా దొరికితే ఆర్గాన్ దొరుకుందేమోనని ఎదురుచూస్తున్నారు. అటువంటి వాళ్లకు ఇది ఎంతో రిలీఫ్ ఇస్తుంది. ముఖ్యంగా ఇంతకు ముందు పిల్లలకు తల్లిదండ్రుల నుంచి ఇవ్వవచ్చు, తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వచ్చు, లేకపోతే బ్రదర్ అండ్ సిస్టర్స్ ఇచ్చేవరకే డొనేషన్ ఫెసిలిటీ ఉండేది. ఈ బిల్లు ద్వారా ఏమవుతుందంటే, గ్రాండ్ పేరేంట్స్, గ్రాండ్ చిల్డ్రన్‌కి కూడా డొనేట్ చేయడానికి ఈ బిల్లు మనకు ఫెసిలిటేట్ చేస్తుంది.

రెండవది, స్వాప్.. సపోజ్, మన కుటుంబ సభ్యుల బ్లడ్‌గ్రూప్ కుదరలేదు, ఇంకొకరి కుటుంబ సభ్యులకు కూడా బ్లడ్ గ్రూప్ కుదరట్లేదు అప్పుడు వాళ్లది వీళ్లు , వీళ్లది వాళ్లు తీసుకొనేవిధంగా అంటే స్వాప్ చేయడం ద్వారా కూడా ఈ ఆర్గాన్ డొనేషన్‌కు ఫెసిలిటేట్ చేస్తుంది. మొన్న ఈ మధ్య మనం చూశాము.హైదరాబాద్‌లో కిడ్నీ రాకెట్‌ను చూశాము. అటువంటి దానిని కఠినమైన చర్యలు తీసుకోవడానికి, అటువంటిదానిని నిరోధించడానికి ఈ బిల్లులో కఠినమైన చట్టాలు పెట్టారు. ఇది చాలా మంచి నిర్ణయం. We welcome. బ్రెయిన్ డెడ్ విషయంలో ఇంతకుముందు ఓన్లీ న్యూరాలజీ, న్యూరోసర్జరీ డాక్టర్లు మాత్రమే డిక్లేర్ చేయాలని

ఉండేది, ఇక్కడ కొంచెం మరింత సింప్లీఫై చేశారు. బ్రెయిన్ డెడ్ డిక్లరేషన్ విషయంలో మనకు anesthetician కానీ, physician కానీ or MBBS doctor, trained MBBS doctorని మనం ఆథరైజ్డ్ డాక్టర్‌గా మనం డిక్లేర్ చేస్తే వాళ్లు కూడా బ్రెయిన్ డెడ్‌ని డిక్లేర్ చేయవచ్చు . అప్పుడు ఏమవుతుందంటే, ఆబ్రెయిన్ డెడ్ డిక్లరేషన్ జరిగి వెంటనే మనం అతనిని తీసుకొచ్చి అతని యొక్క ఆర్గాన్స్ మనం తీసుకోగలిగితే మరో పది మందికి ప్రాణం పోయచ్చు. ఒకరు చనిపోతూ పది మందికి ప్రాణదానం చేసే గొప్పకార్యక్రమం ఇది. మనం ఎవరిమైనా దీనిని వెల్‌కమ్ చేస్తారు. ముఖ్యంగా మన రాష్ట్రం చాలా బాగా చేసింది. నేను మీ దృష్టికి కూడా తేవాలి.

ఇంతకు ముందు జీవన్‌దాన్ అనే కార్యక్రమం పేరు మీద మన తెలంగాణ రాష్ట్రంలో చేశాము. అది ఇప్పుడు ఇంకింత ఫెసిలిటేట్ అవుతుంది. గతంలో మీరు చూస్తే 2013లో189 organ transplants మన రాష్ట్రంలో జరిగితే, బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2014లో233, 2015లో 364, 2016లో 411, 2017లో 563, 2018లో 573, 2019లో 469, 2020 కరోనా సంవత్సరంలో 257, 2021లో 616, 2022లో 716, 2023లో 729, 2024లో 725 organ transplants జరిగాయి. భారతదేశంలో అత్యధిక transplants చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం కేంద్రప్రభుత్వం నుంచి అనేక అవార్డులు గతంలో పొందింది. అంటే బిఆర్ఎస్ హయాంలో ప్రాణాలను కాపాడటానికిమేము చాలా కృషిచేశాము. వరుసగా నాలుగైదు సంవత్సరాలు best state in doing transplants లో తెలంగాణకు అవార్డులు రావడం కూడా జరిగింది.

మన ప్రభుత్వ ఆసుపత్రులు ఎంత బాగా పని చేస్తాయో ఇక్కడ చాలా మందికి తెలియదు. జనరల్‌గా ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ అంటే ఒకప్పుడు అమెరికాకు, లండన్‌కు లేకపోతే కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లేవారు. కానీ మన తెలంగాణలో ప్రభుత్వ ఆసుపత్రులలో 609 ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్స్ చేశాము. నిమ్స్, ఉస్మానియా, గాంధీ వంటి మన ప్రభుత్వ ఆసుపత్రులలో 609 ట్రాన్స్‌ప్లాంట్స్ చేశాము. ఇక్కడ ఇంకొక విషయం నేను చెప్పాల్సిందేమంటే, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ అంటే చాలా కాస్ట్‌లీగా మనం భావిస్తాము. అది కిడ్నీ, లివర్, హార్ట్ ,లంగ్ కానీ ఇవి చాలా కాస్ట్‌లీ. ఇది పెద్దవాళ్లు మాత్రమే చేసుకోగలుగుతారు. పేదవాళ్లు చేసుకోలేరని అందరం భావిస్తూ ఉంటాము. కానీ గౌరవనీయులు కేసీఆర్‌గారి నాయకత్వంలో మేము ఈ ట్రాన్స్‌ప్లాంట్స్ అన్నీ ఒక్క రూపాయి లేకుండా ఆరోగ్యశ్రీ క్రింద 577 ట్రాన్స్‌ప్లాంట్స్ మా ప్రభుత్వంలో చేశాము. దాదాపు రూ.20లక్షలు ఖర్చు అయ్యే ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్‌ను నయాపైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా చేసిన విషయాన్ని మీ ద్వారా వారి దృష్టికి తెస్తున్నాను.

కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్ అయితే , ట్రాన్స్‌ప్లాంట్ అయిన తర్వాత వాడే మందులు కూడా చాలా కాస్ట్‌లీ ఉంటాయి. సంవత్సరం పాటు ఆ మందులు కూడా ఉచితంగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇవ్వడం జరిగింది. ఈ బిల్లుకు సంబంధించి మంత్రిగారికి నేను ఒక చిన్న సూచన ఇవ్వాలనుకుంటున్నాను. ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్లు బ్రెయిన్ డెడ్ అయి వాళ్లు డొనేట్ చేయాలి. జనరల్‌గా యాక్సిడెంట్స్‌లో కానీ న్యూరాలజీ సమస్య వల్ల బ్రెయిన్ డెడ్ అవుతుంటారు. బ్రెయిన్ డెడ్ అయిప్పుడు కొన్ని misconceptions ఉంటాయి. చనిపోతున్న సందర్భంగా వెంటనే పేరెంట్స్ కానీ అతని కుటుంబ సభ్యులు డెసిషన్ తీసుకొని ఆర్గాన్స్ తీసుకోండంటే మరో పది మందికి ప్రాణం పోయవచ్చు. To encourage them.. గతంలో మేము ఏమి చేసేవాళ్లమంటే వాళ్ల ఫ్యామిలీ మెంబర్లను పిలిచి ఒక శాలువా కప్పి వాళ్లకు సన్మానం చేసి వాళ్లను గౌరవించే విధంగా కొంచెం ప్రయత్నం చేశాము. ఈ బిల్లు వస్తోంది కాబట్టి, రూల్స్‌లో ఇంకా రెండు మూడు సూచనలు నేను ఇవ్వాలనుకుంటున్నాను. వీలైతే ఆర్గాన్ డొనేషన్ చేసిన ఆ డెడ్ బాడీకి ప్రభుత్వం అధికారికంగా వాళ్ల అంత్యక్రియలు జరిపేటట్లు ,లేదా ఒక ఎమ్మార్వో పోవడం, కలెక్టర్ పోవడం, లోకల్ ఎమ్మెల్యేగారు వెళ్లి కొంచెం respectful గా చేస్తే ఇంకా మనం దీన్ని ఎంకరేజ్ చేసినవాళ్లమౌతాము. ఎలాగో బ్రెయిన్ డెడ్ అయిపోయింది

ఆ మనిషి కాపాడుకోలేము. కానీ తాను మరో పది మందికి ప్రాణం ధారపోయగలుగుతాడు కనుక ఆ కుటుంబం సభ్యులు ఒక మంచి నిర్ణయం తీసుకోవాలంటే వాళ్లను ఎంకరేజ్ చేసే విధంగా ఉండాలి. ఒకవేళ వాళ్లు పేదవాళ్లు అయితే ఇందిరమ్మ ఇండ్లు క్రింద డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇద్దాము. వాళ్ల పిల్లలను గురుకుల పాఠశాలలో ఉచితంగా చదివించే కార్యక్రమం చేద్దాము. లేదా వాళ్ల కుటుంబ సభ్యులకు ఏదైనా హెల్త్ ఇన్సూరెన్స్ లాంటిది ఇచ్చే ఆలోచన చేయండి. లేదా అంత్యక్రియలన్నా ప్రభుత్వపరంగా గౌరవంగా చేస్తామంటే మరింత మంది ముందుకు వచ్చి రాష్ట్రంలో ఎంతోమంది ప్రాణాలు కాపాడడానికి అవకాశం ఉంటుంది. నాకున్న సమాచారం మేరకు దాదాపు 3700 మంది ఆర్గాన్స్ కోసం బిక్కుబిక్కున ఎదురుచూస్తున్నారు. అంటే వాళ్లు పాపం దొరుకుతుందా, దొరకదా అని కుటుంబసభ్యులు ఇవ్వలేని పరిస్థితుల్లో ఇలాంటి బ్రెయిన్‌డెడ్ వాళ్ల కోసం ఎదురు చూస్తుంటారు. ఈ డెసిషను నేడు గ్రాండ్ పేరెంట్స్‌కు గ్రాండ్ చిల్డ్రన్ ఇవ్వచ్చు, స్వాప్ వచ్చింది. ఇది తప్పకుండా ఉపయోగకరంగా ఉంటుంది. ఇంకా ఇలాంటి కొంత ఎంకరేజ్‌మెంట్ మంత్రిగారు ప్రపోజ్ చేయగలిగితే ఈ రాష్ట్ర ప్రజలకు మరింత మేలు జరుగుతుంది. ఇప్పటికే ఆర్గాన్ డొనేషన్‌లో తెలంగాణకు దేశంలో మంచిపేరు ఉంది. దీనిని కొనసాగించాలని, మరింత బాగా ముందుకు తీసుకొనిపోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కల్వకుంట్ల సంజయ్ :- అధ్యక్షా, ధన్యవాదాలు. చాలా వరకు సీనియర్ శాసనసభ్యులు అన్ని విషయాలు చెప్పారు. రెండు,మూడు చిన్న సూచనలు మంత్రిగారికి తెలియజేస్తున్నాను. కొంత బిల్లులో గ్రాండ్ పేరెంట్స్‌కు గ్రాండ్ చిల్డ్రన్.. ఆర్గాన్ ప్లాంటేషన్ చేసినప్పుడు ఎప్పుడైనా ఏజ్‌కి సర్టెన్ లిమిట్ ఉంటుంది. దీంట్లో మనం జాగ్రత్త పడాల్సి వస్తుంది.రెండవది declaration of brain dead.. దానిని కూడా హరీష్‌రావుగారు వివరించారు. అది మంచిదే. జనరల్‌గా ఈ బ్రెయిన్ డెడ్‌ను డిక్లేర్ చేయడంలో చాలా వరకు పేషేంట్లకు, డాక్టర్లకు మధ్యలో చాలా వ్యత్యాసం ఉంటుంది. మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే we should educate the patient, similarly guidelinesని బాగా కఠినంగా అవలంబిస్తే రేపొద్దున దాని వల్ల వచ్చే సమస్యలు రాకుండా ఉంటాయని మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే same time ఇప్పుడే హరీష్‌రావుగారు చెప్పినట్లు ఇవాళ దేశంలో తెలంగాణ రాష్ట్రం అవయమార్పిడిలో నెం.1గా ఉన్నది. దానిని ముందుకు తీసుకొనివెళ్లాలి. మేము ఎమ్‌బిబిఎస్ చదువుతున్నప్పుడు కూడా ఊహించనిది, heart and lung transplantation కూడా నేడు జరుగుతున్నది. మొన్న కోవిడ్ అప్పుడు కూడా చూశాము. Lung transplantation వల్ల ఎంతో మంది ప్రాణాలు కాపాడగలిగాము. మీ ద్వారా మంత్రి గారు దీనిని ఇంకా మంచిగా ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నాను.

12.00 మ. | డా. పాల్వాయి హరీష్ బాబు :- అధ్యక్షా, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విషయంలో స్టేట్ బిల్లును రిపీల్ చేసి సెంట్రల్ యాక్ట్‌ని అడాప్ట్ చేసుకుంటున్న సందర్భంగా ఈ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను. As a doctor, as an orthopedic surgeon, I always feel Organ transplantation in the State of Telangana should be promoted in a big level. పెద్దఎత్తున అవయవ దానాన్ని మనం ప్రమోట్ చేయాల్సిన అవసరం ఉంది. ఇదివరకే liver, kidney, heart, lungs, cornea in the eye, even skin.. ఏదైనా ప్రమాదంలో గానీ, మంటల్లో కాలినప్పుడు గానీ స్కిన్ లాస్ అయితే చనిపోయిన వ్యక్తి నుంచి స్కిన్ తీసుకొని స్కిన్ లాస్ అయిన వ్యక్తికి అతికించే ట్రాన్స్‌ప్లాంటేషన్ టెక్నాలజీ కూడా ఉంది. కాబట్టి, దీనిని పెద్దఎత్తున ప్రమోట్ చేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది, పబ్లిక్‌లో కూడా అవగాహన పెరగాలి. ఎందుకంటే, ఇది ఒక్కరితో, ఇద్దరితో ముగిసే కథ కాదు. మొత్తం సమాజంలో అవయవ దానం మీద పెద్దఎత్తున చర్చ జరగాలి. దానివల్ల ఎటువంటి దుష్పరిణామాలు కానివ్వండి, చాలామంది ఏమనుకుంటారంటే, ఒక eye lid డొనేట్ చేస్తే, they think that it will disfigure the face, but it's not true. ఎల్.వి. ప్రసాద్ హాస్పిటల్‌వాళ్లు పెద్దఎత్తున, they have been doing cornea transplantation for a long time. చిన్న పిల్లల్లో కార్నియా చెడిపోతది అధ్యక్షా. ఎందుకంటే, childhood infectionsతోటి, ఆ గుడ్డుమీద ఏదైతే స్కిన్ టైప్ ఆఫ్ మెటీరియల్ ఉంటుందో ఆ కార్నియా

చెడిపోవడం వల్ల, చూపు మందగించడంతో ఆ కార్నియా తీసివేసి, ఈ cadaveric ఏదైతే డెడ్‌బాడీ నుండి ఆ కార్నియా తీసి దానిమీద అతికిస్తే బ్రహ్మాండంగా చూపును మళ్లీ వాళ్లకు ప్రసాదించవచ్చును. అట్లనే Alaknanda hospitals type of incidents, అట్లనే kidney rackets, organ transplantation rackets, organ trading దీనిని కూడా అరికట్టాల్సిన అవసరం ఉంది. చాలామంది నిరుపేదలను ఈ బ్రోకర్స్, మధ్యవర్తులు lure చేస్తున్నారు. వారిమీద నిరంతరం నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది.

గతంలో మంత్రిగా పని చేసినటువంటి హరీష్ రావు గారు చెప్పారు. జీవన్‌దాన్ ప్రోగ్రాంలో చాలావరకు we have achieved a sizeable target అని చెప్పడం జరిగింది. In NIMS, Jeevandan programme has been a successful role model Sir. తక్కువ ఖర్చుతోటి చాలా పెద్దఎత్తున సహాయం చేయవచ్చు. ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుండి మేము ఎంతోమందికి ఎల్.ఒ.సి.లు కూడా ఇప్పించాము. ఆరోగ్యశ్రీ కింద కూడా ఈ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ జరుగుతుంది కాబట్టి, రక్త సంబంధీకులె కాకుండా, కొత్తగా swap technique వీరినుండిసరిపోకపోతే ఇంకో కుటుంబం నుండి తీసుకోవడం కానివ్వండీ, గ్రాండ్ పేరెంట్స్ నుండి తీసుకోవడం కానివ్వండీ. ఇవన్నీ సెంట్రల్ యాక్ట్‌లో పొందుపరచారు. వాటిని ఈ సందర్భంగా మనం అడాప్ట్ చేసుకుంటున్నాము. ఖర్చు కూడా కొద్దిగా ఎక్కువగా ఉంది. కార్పొరేట్ ఆసుపత్రుల్లో చూసుకుంటే కొన్ని ట్రాన్స్‌ప్లాంట్స్‌కి 20, 30 లక్షల రూపాయల ఖర్చు అవుతుంది. ఖర్చు కూడా తగ్గాల్సిన అవసరం ఉంది. As the numbers grow up, నెంబర్స్ పెరుగుతా ఉంటే ఖర్చు కూడా తగ్గుతుంది. కాబట్టి, ఒక ఉద్యమ స్ఫూర్తితో ఈ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విషయంలో మనం పని చేయాల్సిన అవసరం ఉంది. అట్లాగే నిమ్స్ ఆసుపత్రిలో కొంత ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. Wait list చాలా ఉంది. కాబట్టి, వాటిని కూడా సార్ట్ అవుట్ చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

అట్లాగే ఈ ఆపరేషన్ థియేటర్ ఎట్లా ఉంటుందంటే, ఒక డోనర్ ఆపరేషన్ థియేటర్, లైవ్ ఆపరేషన్ థియేటర్ ఉంటుంది. అంటే, బ్రతికున్న మనిషి నుండి తీసే ఆర్గాన్ ఒకటి ఉంటుంది. చనిపోయిన వ్యక్తి నుండి తీసే ఆర్గాన్ ఇంకోటి ఉంటుంది. దానిని లైవ్ ట్రాన్స్‌ప్లాంట్ అంటారు. దీనిని cadaveric transplantation అంటారు. రెండు ఆపరేషన్ థియేటర్స్ కలిసే ఉంటాయి. ఇందులో నుండి ఒక ఆర్గాన్ తీసి, ఆ కిడ్నీనో, లివరో తీసి ఈ పక్క నున్న ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకువెళ్లి ఆ పేషెంట్‌కి అమర్చే ప్రక్రియ. అది చాలా శ్రమతో కూడుకున్న సమస్య, చాలా శ్రమతో కూడుకున్న వ్యవహారం. పెద్దఎత్తున 8 గంటలు, 10 గంటలు, 12 గంటలు, 15 గంటలు అట్లా టీమ్, టీమ్స్‌గా ఫాం అయి, బ్యాచ్, బ్యాచ్‌లుగా డాక్టర్లు వెళ్లి ఆపరేషన్‌లో పాలుపంచుకుంటారు. అది చాలా కష్టతరమైన ఇష్యూ అయినా కూడా మన Hyderabad is the medical hub. ఇవాళ్ల, అంతర్జాతీయ మెడికల్ టూరిస్టులను కూడా మనం ఆకర్షిస్తున్న క్రమంలో పెద్దఎత్తున ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు మనందరం సహకరించాలి. తద్వారా ఇది ప్రజల్లో ఒక నినాదంగా మారాలని మనస్ఫూర్తిగా ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు.

డా. కవ్వంపల్లి సత్యనారాయణ (మానకొండూరు):- అధ్యక్షా, ట్రాన్స్‌ప్లాంటేషన్ విషయంలో సెంట్రల్ పాలసీని అడాప్ట్ చేసుకునే అంశంపై మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, అన్ని దానాల్లోకెల్లా అవయవ దానం చాల గొప్పది. ఈరోజు మన మాజీ మంత్రి గారు చెప్పినట్లు, అవయవ దానం అనేది ఈరోజే జరగడం లేదు. CMC Vellore‌లో మొట్ట మొదటిసారి 1964లో కిడ్నీ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ జరిగింది. ఆ తరువాత గొప్ప చారిత్రాత్మకమైన ఆసుపత్రి అయిన ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో 1964లో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ కార్యక్రమం జరిగింది. ఇది ఇప్పుడే ఏమి గొప్పగా జరగడం లేదు. కాకపోతే కొన్నిసార్లు దాంట్లో failures, rejections కూడా అయ్యాయి. కొత్తగా మనం ఇక్కడ సెంట్రల్ యాక్ట్‌ను అడాప్ట్ చేసుకున్నాం. ఈ అవయవ మార్పిడీ కొంత ఖర్చులతో కూడుకున్నది. 1964 తరువాత మళ్లీ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ మొదలయింది. లివర్ ట్రాన్స్‌ప్లాంట్‌ను డాక్టర్ మధు అని All India Institute

of Medical Sciencesలో MCh, ఉస్మానియాలో తాను యం.ఎస్. చేసి ఈ అవయవ మార్పిడీ విషయంలో నిరుపేదలకు తాను స్వంతంగా ఖర్చు చేసిన నిధుల కొరకు ఆర్థిక శాఖ, వైద్య శాఖలకు తిరిగేవాడు. నిజంగా చెప్పాలంటే, post operationకు ఉపయోగించే మందుల కొరకు కూడా డబ్బులు లేనటువంటి నిరుపేద పేషెంట్స్‌కి తాను చాలా సహాయం చేశారు. నిజంగా హ్యాట్సాఫ్ టు డాక్టర్ మధు. ఆయన ఎన్నో liver transplantations చేశాడు. వాటిలో చాలావరకు విజయవంతం అయ్యాయి. అందులో కొన్ని విఫలమవుతూనే ఉంటాయి. కాబట్టి, అవయవ దానాన్ని మనం ప్రోత్సహించాలి. ఎందుకంటే, కొవిడ్ సమయంలో in lungs, fibrosisకి చాలా ట్రాన్స్‌ప్లాంట్ చేశాం. కానీ, సక్సెస్ రేటు చాలా తక్కువగా ఉన్నది. కాబట్టి, మన తెలంగాణలో సక్సెస్ రేట్‌ను ఏవిధంగా పెంపొందించాలో రీసెర్చ్ జరగాల్సిన అవసరం ఉంది.

నిన్న, మొన్న రోబోటిక్ ట్రాన్స్‌ప్లాంట్ చేస్తున్న విషయం మన చూస్తున్నాము. ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రిలో కాకుండా, డా.రాంరెడ్డి గారి ఆధ్వర్యంలో వారి బృందం మన నిమ్స్ వైద్యులు, నిమ్స్‌లో ట్రాన్స్‌ప్లాంట్ చేస్తున్నట్లుగా వార్తా పత్రికల్లో పెద్ద అక్షరాలతో ఇచ్చినారు. ఎందుకంటే, ప్రభుత్వ ఆసుపత్రుల్లో విజయవంతంగా ట్రాన్స్‌ప్లాంట్ జరుగుతోంది. With success rate, when compared to cost effective and success rate, మన దగ్గర చేసినప్పటికీ చాలా అవుతా ఉన్నాయి.

కాబట్టి, వాటిని ప్రోత్సహించే విధంగా మన ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరుతున్నాను. అలాగే, ముఖ్యంగా ఈరోజుల్లో pancreatic transplantation అవసరముంది. అది చాలా ముఖ్యం. మనదగ్గర కొంతమంది డాక్టర్లు అందులో శిక్షణ పొందిన వారు ఉన్నారు. కాబట్టి, ఈ అవయవ దానంలో దీనిని కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు మనం కార్నియా నుండి, చర్మం నుండి మొదలుపెడితే heart transplant, liver transplant, kidney transplant, ఇప్పుడు pancreatic transplantation also ఎందుకంటే, ఇప్పుడు మనం డయాబెటిక్ చూస్తా ఉన్నాం. అదేవిధంగా pancreatic cancers చూస్తున్నాము. వీటన్నింటికీ కూడా ప్రజల్లో అవగాహన కల్పించి ఈ అవయవ దానాన్ని ప్రభుత్వ పరంగా ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలి. గతంలో ప్రభుత్వ పరంగా అవయవ దాన కమిటీ కూడా ఉండేది. ఆ కమిటీలో స్వంత రిలేటీవ్స్ మాత్రమే అవయవ దానం చేయవచ్చనే నిబంధన ఉన్నది. ఎందుకంటే కొన్నిసార్లు ఎవర్నో తీసుకువచ్చి బ్లడ్ రిలేటీవ్స్ అని అమ్ముకునే పరిస్థితి ఉండేది. దానిని భట్టి, మన దగ్గర కాకుండా శ్రీలంకకు పోవడమో, బంగ్లాదేశ్‌కి వెళ్లడమో లేకపోతే వేరే ప్రాంతాల్లో అవయవ దానం చేసుకొని వచ్చి ఇక్కడ కొంత సఫరై చనిపోయిన వాళ్లు ఉన్నారు. అట్లాంటిది కాకుండా మనదగ్గరనే అవయవ దానాలు ఎక్కువగా కావాలంటే మన ప్రభుత్వం తప్పకుండా మంచి బడ్జెట్‌ను కేటాయించి, పేద ప్రజల కోసమే ఈయొక్క ప్రభుత్వ ఆసుపత్రులున్నాయని, అక్కడ మంచి స్టాఫ్‌ను ఇంప్రూవ్ చేసి మంచి థియేటర్లు, laminar flow theatre ఇంకేనా థియేటర్లు ఏర్పాటు చేస్తారో వాటిని కూడా చేసి పేద ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందనే రీతిలో తప్పకుండా అవయవ దానాన్ని ప్రోత్సహించే విధంగా ప్రచారం కల్పించాలని మన వైద్య శాఖ మంత్రివర్యులు గానీ, ఆర్థిక శాఖా మాత్యులను నేను కోరుతున్నాను. బ్రెయిన్ డెడ్ అయిన వాళ్లకైనా ఎక్కడున్నా cadaveric, live గానీ, లేకపోతే brain dead patients గానీ, ఈ మూడు రకాలుగా డొనేట్ చేసే విధంగా ప్రజలను మనం ప్రోత్సహించాలి. ప్రజలను ప్రోత్సహిస్తే వారు ముందుకు వచ్చి అవయవ దానం చేస్తారు. జీవన్ దాన్ ప్రోగ్రాంలో ఇప్పటికే వందల మంది రిజిస్ట్రేషన్ చేసుకొని ఉన్నారు.

12.10 మ. వాళ్ళు ప్రతి ఒక్కరూ కూడా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి, మనం ఈ బ్రెయిన్‌డెడ్ పేషెంట్లను... ఎంకరేజ్ చేసేవాళ్ళను కూడా మనం తప్పకుండా ప్రోత్సహించినట్లైతే, హరీష్‌రావు గారు చెప్పినట్లు కొన్ని ప్రోత్సాహకాలు, ఇందిరమ్మ ఇళ్ళే గానీ, వాళ్ళ కుటుంబంలో ఒక ఉద్యోగమేగానీ.. వేరే విధంగా ఇస్తే, దానికి కూడా వాళ్ళు సహకరించి అవయవ దానం ఇంకా ఎక్కువై ట్రాన్స్‌ప్లాంట్స్ ఈజీగా అవుతాయని తెలియజేస్తూ, ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

డాక్టర్ జాటోత్ రామ్‌చందర్ నాయక్ (గవర్నమెంట్ విప్):- ధన్యవాదాలు అధ్యక్షా. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వానికి, ఆరోగ్యశాఖామాత్యులు దామోదర రాజనరసింహ గారికి, అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, పెద్దలు రేవంత్‌రెడ్డి గారికి... ఈ ఆర్గాన్ డొనేషన్ కొరకు వారు బిల్లుని పెట్టినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

జనాభా పెరుగుతున్న కొద్దీ, మనుషులలో రోగాలు, ప్రమాదాలు కూడా బాగా పెరిగిపోతున్నాయి. కాబట్టి, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ మరియు ఆర్గాన్ డొనేషన్ మీద ప్రజలకు ఒక అవగాహన, అదేవిధంగా వారికి ప్రోత్సాహకాలను తప్పకుండా పెంచాల్సిన అవసరమున్నది. అదేవిధంగా గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్స్‌లో కాస్ట్ ఎఫెక్టివ్ సర్జరీలు... మొన్న నిమ్స్‌లో గుండె, లివర్ రెండూ ఒకేరోజు ఒకే వ్యక్తికి సైమల్టేనియస్‌గా చేసిన ట్రాన్స్‌ప్లాంటేషన్ సక్సెస్ అయ్యింది. కాబట్టి, నిమ్స్, ఉస్మానియా, గాంధీ లాంటి ఆసుపత్రులలో, భవిష్యత్తులో టిమ్స్‌లాంటి ఆసుపత్రులలో ఈ డిపార్ట్‌మెంట్‌ని ఇంకా డెవలప్ చేస్తూ, వాటి మీద రీసెర్చ్ జరగవలసిన అవసరముందని కోరుతున్నాను.

యంగ్‌స్టర్స్ ఎక్కువగా ప్రమాదాలలో బ్రెయిన్‌డెడ్ అవుతున్నారు. ఒక వ్యక్తి చనిపోతే ఆ మనోవేదన వారి కుటుంబానికి మిగలకుండా, వారి ఆర్గాన్స్‌ని డొనేట్ చేస్తే, పదిమందిలో ఆ వ్యక్తి బ్రతికే ఉంటాడనే ఒక ఆలోచనను మనం వారి కుటుంబసభ్యులలో కల్పించగలిగితే, తప్పకుండా ఆర్గాన్ డొనేషన్‌ను ఇంప్రూవ్ చేయగలుగుతామని తెలియజేస్తున్నాను. ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ దానం నాగేందర్ (ఖైరతాబాద్):- థ్యాంక్యూ సార్. ఈ ఆర్గాన్ డొనేషన్ విషయం గతంలో కూడా చాలా సందర్భాలలో చర్చకు వచ్చింది. కొంతమంది ఫ్యామిలీమెంబర్లు డొనేట్ చేయాలని.. ఈరోజు కూడా పత్రికల్లో బ్లడ్‌రిలేషన్స్ ఉన్నవారు ఇచ్చేందుకు అవకాశం ఉందని టైమ్స్ ఆఫ్ ఇండియాలో, డెక్కన్ క్రానికల్ పేపర్లలో వచ్చింది.

గతంలో కూడా కేసీఆర్ గారున్నప్పుడు, నాలుగు హాస్పిటల్స్ హైదరాబాద్ సరౌండింగ్స్‌లో... ఎందుకంటే, జిల్లాలలో ఎక్కడైనా యాక్సిడెంట్స్ జరిగితే, ఆల్ ద వే గాంధీ హాస్పిటల్‌కో, ఉస్మానియా హాస్పిటల్‌కో, లేకపోతే నిమ్స్‌కో వచ్చేటువంటి అవసరం లేకుండా, ఆయా జిల్లాలకు దగ్గరగా ఉండేటువంటి ప్రాంతాలో కట్టారు. వాటిని త్వరితగతిన పూర్తిచేయాలి. ఒకటి.

డోనర్ దొరకకపోతే ప్రాణం పోయే పరిస్థితులు ఉన్నప్పుడు, జెన్యూన్‌గా ఉండే డోనార్స్‌కు ప్రభుత్వ పరంగా మనం సహకరించవలసిన అవసరముంది. ఏం జరుగుతుందంటే, ప్రతీ దానినీ మనం కూడా కమర్షియలైజ్డ్‌గా చూసి, ఈ డోనార్స్ ఏదో డబ్బులు తీసుకుని ఇస్తున్నట్లు... కొంతమంది మానవతా దృక్పథంలో కూడా ఇచ్చేవాళ్ళుంటారు అధ్యక్షా. గతంలో కూడా మనం డిపార్ట్‌మెంట్ పరంగా చాలామంది డోనార్స్‌ని, ఐ-డోనార్స్ గానీ, కిడ్నీ డోనార్స్ గానీ లేదా ఇతర ఆర్గాన్‌లను డొనేట్ చేసేవాళ్ళకు స్పాంటేనియస్‌గా వాళ్లు డొనేట్ చేసేటువంటి ఫెసిలిటీని అప్పట్లో ఇచ్చాం. అలాంటి వాళ్ళ బ్లడ్ శాంపిల్స్ తీసుకుని, ఈ డోనార్స్ ఇచ్చేది పేషెంట్‌కు కరెక్టుగా సరిపోతుందా, లేదా, ఈ డోనార్ ఇస్తే ఆ పేషెంటు బ్రతికే అవకాశమున్నదా, లేదా, అనేది.... చాలా సందర్భాలలో జరిగేది. అయితే, అక్కడ ఆ బ్లడ్ శాంపిల్స్ కరెక్టుగా కలిసిన తరువాత కూడా ఆ డోనార్ వచ్చి డొనేట్ చేసేటప్పుడు దాన్ని వేరే రకంగా చిత్రీకరించి, అరే, ఈ డోనార్ కమర్షియల్‌గా అమ్ముతున్నాడు... అనేది వచ్చింది కాబట్టి, చాలా మంది వెనకడుగు వేస్తుండడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయేటువంటి ప్రమాదం ఏర్పడింది.

అందుకే, ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్సో, లేకపోతే హెల్త్ డిపార్ట్‌మెంట్ గైడ్‌లైన్సో... తెలీదుగానీ, ఈరోజు టైమ్స్ ఆఫ్ ఇండియాలో స్పెసిఫిక్‌గా రాయడం జరిగింది. కాబట్టి, అలాగ ఆ కుటుంబానికి చెందిన వారు కాకపోయినా ఎవరైనా స్పాంటేనియస్‌గా వచ్చి డొనేట్ చేసేవాళ్ళుంటే... ప్రభుత్వం కూడా కొంత ఫ్లెక్సిబుల్‌గా ఉండి, అలాంటి వారికి సహకరించినట్లైతే, చాలామంది ప్రాణాలను మనం రక్షించినవాళ్ళమవుతాము. కాబట్టి, ఈ విషయంలో ప్రభుత్వం కూడా ఆలోచించాలి.

ఇంకొక విషయం అధ్యక్షా. చాలామంది ఇన్సూరెన్స్ ఉన్నవాళ్ళుంటారు, లేకపోతే డబ్బులు కట్టుకోలేని

వాళ్ళుంటారు. మనం గతంలో ఇచ్చేవాళ్ళం. రాజీవ్ ఆరోగ్యశ్రీలో గానీ, లేకపోతే గతంలో కేసీఆర్ గారు ఇచ్చినటువంటి దానిలో గానీ, మనం కూడా చాలావరకు ఫ్లెక్సిబుల్‌గా ఉంటూ మన ముఖ్యమంత్రి గారు కూడా రూ.10 లక్షల వరకు కూడా ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు.

నేను కూడా ఈరోజు హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ఒక రిప్రజెంటేషన్‌ను ముఖ్యమంత్రి గారికి ఇవ్వబోతున్నాను. చాలాచోట్ల ఈ మెడికల్ రీఇంబర్స్‌మెంట్ రాకపోవడం వల్ల, లేకపోతే, సకాలంలో అందవలసినటువంటి ఆర్థిక సహాయం అందక చాలామంది ఇబ్బందులకు గురవుతున్నారు కాబట్టి, దీని విషయంలో కూడా మంత్రిగారు ఆలోచించి, ఇలాంటి కేసులు ఏవైనా వచ్చినప్పుడు ప్రభుత్వపరంగా డిలే చేయకుండా, ఆరోగ్యశ్రీ పథకం క్రింద వారికివ్వాల్సిన ఆర్థిక సహాయంను సకాలంలో మీరు ఇచ్చినట్లైతే, హాస్పిటల్స్‌లో కూడా వాళ్ళకు సరైన సమయంలో ట్రీట్‌మెంట్ జరుగుతుంది. లేకపోతే, పుణ్యకాలం గడిచిపోయిన తరువాత... ఆర్థిక సహాయం చేసినా ఒకటే, చేయకపోయినా ఒకటే. ప్రాణం విలువ మనం గుర్తించాలి. ఆ ప్రాణాన్ని కాపాడుకోవడానికి ప్రభుత్వపరంగా మనం ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి? ప్రభుత్వం ఎంత ఫ్లెక్సిబుల్‌గా ఉండాలి? ఈ విషయంలో మనం చాలా కఠినంగా ఉన్నట్లైతే ప్రమాదమొస్తుంది. మనం పేషెంట్ యొక్క పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ఎవరు? ఏంటి? అని చూడకుండా, అక్కడున్నటువంటి ఆ క్రిటికల్ కండిషన్‌లో ప్రభుత్వ పరంగా మనం ఏమి చేయాలనేది చేసి, ఆ సమయంలో ప్రభుత్వం కొంత ఫ్లెక్సిబుల్‌గా ఉండాలని తమరి ద్వారా నేను మంత్రిగారికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. థ్యాంక్యూ.

SRI MOHAMMED MAJID HUSSAIN:- Thank you Speaker Sir. We, on behalf of our party, All India Majlis Ittehaad-ul-Muslimeen, support this Telangana Transplantation of Human Organs (Repeal) Bill, 2025. Sri Harish Rao saheb has said that the people who are coming forward to donate their organs, should be motivated and recognized. Our Party fully supports this.

Sir, this is not related to the Bill, but I would like to place before you one important issue which has to be brought to the notice of the Hon'ble Minister. In our areas such as Nampally, Golconda, Malakpet, Barkas PHCs and in other PHCs certain transfers were effected. Thereafter the said vacant posts have not been filled up. In these Area Hospitals, people are facing lot of inconvenience. Nilofer Childrens Hospital, MNJ Cancer Hospital and Sarojini Devi Eye Hospital are located in my Assembly Constituency. There is an acute shortage of staff therein. All the vacant posts are required to be filled up immediately. In Area Hospital Nampally which is one of the best performing area hospitals, there is a great need of Emergency Unit there. I would like to bring this to the notice of the Hon'ble Minister. Thank you Sir.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవనీయులైన ఆరోగ్యశాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు సంపూర్ణంగా మా పార్టీ తరపున మద్దతు ఇప్పటికే ప్రకటించాం. ఒక్కటే ఒక్క చిన్న సూచన పెద్దలకు చేద్దాం అనుకుని నేను ఈ అవకాశాన్ని తీసుకున్నాను.

ఇప్పుడే హరీష్‌రావు గారు చెప్పారు. ఆర్గాన్ డొనేషన్‌ను ఎంకరేజ్ చేయవలసిన బాధ్యత మనందరి మీదా ఉంది. నేను ఒక వ్యక్తిగా..., అంటే, మా పార్టీ అందరి తరపునా నేను మాట్లాడలేను. కానీ, ఒక వ్యక్తిగా నా ప్రతిపాదన ఏమంటే, ఐ విల్ కమ్ ఫార్వార్డ్ సర్. నేను అవయవ దానానికి అసెంబ్లీ వేదికగా నా మద్దతు ప్రకటిస్తూ, మనందరం కూడా.... లెటజ్ లీడ్ బై ఎగ్జాంపుల్. హౌస్ నుంచి ఇక్కడున్న వాళ్ళందరమూ కూడా... వియ్ కెన్ లీడ్ బై ఎగ్జాంపుల్. మనం ఒక్కొక్కరం కూడా రెండు, మూడు లక్షల మందికి ప్రతినిధులం. కాబట్టి, ఒక్కరోజు.... స్పీకర్ గారూ, దయచేసి మీరు హౌస్ లోనే, అసెంబ్లీలోనే ఒక్కరోజు పేపర్ సైనింగ్ క్యాంపెయిన్ కూడా పెట్టినట్లయితే, సైన్ చేయాలనుకున్న వాళ్ళందరం కూడా... ఎందుకంటే, అందరం కూడా ఎమ్మెల్యేలం, లెటజ్ లీడ్ బై ఎగ్జాంపుల్, మనం మన నియోజకవర్గాల్లో ఆర్గాన్ డొనేషన్‌ని ఎంకరేజ్ చేస్తే, నేను ఆ వరుసలో ముందుండి సంతకం

పెట్టడానికి మొదటి సభ్యుడిగా నేను ముందుకొస్తున్నాను. థ్యాంక్యూ.

శ్రీ తోట లక్ష్మీకాంతరావు:- ధన్యవాదాలు అధ్యక్షా. ఈ మహత్తరమైనటువంటి హిస్టారికల్ బిల్లుని ప్రవేశపెట్టినందుకు నేను మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, రైట్ టు లివ్ బిలాంగ్స్ టు ఎవ్రీ వన్. ప్రతి ఒక్కరికీ జీవించే హక్కు ఉంది. అయితే, పేదవాడిని ఆర్థికపరమైనటువంటి ఇబ్బందుల వల్ల జీవితాన్ని కోల్పోయేటువంటి పరిస్థితుల నుండి బయటికి పడవేయడానికి ఈ బిల్లు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. కాబట్టి, ఈ ఫైనాన్షియల్ కన్‌స్ట్రెయింట్స్‌ని దృష్టిలో పెట్టుకొని మనం ఈ లెజిస్లేషన్ చేయాల్సిన అవసరం ఎంతగానో ఉంది కాబట్టి, దీనిని ఖచ్చితంగా పరిశీలించాలని నేను రిక్వెస్టు చేస్తున్నాను.

మన భారతదేశంలో దాదాపుగా 40 సంవత్సరాల నుంచి ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ప్రక్రియ నడుస్తోంది. కానీ, ఈరోజు వరకు కూడా కొంచెం స్టిగ్మా ఉండడం వల్ల, జనాలు విరివిగా ఆర్గాన్ డొనేషన్‌కు ముందుకు రావడం లేదు. అయితే, ఫెయిత్ బేస్డ్ ఆర్గనైజేషన్స్‌లో కొంచెం సెన్సిటివిటీ క్రియేట్ చేసి మనం అవయవదానం అనేది మహాదానం అనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకుపోవలసిన అవసరమయింది. ఇంకొక చిన్న విషయమేమంటే, మొన్ననే నాకు ఎక్స్‌పీరియన్స్ అయ్యింది. మార్చి 5వ తేదీనాడు మా కజిన్ ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో బ్రెయిన్ డెడ్ కావడం జరిగింది. ఫ్యామిలీ మెంబర్స్‌ని ఒక పది నిమిషాలు కౌన్సిలింగ్ చేస్తే, వాళ్ళు చాలా హ్యాపీగా ఆర్గాన్ డొనేషన్ చేయడానికి ముందుకొచ్చారు.

12.20 మ. అక్కడొక చిన్న విషయమేమిటంటే వాళ్ళు organ donation అని గొప్ప కార్యం చేసినప్పటికీ, కొంచెం ఈ ప్రైవేటు ఆసుపత్రులలో కూడా అవయవ దానం చేసిన వారికికొంచెం financial rebate ఇవ్వగలిగితే బాగుంటుంది. ప్రభుత్వం కూడా దానిని దృష్టిలోకి తీసుకొని ఫ్యామిలీకి ఫెనాన్షియల్‌గా.. బిల్స్ మీద ఏదైనా డిస్కౌంట్ లాగా ఏదైనా ప్రాపర్ రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వగలిగితే చాలా మంది ముందుకు వచ్చి దీనిని విజయవంతం చేస్తారని చెప్పి నేననుకుంటున్నాను. ధన్యవాదాలు.

శ్రీ జారె ఆదినారాయణ (అశ్వరావుపేట):- ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు ఒక బృహత్తరమైన కార్యక్రమానికి నాంది పలుకుతూ, ఈ అసెంబ్లీ వేదిక సాక్షిగా ఎందరెందరో అవయవ మార్పిడి చేసుకోవాలనే ఆలోచనతోని ఎంతో నిరుపేదలకు ఈరోజు ఆశ్రయం కలిగే విధంగా ఈరోజు ఒక గొప్ప చట్టానికి రూపకల్పన చేసినందుకు తమరి ద్వారా ఆరోగ్యశాఖా మంత్రిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు.

ఎందుకంటే, ఈరోజు ఫ్యామిలీ పరంగానే అవయవ మార్పిడి కాకుండా, ఇతరుల ద్వారా అవయవ మార్పిడి చేయవచ్చని ఒక చట్టానికి రూపకల్పన చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. ఎందుకంటే, నా నియోజకవర్గంలో మొట్టమొదటిగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచినటువంటి మిత్రసేనగారికి రెండు కిడ్నీలు ఫెయిల్ అయిన తరువాత వారు కిడ్నీ కొరకు చానామంది దగ్గర ఆశ్రయిస్తున్న సందర్భంలో నేను కూడా వెళ్ళి, సార్ నేను మీకు కిడ్నీ అవయవ దానం చేస్తానని చెప్పి అగ్రిమెంటు రాసిచ్చాను. ఎందుకంటే, ఆయన నాకు మంచి అభిమాని, నా నియోజకవర్గంలో మొదటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నారు, నేను కూడా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడు వారింట్లో 9 ఏండ్లున్నాను. వారి యొక్క అభిమానం, ఆ ఆప్యాత మమ్మల్ని చాలా దగ్గరకు చేసింది. కాబట్టి నా కుటుంబ సభ్యులతో మాట్లాడి నేను అవయవదానం కిడ్నీ ఇస్తానని వారి దగ్గర అగ్రిమెంట్ చేసిన తరువాత, ఆ అగ్రిమెంట్ పత్రాన్ని నేను నిమ్స్ ఆసుపత్రికి తీసుకువెళ్ళిన తరువాత ఆరోజొక చుక్కెదురైంది నాకు. సార్ మీరు అవయవదానం కిడ్నీ డొనేట్ చేస్తున్నారు కానీ, మీరివ్వడానికి మీకు అర్హత లేదు. ఎందుకంటే, ఒక ఫ్యామిలీ మెంబరుగా మాత్రమే ఆ అర్హత ఉంది తప్ప, ఇతరులివ్వడానికి అర్హత లేదని రిజెక్ట్ చేశారు. అట్లా నేను చూసిన తరువాత ఈరోజు ఒక మంచి అద్భుతమైన అవయవమార్పిడి కార్యక్రమానికి చట్టం నాంది పలుకుతున్నందుకు ప్రత్యేకంగా మీకు ధన్యవాదాలు.

ఈరోజు నా నియోజకవర్గంలో 29 మంది కిడ్నీ ఫెయిల్యూర్స్ ఉన్నారు. ఈరోజు ఒక మంచి శుభవార్త వినబోతున్నారు. అద్భుతమైన కార్యక్రమం చేయబోతున్నారు.

ఇందాక మన గౌరవ సభ్యులు కేటీఆర్‌గారు చెప్పినట్లుగా నేను కూడా నా నియోజకవర్గంలో కిడ్నీ అవయవదానం అగ్రిమెంట్‌లో నేనే మొట్టమొదటిగా సంతకం చేయటానికి కోరుకుంటాను. నా నియోజకవర్గంలో ఎక్కువ మందికి ఈ కార్యక్రమాన్ని విదితం చేసే విధంగా చర్యలు చేపడ్తానని తెలియజేస్తున్నాను. ఈరోజు మంచి చట్టం చేసేందుకు నాంది పలికినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. మీ ద్వారా ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. Thank you.

శ్రీ రేకులపల్లి భూపతిరెడ్డి (నిజామాబాద్ – రూరల్):- ధన్యవాదాలు. ఇది చాలా మంచి బిల్లు. ఇవాళ organ transplantation అన్నది చాలా అవసరమున్న సందర్భంలో ముఖ్యంగా ఇప్పుడు diabetes, alcholism వంటివి పెరగడం వల్ల liver transplantation, kidney transplantation అన్నవి చాలా అవసరమున్నటువంటి సందర్భం. చాలా మంది పేషంట్లు వచ్చినప్పుడు వాళ్ళ బంధువులు ఫిట్ ఉంటారు, ఎలిజిబుల్ కూడా ఉంటారు. Organ transplantation ఎలా ఉంటుందంటే, ఎంత దగ్గర genetic relation ఉంటే అంత బాగా transplantation సక్సెస్ రేట్ ఎక్కువ పెరుగుతుంది. సొంతవారు, పిల్లలు, అన్నదమ్ములు గానీ, genetic related people అంతా డొనేట్ చేయడానికి సాధ్యపడుతుంది. మనిషి చనిపోక ముందే మామూలుగా రెండు కిడ్నీలుంటే ఒక కిడ్నీ డొనేట్ చేయొచ్చు. Liver transplantation లో చాలామందికి లివర్ మొత్తం తీసేస్తారేమోనని ఒక అపోహ ఉంది. కాని కేవలం 1/3 వ వంతు మాత్రమే తీసుకుంటారు. Anybody can donate kidney and anybody can donate liver. ఇప్పుడున్న ఈ సెంట్రల్ యాక్ట్‌ను అడాప్ట్ చేయడం వల్ల ఈ బ్లడ్ రిలేషన్స్, దగ్గరి వారే కాకుండా grand children వీరందరూ ఇవ్వడం, brain dead people diagnosis, transplantation వంటి సౌకర్యాలుంటాయి. ప్రభుత్వం కూడా అవేర్‌నెస్ మీద ఎక్కువగా ఫోకస్ చేయాలి. Liberal గా blood ఎలా donate చేస్తామో organ donation మీద కూడా పెద్దయెత్తున movement తీసుకొని organ donation వల్ల మనకు నష్టం లేదని ప్రమోషన్ చేయడం వల్ల చాలా ఉపయోగం ఉంటుంది. Organ receiving patients దీర్ఘకాలిక వ్యాధులతోని బాధపడేటటువంటి వ్యక్తులుంటారు. Chronic liver failure, chronic kidney failure వంటి వాళ్ళుంటారు. వాళ్ళు అప్పటికే ట్రీట్‌మెంట్ తీసుకుంటూ చాలా డబ్బులు ఖర్చుపెట్టుకుని ఉంటారు, సర్జరీకి చాలా డబ్బులు ఖర్చయి ఉంటాయి. సర్జరీ తర్వాత కూడా కంటిన్యూగా మనకు ఆర్గన్ రిజెక్ట్ కాకుండా Immunosuppressant medicines అని వాడుతారు. వేరే బాడీ ఆర్గన్ కాబట్టి దానిని బాడీ రిజెక్ట్ చేయకుండా Immunosuppressant కొరకు మందులు వాడుతూ ఉంటారు. పోస్ట్ సర్జరీ maintenance కూడా చాలా ఖర్చుతో కూడుకున్న పని. కాబట్టి ప్రభుత్వం ఖచ్చితంగా before surgery, during surgery, after surgery కావలసిన ట్రీట్‌మంట్ ఖర్చు మొత్తం కూడా ప్రభ్వుతపరంగా సహాయం అందిస్తేకానీ సరిపోదు. ఎందుకంటే వారికి దీర్ఘకాలికవ్యాధులు ఉంటాయి కాబట్టి చాలా మందికి insurance ఇవ్వరు. Until there is a support from the Government, వాళ్ళు కూడా ముందుకు రారు. కాబట్టి, ఈ రెండు, మూడు అంశాలలో ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టిసారించి Organ transplantation అంటే liver, kidney మాత్రమే కాకుండా చనిపోయిన తరువాత కూడా heart transplant చేయచ్చు. ఇంకా చాలా ఉన్నాయి. Bone marrow transplantation is very widely used now, కొన్ని బ్లడ్ Blood diseases - Thalassemia లాంటివి కానీ, లేదంటే Blood cancer, Bone marrow transplants widespread గా చేస్తా ఉన్నారు. ఒకటేటంటే మనం physical awareness create చేసి మనం ప్రభుత్వం ప్రమోషన చేయడం, ఆర్థికంగా ఆదుకోవడం, it is one of the important step for the success అన్నది నేను మీ ద్వారా కోరుకుంటున్నాను. 32గవర్నమెంటు బిల్లుగవర్నమెంటు బిల్లు27 Ð@þ*Ça, 202527 Ð@þ*Ça, 2025I welcome the Bill Sir. Thank you.

డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్‌రెడ్డి (నాగర్‌కర్నూల్):- ఇంత మంచి బిల్లుపై మాట్లాడే అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా! Organ transplantation Bill ఏదైతే ప్రవేశపెట్టామో దానికి ముందుగా ఆరోగ్య శాఖామంత్రిగారికి

అదే విధంగా మన ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

మీకందరికీ తెలుసు మనం నిమ్స్‌లో ఇదివరకే మన ప్రభుత్వం వచ్చిన తరువాత 80 పైగా ఆపరేషన్లు చేయబడ్డాయి. అదే విధంగా, ఒకే సర్జరీలో heart and liver సర్జరీ చేయడం జరిగింది. వారికి కూడా ఆ team of doctorsకి మరొకసారి ధన్యవాదాలు. ఈ transplantation పై rural areas లో కూడా awareness తెస్తూ, చాలా మందికి ఇటువంటి సర్జరీలు చేస్తే వారు బ్రతుకుతారో, లేదో అనే విధంగా ఆలోచిస్తున్నారు కాబట్టి మనం ఈ బిల్లు పాస్ అయిన తరువాత department wise గా ప్రతి ఒక్క జిల్లా వారీగా గ్రామాలలో కూడా awareness తెచ్చి ఇది చేయగలుగుతున్నామని చెప్పాలి. అదే విధంగా, ఆరోగ్యశ్రీ కింద కూడా ఇది వర్తిస్తుందా లేదో చెప్పాలని కోరుకుంటూ ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు.

12.30 మ. **శ్రీ సి.దామోదర్ రాజనరసింహ (గౌరవ ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమం, శాస్త్ర మరియు సాంకేతిక శాఖామాత్యులు):**– ఇది చాలా ముఖ్యమైన బిల్లు. 1994లో కేంద్రప్రభుత్వం TOHA అని Transplantation of Human organs Act ని తీసుకువచ్చింది. ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 1995లో ఒక యాక్టుని తీసుకువచ్చింది. తరువాత 2011లో ఆ యాక్టు అమెండమెంట్‌ని క్రిందటి ప్రభుత్వం తీసుకువచ్చింది. ఆ యాక్టుని "తోట" యాక్ట్ The Transplantation of Human Organs and Tissues Act (THOTA), 1994 అంటారు Amendment Act 2011. మనం ఇప్పుడు 1994 యాక్ట్, బేసిక్ యాక్ట్, తరువాత అమెండమెంట్స్‌ని అన్నీ మన రాష్ట్రం అడాప్ట్ చేసుకున్నది అధ్యక్షా. దీనికి ముఖ్యంగా, ఈ యాక్టు వల్ల మన జీవన్‌దాన్ సోటో అయితది. The State Organ and Tissue Transplant Organization (SOTTO). So we are connected to the regional portal and the national portal. Regional portal relates to Regional Organ and Tissue Transplant Organization (ROTTO), National Organ and Tissue Transplant Organization (NOTTO) and SOTTO Sir. అంటే ఇక్కడ మనకి ఆ ఫ్లెక్సిబులిటీ అనేది చాలా ఉంటది. Our organizations, our transplant donations or organ donation is not only confined to Telangana, so we are connected to the region, and we are connected to the nation అధ్యక్షా.

ఇందులో ఈ యాక్టులో ప్రధానంగా రెండు, మూడు అంశాలున్నాయి. Transplant Human Organ & Tissue Retrieval Centre అనేది చాలా ముఖ్యమైనది. It should be completely monitored by the Government Sir. ఆ తరువాత this will deter illegal and commercial trading in Human organs in Telangana Sir. It will bring about the transparency and encourage medical tourism in Telangana Sir. ఈ యాక్టులో మనకు టిష్యూలు యాడ్ అయ్యాయి. Tissues like skin, bone marrow, tendons, cartilage, blood vessels, and heart walls are now introduced into this group additionally Sir. ఈ near relative అనే నిర్వచనానికి దీన్ని విస్తరించాలి అధ్యక్షా. Grand Father, Grand Mother, Grand Son, Grand Daughter ఇవన్నీ కూడా ఇందులో చేర్చారు.

పిల్లలకు సంబంధించిన genetic disorders like liver margins, Biliary Atresia, Congenital cholestatic disease, ఇలాంటివన్నీ కూడా ట్రాన్స్‌ప్లాంట్‌కు అవకాశం వస్తుంది. అన్నిటిలో ముఖ్యమైనది అంటే regulatory powers. రెగ్యులేటరీ పవర్స్ గతంతో పోలిస్తే ఇప్పుడు చాలా స్ట్రింజంట్‌గా ఉంటాయి అధ్యక్షా. ఎక్కడైనా for commercial use, Act violation జరిగితే మాగ్జిమం ఫైన్ ఒక కోటి రూపాయలు వేస్తారు అధ్యక్షా. ఇంప్రిజన్మెంట్ పది సంవత్సరాలు. దీనిలో ఇంకో ప్రత్యేకత ఏంటంటే brain death declarations లో ఇంతకు ముందు broad speciality, super speciality అందరు కలిపి బ్రెయిన్ డెడ్ డిక్లరేషన్ చేయాలి. Minimum twice we should visit, ఆరు గంటలు ఎనిమిది గంటలు తరువాత బ్రెయిన్ డెడ్ డిక్లరేషన్ చేయాలి. ఆ ప్రొసీజర్ ఉన్నా కానీ ఇప్పుడు సూపర్ స్పెషాలిటీ లేకున్నా, బ్రాడ్ స్పెషాలిటీ ద్వారా బ్రెయిన్ డెడ్

డిక్లరేషన్ చేయొచ్చు అనే ఒక అంశం కేంద్ర ప్రభుత్వం యాక్టులో ఉంది అధ్యక్షా.

ఈరోజు గౌరవ సభ్యులందరూ కూడా ఈ యాక్టుని స్వాగతిస్తూ కొన్ని సూచనలు కూడా చేశారు. గౌరవ సభ్యులు హరీష్‌రావు గారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ అంత్యక్రియలే కానీ, లేదా వారిని కొద్దిగా ఫెలిసిటేట్ చేయాలి అన్నారు. అదే రకంగా మా పాల్వాయి హరీష్ గారు కూడా.. ఈ రాకెట్ అనేది మనం పేపర్లల్లో చదువుతుంటాము. మొన్న కూడా ఒక ఇన్సిడెంట్ జరిగింది. Transplantation racket is a very dangerous racket. Primarily, ఒక యాక్సిడెంటు జరిగితే ఆ పేషెంటు సీరియస్‌నెస్‌ని బట్టి ఆ ప్రాంత హాస్పిటల్, ఆ జిల్లా హాస్పిటల్, ఆ కార్పోరేటు హాస్పిటల్ అక్కడ నుంచి నగరంలో ఉన్న కార్పోరేటు హాస్పిటల్‌కు., మధ్యలో ఒక ఆంబులెన్స్, దాని డ్రైవరు.. ఆ కుటుంబ సభ్యులు మనోవేదనకు గురవుతుంటే.. బ్రతుకుతాడా? ప్రాణం పోతదా అనే స్థితిలో పేషెంటు ఉండి, పేషెంటు వెంటిలేటర్ మీద ఉన్నపుడు ఆ కుటుంబం పడే వేదన వర్ణనాతీతం. కాబట్టి ఈ బ్రెయిన్ డెడ్ డిక్లరేషన్‌లో చాలా మటుకు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆ ఆర్గాన్ రిట్రీవల్ సెంటరే కానీ.. లేదా ఏ హాస్పిటల్‌లో ట్రాన్స్‌ప్లాంటేషన్ జరుగుతుందో, ఆ బ్రెయిన్ డెడ్ డిక్లరేషన్ దగ్గర నుంచి ఆర్గాన్ డొనేషన్ వరకు ఆ కుటుంబానికి నచ్చజెప్పాలి. ఒక దిక్కున వెంటిలేటర్ మీద పేషెంటు ఉంటే ఆ బిల్లు పెరిగిపోతూ ఉంటుంది. ఇంకో దిక్కున కుటుంబ సభ్యులు ఆ బిల్లు కట్టలేని స్థితిలో ఉంటారు. మళ్ళీ ఈ హాస్పిటల్స్‌లో బిల్లు కట్టమని ప్రెజర్. ఇలాంటి సంఘటనలు జరిగినాయి, జరుగుతున్నాయి అనే విషయాన్ని తమరిద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

So Government is committed అధ్యక్షా. ఈరోజు అందరు గౌరవ సభ్యులు సంజయ్ గారు, హరీష్ గారు ఇంకొక అంశాని ప్రస్తావించారు. ప్రజాప్రతినిధులుగా మనమందరం ముందుకు వచ్చి ఆర్గాన్ డొనేట్ చేయాలి అనే ఒక కమిట్మెంటు ఉండాలని కేటిఆర్ గారు అన్నారు. We will leave it to the Hon'ble Members. It is up to them to take a call. Now Organ transplantation in Telangana is concerned, Cadaveric organ transplantation is concerned, we are connected to the ROTTO and we are also connected to the NOTTO i.e. జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో మన కనెక్టివిటీ పెరిగింది అధ్యక్షా. దీనివల్ల రేపొద్దున ఆర్గన్స్ మనకు తక్కువ పడ్డా ఆ ప్రాంతం రోటో అంటే చెన్నై హెడ్‌క్వార్టర్స్, నోటో అంటే ఢిల్లీ హెడ్ క్వార్టర్స్. ఆ స్టేజీ వరకు కూడా ఈ ఆర్గన్స్ మనకు ఎక్కువ మొత్తంలో లభించే అవకాశం ఉంది. దానికి తోడూ ఈ రెగ్యులేటరీ పవర్స్ కూడా పెరిగాయి. దీనిని స్ట్రిక్టుగా, సీరియస్‌గా ఇంప్లిమెంటు చేయాలి. ఎందుకంటే ఈ ప్రభుత్వానికి ఒక విజన్ ఉంది. మెడికల్ టూరిజాన్ని కూడా పెంచాలనే ఒక ఆలోచన ఉంది కనుక ఈ చట్టం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో whether it is live or cadaveric organ transplantation లో ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఈ యాక్టుని ఇంప్లిమెంటు చేస్తదని తమరి ద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

MR.SPEAKER:- The question is:

"That the Telangana Transplantation of Human Organs (Repeal) Bill, 2025 be taken into consideration."

Those who are for the Motion,

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is considered.

CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER:- I shall now put the Clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clause 2, Clause 1, Enacting Formula and Long Title,

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

MR.SPEAKER:- I shall now request the Minister for Health and Medical to move the motion for passing the Bill.

SRI C. DAMODAR RAJANARSIMHA (MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE, SCIENCE AND TECHNOLOGY):- Speaker Sir, I beg to move:

"That the Telangana Transplantation of Human Organs (Repeal) Bill, 2025 be passed."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Transplantation of Human Organs (Repeal) Bill, 2025 be passed."

Those who are for the motion,

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is carried and the Bill is passed."

MR.SPEAKER:- Now, I take up Government Resolution. I request the Minister to move the Resolution.

12.40 మ. **శ్రీ జూపల్లి కృష్ణారావు (గౌరవ మద్యనిషేధ మరియు ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖామాత్యులు):-** అధ్యక్షా, బంజారాలకు సంబంధించి, లంబాడాలకు సంబంధించినటు వంటి భాష గోర్‌బోలి భాష కు రాజ్యాంగపరంగా గుర్తింపు లేదు. ఈ భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో, అంటే రాజ్యాంగాన్ని అమెండ్‌మెంట్ చేస్తూ, ఈ షెడ్యూల్‌లో చేర్చేటటువంటి ఉద్దేశంతోటి సభ ముందుకు వస్తోంది. ఎందుకంటే అధ్యక్షా, జాతులు, సంస్కృతులు భాషలపరంగా ఎంతో వైవిధ్యతను, విశిష్టతను, ప్రత్యేకతను కలిగిన దేశం భారతదేశం. అందుకే విన్సెంట్ ఆర్డర్ స్మిత్ వంటి చరిత్రకారులు భారతదేశాన్ని మ్యూజియం ఆఫ్ కల్చర్స్ అని పేర్కొన్నారు అధ్యక్షా. అలా భాష, సంస్కృతిపరంగా విశిష్టతను కలిగిన భాష ఈ లంబాడాల భాష. ఈ గోర్‌బోలి భాషను బంజారాలు, లంబాడా ప్రజలు మాట్లాడతారు. దీని అర్థం స్వభాష, మాతృభాష అని అర్థం. వారందరినీ కలిపి గోర్‌మాటి అంటారు. అంటే స్వంత జనులు అని పిలుస్తారు. లిపి లేకపోయినప్పటికీ, ప్రజలు మాట్లాడే భాషలో ఒక ప్రముఖమైన భాషగా ఆదిమ జాతుల తొలితరం భాషగా చెప్పుకోదగింది ఈ గోర్‌బోలి భాష.

భారతదేశంలో లంబాడాలకు వేల సంవత్సరాల చరిత్ర ఉంది. అయితే 14వ శతాబ్దం నుండి బంజారాల ప్రస్తావన చరిత్రలో కనిపిస్తా ఉంది. దీని మూలాలు రాజస్థాన్‌లోని మేవాడ ప్రాంతంలో ఉన్నాయని, అక్కడ నుండి వలసల ద్వారా దేశమంతటా విస్తరించారని, అల్లాఉద్దీన్ ఖిల్జీ కాలం, మొగలుల కాలం నుండి ఆ విస్తరణ, ఆ వలసలు మరింత వ్యాప్తి చెందాయని తెలుస్తున్నది. దీనికి తోడు చరిత్రకారుల కథనం ప్రకారం బంజారాలు పశుపాలకులుగా, సంచార జాతులుగా, వ్యాపార శ్రేణులుగా వేరు వేరు ప్రాంతాలకు వలస వెళ్లి, అక్కడ స్థిరపడ్డారని, అలా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు కూడా వీరు విస్తరించారని చెప్పవచ్చు. అలాగే బంజారాలకు సంబంధించిన సంస్కృతి, వస్త్ర వేషధారణకు సంబంధించి లంబాడాల ప్రత్యేకత ప్రధానంగా వారి వస్త్ర ధారణలో కనిపిస్తుంది. వస్త్రాల పై దారాలతో అల్లికలు, పూసలు, గాజు వస్తువులను కడతారు. వెండి ఆభరణాలు అలంకరించుకుంటారు. వీటన్నిటికి మూలాలు రాజస్థాన్ సాంప్రదాయంలో ఉన్నాయని చెప్పవచ్చు. దీనికి తోడు ముఖం పైన, చేతుల మీద, చెంపల పైన సచ్చబొట్టు పొడిపించుకునే సాంప్రదాయం కూడా కనిపిస్తుంది. లంబాడా సోదరీమణుల వస్త్రధారణ మరింత ప్రత్యేకతతో ఉంటుంది. వీరు దంతపు గాజులను భుజాల నుండి చేతి మణికట్టు వరకు, చేయి నిండుగా ధరిస్తారు. ఇక వారి దుస్తులు ఫేటియా,అంటే స్కర్టు, కుచరి, బాల్యా, బ్యాంగిల్సు, వంకడి, హస్లి, అంటే నాణేలతో చేసిన మెడ హారం, ముక్కు రింగు, యాంకిల్ రింగ్స్ వంటివి దరిస్తారు. గోర్‌మాటి అంటే లంబాడా ప్రజల పండుగలు, పూజలు తమ జీవితంలో ముఖ్య భాగంగా భావిస్తారు. వీరు శీతల భవాని దేవతని పూజిస్తారు. పశువులకు రోగాలు రాకుండా కాపాడడానికి తాండాలలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించడానికి శీతల భవాని దేవి దీవెనలు అవసరమని పూజలు చేస్తారు. వీళ్లు జరుపుకునే గొప్ప పండుగల్లో తీజ్ పండుగ ప్రత్యేకమైనది. దీనిని మొలకల పండుగ అని కూడా పిలుస్తారు. అలాగే లంబాడా ప్రజల ఆత్మ గౌరవాన్ని, జాతి ఔన్నత్యాన్ని ముందుకు తీసుకెళ్లిన వారిలో సంత్ సేవాలాల్ ప్రముఖమైన వ్యక్తి. ఆయన దేశవ్యాప్తంగా ఉన్న

లంబాడా, బంజారా ప్రజల మధ్య ఐక్యతను, సంఘటిత భావనను నెలకొల్పడం జరిగింది. ఎన్నో సంస్కరణలకు, మార్పులకు శ్రీకారం చుట్టి, లంబాడా ప్రజలకు ఆరాధ్యదైవంగా మారారు. అలాంటి సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని లంబాడా ప్రజలు ఎంతో గౌరవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటూ, ఆయన జయంతి రోజున తమ భాషను, సంస్కృతిని, తమ జాతి ఐక్యతను కూడా కాపాడుకుంటామని ప్రతిజ్ఞలు చేస్తారు. అందుకే తెలంగాణ రాష్ట్రం అధికారికంగా సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను జరుపుకుంటూ ఆ రోజున ఆప్షనల్ హాలిడే కూడా ఇస్తుంది.

అలాగే సాంస్కృతికంగా లంబాడాలు చేసే నృత్య ప్రదర్శన ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. పురుషులు వాయించే డప్పు చప్పుడుకి అనుగుణంగా నృత్యం చేస్తూ సంపదలను, మంచి పాడి పంటలను ప్రసాదించమని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తారు. నృత్యానికే కాకుండా, సంగీతానికి కూడా లంబాడాలు ప్రసిద్ధి అని చెప్పాలి. వీరు నగారా, రబాబ్, సారంగి లాంటి వాయిద్యాలను సంగీతం కొరకు ఉపయోగిస్తారు. భాషలపరంగా చెప్పాలంటే హిందీ భాష తరువాత పాన్ ఇండియా భాషగా లంబాడా ప్రజలు మాట్లాడే గోర్‌బోలి భాష అని చెప్పవచ్చు. ఎందుకంటే భారతదేశం మొత్తం మీద రాజస్థాన్, మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, ఒరిస్సా, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి దాదాపు 11 రాష్ట్రాల్లో ఈ బంజారా జాతి ప్రజలు గణనీయమైన సంఖ్యలో నివసిస్తున్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు చెప్పినట్లుగా భిన్నత్వంలో ఏకత్వం భారతదేశపు ఆత్మ వివిధ భాషలు, సంస్కృతులు, మూలాలు, మతాలు, సాంప్రదాయాలు, ఆచారాలు, వ్యవహారాలు, భౌగోళిక వైవధ్యాలు, శీతోష్ణస్థితి వంటి ఎన్నో మార్పులు కొలువైన దేశం భారతదేశం. అందుకే భాషల పరంగా 700కి పైగా భాషలున్నప్పటికీ భారత రాజ్యాంగం అమలులోకి తెచ్చినది, 1950 నాటికి రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో 14 భాషలను అధికారికంగా గుర్తించడం జరిగింది. రాజ్యాంగంలోని 368వ అధికరణం ప్రకారం రాజ్యాంగ సవరణలు చేసి, మరొక 8 భాషలను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చడం జరిగింది. ఈ కోవలోనే భారతదేశంలోని 11 కి పైగా రాష్ట్రాలలో ఆచరణలో ఉన్న గోర్‌బోలి భాషను కూడా 8వ షెడ్యూల్‌లో చేర్చడానికి కావలసిన చర్యలను భారత ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం ఉంది. అలాగే బంజారా, లంబాడా జాతుల ప్రజల ఆత్మ గౌరవాన్ని బలోపేతం చేయడం, అలాగే వారి ఆకాంక్షను గౌరవించినట్లు అవుతుంది కాబట్టి ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిపోయినటువంటి ఈ గోర్‌బోలి భాష పరిరక్షణ, ప్రగతి, ఆచరణ, వ్యాప్తి అనే లక్ష్యం సాకారమవుతుంది. గోర్‌బోలి భాషపై ఉన్నతస్థాయి పరిశోధన విస్తరిస్తుంది. గోర్‌బోలి బంజారా భాషలో ఎంతో విస్తారమైన మౌఖిక సాహిత్యం ఉంది. అదంతా పుస్తకాల రూపంలో, వీడియోల రూపంలో నిక్షిప్తం చెసి, భవిష్యత్ తరాలకు అందించేటటువంటి అవకాశంఏర్పడుతుంది కాబట్టి మరి గోర్‌బోలి బంజారా భాషవిద్యా సంస్థల్లో ఒక భాషగా, సబ్జెక్ట్‌గా పెట్టేటటువంటి అవకాశం ఏర్పడుతుంది కాబట్టి ఈ బంజారా జాతి యొక్కగోర్‌బోలి భాషఅంతరించి పోకుండా రక్షించబడి, పది కాలాల పాటు బంజారాల భాష, సంస్కృతి కొనసాగుతుంది. అందుకే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి నాయకత్వాన మా ప్రజా ప్రభుత్వం తెలంగాణ ప్రజల మనోభావాలకు, ఆశలకు అనుగుణంగా పనిచేస్తుంది. అందుకే లంబాడీ సోదరుల చిరకాల వాంఛ అయినటువంటి ఈ గోర్‌బోలి భాషను రాజ్యాంగంలో చేర్చవలసిందిగా ఈ ప్రజాప్రతినిధుల శాసన సభ ద్వారా మీ యొక్క అనుమతితో.....,

ప్రభుత్వ తీర్మానం

"తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షలకు పైగా లంబాడా జనాభా ఉంది. వీరందరూ గోర్‌బోలి భాషమాట్లాడుతున్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, దేశంలోని ఇతర ప్రాంతాల్లోని బంజారాలు కూడా గోర్‌బోలి భాషలో మాట్లాడుతున్నారు.

గిరిజనుల్లో లంబాడాలకు ప్రత్యేకమైన గుర్తింపు, భాష, సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయి. నేటికీ వారు వాటిని కాపాడుకుంటున్నారు. లంబాడా ప్రజల ఆత్మగౌరవంతో పాటు తమ ఉనికిని కాపాడుకునేందుకు చేసే ప్రయత్నాలను ప్రభుత్వం గౌరవిస్తోంది. వాళ్ల ప్రత్యేక సంస్కృతి

సంప్రదాయాలను మరియు భాషను మరింత బలోపేతం చేసేలా కృషి చేస్తుంది.

అందులో భాగంగా వారు మాట్లాడె భాషను పరిరక్షించేందుకు, ఆ భాషను ప్రచారం చేయడంతోపాటు, లంబాడ భాషాభివృద్ధికి దోహదం చేయాలి. లంబాడాలు మాటాడే గోర్‌బోలి భాషాభివృద్ధి పై పరిశోధనలు జరగాల్సి ఉంది. గోర్‌బోలి భాష తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనే కాకుండా రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, తమిళనాడు, పశ్చిమబెంగాల్ వంటి ఇతర రాష్ట్రాలలో నివసిస్తున్న బంజారాలకు మాతృభాష.

ఇంత గొప్ప చరిత్ర, విస్తారమైన వాచికి సాహిత్యమున్న గోర్‌బోలి భాషను లిఖిత రూపంలో ప్రచురించాల్సినఅవసరముంది. ఈ భాషను భద్రపరిచి డాక్యుమెంట్లు, రికార్డుల రూపంలో భావి తరాలకు అందించాల్సి ఉంది.

భవిష్యత్తులో గోర్‌బోలి భాష అంతరించిపోకుండా రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అందుకే రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో గోర్‌బోలి భాషను చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈ సభ తీర్మానం చేస్తోంది."

MR. SPEAKER:- Resolution moved. The question is:

ప్రభుత్వ తీర్మానం

"తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షలకు పైగా లంబాడా జనాభా ఉంది. వీరందరూ గోర్‌బోలి భాష మాట్లాడుతున్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, దేశంలోని ఇతర ప్రాంతాల్లోని బంజారాలు కూడా గోర్‌బోలి భాషలో మాట్లాడుతున్నారు.

గిరిజనుల్లో లంబాడాలకు ప్రత్యేకమైన గుర్తింపు, భాష, సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయి. నేటికీ వారు వాటిని కాపాడుకుంటున్నారు. లంబాడా ప్రజల ఆత్మగౌరవంతో పాటు తమ ఉనికిని కాపాడుకునేందుకు చేసే ప్రయత్నాలను ప్రభుత్వం గౌరవిస్తోంది. వాళ్ల ప్రత్యేక సంస్కృతి సంప్రదాయాలను మరియు భాషను మరింత బలోపేతం చేసేలా కృషి చేస్తుంది.

అందులో భాగంగా వారు మాట్లాడె భాషను పరిరక్షించేందుకు, ఆ భాషను ప్రచారం చేయడంతోపాటు, లంబాడ భాషాభివృద్ధికి దోహదం చేయాలి. లంబాడాలు మాటాడే గోర్‌బోలి భాషాభివృద్ధి పై పరిశోధనలు జరగాల్సి ఉంది. గోర్‌బోలి భాష తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనే కాకుండా రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, తమిళనాడు, పశ్చిమబెంగాల్ వంటి ఇతర రాష్ట్రాలలో నివసిస్తున్న బంజారాలకు మాతృభాష.

ఇంత గొప్ప చరిత్ర, విస్తారమైన వాచికి సాహిత్యమున్న గోర్‌బోలి భాషను లిఖిత రూపంలో ప్రచురించాల్సినఅవసరముంది. ఈ భాషను భద్రపరిచి డాక్యుమెంట్లు, రికార్డుల రూపంలో భావి తరాలకు అందించాల్సి ఉంది.

భవిష్యత్తులో గోర్‌బోలి భాష అంతరించిపోకుండా రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అందుకే రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో గోర్‌బోలి భాషను చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈ సభ తీర్మానం చేస్తోంది."

The Resolution is before the House:

Those who are for the Resolution, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes have it, 'Ayes' have it,

The Resolution is adopted.

MR. SPEAKER:- Now, I request the Hon'ble Chief Minister to move the Resolution.

SRI ANUMULA REVANTH REDDY (HON'BLE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, with your permission, I beg to move the Resolution:

12.50 మ.

ప్రభుత్వ తీర్మానం

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి(గౌరవ ముఖ్యమంత్రి):- "లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజన దిశగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు, అనుసరించబోయే

విధివిధానాలు, రాష్ట్ర ప్రభుత్వాలతో పారదర్శకమైన సంప్రదింపులు లేకుండా జరుగుతున్న కసరత్తుపై ఈ సభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది.

అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, అన్ని రాజకీయ పార్టీలు, భాగస్వామ్య పక్షాలతో విస్తృతమైన సంప్రదింపుల తర్వాత పునర్విభజన కసరత్తును పారదర్శకంగా చేపట్టాలని సభ కోరుతోంది.

కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా జనాభా నియంత్రణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రాలకు పునర్విభజన శాపంగా మారకూడదు.

జాతీయ జనాభా స్థిరీకరణ ఉద్దేశ్యంతో చేపట్టిన 42,84 మరియు 87వ రాజ్యాంగ సవరణల లక్ష్యాలు ఇంకా నెరవేరలేదనే చెప్పుకోవాలి.

జనాభా నియంత్రణ అమలు చేయడం ద్వారా జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదు. అందుకే, నియోజక వర్గాల పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదు.

పార్లమెంట్ సీట్ల సంఖ్యను యథాతథంగా కొనసాగించాలి. రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకొని ఇప్పుడున్న నియోజకవర్గాల సరిహద్దుల మార్పులు చేర్పులు చేయాలి. తాజా జనాభా లెక్కలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, సీట్లను పెంచాలి. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి.

అంతేకాకుండా, ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, తాజా జనాభా లెక్కల ప్రకారం మరియు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లో నిర్దేశించిన మేరకు ప్రస్తుతం ఉన్న 119 అసెంబ్లీ నియోజకవర్గాలను 153 వరకు తక్షణమే పెంచాలని ఈ సభ తీర్మానిస్తుంది. అందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలను ప్రవేశపెట్టాలని ఈ సభ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతోంది."

ఈరోజు దక్షిణాది రాష్ట్రాల పార్టీలకు, ప్రభుత్వాలకు అతీతంగా దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాసంఘాలు, ప్రజా హక్కుల కోసం నిరంతరం రాజ్యాంగం విలువలను కాపాడడం కోసం నిరంతరం ప్రయత్నం చేస్తున్న అన్ని శక్తులు, సంస్థలు ఒక ఆందోళనకరమైన పరిస్థితిలో చిక్కుకున్నాయి. దీనికి ప్రధానంగా ఈ మధ్యకాలంలో కేంద్రప్రభుత్వం పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజనే కాదు, పార్లమెంటు నియోజకవర్గాల పెంపుకు సంబంధించిన ప్రక్రియ మీద కూడా మాట్లాడడం మొదలు పెట్టింది. ఈ పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన గానీ, నియోజకవర్గాల పెంపు కార్యక్రమం అనేది జనాభా ప్రాతిపదికన జరుగుతుంది. గతంలో నాలుగుసార్లు నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు జనాభా ప్రాతిపదికన చేపట్టిన నియోజకవర్గాల పునర్విభజన విధివిధానాలే మన రాజ్యాంగంలో మన విధానాలలో పొందుపరచడం జరిగింది. 1971 జనాభా లెక్కల తరువాత నియోజకవర్గాల పునర్విభజన అంశం ప్రతిపాదనకు వచ్చినప్పుడు ఆనాటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీగారు జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రాష్ట్రాల మధ్యలో అంతరం పెరుగుతుంది, రాష్ట్రాల మధ్యలో సుహృద్భావమైన వాతావరణం చెడిపోతుందన్న ఆలోచనతో రాజ్యాంగాన్ని సవరించడం ద్వారా 25 సంవత్సరాలు వివిధ రాష్ట్రాలలో ఉన్న నెంబర్ ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన చేయాలని ఆనాడు చట్టాన్ని సవరించారు. దానిలో భాగంగా 543 పార్లమెంటు నియోజకవర్గాలను ఇప్పుడున్న దక్షిణాది రాష్ట్రాలలో కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ఈ ఆరు రాష్ట్రాలలో 130 పార్లమెంటు నియోజకవర్గాలున్నాయి. వాటిని రాష్ట్రాల యొక్కనరిహద్దును 2006 తరువాత జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో ఆనాడు ఉమ్మడి రాష్ట్రంగా మనకు 42 పార్లమెంటు నియోజక వర్గాలను, ఈ ఉమ్మడి రాష్ట్రంలోనే 22 నియోజక వర్గాల సంఖ్యను కొనసాగిస్తూ, ఇందులోనే జనాభా దామాషా ప్రకారం అదే విధంగా ఎస్సీ, ఎస్టీ జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయడం జరిగింది. కాబట్టి, 2009 ఎన్నికల్లో ఈ దేశంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో 543 ప్రకారమే పార్లమెంటు ఎన్నికలను నిర్వహించుకోవడం జరిగింది. ఆ 42 పార్లమెంటు నియోజక వర్గాలలో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి 17 పార్లమెంటు నియోజక వర్గాలు, ఆంధ్రప్రదేశ్

రాష్ట్రానికి 25 పార్లమెంటు నియోజకవర్గాలను కోయించడం జరిగింది.

ఇప్పుడు మళ్లీ నియోజకవర్గాల పునర్విభజన చర్చ జరిగినప్పుడు ఒక రకమైన గంభీరమైన వాతావరణంతోపాటు గందరగోళపరిస్థితులు నెలకొంటున్నాయి. దీనికి సంబంధించి దక్షిణాది రాష్ట్రాల ఆందోళన నేపథ్యంలో తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌గారు దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించిన అన్ని రాజకీయ పార్టీలతో, ప్రజా ప్రతినిధులతో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి ఆ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాలందరం కలిసి.. ఈ ప్రాంతానికి నష్టం జరగవద్దని, ఈ ప్రాంతానికి నష్టం జరిగే కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం ఒకవేళ చేపట్టాలనే ప్రయత్నం చేస్తే వాటిని ఖచ్చితంగా మనం ఎదుర్కోవాలన్నారు. అదేవిధంగా రాబోయే 25 సంవత్సరాలు 1975 సమయంలో శ్రీమతి ఇందిరాగాంధీగారు రాజ్యాంగసవరణలు చేయడం ద్వారా పాత పార్లమెంటు నియోజక వర్గాల నెంబర్‌నే కొనసాగించారు. 2002లో అటల్‌బిహారీ వాజ్‌పేయిగారు కూడా ఆ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరువాత ఇంకొక 25 సంవత్సరాలకు కూడా పాత విధానాన్నే కొనసాగించే విధంగా 543 పార్లమెంటు నియోజకవర్గాలనే కొనసాగించే విధంగా అటల్ బిహారీ వాజ్‌పేయిగారు కూడా మరొక 25 సంవత్సరాలకు ఆనాడు రాజ్యాంగ సవరణ చేయడం జరిగింది. ఇప్పుడు చట్టంలో 2026 తరువాత జనాభాను లెక్కించి ఆ జనాభా ప్రాతిపదికన పునర్విభజన జరగాలనే అంశాన్ని పొందుపరచడంతో ఈరోజు మళ్లీ ఈ నియోజకవర్గాల పునర్విభజన చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి, కేంద్రప్రభుత్వానికి సంబంధించిన కొంతమంది మంత్రులు.. అసలు కేంద్రప్రభుత్వం నిర్ణయమే తీసుకోలేదని, కేంద్రప్రభుత్వం దగ్గర ఎలాంటి ఆలోచన, ప్రతిపాదన లేదని మీరు ఎందుకు ఆందోళన చెందుతున్నారని ఒక చర్చను లేవనెత్తడం జరుగుతోంది. తమరి ద్వారా తెలంగాణ రాష్ట్రప్రజలకే కాదు, కేంద్ర ప్రభుత్వానికి కూడా ఈ సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఈ సభలో ప్రాతినిధ్యం వహిస్తున్న బీఆర్ఎస్, బీజేపి, ఎంఐఎం, సిపిఐ పక్షాలనందరినీ కూడా ఈ తీర్మానానికి సంపూర్ణ మద్ధతునిచ్చి ఎందుకంటే జనాభా ప్రాతిపదికన ఒకవేళ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఆనాడు 1971 జానాభా లెక్కల తరువాత కేంద్రప్రభుత్వం జనాభా నియంత్రణ కోసం విధివిధానాలను తీసుకురావడం జరిగింది. ఆనాడు కేంద్రప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను కేంద్రప్రభుత్వం అమలు చేసిన విధానాలను దక్షిణాది రాష్ట్రాలు అమలు చేయడంతో దక్షిణాది రాష్ట్రాలలో జనాభాను నియంత్రించడమే కాకుండా ఉత్తరాదికి సంబంధించిన కొన్ని రాష్ట్రాలలో కేంద్రప్రభుత్వం ఆదేశాలను పాటించకపోవడం వల్ల జనాభా విపరీతంగా పెరిగిపోయింది. ఈరోజు ఉత్తరాది రాష్ట్రాలకు సంబంధించి ప్రధానంగా బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గడ్, ఉత్తర ప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో జనాభా అత్యధికంగా పెరగడంతో ఈ దక్షిణాది రాష్ట్రాలుగా పిలువబడుతున్న కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి మరియు కర్ణాటక మనం జనాభాను నియంత్రించడం వల్ల జనాభా స్టెబిలైజ్ అయిపోయింది.

పుట్టే జనాభా– చనిపోయేవాళ్లకు దాదాపుగా 1.8 శాతం మాత్రమే డిఫరెన్స్ వస్తుంది. అంటే పెద్దగా జనాభా పెరగడానికి అవకాశం లేదు. ఈరోజు జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే, ఈరోజు ఉన్నదానిలో 543 పార్లమెంట్ నియోజకవర్గాలలో దక్షిణాది రాష్ట్రాలకు 130 పార్లమెంట్ నియోజకవర్గాల నుండి ప్రాతినిధ్యం ఉంది, అంటే నూరు శాతంలో మన ప్రాతినిధ్యం 24 శాతం ఉంటుంది. ఈ 24 శాతం ప్రాతినిధ్యంతో మనం కేంద్రంలో దక్షిణాది రాష్ట్రాల హక్కుల కోసం మనం రిప్రజెంట్ చేస్తుంటే, ఒకవేళ జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేపడితే 24 శాతం ఉన్న దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 19 శాతానికి పడిపోవడానికి అవకాశం ఉంది. తద్వారా రాజకీయంగా.., నేను బయట కూడా చెప్పాను, ఇక్కడ కూడా చెప్పదలుచుకున్నాను. delimitation is limitation for South. నియోజకవర్గాల పునర్విభజన అనేది రాజకీయంగా దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం వినియోగించుకుంటుంది. ఇది ఏమాత్రం మన దక్షిణాది రాష్ట్రాల హక్కులకు, దక్షిణాది రాష్ట్రాలకు మంచిది కాదు. క్షేమం కాదు. అందుకే ఈ సభ రాజకీయాలకు అతీతంగా తెలంగాణ

రాష్ట్రంలో కూడా భట్టి విక్రమార్కగారు, జానారెడ్డిగారు, కేశవరావుగారిని పెట్టి అన్ని రాజకీయ పార్టీలతో సంప్రదింపులు చేపట్టి, అన్ని రాజకీయ పార్టీలను కూడా దక్షిణాది రాష్ట్రాలలో ఉన్న ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను కూడగట్టుకొని తెలంగాణ రాష్ట్రం మొత్తం ఒకే మాట మీద, ఒకే బాట మీద నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి అని కేంద్ర ప్రభుత్వానికి ఒక సందేశాన్ని పంపించాలనే ఒక ప్రయత్నం ఇది. అందులో భాగంగానే ఈరోజు ఈసభలో మనం ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టుకున్నాము.

1.00 మ. అందులో భాగంగానే ఈరోజు ఈ సభలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టుకున్నాము. ఈ తీర్మానం నేపథ్యంలో కేంద్ర ప్రభత్వం గానీ, కొంతమంది చేపడుతున్న వాదనలకు సంబంధించి కొన్ని వివరాలను ఈ సభ ద్వారా తెలంగాణ సమాజానికి చెప్పదలచుకున్నాను.

50 సంవత్సరాల క్రితం ఇందిరా గాంధీ గారు గుర్తించి జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన దేశస్థాయిలో జరిగితే, ఇది రాష్ట్రాల మధ్య వైషమ్యాలను, రాష్ట్రాల మధ్య తారతమ్యాలను తీసుకురావడానికి అవకాశం ఉంటుందని, ఆనాడు 50 సంవత్సరాల క్రితమే ఇందిరా గాంధీ గారు దూరదృష్టితో గుర్తించి రాజ్యాంగ సవరణ చేయడం జరిగింది. అటల్‌బిహారి వాజ్‌పేయి గారు ప్రధానమంత్రిగా బాధ్యత తీసుకున్న తరువాత ఈ అంశాన్ని గుర్తించి ఇందిరా గాంధీ గారు చూపించిన బాటలోనే వారు నడిచారు. కానీ, మోదీ గారు వచ్చిన తరువాత ఆ ఆలోచనలో లేరు. ఈ రోజు కొంతమంది కేంద్ర మంత్రులు ఇంతవరకు ప్రభుత్వం చర్చించలేదు, ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని ఎవరైతే వాదిస్తున్నారో వారి వాదన అర్థసత్యమని నేను చెప్పదలచుకున్నాను.

ఈ సందర్భంగా 2, 3 అంశాలను చెప్పదలుచుకున్నాను. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 119 శాసనసభ నియోజకవర్గాలను 153కి పెంచాలని, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 175 శాసనసభ నియోజకవర్గాలను 225 వరకు పెంచాలని చట్టంలో పొందుపరిచి పార్లమెంట్‌లో చట్టం చేస్తే, 11 సంవత్సరాలు ఆ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదు. పార్లమెంట్ సభ్యునిగా నేనే అడిగిన ప్రశ్నకు పార్లమెంట్ సమాధానం ఇచ్చి, 2026 తరువాత జనాభా లెక్కించిన తరువాతే ఈ నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని, ఇప్పుడు మా ప్రభుత్వం ముందు ఎటువంటి ప్రతిపాదన లేదని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సమాధానం చెప్పింది. కానీ, అదే సందర్భంలో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీ ప్రయోజనం కోసం జమ్ము కశ్మీర్‌లో, సిక్కింలో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈ రెండు రాష్ట్రాల్లో పునర్విభజన చేపట్టడానికి తీసుకున్న ప్రాతిపదిక 2011 జనాభా, ఆ ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ఒకవైపు మనకు అందిస్తున్న సమాచారం గానీ, లేకపోతే మనకు కల్పిస్తున్న భ్రమలు వేరు. కానీ, కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు వేరు. ఈరోజు నేను కేంద్ర ప్రభుత్వాన్ని మీరు పార్లమెంట్‌లోనే చట్టం చేసిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నియోజకవర్గాల పెంపు అంశాన్ని 2026 జనాభా లెక్కించిన తరువాతే చేస్తామని మా పట్ల వివక్ష చూపించుకుంటూ, మీరు జమ్ముకశ్మీర్‌లో కూడా అదే చట్టం ఉంది, 2026 జనాభా లెక్కించిన తరువాతే శాసనసభలో నియోజకవర్గాల పునర్విభజన జరగాలంటే, దానిని ప్రక్కన పెట్టి రాజ్యాంగాన్ని సవరించుకొని 2011 జనాభా ప్రకారం 83 నియోజకవర్గాలుగా ఉన్న అసెంబ్లీని, 90 నియోజకవర్గాలుగా పెంచడమే కాకుండా నియోజకవర్గాల పునర్విభజన జమ్ముకశ్మీర్ రాష్ట్రంలో అమలు చేశారు.

అదేవిధంగా సిక్కింలో రాష్ట్రంలో సీట్లు పెంచాలని 2018లో కేంద్ర ప్రభుత్వం కేబినెట్లో రిజల్యూషన్ పాస్‌చేసి, సిక్కింలో నియోజకవర్గాల పునర్విభజన కొనసాగుతోంది. జమ్ముకశ్మీర్‌లో, సిక్కిం రాష్ట్రాల్లో 2011 జనాభా దామాషా ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. మేము ఈరోజు ఆందోళన చేందడానికి ఈరోజు ఈ శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ద్వంద్వ విధానాలను ప్రజల దృష్టికి తీసుకెళ్ళడం కోసమే తీసుకున్నాము. పార్లమెంట్‌లో 2014 పునర్విభజన చట్టంలో పొందుపరిచిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ శాసనసభ

నియోజకవర్గాల పెంపును మీరు ప్రక్కన పెట్టి, మీకు రాజకీయ ప్రయోజనం లేదని రెండు రాష్ట్రాల అసెంబ్లీ సీట్లను పెంచకపోవడం, రెండో ప్రక్క మీకు రాజకీయ ప్రయోజనం ఉందని అనుకున్న జమ్ముకశ్మీర్, సిక్కింలో శాసనసభ నియోజకవర్గాలను పెంచడం, దీనికి ప్రాతిపదిక 2011 జనాభా లెక్కలను తీసుకోవడమనేది మనమందరం గమనించాల్సిన అవసరం ఉంది. ఇది చాలా ప్రమాదకరమైన సందర్భం, ప్రమాదఘంటికలు మ్రోగుతున్నాయి. ఈ దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించిన శాసనసభ్యులు కావచ్చు, పార్లమెంట్ సభ్యులు కావచ్చు, శాసనమండలి సభ్యులు కావచ్చు, ఎవరైనా కావచ్చు. స్థానిక సంస్థల్లో ఉండేవాళ్ళు కావచ్చు, లేకపోతే ఈ ప్రాంత ప్రజలు కావచ్చు, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలకు మేరకు ఈ జనాభాను నియంత్రించి, ఈ దేశం అభివృద్ధిలో భాగస్వాములుగా మారిన మనం, 36% దక్షిణాది రాష్ట్రాల నుండి జీడీపీ రూపంలో పన్నులు కడుతున్నాము. పార్లమెంట్‌లో 24% ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వానికి 36% పన్ను చెల్లిస్తున్నది. కేంద్రం నుండి తిరిగి మనకు వస్తున్నది చాలా తక్కువ. తెలంగాణ రాష్ట్రం నుండి ఒక రూపాయి పన్ను చెల్లిస్తే, కేంద్రం నుండి తిరిగి మనకు 42 పైసలు, కేరళ రాష్ట్రానికి 16 పైసలు, తమిళనాడు రాష్ట్రానికి 29 పైసలు వస్తున్నాయి. మనం ఒక రూపాయి చెల్లిస్తే, మనకు తిరిగి కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న వాటా చాలా తక్కువగా ఉంటుంది. బీహార్ రాష్ట్రం కేంద్ర ప్రభుత్వానికి ఒక్క రూపాయి చెల్లిస్తే, తిరిగి ఆరు రూపాయల ఆరు పైసలు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి రెండు రూపాయల డెబ్భై మూడు పైసలు, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి ఒక్క రూపాయి డెబ్భై పైసలు చెల్లిస్తుంది. అంటే ఆర్థికంగా మనకు నష్టం జరిగినా పర్వాలేదని, ఆర్థిక అభివృద్ధితో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో దక్షిణాది రాష్ట్రాలు ఈ దేశానికి ఆదర్శంగా నిలబడ్డాయి. ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతిన్నప్పటికీ, దేశం యొక్క స్ఫూర్తిని, దేశ భక్తిని దక్షిణాది రాష్ట్రాలు చాటుకొని స్పష్టంగా ఆర్థికంగా మనకు నష్టం జరిగినా కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములుగా మనం, ఈ దేశ నిర్మాణంలో, అభివృద్ధిలో భాగాస్వాములుగా మారడం జరిగింది. కానీ, ఈ రోజు ఆర్థిక ప్రయోజనాలను వదులుకున్నప్పటికీ, రాజకీయంగా మన ప్రాతినిధ్యాన్ని వదులుకోవడానికి సిద్ధంగా లేము అధ్యక్షా. అందుకే ఈరోజు స్పష్టంగా కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము. నూటికి నూరం శాతం ఈ అంశానికి సంబంధించి విస్పృత స్థాయిలో చర్చ జరగాలి. మీరు 2002లో వాజపేయి గారు చేసిన తీర్మానానికి మీరు కట్టుబడి ఉన్నారా లేరా? లేదా ఏదైతే మీరు జమ్ముకశ్మీర్‌లో, సిక్కిలో 2011 జనాభా ప్రాతిపదికన నియోజవర్గాల పునర్విభజన చేశారో, ఈ రోజు 2011 గానీ 2026లో జనాభాను లెక్కించి ఆ ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేస్తే, మన ప్రాతినిధ్యం 19%కి పడిపోయి మన అవసరం లేకుండానే మన ప్రాతినిధ్యం లేకుండానే మన ఓట్లతో సంబంధం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడే పరిస్థితులున్నాయి. ఆ పరిస్థితిని కేంద్రంలో కల్పించుకోవడం అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ ఈ రోజు ఒక ప్రణాళికాబద్ధంగా దక్షిణాది రాష్ట్రాలపై దాడి జరుగుతున్నది. అందుకే ఈ ఆందోళనకరమైన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. మనమందరం కలిసికట్టుగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుదాం. కేంద్ర ప్రభుత్వంతో చర్చలు చేద్దాం. కలిసొస్తే కలిసోస్తుంది, కలిసి రాకపోతే మనమందరం ఒక పోరాటాన్ని నిర్మాణం చేసుకోవలసిన అవసరం ఉంది. అందుకే ఈ వేదిక ద్వారా కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక ముఖ్యమంత్రులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. త్వరలోనే మా భట్టి విక్రమార్క గారు, అదేవిధంగా జానారెడ్డి గారు, కేశవరావు గారి నేతృత్వంలో, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం దీనికి సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు, ప్రజా సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేయబోతోంది. దానికి మీరందరు రండి. ఆ సమావేశంలో మనందరం కలిసి మన ఆవేదనను, ఆలోచనను భవిష్యత్తులో మనకు జరగబోయే నష్టాన్ని ఏ విధంగా పూడ్చుకోవాలో, ఏ విధంగా కేంద్ర ప్రభుత్వంతో మనకు కావలసిన అంశాలను పరిష్కరించుకోవాలో ఆలోచిద్దాం, దానికి అందరూ సహకరించాలి. ఈ సభలో ఉన్న సభ్యులందరూ సంపూర్ణంగా ఈ తీర్మానానికి మద్దతు పలికి, రాజకీయాలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రం, రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులందరూ కూడా కలిసికట్టుగా ఉన్నామనే సందేశాన్ని కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వాలి.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

తమరి అనుమతితో వీరందరిని దీనిని ఆమోదించవలసిందిగా కోరుకుంటూ, మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

1.10 మ.

MR.SPEAKER:- Resolution moved.

The question is :

ప్రభుత్వ తీర్మానం

"లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన దిశగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు, అనుసరించబోయే విధివిధానాలు, రాష్ట్ర ప్రభుత్వాలతో పారదర్శకమైన సంప్రదింపులు లేకుండా జరుగుతున్న కసరత్తుపై ఈ సభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది.

అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, అన్ని రాజకీయ పార్టీలు, భాగస్వామ్య పక్షాలతో విస్తృతమైన సంప్రదింపుల తర్వాత పునర్విభజన కసరత్తును పారదర్శకంగా చేపట్టాలని సభ కోరుతోంది.

కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా జనాభా నియంత్రణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రాలకు పునర్విభజన శాపంగా మారకూడదు.

జాతీయ జనాభా స్థిరీకరణ ఉద్దేశ్యంతో చేపట్టిన 42, 84 మరియు 87వ రాజ్యాంగ సవరణల లక్ష్యాలు ఇంకా నెరవేరలేదనే చెప్పుకోవాలి.

జనాభా నియంత్రణ అమలు చేయటం ద్వారా జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదు. అందుకే, నియోజకవర్గాల పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదు.

పార్లమెంట్ సీట్ల సంఖ్యను యథాతథంగా కొనసాగించాలి. రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకొని ఇప్పుడున్న నియోజకవర్గాల సరిహద్దుల మార్పులు చేర్పులు చేయాలి. తాజా జనాభా లెక్కలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, సీట్లను పెంచాలి. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి.

అంతేకాకుండా, ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, తాజా జనాభా లెక్కల ప్రకారం మరియు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లో నిర్దేశించిన మేరకు ప్రస్తుతం ఉన్న 119 అసెంబ్లీ నియోజకవర్గాలను 153 వరకు తక్షణమే పెంచాలని ఈ సభ తీర్మానిస్తుంది. అందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలను ప్రవేశపెట్టాలని ఈ సభ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతోంది".

(ఈ సమయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపి సభ్యులు.. తీర్మానంపై తమకు మాట్లాడడానికి అవకాశమివ్వాలని కోరారు)

The Resolution is before the House:

Those who are for the Resolution, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Resolution is adopted.

వాయిదా ప్రతిపాదనలు

తన్నీరు హరీష్‌రావు గారు మరియు ఇతరులు .. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ డి.ఏలు, పీ.ఆర్.సీ అమలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు మరియు పాయల్ శంకర్ గారు... ప్రభుత్వ ఉద్యోగుల బకాయిల చెల్లింపు, జి.ఓ 317 అమలు గురించి చర్చించాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ కూనంనేని సాంబశివ రావు గారు.. రాష్ట్రవ్యాప్తంగా గుడిసెల్లో నివసిస్తున్న పేద మరియు దళిత వర్గాలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనలు తిరస్కరించడమైనది.

Now, the House is adjourned for Tea Break.

(The House then adjourned for Tea Break at 1.13 P.M.)

****

2.10 మ. **(The House Re-assembled at 2.10 P.M with the Hon'ble Speaker in the Chair)**

MR.SPEAKER:- Now, we will take up Government Bills.

GOVERNMENT BILLS:

THE TELANGANA APPROPRIATION BILL, 2025 (LA BILL No. 10/2025)

MR. SPEAKER:- I request the Deputy Chief Minister to introduce the "Telangana Appropriation Bill, 2025".

SRI BHATTI VIKRAMARKA MALLU (HON'BLE DEPUTY CHIEF MINISTER, FINANCE & PLANNING AND ENERGY):- Hon'ble Speaker Sir, I beg to move :

That leave be granted to introduce the"Telangana Appropriation Bill, 2025".

MR.SPEAKER:- The Bill is introduced. I request the Deputy Chief Minister to move the motion for taking into consideration of the "Telangana Appropriation Bill, 2025".

SRI BHATTI VIKRAMARKA MALLU (HON'BLE DEPUTY CHIEF MINISTER, FINANCE & PLANNING AND ENERGY):- Hon'ble Speaker Sir, I beg to move:

That the "Telangana Appropriation Bill, 2025" be taken into consideration.

MR.SPEAKER:- Motion moved.

THE TELANGANA APPROPRIATION (No.2) BILL, 2025 (LA BILL NO. 11/2025)

MR. SPEAKER:- I request the Deputy Chief Minister to introduce the "Telangana Appropriation (No.2) Bill, 2025".

SRI BHATTI VIKRAMARKA MALLU (HON'BLE DEPUTY CHIEF MINISTER, FINANCE & PLANNING AND ENERGY):- Hon'ble Speaker Sir, I beg to move :

That leave be granted to introduce the"Telangana Appropriation (No.2) Bill, 2025".

MR.SPEAKER:- The Bill is introduced. I request the Deputy Chief Minister to move the motion for taking into consideration of the "Telangana Appropriation (No.2) Bill, 2025".

SRI BHATTI VIKRAMARKA MALLU (HON'BLE DEPUTY CHIEF MINISTER, FINANCE & PLANNING AND ENERGY):- Hon'ble Speaker Sir, I beg to move

That the "Telangana Appropriation (No.2) Bill, 2025" be taken into consideration.

MR.SPEAKER:- Motion moved. Now the discussion on consideration of the Bills.

మిస్టర్ స్పీకర్ :- సభ్యులకు సూచన. రెండు బిల్లులు ప్రవేశపెట్టడం జరిగింది. రెండు బిల్స్ కలిపి మాట్లాడవల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కె తారకరామారావు (సిరిసిల్ల):- అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు మీద చర్చలో పాల్గొనేందుకు అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు. మీకు ఒక విజ్ఞప్తి అధ్యక్షా, ఇప్పుడు సమయం రెండు గంటల పదహారు నిమిషాలు అవుతుంది. మాకు తెలుసు ఇక్కడ బిల్లు పాస్ అవ్వాలి తరువాత ప్రభుత్వం కౌన్సిల్ వెళ్లాలి. కౌన్సిల్‌లో కూడా కొంతమంది రిటైర్ అవుతున్నారు కాబట్టి అక్కడ కూడా వారు బిల్లు పాస్ చేసుకోవాల్సిన బాధ్యత ఉంటుంది. దాని మీద మాకు అవగాహన ఉంది. కాబట్టి దయచేసి మంత్రుల వైపు నుండి గానీ లేదా శాసనసభ్యుల నుండి గానీ అంతరాయం లేకుండా సహకరించాల్సిందిగా మీతో నా ప్రార్థన.

అధ్యక్షా, భారతదేశంలో రాష్ట్రాల ఏర్పాటు అనేది 1952-56 నుండి కొనసాగుతూ వస్తోంది. చివరగా 2001వ సంవత్సరంలో ఆనాడు అప్పుడున్న ఎన్‌డిఏ ప్రభుత్వం మూడు రాష్ట్రాలు ఏర్పాటు చేసింది. ఆ ఏర్పడ్డ మూడు రాష్ట్రాలు ఉత్తరాఖండ్, జార్ఖండ్, చత్తీస్‌ఘడ్ ఈ మూడు కూడా రెండున్నర దశాబ్దాలుగా బాలారిష్టాలు అధిగమించలేదు. ఒక రకంగా చెప్పాలంటే they are going through teething pains. మొన్న మొన్ననే సెక్రటేరియట్, అసెంబ్లీ కట్టుకున్నారు ఇంకా కూడా బాలారిష్టాలే. ఏర్పడిన మొట్టమొదటి సంవత్సరంలోనే మెరుపు వేగంతో దూసుకుపోయిన మన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని గర్వంగా తెలంగాణ బిడ్డగా చెబుతున్నాను. We can proudly say,

all of us cutting across Party lines, Telangana is the most successful Startup State of independent India. 76 ఏండ్ల భారతదేశ స్వాంతంత్ర్యానంతరం ఏర్పడ్డ రాష్ట్రం ఇంత స్వల్ప సమయంలో ఇంత ప్రగతి సాధించడం నిజంగా మనందరికి గర్వకారణం. గత పదేండ్లలో అభివృద్ధి పథంలో మెరుపు వేగాన్ని సంక్షేమ సంస్కరణల విషయంలో మానవీయ కోణాన్ని, ఆవిష్కరించి మరి తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టింది మా నాయకుడు కేసిఆర్ గారి నాయకత్వంలో ఉన్న ప్రభుత్వం. పరిపాలనలో కొత్త ఒరవడి, ప్రణాళికల రూపకల్పనలో సరికొత్త వంధాను అనుసరించడం వల్ల తెలంగాణ ముఖ చిత్రం మారింది తెలంగాణ ప్రజల బతుకు చిత్రం కూడా మారింది. నేను ఊరికే చెప్పడం లేదు. 2014 నుండి 2022 వరకు Compounded Annual Growth Rate తీసుకుంటే రాష్ట్రాల స్వయం సమృద్ధి, వాటియొక్క ఆదాయం తీసుకుంటే భారతదేశం మొత్తంలోనే తీసుకుంటే 17.57 శాతంతో అగ్రభాగాన నిలబడ్డ రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం ఇది ఆర్‌బిఐ లెక్క ఇది మీ ద్వారా గౌరవ డెప్యూటీ సిఎం గారికి పంపిస్తున్నాను.

మా పార్టీ లక్ష్యం ఒక్కటే. తెలంగాణ కోసం కొట్లాడిన పార్టీ, తెలంగాణ కోసం 14 సంవత్సరాలు ఉద్యమం చేసినవాళ్లం, తెలంగాణ కోసం అందరిని ఐక్యం చేసి ముందుకు పోయిన వాళ్లం, తెలంగాణ ప్రజలకు మేలు జరగాలి, తెలంగాణ ప్రజలు బాగుండాలని.. అధికారంలో కాంగ్రెసు ఉండొచ్చు, మేము ఉండొచ్చు, భవిష్యత్తులో ఇంకెవరైనా రావచ్చు కానీ తెలంగాణ బాగుండాలన్నదే మా సంకల్పం, లక్ష్యం తప్ప వేరేది కాదు. పదవులు ఎప్పుడూ శాశ్వతం కావు. మా పెద్ద కేసిఆర్ గారు ఎప్పుడూ చెబుతుంటారు. గెలిచినప్పుడు భుజాలు ఎగురవేయవద్దు, ఓడినప్పుడు కుంగిపోవద్దని. అట్లా అధికారం ఎవరికి శాశ్వతం కాదు. ఎందుకంటే 2004 నుండి వారు అక్కడున్నారు, మేము ఇక్కడున్నాము. 2014 నుండి 2023 వరకు వారు ఇక్కడున్నారు, మేము అక్కడున్నాము ఇవన్నీ మారుతుంటాయి. కానీ ఒక్కటి మాత్రం వాస్తవం. జనరల్‌గా రాష్ట్రాలు ఎప్పుడైనా బడ్జెట్ ఎప్పుడు పెడుతాయి? కేంద్రం పెట్టిన బడ్జెట్ చూశాక కేంద్రం బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరువాత ఆబడ్జెట్‌లో ఏం పెట్టారు, ఏమి కేటాయింపులు చేశారు, ఏరకమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారు, ఏ రకమైన ప్రణాళికలు రూపొందించారు దానికనుగుణంగా మన వాటా ఎంత, మన రాష్ట్రానికి వచ్చేది ఎంత దాని ప్రాధాన్యతలు ఆధారంగా చేసుకొని రాష్ట్రాలు బడ్జెటు ప్రవేశపెడుతాయి

2.20 మ. కానీ, నాకు కొద్దిగా ఉప ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ స్పీచ్ చూస్తే, ఒక్కటి ఆశ్చర్యమనిపించింది. కేంద్ర బడ్జెట్‌లో మనకు జరిగిన అన్యాయం గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం అనేది కొంత ఆశ్చర్యానికి, కొంత విస్మయానికి కూడా గురిచేసింది. చెప్పి ఉంటే బాగుండేది. తెలంగాణకు జరిగిన అన్యాయం కేంద్ర ప్రభుత్వం ఏ రకంగా 11 ఏళ్లుగా మనల్ని దగా చేస్తుంది. ఈ విషయం కూడా గట్టిగా చెప్పి ఉంటే తెలంగాణ ప్రజలకు తెలిసి వచ్చేది, బాగుండేది అనేది నా అభిప్రాయం.

అధ్యక్షా, ఒకనాడు స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన ఒక మాట అన్నారు. కేంద్రం మిథ్య అన్నారు. అంటే, వారి భావన ఒక్కటే. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారు వ్రాసిన రాజ్యాంగంలో స్పష్టంగా ఉంది. India is a Union of States. Union of States అంటే, రాష్ట్రాలు లేకపోతే, సమూహ్య లేకపోతే కేంద్రం లేదు. ఆ ఉద్దేశ్యంతోనే వారు చెప్పింది కూడా కేంద్రం మిథ్య అని. రాష్ట్రాల నుండి వచ్చే ఆదాయాలు, రాష్ట్రాల నుంచి వచ్చే వన్నులు, ఇవన్నింటి సమాహారమే కేంద్ర బడ్జెట్. కానీ, ఇవాళ ఎన్.టి. రామారావు గారు చెప్పింది నిజమే అనిపిస్తుంది.

ఎందుకంటే, తెలంగాణకు వచ్చేసరికి కేంద్రం మిథ్యే అనిపిస్తున్నది. వాళ్లు అసలు పట్టించుకుంటలేరు. మాట్లాడితే డబుల్ ఇంజన్ సర్కార్ అంటారు. అంటే ఏంది అధ్యక్షా? మీ రాష్ట్రంలో కూడా పొలిటికల్‌గా మీరు మాతో అలైన్ అయితనే, మీ రాష్ట్రంలోని ప్రభుత్వం కూడ మేము చెప్పినట్టు వింటనే, మా పార్టీ ఉంటెనే మేము మీకు పైసలు ఇస్తం, లేకపోతే ఇవ్వం. Is this not against the Federalism? Is this not against the Constitution? అంటే, ఇంత దుర్మార్గంగా, డైరెక్ట్‌గా కేంద్రంలోని పెద్దలే డబుల్ ఇంజన్, డబుల్ ఇంజన్ అని మాట్లాడుతుంటే దానిగురించి మనం మాట

మాత్రంగానైనా మనం నిరసన చెప్పకపోతే, ప్రజలకు తెలియ చెప్పకపోతే ఇది సరికాదు అధ్యక్షా. ఒక రకంగా చెప్పాలంటే, మీరు మాకు ఓట్లు వేస్తేనే పైసలు ఇస్తాం, లేకపోతే ఇవ్వం అని కేంద్రం చెప్పినట్లే. అధ్యక్షా ఒక రకంగా బ్లాక్ మెయిలే ఇది. కాబట్టి, this is anti-federal and spirit అని చెప్పక తప్పదు.

అధ్యక్షా, మొన్న ఫిబ్రవరి మొదటి తారీఖున కేంద్ర బడ్జెట్ పెట్టారు. నిజంగా చాలామంది చూసి ఆశ్చర్యపోయినారు. అందులో ఎక్కడ కూడా తెలంగాణ అన్న పదం కూడా వినపడలేదు. అందరు చాలామంది మిత్రులన్నారు చూడంగానే. ఢిల్లీ, బీహార్ బడ్జెట్ ఇది. ఈ రెండు రాష్ట్రాల్లో ఎన్నికలు ఉన్నాయి కాబట్టి, రెండు రాష్ట్రాల కోసమే పెట్టినట్లుగా ఉన్నదని చెప్పి మాట్లాడిన వారు కూడా ఉన్నారు. వాస్తవం ఏమంటే, పార్లమెంట్ ఎన్నికల్లో మా పార్టీ పోటీ చేసింది. మాకు సీట్లు రాలేదు, మాకు ఒక్కసీటు కూడా రాలేదు. అన్ని సీట్లు ఓడిపోయాం. చాలామంది సంకలు గుద్దుకున్నారు, సంబరపడ్డారు. బిఆర్ఎస్‌కు సున్నా, సున్నా, గుండుసున్న అని మాట్లాడారు. కరెక్టే అధ్యక్షా. మాకు సీట్లు రాలేదు. 8 సీట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చాయి, 8 సీట్లు బిజెపికి వచ్చాయి, 1 మజ్లీస్ పార్టీకి వచ్చింది. కానీ, వాస్తవం ఏందీ అధ్యక్షా. మాకు పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చింది సున్నానే. కానీ, కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు వచ్చింది ఎంత అధ్యక్షా, గుండు సున్న. 8 + 8 నార్మల్‌గా అయితే 16. కానీ, ఇక్కడకు వచ్చేసరికి 8 + 8 ఖచ్చితంగా గుండుసున్నా అయిందని చెప్పక తప్పడం లేదు.

అధ్యక్షా, గౌరవనీయులు ఉప ముఖ్యమంత్రి గారికి మరియు సహచర శాసన సభ్యులకు కూడా నేను తెలియజేస్తున్నాను. పోరాడితే పోయేది ఏమి లేదు బానిస సంకెళ్లు తప్ప అని ఒక మహాకవి అన్నారు. అట్లాగే కేంద్రంతో కొడ్లాడక పోతే వినదు, మనతో మాట్లాడదు. మనం అడిగినవి కూడా చేయదు. అడగందే అమ్మ కూడా బువ్వ పెట్టదు అంటారు. అట్లనే మనం కూడా కొట్లాడాల్సిందే, పోరాడాల్సిందే. దానికోసం మేము కూడా కలిసి రావడానికి సిద్ధంగా ఉన్నాం.

ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, అప్పుడప్పుడు అంటారు. సఖ్యతగా ఉండాలి, సత్సంబంధాలు మెయింటెయిన్ చేయాలని. మేము కూడా చేశాం సార్. 2014 నుండి 2020వ సంవత్సరం దాకా, 6 సంవత్సరాల పాటు సఖ్యతతో ఉండి సాధించుకునే ప్రయత్నం మేము కూడా చేశాం. ఆనాడు మేము కూడా మిషన్ భగీరథ అనే కార్యక్రమానికి ప్రారంభోత్సవం పెట్టి, బ్రహ్మాండమైన కార్యక్రమం ఏర్పాటు చేసి, పెద్దలు ప్రధానమంత్రి గారిని ఆహ్వానించి, వారి చేతుల మీదుగానే ముఖ్యమంత్రి గారి నియోజకవర్గం గజ్వేల్‌లో బహిరంగ సభ పెట్టి, మరీ ఆహ్వానించి సఖ్యతతో, సత్సంబంధాలు మెయింటెన్ చేస్తూ 6 సంవత్సరాలు పిలిచి ఆహ్వానించాం. కానీ, ఏం జరిగింది? ఏం ఒరిగిందీ తెలంగాణకు కేంద్రం నుండి? దేశానికే దారి చూపెట్టే ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినా కేంద్రం మాత్రం చిల్లి గవ్వ కూడా మనకు విదల్చలేదు.

ఇంతకుముందు ముఖ్యమంత్రి గారు చెప్పారు. పన్నుల రూపంలో రూపాయి ఇక్కడినుంచి పోతుంటే, తిరిగి నలభై రెండు పైసలే వస్తుందని. అది వాస్తవం, రావడం లేదు అధ్యక్షా. మనం ఇస్తున్నది ఎక్కువ, వారు తిరిగి ఇస్తున్నది తక్కువ. ఎన్నో మన పథకాలను కాపీ కొట్టారు. ఒక progressive Stateగా తెలంగాణ పెట్టిన పథకాలు. రైతుబంధు అనే పథకం దేశంలో ఎక్కడా ఎవరూ పెట్టలేదు 75 ఏండ్లళ్లో. కానీ, ఆనాడు కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వంలో మనం రైతుబంధు ప్రవేశపెట్టిన తరువాత. రెండేండ్ల తరువాత దానికి కాపీ కొట్టి కేంద్రంలో పి.ఎం. కిసాన్ అనే ప్రోగ్రాం పెట్టారు. ఆనాడు మిషన్ కాకతీయ అను కార్యక్రమాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువస్తే దానిని కాపీ కొట్టి అమృత్ సరోవర్ అనే పథకం తీసుకువచ్చారు. మిషన్ భగీరథ అని మనం ఇక్కడ పెడితే హర్ ఘర్ జల్ అని తరువాత వారు కూడా తీసుకున్నారు. ఆ తరువాత TG-iPASS అని మనం ఇక్కడ తెస్తే, సింగిల్ విండో అని దానిని కాపీ కొట్టి అక్కడ తెచ్చుకున్నారు. అభ్యంతరం ఏమీ లేదు. Imitation is the best form of practice తప్పకుండా మనం మంచిపనులు చేస్తున్నాం కాబట్టే, వాళ్లకు కూడా నచ్చి అనుసరించారు, అనుకరించారు అనుకోవచ్చు. కానీ బాధ

ఎక్కడా అనిపిస్తది అంటే, ఇవన్నీ అనుకరిస్తారు. మన బాటలో నడుస్తారు. మన డబ్బులు పన్ను రూపంలో తీసుకుంటారు. కానీ, తిరిగి మాత్రం మనకేమీ రాదు. వస్తరు అధ్యక్షా కేంద్ర మంత్రులు. దండయాత్రకు వస్తారు వచ్చినప్పుడు మాత్రం.. నిజంగా అధ్యక్షా, వాళ్ల పర్యటనలకు అయిన ఖర్చులిచ్చినా ఇక్కడో రెండు, మూడు ప్రాజెక్టులు అయితుండే, గంతమంది వస్తారు వచ్చినప్పుడు మాత్రం. వాస్తవం అధ్యక్షా ఇది.

నిజంగా చెప్పాలంటే we are one of the largest contributors in the India's Economy ఇంతకుముందు ముఖ్యమంత్రి గారు చెప్పారు. 19శాతం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు 36శాతం జిడిపిని కాంట్రిబ్యూట్ చేస్తున్నాయని. Yes. I am proud, of course we are Indians ముందుగా భారతీయులం. భారత జాతి నిర్మాణంలో పాలుపంచుకుంటున్న వాళ్లం. భారతదేశాన్ని సాదుతున్న రాష్ట్రాల్లో ఇవాళ్ల టాప్ 5లో తెలంగాణ ఉండడం మనందరికీ గర్వకారణం అనే మాటను నేను విజ్ఞప్తి చేస్తున్నాను. భారతదేశంలో మన జనాభా ఎంత అధ్యక్షా. Hardly 2.8% కానీ, మన కాంట్రిబ్యూషన్ ఏందీ అధ్యక్షా. 5.1% to the GDP of India మనందరికీ గర్వకారణం. We are a boxer. 50 కిలోల బాక్సర్ 100కిలోల కాంట్రిబ్యూషన్ ఇచ్చినట్లే. We are punching double our weight. That is the Telangana today. That is how I am a proud Indian and I am proud at Telangana.

అధ్యక్షా, ఈ సెషన్స్‌లో నేను మాట్లాడలేదు, నేను మొదటిసారి మాట్లాడుతున్నాను. మనవాళ్ల ప్రసంగాలు వింటా ఉన్నాను. మనవాళ్లందరికీ ట్రెయినింగ్ ఇచ్చినట్లు ఉన్నారు. గత ప్రభుత్వం, గత ప్రభుత్వం. సార్, నేను ఏమంటా అంటే, పురావస్తు పరిశోధక శాఖ అని ఒకటి ఉంటుంది. Archeological Survey అట్లాగే, మనవాళ్లు కూడా ఏదైనా State Archeological Society ఏమైనా పెట్టినారో ఏమో. తవ్వుతనే ఉన్నారు. గతం, గతం, గత ప్రభుత్వం అని. అధ్యక్షా, ఓకె. పదేండ్లు మేము ప్రభుత్వాన్ని నడిపాం కాబట్టి, తప్పకుండా వారు అన్నా వింటున్నాం సార్. నేనేమి అంటలేను.

అధ్యక్షా, గత ప్రభుత్వాలు అని మాట్లాడారు. సరె ఓకె అధ్యక్షా. మీరు మాట్లాడండి విమర్శ చేయవచ్చు, తప్పు కాదు. కానీ, గత ప్రభుత్వమని ఒంటికాలు మీద లేచే మీరు ఎందుకు కేంద్రం మీద ఒక్క మాట మాట్లాడలేదు. ఎందుకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో బడ్జెట్‌కు అన్యాయం చేసినా ఒకరంటే, ఒకరు మాట్లాడరు. ఇది కూడా చెప్పాలి కదా.

అధ్యక్షా, వాస్తవం ఏందీ అంటే, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పైన కర్ణాటకలో అప్పర్ బద్రా అనే ప్రాజెక్టుకి జాతీయ హోదా ఇస్తది. కింద పోలవరం, ఆంధ్రప్రదేశ్‌కి. పక్కన మధ్యప్రదేశ్‌లో కెన్ బెత్వా అనే ప్రాజెక్ట్‌కి జాతీయ హోదా. అధ్యక్షా, వాళ్లందరికీ ఇచ్చినందుకు మనకేమీ ఈర్ష లేదు, అసూయ లేదు, బాధ లేదు, కోపం లేదు. కానీ, తెలంగాణకు కూడా ఇవ్వాలి కదా. జాతి నిర్మాణానికి బ్రహ్మాండంగా సహకరిస్తున్నప్పుడు, జాతి నిర్మాణంలో పాలు పంచుకుంటున్నప్పుడు మన కాళేశ్వరానికో, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికో ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకపోతే నిరసన చెప్పాల్సిన బాధ్యత మనమీదా లేదా అధ్యక్షా.

హైదరాబాద్‌లో మనం ఒక Arbitration Centre పెట్టుకున్నాం. Hyderabad International Arbitration Centre. అది కూడా చూసి ఓర్వలేదు. మనం పెట్టిన 6 నెలల లోపే గుజరాత్‌లో గిఫ్ట్ సిటీలో వాళ్లు ఒక పోటీ సంస్థ తెచ్చి నిర్మలా సీతారాం గారు బడ్జెట్‌లో రూ.100కోట్లు పెట్టి అక్కడ పెట్టారు పోటీ సంస్థను. అధ్యక్షా, తెలంగాణ పుట్టుకనే ప్రశ్నించారు. తెలంగాణ పుట్టుకను ప్రశ్నించడమే కాకుండా 6 దశాబ్దాల అకాంక్షను అగౌరవ పరచడమే కాకుండా వాస్తవంగా చెప్పాలంటే, ఒక్కటంటే ఒక్క విభజన హామీని కూడా అమలు చేయలేదు కేంద్రం. అది మాత్రమే కాదు. దారుణమైన మాట, తల్లిని చంపి బిడ్డను బతికించారు అనే మాట స్వయాన ప్రధాని గారు అనవచ్చా? అధ్యక్షా. ఇట్లా అవమానాల పరంపర ఒకవైపు. ఉప ముఖ్యమంత్రి గారు ఖమ్మం నుండి ఉన్నారు. వారి జిల్లాలో 7 మండలాలు ఒక్క పెన్నుపోటుతో, ఆర్డినెన్స్‌తో లోయర్ సీలేరు విద్యుత్ కేంద్రం తీసుకున్నారు. మన వ్యవసాయ మంత్రి గారు అదే జిల్లా. ఒక్క పెన్నుపోటుతో అప్రజాస్వామికంగా 7 మండలాలు లోయర్ సీలేరు విద్యుత్ ప్రాజెక్టును లాక్కొని పోయింది కేంద్రం కాదా అధ్యక్షా. అది

మాత్రమే కాదు. నిజామాబాద్ జిల్లాకి ఊరించి, ఊరించి పసుపు బోర్డు అని ఇచ్చారు మొన్న. ఆ పసుపు బోర్డు పెట్టినారు గానీ, కేంద్ర బడ్జెట్‌లో ఒక్క రూపాయి లేదు దానికి. ఒకవైపేమో పసుపుకి మద్దతు ధర రావడం లేదని రైతులు రోడ్డు ఎక్కిన పరిస్థితి. మరి మాట్లాడ వద్దా అధ్యక్షా వాళ్లు పసుపు రైతులకు జరిగిన అన్యాయం గురించి?

అధ్యక్షా, బయ్యారం ఉక్కు కర్మాగారం. పునర్ విభజన చట్టంలో మాట ఇచ్చారు. కానీ, పెట్టరు. మేము అడిగాము. పదేళ్లలో పది, ఇరవై సార్లు అడిగాము, పెట్టలేదు. ఈసారి కూడా, మీరు వచ్చిన తరువాత కూడా మీరు కూడా కలిసినా వారు సహకరించడం లేదు. ఇక్కడ బయ్యారం గురించి ఒక్క మాట చెప్పాలి. ఒక కేంద్ర మంత్రి గారు మాట్లాడుతారు. నేను వారి పేరు తీసుకోను బాగుండదు. మాట్లాడుకొంటూ అంటరు ఆయన. బయ్యారంలో అక్కడ Iron ore quality లేదు, పెట్టలేము అంటారు. Exactగా బయ్యారం నుండి 160కిలోమీటర్ల దూరంలో చత్తీస్‌ఘడ్‌లోని బైలదిల్ల గనులున్నాయి. ఇనుము గనులు. ఇవాళ్ల బైలదిల్లా ఇనుము గనుల నుంచి 550 కిలోమీటర్ల దూరంలో ఉండే వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కి అక్కడినుండి ఇనుము పోతుంది. అట్ల ఈరోజు నేషనల్ హైవే వేస్తున్నారు. అక్కడినుండి ముంద్రా పోర్టుకు తీసుకుపోతరంటా గుజరాత్‌కి, 1800కిలోమీటర్ల అవతలికి. ఏదీ బైలదిల్ల నుండి తీసుకుపోతారంటా. 160కిలోమీటర్ల దగ్గరలో ఉన్న బయ్యారంలో మాత్రం స్టీల్ ప్లాంట్ పెట్టడానికి ఇనుము మంచిగ లేదు, అక్కడ క్వాలిటీ లేదని మాట్లాడుతున్నారు. మరి దీనిని అడగవద్దా? మనం గతంలో ప్రతిపాదనలు పెట్టాం. శ్రీధర్‌బాబు గారికి కూడా తెలవాలి. Slurry Pipeline వేసుకుందాం కావాలంటే, రైల్వే లైన్ వేద్దాం. మేం సగం పెడతాం రాష్ట్ర ప్రభుత్వం నుండి, మీరు సగం పెట్టండి. కానీ, స్టీల్ ప్లాంట్ అయితే పెట్టండి, గిరిజన బిడ్డలు ఉండే ప్రాంతం అని చెప్పి కూడా మేం అడిగాం. కానీ, పెట్టలేదు. మరి దానిగురించి మాట్లాడవద్దా?

అధ్యక్షా, ఐటిఐఆర్ యుపిఏ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇచ్చారు. వీళ్లు రాంగనే రద్దు చేశారు. అడగవద్దా? ఐటిఐఆర్ టార్గెట్ మనం దాటాం ఆల్‌రెడీ శ్రీధర్‌బాబు గారు. 2041లో ఏ టార్గెట్స్ అయితే ఐటిఐఆర్‌లో రీచ్ అవ్వాలని అనుకున్నామో, మనం 2022లోనే రీచ్ అయిపోయినాం, దాటినాం.

2.30 మ. దటీజ్ తెలంగాణ. స్వంతంగానే సాధించుకున్నాం. కానీ, అడగాలి కదా! అడగకపోతే అమ్మ కూడా బువ్వ పెట్టదు కదా! కేంద్ర ప్రభుత్వం రూ.48,21,000 కోట్ల బడ్జెట్ పెడితే, అందులో మనకు ఒక్క ప్రత్యేక పథకమూ రాకపోతే, మనకు శఠగోపం పెడితే..., మాట్లాడకపోతే ఎట్లా? అధ్యక్షా.

ఒక్కటంటే ఒక్క ఇండస్ట్రియల్ కారిడార్ ఇవ్వలేదు. హైదరాబాద్ – నాగపూర్ గానీ, హైదరాబాద్ – బాంబే గానీ, హైదరాబాద్ – బెంగుళూర్ గానీ, హైదరాబాద్ – చెన్నై గానీ, హైదరాబాద్ – విజయవాడ గానీ..., ఒక్కటీ రాదు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొదటిసారి అధ్యక్షా..., చేనేత మీద జీఎస్టీ వేసిన ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం. మరి అడగొద్దా...మనం, చేనేతల గురించి.

ఒక్కమెగా పవర్‌లూమ్ క్లస్టర్ ఇవ్వలేదు. మా కరీంనగర్ పార్లమెంట్ నుంచి కేంద్ర మంత్రి ఉన్నారివాళ. కానీ, సిరిసిల్ల లాంటి పవర్‌లూమ్ క్లస్టర్‌కి ఒక్కటివ్వమనిచెప్పి పదేళ్ళ నుంచి అడిగినా, ఇప్పటి వరకు కనీసం కన్సిడర్ కూడా చేయడం లేదు. అట్లే, కొత్త హ్యాండ్‌లూమ్ క్లస్టర్లు రావు.

ఇన్‌స్టిట్యూట్స్. కొత్త ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్. మా సబిత గారు విద్యాశాఖామంత్రిగా ఉన్నప్పుడు ఒక్కసారి కాదు, ఇరవైసార్లు పోయాం అధ్యక్షా. ఒక్క ఐఐఎం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఇవ్వండి, ఒక్క నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్... ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉండేది. అది పోయింది, మాకివ్వండి అని అడిగినం. ఐసర్ ఇవ్వమని అడిగాం. అదేమాదిరిగా ట్రిపుల్ ఐటి ఇవ్వండి, కరీంనగర్‌లో ఆల్‌మోస్ట్ అయిపోయుండె. ఇవ్వమని అడిగినాం. కానీ, ఒక్కటి కూడా శాంక్షన్ చేయలేదు. ఉన్నత విద్యాకేంద్రాలే కాదు అధ్యక్షా, చివరికి కొత్త జిల్లాలు పెట్టుకుంటే, చట్టం ప్రకారం నవోదయ పాఠశాలలు ఇవ్వాలి. అవిగూడా ఇయ్యలేదు అధ్యక్షా. ఒక్క మెడికల్ కాలేజ్, భారతదేశంలో 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే, తెలంగాణకు మాత్రం ఒక్కమెడికల్ కాలేజీ కూడా ఇయ్యలేదు.

మరి ఇవన్నీ అడగొద్దా? అధ్యక్షా. అవి మాత్రమే కాదు అధక్షా, ఒక్క సైనిక్ స్కూల్‌ని కూడా ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదు.

అధ్యక్షా, ఒక వైపేమో మన పన్నులు తీసుకుంటారు. ఇంకో వైపేమో మనల్ని అవమానించే పరిస్థితి. మెహర్బానీ చేసినట్లు మీదికెళ్లొచ్చి హమ్ ఏ దియే ఓ దియే అంటే, అడగకపోతే ఎట్లా? అధ్యక్షా. అధ్యక్షా, ఈ కేంద్ర బడ్జెట్ చూసిన తరువాత ఒక్కటనిపించింది అధ్యక్షా. వైజాగ్ స్టీల్ ప్లాంట్ కోసం, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు తిరిగి దానికొక ప్రేరణ ఇవ్వడానికి, ఒక ఉద్దీపన ఇవ్వడానికి, ఒక ఫైనాన్షియల్ స్టిమ్యులస్ ఇవ్వడానికి రూ.11,500 కోట్ల ప్యాకేజి పెట్టారు. సంతోషం. వైజాగ్ స్టీల్ ప్లాంట్ విషయంలో మాకేమీ అభ్యంతరం లేదు అధ్యక్షా, వారూ మన సోదరులే. తప్పకుండా వాళ్ళు కూడా బాగుండాలని కోరుకుంటాం. వైజాగ్ స్టీల్ ప్లాంట్ వాళ్ళు సమ్మె చేస్తున్నప్పుడు మేము కూడా అడిగినాం. తప్పకుండా వారికి సహకరించమని అడిగినాం. విశాఖ ఉక్కుని అమ్మవద్దన్నాం. ప్రైవేటైజ్ చేయొద్దన్నాం. మరి వారికేమో రూ.11,500 కోట్ల ప్యాకేజి ఇచ్చారు. సంతోషం. ఇబ్బందేమీ లేదు. అదే మరి ఆదిలాబాద్‌లో అమిత్‌షా గారు స్వయంగా వచ్చి చెప్పారు. అమిత్‌షా గారు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. సిసిఐ, సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాని తిరిగి తెరిపిస్తామన్నారు. మరి దానికొక్క రూపాయి పెట్టకపోతే అడగొద్దా? అధ్యక్షా. ఆదిలాబాద్‌లో సిసిఐ నేమో తుక్కుకింద అమ్మేస్తారంట. బయ్యారం ఉక్కు మాత్రం ఉక్కు కాదంట. కానీ, వైజాగ్‌లో ఈరోజు వాళ్ళకు... అక్కడ పార్లమెంటు సీట్ల మీద ఆధారపడి ఉన్నారు కాబట్టి, అక్కడ మాత్రం రూ.11,500 కోట్లు ఇస్తే, దాని గురించి మనం మన బడ్జెట్‌లో మాట్లాడకపోతే, తప్పు అవుతుంది కదా అధ్యక్షా.

అధ్యక్షా, సింగరేణి. ఎనర్జీ డిపార్ట్‌మెంట్. స్వయంగా డెప్యూటీ సీఎం గారే చూస్తున్నారు. సింగరేణి విషయంలో మనమడిగాం. గతంలో కేసీఆర్‌గారి ప్రభుత్వం అడిగింది. దయచేసి నామినేషన్ మీద సింగరేణికి బొగ్గు గనులు ఇవ్వండి. ఎట్లయితే మీరు గుజరాత్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కి ఇచ్చినారో నామినేషన్ మీద, అట్లే మాకు కూడా ఇయ్యండని అడిగినాం. కానీ, ఇవ్వరు. గుజరాత్‌కు ఒక న్యాయం, తెలంగాణకు ఇంకొక న్యాయమన్నట్లుగా ఇవ్వడం లేదు అధ్యక్షా. చివరికి, మనం గనుక పట్టించుకోకపోతే, సరే సింగరేణిలో మనం 51%, 49% వాళ్ళు. కానీ, భవిష్యత్తులో డిజిన్వెస్ట్‌మెంట్ ప్రపోజల్ పెట్టినా ఆశ్చర్యం లేదు.

అదేమాదిరిగా, నీతీ ఆయోగ్ సిఫారసు చేసింది. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ మంచి పథకాలు. రూ.24,000 కోట్లు కేటాయించండి అని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తే, 24 పైసలియ్యలేదు. అందుకే అంటున్నా, మనం అడగాల్సింది అడగాలి అని. మా వాళ్ళు... బీజేపీ మిత్రులు... ఎమ్మెల్యేలు, ఎంపీలు... బ్రహ్మాండంగా నిజామాబాద్, ఆదిలాబాద్‌లలో గెలిచినారు. దుబాయి పోయి అక్కడ గల్ఫ్ కార్మికులు/వలస కార్మికులంటే అక్కడికి పోయి ప్రచారం చేసినారు. మీకేదో చేస్తాం అన్నారు. గల్ఫ్ వాళ్ళను చూసుకుంటా, పెద్దపీట వేస్తాం, బాగా చేస్తాం అన్నారు అధ్యక్షా. మరి గల్ఫ్ కార్మికులకోసం ఒక్క రూపాయి కూడా పెట్టలేదు కదా అధ్యక్షా, మాట్లాడొద్దా.

జహీరాబాద్ నిమ్జ్‌కి మొండి చేయి, హైదరాబాద్ మెట్రోకి మొండిచేయి, వెనకబడిన జిల్లాలకు నిధుల విషయంలో నిర్లక్ష్యం, విద్యుత్తు బకాయిలు ఏవైతే ఆంధ్రా నుంచి రావాలో వాటి విషయంలో మాట్లాడరు. మరి ఇవన్నీ ఇప్పించాల్సిన బాధ్యత కేంద్రం మీద లేదా? అడగాల్సిన బాధ్యత మన మీద లేదా? అధ్యక్షా, మన రాష్ట్రం నుంచి కేంద్రంలో ఇద్దరు మంత్రులున్నారు. ఒకరేమో సహాయ మంత్రి, ఇంకొకరేమో అసహాయ మంత్రి. ఇద్దరూ కూడా పట్టించుకోరు, మాట్లాడరు. తెలంగాణకు అన్యాయం జరుగుతున్నా, వారు మాత్రం నోరు మెదపరు. తెలంగాణలో ఇంత పెద్ద డిఫెన్స్ ఇకో సిస్టమ్ ఉంది. కానీ, ఒక్కరంటే ఒక్కరు కేంద్ర మంత్రులు మాట్లాడరు. మన డిఫెన్స్ కారిడార్ బుందేలుకండికి తరలిపోతే, ఇక్కడింత ఇకో సిస్టమ్ ఉండి, ఇన్ని వేల కోట్లు ఎక్స్‌పోర్టు ఇక్కడి నుండి అవుతుంటే, తెలంగాణ ఏరో స్పేస్ డిఫెన్స్ రంగం జాతీయస్థాయిలో అవార్డులు సంపాదిస్తుంటే, ఈరోజు బుందేలుకండికి వెళ్ళిపోతున్నా వారు మాట్లాడరు.

అదేమాదిరిగా అధ్యక్షా, వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని ఆనాడు, ఉదయ్ స్కీమ్‌లో చేరాలని ఆనాడు మా మెడ మీద కత్తి పెట్టినా, ఎఫ్ఆర్‌బిఎంలో అడిషనల్‌గా 0.5 పర్సెంట్ ఇస్తాం, రూ.30 వేల కోట్లు ఐదేళ్ళలో మీకు వస్తుంది,

తీసుకోండి అంటే కూడా మేము ఒప్పుకోలేదు. రైతుల విషయంలో రాజీ పడం అని చెప్పాం. అది మోటార్లకు మీటర్లు పెట్టే విషయమైనా, వ్యవసాయ నల్ల చట్టాలైనా... ఆరోజు మేము ఒప్పుకోలేదు. నేను రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు కూడా దయచేసి, వ్యతిరేకిస్తారని ఆశిస్తున్నాను. ఎందుకంటే, వారు పెట్టే ఈ నిబంధన మంచిది కాదు.

అధ్యక్షా, మేము బలంగా నమ్మేది, ధర్మంతో కూడిన రాజకీయాలు చేయాలి తప్ప, రాజకీయాల్లోకి ధర్మాన్ని లాగకూడదు అధ్యక్షా. పెద్దలు కేసీఆర్ గారు, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, బహుశా ఆయన చేసినన్ని యాగాలు ఎవ్వరూ కూడా చేసి ఉండరు, ఒక ముఖ్యమంత్రి పదవిలో ఉన్నవారు. మరి, పాదం నుంచి శిఖరం వరకు కృష్ణశిలలతో నిర్మించిన అపురూపమైన దేవాలయం, వెయ్యేళ్ళ వైభవం, శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయం.

మరి, దేశం కోసం, ధర్మం కోసం అని రోజూ చెప్పేటోళ్ళు... మా వేములవాడ రాజన్న గుడికి రూపాయి ఇచ్చినా? మా దర్మపురి లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయానికి రూపాయి ఇచ్చినా? భద్రాద్రి రాముల వారి ఆలయానికి అర పైసా ఇచ్చినా? లేదా, జోగులాంబ అమ్మవారికి ఒక పైసా ఇచ్చినా? కొండగట్టు అంజన్న ఆలయానికి ఒక్క రూపాయి వచ్చిందా? అధ్యక్షా. బాసర సరస్వతీ దేవి ఆయానికి ఒక్క రూపాయి తెచ్చినా? కురుమూర్తి ఆలయానికి ఒక్క పైసా ఇచ్చినా? అందుకే అంటున్నా అధ్యక్షా. అడగాలి. అడగకపోతే స్పందించరు.

అధ్యక్షా, సమ్మక్క-సారక్క జాతర. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర. మేమున్నప్పుడు అద్భుతంగా నిర్వహించాం. మీరు కూడా నిర్వహిస్తారని ఆశిస్తున్నాం. అధ్యక్షా, సమ్మక్క-సారక్క జాతరకు జాతీయ హోదా ఇవ్వవలసిన అవసరం లేదా? మహా కుంభమేళాకేమో ఇవాళ కేంద్ర ప్రభుత్వం రూ.2100 కోట్లు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చింది. ఇరవై ఒక్క వందల కోట్లు. అదే మనకి ఇరవై ఒక్క రూపాయి ఇచ్చేటందుకు కూడా మనసు లేదా? మరి ఎందుకు అధ్యక్షా, వాళ్ళనడగొద్దు? అందుకే అంటున్నా అధ్యక్షా.... అడగాలి. అడిగితేనే మరి అమ్మ అయినా అన్నం పెడుతుంది.

అధ్యక్షా, 5 ట్రిలియన్ ఎకానమీ అని పీఎం అంటున్నారు. మరి మన సీఎం ఏమో వన్ ట్రిలియన్ ఎకానమీ అని అంటున్నారు. వన్ ట్రిలియన్ ఎకానమీ అంటే ఏంటిది? అధ్యక్షా. మన డెప్యూటీ సీఎం భట్టీ గారు కూడా బడ్జెట్ స్పీచ్‌లో చెప్పారు. వన్ ట్రిలియన్ డాలర్స్ అంటే ఇవాళ్టి ధరల్లో తీసుకుంటే రూ.88 లక్షల కోట్లు. ఇవాళ మన రాష్ట్రం యొక్క జీఎస్‌డిపి సైజ్ చూసుకుంటే, మనం ప్రస్తుతం రూ.16 లక్షల కోట్లకు దగ్గరున్నాం. జీఎస్‌డిపి గ్రోత్‌రేట్ చెప్పారు. 10.1% అని బడ్జెట్ స్పీచ్‌లో చెప్పారు. మరి, అదే రేట్ ఉంటది అనుకుంటే, ప్రస్తుత ధరల ప్రకారమైతే 17 ఏళ్ళు, స్థిర ధరల ప్రకారమైతే 35 ఏళ్ళు పడుతుంది. కానీ, భట్టీ గారు చెప్పినప్పుడేమో, 2030 కల్లా దీన్ని సాధిస్తాం, వన్ ట్రిలియన్ ఎకానమీ అన్నారు.... ఎట్లా సాధిస్తారో? దయచేసి, ఆ సీక్రెట్ మాకు కూడా చెప్పాలని నేను వారిని కోరుతున్నాను.

అధ్యక్షా, అటు కేంద్ర సర్కారూ, ఇటు రాష్ట్ర సర్కారూ... ఇద్దరూ కూడా... నినాదాలు ఘనం, విధానాలు మాత్రం శూన్యం. కొటేషన్లు... బడ్జెట్ స్పీచ్‌లో అక్కడా, ఇక్కడా... కొటేషన్లు పుష్కలం, అలొకేషన్లు మాత్రం నిష్ఫలం. మన దగ్గర చెప్తారు... బడే భాయ్‌తో మాషా అల్లా అంటే, ఛోటే భాయ్ సుభాన్ అల్లా అన్నట్లుంది, మన పరిస్థితి ఈరోజు, రెండు బడ్జెట్‌లు చూస్తే...

పీఎం ఏమో 2 కోట్ల ఉద్యోగాలన్నారు, సీఎం ఏమో 2 లక్షల ఉద్యోగాలన్నారు, ఇద్దరూ ఇయ్యలే. పీఎం ఏమో 2020 నాటికి అందరికీ ఇండ్లిస్తానన్నారు, సీఎం ఏమో పోయిన జూన్ బడ్జెట్‌లో చెప్పిన్రు, నాలుగున్నర లక్షల ఇండ్లిస్తామని అన్నారు. అందులో మా దళిత సోదరులకు, గిరిజన సోదరులకు 5 లక్షలు కాదు, 6 లక్షలు ఇస్తామన్నారు. మళ్ళా సంవత్సరం తరువాత కూడా, మెచ్చుకోవాలి, ఏందంటే అధ్యక్షా, అదే స్పీచ్ మళ్ళీ చెప్పారు. నాలుగున్నర లక్షల ఇండ్లు అని మళ్ళీ అదే మాట చెప్పారు. ఇంకా ఈసారి ఎస్సీ ఎస్టీలకు ఒక లక్ష తగ్గించి చెప్పారు. నేను డెప్యూటీ సీఎం గారిని కోరుతున్నాను, ఒక లక్ష ఏదైతే తగ్గించారో, దయచేసి..., నేను డెప్యూటీ సీఎం గారిని అడుగుతున్నాను, మీరు పెద్దలు మల్లిఖార్జున ఖర్గే గారిని ఇక్కడికి ఆహ్వానించి, చేవెళ్ళ ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌లో భాగంగా

మీరు చెప్పిందే అది. ఎస్సీ ఎస్టీలకు గృహనిర్మాణానికి, ఇందిరమ్మ ఇంటికు ఒక లక్ష ఎక్కువ ఇస్తామని చెప్పారు. దయచేసి రీఅప్రాప్రియేట్ చేయండి. ఖచ్చితంగా, 6 లక్షలు అని మీరిచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మా పార్టీ తరపున అడుగుతున్నాను.

అధ్యక్షా, సీఎం ఏమో వైబ్రెంట్ గుజరాత్ అన్నారు, సీఎం ఏమో రైజింగ్ తెలంగాణ అంటున్నారు. సీఎం ఏమో రూ.125 లక్షల కోట్లు అప్పు చేశారు, సీఎం ఏమో రూ.1.58 లక్షల కోట్ల అప్పు సంవత్సరంలో చేశారు. సీఎం ఏమో ప్రతి ఖాతాలో రూ.15 లక్షలు అన్నారు, సీఎం ఏమో రైతులకు ప్రతి ఖాతాలో రూ.15 వేలు అన్నారు. ఇద్దరూ వేయలేదు. అధ్యక్షా, ఈస్ట్‌మన్ కలర్‌లో సినిమా మాత్రం బాగా చూపెట్టారు. కానీ, తెలంగాణ ప్రజలకు అటు కేంద్ర బడ్జెట్‌లో, ఇటు రాష్ట్రబడ్జెట్‌తో ఒరిగింది మాత్రం సున్నా.

2.40 మ. కేంద్రంతో సఖ్యత అన్నారు, సత్సంబంధాలన్నారు. నేనడుగుతున్నా ఈ సఖ్యతతో, సత్సంబంధాలతో ఏం సాధించారో కూడా దయచేసి మీరు చెప్పండి, రాష్ట్ర ప్రజలకు వివరించండని చెప్పి నేను కోరుతున్నాను. పెద్దలు చెబుతారు 'సత్యం వద, ధర్మం చెర', 'సత్యం న వచనం శ్రేయా, సత్యం, ధ్యానం హితమ్ భవేత్' అంటే సత్యమే మాట్లాడాలి, ధర్మాన్ని అనుసరించాలి అని చెబుతారు. కానీ, లోకంలో అసత్యం, అబద్ధాలు విజృంభిస్తున్నప్పుడు, అడ్డు, అదుపు లేకుండా విచ్చలవిడిగా చెబుతున్నప్పుడు, మౌనంగా ఉంటే మనం కూడా అన్యాయం చేసిన వాళ్లమవుతాం. నిజం నిలకడ మీద తేలుతుంది అనుకుంటే మరి అందరం అడుగుతాం. నిజం నిమ్మలంగా నిద్రలేచే లోపల అబద్ధం అంతరిక్షాన్ని కూడా చుట్టొచ్చే పరిస్థితి.

(అంతరాయం)

అబద్ధాన్ని వంద సార్లు చెబుతున్నప్పుడు, నిజాన్ని వెయ్యి సార్లు చెప్పాల్సిన బాధ్యత మా మీద కూడా ఉంటుంది. ఎన్ని రకాల అబద్ధాలు? ఎన్ని రకాల అసత్య ప్రచారాలు చేశారు? ఒకసారి గుర్తు చేసుకోండి. మేము ఆనాడు ప్రభుత్వం నుండి దిగిపోయిన తరువాత మొదటి వారంలో పేపర్లో వార్తలు "ల్యాండ్ క్రూజర్లు కొన్నారు, విజయవాడలో దాచిపెట్టారు" అని పెట్టారు. ఇవాళ ఎవరు వాడుతున్నారు ఆ ల్యాండ్ క్రూజర్లను? ఎక్కడికి పోయాయి అవన్నీ. దాచిపెట్టామంట..ప్రభుత్వం అలా బద్నాం చేయొచ్చా? ప్రగతి భవన్‌లో వంద రూములు..

శ్రీ డి. శ్రీధర్ బాబు:- మా ప్రభుత్వం వచ్చిన తరువాత ల్యాండ్ క్రూజర్స్ కొనాలని కూడా ఆలోచన చేయలేదు. వారు ల్యాండ్ క్రూజర్లు రాబోయే 10, 20 సంవత్సరాలు మేమే ప్రభుత్వంలో ఉంటామని, మాకే ఈ ల్యాండ్ క్రూజర్లు ఉండాలని ఆలోచన చేశారు. ప్రజలేమి ఆలోచన చేశారు?.. ఈరోజు ఏ వాహనాలైనా, వాహనాలకు సంబంధించి... ప్రజలందరూ మమ్మల్ని కోరారు ఆ ల్యాండ్ క్రూజర్లో తిరగమని, ప్రజల కోరిక మేరకే తిరుగుతా ఉన్నాం. ఈరోజు ఏది చేసినా ప్రజలకు సంబంధించి వారిచ్చిన తీర్పుతోనే మనందరం ఇక్కడ నడుస్తా ఉన్నాం.

(అంతరాయం)

అది దృష్టిలో పెట్టుకొని మా కేటీఆర్ గారు మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామా రావు:- అధ్యక్షా..నేనేమీ అనలేదు. తప్పకుండా you are eligible. మీరు కూడా కష్టపడ్డారు, కష్టపడే ప్రజాక్షేత్రంలో గెలిచొచ్చారు, నేను వేరే ఏమి అనట్లేదు. అసత్యాలు ప్రచారం చేసి అదేదో దాచిపెట్టుకొని మీరు మాకోసమే దాచిపెట్టుకున్నట్లు ప్రచారం చేయడం తప్పు అని చెబుతున్నాను. అట్లాగే, ప్రగతి భవన్‌లో వంద రూమ్‌లు ఉన్నాయన్నారు. మరి డెప్యూటి సీయం గారక్కడ ఉంటున్నారు. ఎన్ని రూములున్నాయి భట్టన్న మీరే చెప్పాలి. ఎందుకంటే, వంద రూమ్‌లు, వంద రూమ్‌లని ప్రచారం చేసింది వారే. మేము ఉద్యోగాలేవీ ఇవ్వలేదన్నారు, కానీ మేమిచ్చిన ఉద్యోగానికి వీళ్ళు పత్రాలిచ్చుకుంటూ, మేము ఉద్యోగాలే ఇవ్వలేదని ప్రచారం చేసుకున్నారు.

రేషన్ కార్డులివ్వలేదంటారు. ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలో చెబితే ఒకర్థం ఉంటుంది. ఇప్పుడు వారు అధికారంలో ఉన్నారు. అధికారంలో ఉన్న తరువాత వాళ్ళకు కూడా తెలుసు 2014 నుంచి 2024 వరకు ఆరున్నర లక్షల రేషన్ కార్డులు ఇచ్చిన విషయం వారికి కూడా తెలుసు, కానీ తెలిసి కూడా ఇంకా బుకాయించడం మంచిది కాదు.

అన్నింటికీ మించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీద, అప్పుల మీద మీరు చెబుతున్న అసత్యాలేవైతే ఉన్నాయో, దయచేసి ఇది మంచిది కాదు. రాష్ట్రాన్ని శపించడం మనకు మంచిది కాదని ప్రజలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అందుకే వారికి నేను గుర్తుచేస్తున్నా ఎక్కడ ఏముందో తెలియని పరిస్థితుల్లో ఆనాడు అప్పుడే కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రంలో ఒక కొత్త కుండలో ఈగ చచ్చినట్లు, 2014 నాడు మేము పదవీ బాధ్యతలు చేపట్టిన నాడు, ఆర్థిక పరిస్థితి గురించి రాష్ట్రంలో ఎవరికీ సరైన అంచనా లేదు. అటువంటి పరిస్థితుల్లో తొమ్మిదిన్నర ఏండ్లు యావత్ దేశమే అబ్బురపడే విధంగా ఇవాళొక నవ నవోన్మేషతెలంగాణగా తీర్చిదిద్ది భారతదేశంలోని అగ్రభాగాన నిలబెట్టింది ఖచ్చితంగా కేసీఆర్‌గారి నాయకత్వం అనే మాట కుండబద్దలుకొట్టినట్లు ఒప్పుకోక తప్పదు, చెప్పక తప్పదు. 2023 డిసెంబరు 3 నాడు కట్టిన ఇల్లు, పెట్టిన పొయి, వడ్డించిన విస్తరి లాంటి స్వయంపోషక, సస్యశ్యామల, స్వయంసమృద్ధి కలిగిన రాష్ట్రాన్ని మీ చేతుల్లో పెట్టినాం. అమోఘమైన ఆర్థికసోష్ఠవాన్ని సమకూర్చి బ్రహ్మాండంగా సకల సౌకర్యాలతో అప్పజెప్పినాం. నేను చెప్పేది ఏదీ కూడా నా కవిత్వం కాదు. I will give you exact reports. స్పీకర్‌గారూ, మీ దగ్గర పెడ్తాను, మిత్రులెవరికైనా interest ఉంటే చూసుకోవచ్చు. తొమ్మిదిన్నరేండ్లు..ఆనాడు రాష్ట్ర సంపదను పెంచి, పేదలకు పంచి సంక్షేమాన్ని, ప్రగతిని జోడు గుర్రాల మాదిరిగా రాష్ట్రాన్ని పరుగులు పెట్టించినాం. రెండు ముఖ్యమైన ఉపద్రవాలు.. Demonetisation - పెద్ద నోట్ల రద్దు, అదే విధంగా, Corona, సాధారణంగా ప్రభుత్వాలకు ఇలాంటి ఛాలెంజెస్ రావు. వచ్చినా వాటిని తట్టుకొని బ్రహ్మాండంగా నడిపినాం.ఇది నాది కాదు.. నేను చెప్పేది.. కేంద్ర ప్రభుత్వమే నిన్నటికి నిన్న స్వయంగా చెప్పింది..ఎన్ని సార్లు చెప్పినా, ఎన్ని రకాలుగా చెప్పినా, వీళ్ళ అర్థసత్యాలు, అసత్యాల ప్రచారం మాత్రం మానడం లేదు.

పోయిన సెషన్‌లో హరీష్‌రావుగారు వివరంగా చెప్పారు. అప్పుల సంఖ్య ఎంత, అప్పుల పరిమాణం ఎంత? అని వివరంగా చెప్పారు. గత పదేండ్లు భట్టన్న, శ్రీధరన్న ఇద్దరిక్కడున్నారు, ఆనాడు CLP లీడర్‌గా, ఫ్లోర్ లీడర్‌గా, భట్టి విక్రమార్కగారు ప్రతి Appropriation Billలో మాట్లాడారు. ప్రతి బడ్జెట్ మీద మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం మీద మీరే మాట్లాడారు లేదా శ్రీధర్‌బాబుగారు మాట్లాడారు. ఇవాళ మీ చేతుల్లోనే పగ్గాలున్నాయి. ఆనాడు మీ దగ్గర కాగ్ రిపోర్టులుండే, RBI రిపోర్టులుండే, every year Budget మీరు చూసినారు. ఆరోజు మరి మీరిక్కడ లేనట్టు, ఇవాళనే కొత్తగా వచ్చినట్టు ఇవాళ మాట్లాడడం, ఆనాడు లేని అప్పులు ఇవాళ ఉన్నట్లుగా చూపెట్టడమేదైతే ఉందో ఇది కరెక్టానని నేను అడుగుతున్నాను.

మాట్లాడితే బడ్జెట్ స్పీచ్‌లో ఒకటి చెప్పారు. ఆర్థిక అరాచకత్వం అంట.. నేనడుగుతున్న భట్టిగార్ని ఆర్థిక అరాచకత్వం నిజమే అయితే, మా ప్రభుత్వంలో 11 బడ్జెట్‌లు ప్రవేశపెట్టింది అక్కడ కూర్చున ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణా రావుగారు. ఇవాళ మీ ప్రభుత్వంలో కూడా మూడు బడ్జెట్‌లు ప్రవేశపెట్టింది ఆయనే, ఆర్థిక అరాచకత్వం నిజమే అయితే, వారే ఉన్నారు కదా ఆనాడు, మళ్ళీ వారినే మీరు కొనసాగిస్తున్నారు ఈనాడు. ఆనాడు నిజంగానే తప్పులు జరిగిన మాట వాస్తవమే అవుతే.. నేనైతే I wish Mr. Ramakrishna Rao all the best, I hope you would also become Chief Secretary. కానీ నేననేదేమంటే ఆర్థిక అరాచకత్వం అని మాట్లాడారు మరి వారినక్కడే కొనసాగిస్తున్నారంటే అయితే అదన్న తప్పు, లేదా ఇది తప్పు. ఏది తప్పో వారే చెప్పాలి.

నేను స్పష్టంగా చెబుతా ఉన్నా.. హరీష్ రావుగారు ఇది వరకే చెప్పారు, నేను కూడా లెక్క చెప్పమంటే మొత్తం చెబుతాను. పదేళ్ళలో చేసిన అప్పు సంవత్సరానికి రూ. 41 వేల కోట్లు మాత్రమే. మీరు ఒక్క సంవత్సరంలోనే చేసిన అప్పు రూ. 1,58,000 కోట్లు. మేము చేసింది రూ. 41 వేల కోట్లైతే, మీరు ఒక్క సంవత్సరమే దాన్ని నాలుగురెట్లు చేసినారనేది వాస్తవం. ఇది నాది కాదు. నిన్ననే కేంద్రంలో మనీష్ తివారీ అని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు అడిగారు..మార్చి 24 నాడు పార్లమెంట్‌లో వారికి రిప్లై వచ్చింది. ఈ దేశంలో అప్పుల పరిస్థితి ఏమిటి, రాష్ట్రాల అప్పుల పరిస్థితి ఏందని కాంగ్రెస్ ఎం.పి.గారు అడిగితే, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రిపోర్ట్.

భారతదేశంలో 28 రాష్ట్రాలుంటాయి. ఆ 28 రాష్ట్రాల్లో క్రింది నుంచి నాలుగవ స్థానంలో ఉన్నది తెలంగాణ. Debt GSDP Ratio లో 28 రాష్ట్రాల్లో క్రింది నుంచి నాలుగవ స్థానంలో ఉన్నది తెలంగాణ అని చెప్పి కేంద్ర ప్రభుత్వం చెప్పింది. అప్పు యొక్క పరిమాణం రూ.4,22,000 కోట్లని, అదే విధంగా, 26.2 శాతం Debt GSDP Ratio అని చెప్పి కేంద్ర ప్రభుత్వం చెప్పింది. Youngsters చాలామంది ఉన్నారు, మొదటిసారి వచ్చినవారు చాలామంది ఉన్నారు. Sir, debt is never seen in isolation. అప్పు అనేది ప్రత్యేకంగా ఒంటరిగా చూడడానికి వీలుండదు. నీ సంపద ఎంత,నీ పరిమాణం ఎంత, నీ రాష్ట్రం యొక్క GDP size ఎంత, దాని నిష్పత్తిలో అప్పెంత. ఈ లెక్కనే చూస్తారు. ఎందుకంటే, మళ్ళీ తిరిగి కట్టే కెపాసిటీ ఉందా, లేదా అని చూశాకనే అప్పిస్తారు. మన రేషియో, 26.2.. ఒకసారి మిగతా రాష్ట్రాలు చూస్తే, అరుణాచల్ ప్రదేశ్ 57 శాతం, పంజాబ్, మొన్నటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం debt GSDP ratio of 46.6%, Himachal Pradesh now Congress Government in power, the Debt GSDP ratio of 45.2%, West Bengal's debt GSDP ratio of 38%, Kerala debt GSDP ratio of 36.8%, రాజస్థాన్ మొన్నటిదాకా కాంగ్రెస్ 35.8%, పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ 34.7%, మన పక్కనే ఉన్న కర్నాటక 26.5%, మనం కర్నాటక కంటే కింద 26.2%తోనున్నాం. అతి తక్కువ అప్పులున్న రాష్ట్రాన్ని పట్టుకొని, GSDP పరిమాణంతో పోలిస్తే, అప్పులు, అప్పులు అని మీరన్నదే కాకుండా మీవాళ్ళందరికీ చెప్పి రాష్ట్ర ప్రజల్ని ఇవాళ ఈ రకంగా తప్పుదోవ పట్టించడం కరెక్టా?

అది మాత్రమే కాదు, వడ్డీలపై వక్రీకరణ, అసలు ఎంత కడుతున్నాం, వడ్డీలెంత కడుతున్నాం అని ముఖ్యమంత్రిగారి నుంచి మొదలు పెడితే క్రింది స్థాయి దాకా ప్రతిరోజు మాట్లాడుతున్నారు. I am not quoting my own report Sir, I am quoting Comptroller and Auditor General's (CAG) report Sir. ఇది latest CAG Report. ఇందులోనే చెప్పారు.. రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగ చెప్పింది... CAG చెబుతున్నది, మొత్తం తెలంగాణ ప్రభుత్వం ప్రతి నెల అప్పులకు అసలుకు కడుతున్నది రూ.1,093 కోట్లు, 2024-25, ప్రతి నెల వడ్డీలు కడుతున్నది రూ.1,662 కోట్లు. రెండు కలిపితే అసలుకు, వడ్డీకి.. మొత్తం అయ్యేది రూ.2,755 కోట్లు.. కానీ, ముఖ్యమంత్రి నుంచి మొదలుపెడితే, డెప్యూటీ సియం గారి నుంచి మొదలుపెడితే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరు, మన రాష్ట్రాన్ని మనమే బద్నాం చేసుకున్నట్లు రూ.6,500 కోట్లు కడుతున్నాం, రూ.7000 కోట్లు కడుతున్నాం, ఏం మిగుల్తలేదు అని వాళ్ళందరికీ నేర్పిస్తే, ఇది కరెక్టా? నేనడుగుతా ఉన్నా అధ్యక్షా..దేశంలోనే best debt maturity profile ఉన్న రాష్ట్రం నాది కాదు, Handbook of Statistics on Indian States, 2024, I would like to refer Hon'ble Deputy Chief Minister to this. From RBI Report in the weighted average maturity index, the first best State in debt management is Telangana.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

2.50 మ. ఇది నా కష్టం కాదు అధ్యక్షా. మేము తెచ్చినవి అన్నీ కూడా తెలంగాణ దీర్ఘకాలిక రుణాలు. ఏవీ కూడా షార్ట్ టెర్మ్ లోన్లు కావు. ఇమ్మీడియెట్ రీపేమెంట్ ప్రెజర్స్ లేవు. రుణ నిర్వహణలో.. నేను చెప్పడం కాదు. ఇ.పి.డబ్యు అనే మ్యాగజైన్ ఉంటుంది. ఎకనామికల్ అండ్ పొలిటికల్ వీక్లీ అది. ఆ మ్యాగజైన్ చెప్తుంది. డెట్ మేనేజ్‌మెంట్‌లో second best State in the entire country is Telangana.

అధ్యక్షా, నేను ఇంకొక మాట కూడా వారికి చెప్తున్నాను. అప్పుచేసి మేము పప్పు కూడు తినలేదు. అప్పు చేసి ఈ రాష్ట్రానికి సంపదను క్రియేట్ చేశాం. ఇది నా రిపోర్టు కాదు. కాగ్ రిపోర్టు. కాగ్‌వాళ్ళు... I will send this to the Deputy Chief Minister. ఇందులో మొత్తం గత ఆరేళ్ళ రిపోర్టు ఇచ్చారు. ఇందులో ఏమి చెప్పారంటే మొత్తం తీసుకున్న అప్పుల్లో 87 శాతం అప్పులు కేపిటల్ ఎక్స్‌పెండిచర్ మీద పెట్టింది తెలంగాణ ప్రభుత్వం. కేపిటల్ ఎక్స్‌పెండిచర్ అంటే ఏంటి అధ్యక్షా? అభివృద్ధి. అభివృద్ధి మీద పెట్టే పెట్టుబడి, భవిష్యత్తు మీద పెట్టే పెట్టుబడి క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ అధ్యక్షా.

అధ్యక్షా, ఒకనాడు మా తండ్రిగారి టైంలో, మీ పెద్దవాళ్ళ టైంలో వాళ్ళ ఆలోచనా విధానం ఎట్లా ఉండేది? ఒక పెద్ద మనిషి ఎవరైనా ఒక జాబ్ ఎక్కితే..ఒక ప్రభుత్వ ఉద్యోగమో, ఒక ప్రైవేటు ఉద్యోగమో చేరితే ఏమంటుండే, నేను రిటైర్డ్ అయ్యే

వరకు నా సొంత కొంప నాకు ఉండాలి, నా సొంత ఇంటికి నేను పోవాలి అనుకునేవాళ్ళు. ఇప్పటిదాక అద్దెకొంపలో ఉన్నా. పైసా పైసా కూడబెట్టుకుని ప్లాట్ కొనుక్కోవాలి, ఒక ఇల్లు కొనుక్కోవాలి, అందులో వెళ్ళి ఉండాలి అనుకుంటారు. కానీ ఈరోజు పరిస్థితులు మారాయి. మాతరం, మా పిల్లల తరానికి వస్తే ఏమి జరుగుతుంది అధ్యక్షా. ఒక ఐ.టి ఉద్యోగమో, ప్రైవేటు ఉద్యోగమో, గవర్నమెంటు ఉద్యోగమో.. ఉద్యోగంలోకి రాగానే చేస్తున్న మొదటిపని ఏంటి అధ్యక్షా. వెంటనే మొదట ఇల్లు కొంటారు, మూడో నెలలోనో రెండో నెలలోనో కారు కొంటారు. ఒకప్పుడేమో అది లాస్ట్ డ్రీమ్. రిటైర్ అయ్యేనాటికి ఇల్లు ఉండాలని. కానీ ఈరోజు మాత్రం మొదటినెల రెండవ నెలలోనే ఇల్లు కొంటున్నాము. ఇక్కడ ఏమి మారింది అధ్యక్షా? ఏమి మారింది అంటే ఆలోచనా విధానం మారింది. ఏం మారింది అంటే ఈరోజు ఫైనాన్షియల్ ఫ్రూడెన్స్ పెరిగింది, ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్లు కూడా ఈరోజు ముందుకు వస్తున్నాయి.

అందుకే నేను అడుగుతున్నాను. ఇప్పుడు నేను చెప్పినట్లు 87 శాతం లోను తీసుకున్నా, అది భవిష్యత్తు మీద పెట్టుబడి పెడితే, భవిష్యత్తుకు అవసరపడే పనుల మీద పెట్టుబడి పెడితే అది పెట్టుబడి అవుతది తప్ప అప్పు ఎలా అవుతది? మనం సంపదని పునరుత్పత్తి చేయగలిగితే, ప్రొడక్టివ్ సెక్టార్‌లో పెడితే అది తప్పు ఎట్లా అవుతది అధ్యక్షా? ఈరోజు గవర్నమెంటు కూడా అప్పు తెస్తున్నది. నేను తప్పు పట్టడం లేదు. నేనేమి అంటున్నా, తెచ్చిన అప్పుని ప్రొడక్టివ్‌గా ఇన్వెస్టు చేయండి. మళ్ళీ పైసలు సృష్టించడం మీద ఇన్వెస్టు చేయండి. నేనేమీ తప్పు పట్టడం లేదు. మాకంటే ఎక్కువ అప్పులు చేస్తున్నారు అనడం లేదు, నేనేమీ బదనాం చేస్తలేను. మళ్ళీ ఒక్కొక్క రూపాయికి నాలుగు రూపాయలు, రెండు రూపాయలు, మూడు రూపాయలు ఇచ్చే ఉపాయం చూడండి. రిటర్నల్ ఇన్వెస్టిమెంట్ చూడండి.

అధ్యక్షా, ఈరోజు మనం ఒకమాట గుర్తుపెట్టుకోవాలి. మన రాష్ట్రంలో 26.02 శాతం ఈరోజు జి.ఎస్.డి.పి శాతం ఉంది. భారతదేశం యొక్క శాతం ఎంత అధ్యక్షా? డెబ్ట్ జిడిపి 57 శాతం. అమెరికా ఎంత అధ్యక్షా? అమెరికా లాంటి దేశంలో 129 శాతం ఉంది. అదేవిధంగా జపాన్., ఎదిగిన దేశాల్లో జపాన్, అమెరికాలను ఎందుకు చెప్తారు? దాదాపు 269 డెబ్ట్ జి.ఎస్.డి.పి రేషియో, సింగపూర్ 214 శాతం.. నేనెందుకు చెప్తున్నానంటే.. ఎదిగిన ఏ దేశమైనా.. నేనొక్కటి అడుగుతా అధ్యక్షా.. ఈరోజు ఇక్కడ 119 మంది సభ్యులు ఉన్నాము. ఏ ఒక్కళ్ళైనా అప్పులేని వాళ్ళు ఉన్నారా సార్ ఇక్కడ? అప్పులేనివాళ్ళు ఎవరైనా ఉన్నారా? ఉండరు సార్. ఒక్క భట్టి అన్న ఉన్నారు. అన్నా యు ఆర్ గ్రేట్ అన్నా. సార్, వారు ఫైనాన్స్ మినిస్టరు కాబట్టి వారికి నడుస్తది. మిగతా వాళ్ళకి నడవదు. నేను ఒక్క మాట అడుగుతున్నా అధ్యక్షా. మనందరం కూడా గుండెమీద చెయ్యి వేసుకుని ఆలోచించాలి. ఆరోజు 2014వ సంవత్సరంలో రాష్ట్రంలో భూముల విలువ ఎంత? ఈరోజు ఎంత? వికారాబాద్‌లో, నవాబ్‌పెటలో, మోమిన్‌పేటలో అక్కడ మర్పల్లిలో, ధరూర్‌లో ఎంత ఉండే సార్? ఈరోజు ఎంత అయింది, పెరగలేదా సార్? రాష్ట్రం సంపద పెరగలేదా? పెరిగిన దాన్ని పెరగలేదు అని మాట్లాడటం కూడా తప్పు కదా.

అధ్యక్షా, నేను ఇంకొక మాట చెప్తున్నాను. తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రతీ సెక్టారు మనం ఇన్వెస్టిమెంట్ చేశాము. డబ్బులు తెచ్చి ఇన్వెస్టిమెంట్ భవిష్యత్తు మీద పెట్టాము. ఇరిగేషన్ శాఖనే తీసుకోండి. ఎన్ని ప్రాజెక్టులు కట్టాము సార్. 218 టిఎంసిల నిలువ సామర్థ్యానికి కొత్తగా తొమ్మిదిన్నర ఏళ్లలో యాడ్ చేశాము. కాళేశ్వరం, ఎంఎంఆర్, గౌరవెల్లి, నెట్టెంపాడు, భీమా, తుమ్మిళ్ళ, భక్తరామదాసు.. ఇవన్నీ జరగలేదా అధ్యక్షా? బ్రహ్మాండంగా ఒక్క సాగునీటి రంగం మీదనే వేలకోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. మిషన్ కాకతీయ ద్వారా 22,627 చెరువులను బాగుచేసుకున్నాము. వీటి సామర్థ్యం పెరిగింది. 8.65 టిఎంసిల సామర్థ్యం పెరిగింది. కొత్తగా స్థిరీకరించబడ్డ ఆయకట్టు 20 లక్షల ఎకరాలు. నెం-1 స్టేట్ అయింది అధ్యక్షా.

ఒకనాడు రొయ్యలు, చేపలు అంటే ఆంధ్రాకి పోండి అని చెప్పారు. కానీ ఈరోజు మత్స్య సంపద No.1 State in terms of inland fisheries in the entire country is Telangana, మత్స్య సంపద సృష్టించడంలో ఈరోజు నెం.1

రాష్ట్రంగా తెలంగాణ ఉంది. ఎందుకంటే మిషన్ కాకతీయ ద్వారా రూ.5464 కోట్లు ఖర్చు పెట్టాము. సంపద పెరిగింది అని నేను అంటున్నాను. ఎట్లా పెరిగింది అధ్యక్షా. నేను ఒక్క మాటలో చెప్పాలి అంటే 2013-14వ సంవత్సరంలో అన్ని రకాల పంటల దిగుబడి, ఆనాడు మన రాష్ట్రం ఏర్పడిన నాడు మొత్తం రాష్ట్రంలో అన్ని రకాల పంటలు., వరి మాత్రమే కాకుండా అన్నీ కలిపితే ఒక కోటి ఏడు లక్షల నలభై తొమ్మిదివేల టన్నులు అన్ని రకాల పంటల దిగుబడి. అదే 2022-23 సంవత్సరానికి వస్తే ఒక కోటి ఏడు లక్షల నలభై తొమ్మిదివేల టన్నుల నుంచి నాలుగు కోట్ల అరవై ఐదు లక్షల ఇరవైనాలుగు వేల మూడువందల ముప్పై ఆరు టన్నులకు అంటే దాదాపు 355 శాతం పెరిగింది.

వ్యవసాయ విస్తీర్ణం పెరగడం, సాగునీటి క్రింద పెట్టుబడి పెట్టడం, వ్యవసాయం మీద పెట్టుబడి పెట్టడం, రైతు మీద పెట్టుబడి పెట్టడం వల్ల దిగుబడి పెరిగింది. ఒక్క వరిధాన్యం తీసుకుంటే 2014లో మనరాష్ట్రం ఉత్పత్తి చేసింది 68 లక్షల టన్నులు. 2023 నాటికి 2 కోట్ల 70 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి భారతదేశంలో పంజాబ్ హర్యానాని కూడా దాటిపోయిందనే మాట వాస్తవం కాదా అధ్యక్షా.

మొన్న స్టాలిన్ గారు పిలిస్తే నేను చెన్నైలో ఒక మీటింగ్‌కి వెళ్ళాము. ఆ మీటింగులో పంజాబ్ సిఎం గారు మాట్లాడుతూ వరి ధాన్యంలో మేము నెం.1 అన్నారు. అప్పుడు నేను మీరు కాదు సార్, మేము దాటిపోయాము అని చెప్పాను. 2022 లోనే తెలంగాణ పంజాబ్, హర్యానాను కూడా తలదన్ని నెం.1 స్థానానికి వచ్చిందని గర్వంగా అక్కడ చెప్పే అవకాశం నాకు వచ్చినందుకు తెలంగాణ బిడ్డగా నేను గర్వపడుతున్నాను.

సాగు విస్తీర్ణం 2014లో ఒక కోటి ముప్పై లక్షల ఎకరాలు, ఈరోజు రెండు కోట్ల ఇరవై లక్షల ఎకరాలు. ఇక రైతు సంక్షేమం గురించి చెప్పాలంటే చాలా వుంది అధ్యక్షా. డైరెక్టుగా ఒక్క రైతుబంధు క్రిందనే 73 కోట్లు, రుణమాఫీ క్రింద 23 వేల కోట్లు, రైతు బీమా క్రింద 6500 కోట్లు, ఇతర సంక్షేమ పథకాల క్రింద 11,400 కోట్లు., ఒక్క విద్యుత్ సబ్సిడీ తొమ్మిదిన్నర ఏళ్ళు 24 గంటలు ఉచిత కరెంటు ఇచ్చినపుడు దాని సబ్సిడీ 61 వేల కోట్లు. మొత్తం రైతుకూ వ్యవసాయానికీ మాత్రమే పెట్టిన పెట్టుబడి 1 లక్ష 84 వేల 528 కోట్లు. ఇది ఎందుకు చెప్తున్నాను అంటే. దీన్ని అప్పుగా చిత్రించే ప్రయత్నం చేస్తే , దీనివల్ల ఉత్పత్తి అయిన సంపదను చూడకపోతే, దీనివల్ల ఆగిన ఆత్మహత్యలు చూడకపోతే, దీనివల్ల బ్రతికిన రైతు కుటుంబాలను చూడకపోతే, పెగిగిన భూముల విలువలు చూడకపోతే అది తప్పు అయితది.

విద్యుత్ సంస్థ. డెప్యూటీ సి.ఎం గారు ఎనర్జీ మినిస్టరుగా ఉన్నారు. ఒక్క విద్యుత్ సంస్థని తీసుకుంటే, ఆనాడు మాకు అధికారాన్ని అప్పజెప్పిన నాడు 2014లో విద్యుత్ సంస్థల ఆస్తులు 44,431 కోట్లు. అప్పులు రూ. 20 వేల కోట్లు. మేము అధికారం నుంచి దిగిపోయిన నాడు 2023లో విద్యుత్ సంస్థల ఆస్తులు 1 లక్ష 37 వేల 571 కోట్లు, అప్పులు 81 వేల కోట్లు. అధ్యక్షా, అప్పుల గురించి చెప్పే వాళ్లు, సంపద గురించి కూడా చెప్పాలి కదా? ఇదీ మేము అడిగేది. ఆ అప్పులతోని రూపాయి, రూపాయి పెట్టుబడి పెట్టి మన రాష్ట్రం బ్రహ్మాండంగా అయింది అధ్యక్షా.

2014లో ఆనాడు ఎలక్ట్రిసిటీ ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ 7700 మెగావాట్లు. కానీ ఈరోజు మొన్న మీరు పెట్టిన స్పెషల్ ఎకనామిక్ అపుట్‌లుక్‌లోనే 26 వేల మెగావాట్లని చూపించారు. భారతదేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత వేగంగా ఎలక్ట్రిసిటీ ఇన్‌స్టాల్డ్ కెపాసిటీని పెంచిన రాష్ట్రం లేదు.

అధ్యక్షా, ఫ్లోరైడ్ నిర్మూలన కానీ, రైతుల ఆత్మహత్యలు కానీ ఎట్లా వెలకడతాము? కరెంటు షాకుల నుంచి రక్షించిన ప్రాణాలు కానీ, వీటన్నిటికీ మనం వెలకట్టడానికి వీలులేదు అధ్యక్షా. ఒకనాడు మంచం పట్టిన మన్యం, ఏజెన్సీలో విష జ్వరాలు అని హెడ్‌లైన్స్ ఉండేవి. కానీ ఈరోజు మిషన్ భగీరథ వల్ల హెల్త్ ఇనీషియేటివ్స్‌తో వాటిని ఆపగలిగాము. ఆ ప్రాణాలకి ఎట్లా విలువ కడతాము? అందుకే నేనంటున్నాను. ఏ కొలమానాలతో కొలిచినా, ఏ తూకం రాళ్లతో తూచినా, ఏ ప్రమాణాలతో లెక్కించినా, ఏ సూచికలతో పోల్చి చూసినా తెలంగాణ ఖచ్చితంగా దిగ్గజ రాష్ట్రమే. దివాళా రాష్ట్రం కాదు. మీరు మోపిన దివాళా, దివాళా అనే మాటలకు ఆధారాలు లేవు. మేము చెప్తున్న వాటికి ఈరోజు ఆధార సహితంగా రిపోర్టుల సహితంగా ఈరోజు నేను డెప్యూటీ సి.ఎం గారికి పంపిస్తాను.

3.00 సా. అధ్యక్షా, ఆర్‌బిఐ గణాంకాలు, నీతి ఆయోగ్ నివేదికలు, ప్రధాని ఆర్థిక సలహా మండలి రిపోర్టులు, ఎకనామిక్ సర్వేలు, FCI Reports అదే విధంగా తెలంగాణ ఆర్థిక, సామాజిక Outlook, Socio-Economic Outlook, Telangana Glance 2024.. వీటన్నిటిలో కూడా ఇప్పుడు నేను చెప్పిన స్టాటిస్టిక్స్ మీకు కనబడతాయి.

శ్రీ పొన్నం ప్రభాకర్(గౌరవ రవాణా మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామాత్యులు):- అధ్యక్షా, వారు రాష్ట్రాన్ని ఆర్థికంగా చాలా అప్పులున్నాయి, అంతకంటే రెట్టింపు ఆస్తులు పెంచామని చెబుతున్నారు. మరి తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు గతంలో ఒకటవ తారీఖు నాడు జీతాలు ఇచ్చుకోలేకపోయాము. రూ.40 వేల కోట్లకి పైగా అప్పులున్నాయి. రూ.1.75 లక్షల కోట్లకి శాంక్షన్స్ ఇచ్చిపోయారు అధ్యక్షా. మీరు ఆర్థికపరమైన సమర్థతతో రాష్ట్రాన్ని నడిపి ఉంటే ఇవి కాకా ఇంకా చాలా ఉన్నాయి. నేను 2005లో మార్క్‌ఫెడ్ ఛైర్మన్ అయ్యే దాకా వెనుకబడిన కరీంనగర్ జిల్లాలో మారుమూల ప్రభుత్వ స్కూల్లో చదువుకుని రూపాయికి రూపాయి మిత్తి అనే లెక్కలు కూడా తెలవకపోతుండె అధ్యక్షా. కాబట్టి ఇవ్వాళ మీరు చెబుతున్న లెక్కలకు సంబంధించి ఆర్థికపరమైన అవగాహన నాకే లేదనుకుంటా. ఇప్పుడిప్పుడే నేర్చుకుంటున్నా కావచ్చు. మనం ఫైనాన్షియల్‌గా మీరు చూపెడుతున్న లెక్కల ప్రకారంగా వివిధ పత్రికలు, ఇతరత్రా రిపోర్టుల ప్రకారంగా, క్షేత్ర స్థాయిలో కనబడుతున్నదానికి తేడా కనబడుతున్నది. కాబట్టి దయచేసి మనం అప్పులు తెచ్చుకుంటేనే మనం అభివృద్ధిలోకి వచ్చామని సమర్థించుకుంటే ఈ రోజు రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులకి సంబంధించి మనం ఎన్ని రకాల కార్యక్రమాలు, ప్రభుత్వ ఉద్యోగాలకి సంబంధించినవో, సంపదను పెంచుకోవడానికో లేక ఇంకొక రకంగా ఉపయోగించుకున్న అంశాలకి సంబంధించి, ఇవ్వాళ మీరు జాగాల ధరలు పెరిగినాయని చెబుతున్నారు. అధ్యక్షా, 2004లో నేను పోటీచేసినప్పుడు, మానకొండూరు దగ్గర ఉన్న జాగాను అమ్ముకుంటే రూ.2.80 లక్షలు మాత్రమే వచ్చాయి. రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తరువాత అమ్ముకుంటే దాని ధర నాలుగు కోట్ల రూపాయలు అయిపోయింది. 2009 లోపలనే. సో ఆ విధంగా జాగాల రేట్లు పెరుగుదల అనేది నిరంతర ప్రక్రియ. ఇవ్వాళ తెలంగాణ ప్రజలు గమనించవలసింది ఏమిటంటే తెలంగాణ ఏర్పడిన నాడు తెలంగాణాకు సంబంధించి మనం అరవై వేల కోట్ల అప్పుతో ధనిక రాష్ట్రంగా ఉన్నటువంటి పరిస్థితి నుండి, అదే మేనేజ్‌మెంట్‌తో, హైదరాబాద్‌కేంద్రంగా,అందరం ఉద్యమంలో పాల్గొన్న వాళ్లమే. హై ద రాబాద్‌తో కూడిన రాష్ట్రం తేవడమే లక్ష్యంగా పోరాటం చేశాము. రాష్ట్రం తెచ్చుకున్న తరువాత, having our own infrastructure, not like Andhra, Amaravathi లాగా కాదు. Infrastrucure తోటి మనం రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నాము. కాబట్టి మనకు సంబంధించిన విషయంలో మనకు పాయ్యి, గరిటె, వంట తెచ్చుకునే అవసరం లేకుండె. సరే, సెక్రటేరియట్ మీరు కట్టించారు, మీరు చెబుతున్న ల్యాండ్ క్రూజర్ కార్లు ఇక్కడ తిరుగుతుండొచ్చు. కాని నేను ఏమంటున్నానంటే ప్రభుత్వం సమకూర్చిన infrastructure కూడా ఉన్నది కదా. ఆ infrastructure తోటి మన రాష్ట్రానికి కావలసినవి సమకూర్చి ఉండొచ్చు. ఆ విషయాలన్నీ ఆర్థిక మంత్రిగారు సమాధానంలో చెబుతారు. కాని మనం ఈ రోజు ఎంత సేపూ రిపోర్టులు, నివేదికలు కోటింగ్ చేసేటప్పుడు, ప్రస్తుత వాస్తవ పరిస్థితులను ఒకసారి క్షేత్ర స్థాయిలో తెలుసుకోవాలి. మనిషికి సగటున అప్పు రూ.2 లక్షల, 12 వేలు ఉందని నిన్ననే సభ్యులు హరీష్‌బాబు గారు చెప్పారు. వేరే రాష్ట్రాలతో పోల్చుకుని మనం తక్కువ ఉన్నామని చెబుతున్నారు.ఇవన్నీ ఊర్లలో చెబుతున్న లెక్కలు కాకుండా దయచేసి తెలంగాణ పది సంవత్సరాల అప్పులు, ఇతరత్రా కాకుండా, మనం విమర్శించుకోవద్దు. కేంద్రం నుండి అదనంగా నిధులు తెచ్చుకోవాలనుకుంటున్నాము. ఆ దిశలో మన కార్యక్రమాలు కొనసాగాలని గౌరవ మాజీ మంత్రిగారికి, యువ శాసన సభ్యుడికి నేనీ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు:– అధ్యక్షా, నేను చెప్పింది, వారు చెప్పింది, ఎవరు చెప్పినా కాని, ultimate గా రిపోర్ట్స్. నా సొంత కవిత్వం కాదు, సరే, I take these points in right spirit. వారు జీతాలు ఎందుకు ఇవ్వలేదన్నారు. 2019 చివరలో కరొనా వచ్చింది. అప్పటి దాకా జీతాలు మంచిగానే వచ్చాయి. కరొనా వచ్చినప్పుడు మేము ఏమనుకున్నామంటే

పేదల సంక్షేమం ఆగొద్దు, ఎమ్మెల్యేల జీతాలు ఆగినా పర్లేదు, ఎమ్మెల్సీల జీతాలు ఆగినా పర్లేదు, మంత్రుల జీతాలు ఆగినా పర్లేదు, కాని రైతులకు రైతు బంధు ఆగొద్దు, పేదకు పెన్షన్లు ఆగొద్దు, పేద పిల్లలకు కళ్యాణలక్ష్మి ఆగొద్దు, అట్లా అనుకున్నాము కాబట్టే ఉద్యోగుల జీతాలు కూడా కొద్దిగా ఆలస్యంకావచ్చు, కాని నేను అడుగుతున్నా ఇవ్వాళ ఉద్యోగులందరికీ ఫస్ట్‌కి జీతాలు పడుతున్నాయా, ఇట్లా అబద్దాలు చెప్పొచ్చా? ఇవ్వాళ నేను చూపెడతా, నా దగ్గర మొత్తం పేపర్ కటింగులున్నాయి. ఇవ్వాళ మొత్తం కాంట్రాక్ట్, ఔట్‌సోర్స్ ఉద్యోగులు 8 నెలలుగా జీతాలు లేనినాళ్లు ఒకరు కాదు, రాష్ట్రంలో లక్షల మంది ఉన్నారు. వాస్తవాలు వారికి కూడా తెలుసు. చెబితే ఇంకా చాలా ఉంది, నేను విమర్శ చేయడం లేదు. విమర్శ చేయదలచుకుంటే నేను కూడా చేయవచ్చు. కోనా దేశాన్ని కాదు, మొత్తం ప్రపంచాన్ని ఊపిన ఒక మహమ్మారి. దానికి ఎవరూ కూడా అతీతులు కారు.

ఆనాడు 2014లో మన ప్రయాణం మొదలైనప్పుడు నాలుగున్నర లక్షల కోట్లు మన GSDP. ఈ రోజు ఎంత అధ్యక్షా? 16 లక్షల కోట్లు. మేము దిగిపోయేనాడు పద్నాలుగున్నర లక్షల కోట్లు. అంటే సంపద పెరిగిందా, తగ్గిందా? ఆ నాడు మన తలసరి ఆదాయం రాష్ట్రానికి 1 లక్షా, 12 వేల,120 రూపాయలు, 2014లో. మరి 2023-24 నాటికి ఎంత పెరిగింది? మీకు అప్పచెప్పిననాడు 3 లక్షల, 56 వేల రూపాయలతో దేశంలోనే నెంబర్ వన్ పర్ క్యాపిటా ఇన్‌కంలో తెలంగాణ. ఇది వాస్తవం కాదా? మరి ఇంత మంచి రాష్ట్రాన్ని, సిరిసంపదల రాష్ట్రాన్ని దివాళా అంటారు. నోరెట్లా వస్తుంది నాకు అర్థం కాదు. మిత్రులు కొందరుచెబుతున్నారు, తెలంగాణ ఒక్కటే కాదు, అన్ని చోట్ల పెరిగింది అని. అన్ని చోట్లా పెరగలేదు. కర్నాటకలో 2014లో పర్ క్యాపిటా లక్షా, పదమూడు వేల రూపాయలు, 2024లో మూడు లక్షలు. అలాగే రాజస్థాన్‌లో 2014లో 72 వేల రూపాయలు, 2024లో 1 లక్షా, 68 వేలు. ఈ రెండూ కూడా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కాబట్టి చెబుతున్నాను. దేశం మొత్తం చూస్తే అత్యధిక తలసరి ఆదాయం పెరిగింది తెలంగాణలో. రాజస్థాన్‌లో 140, కర్నాటకలో 104, కాని తెలంగాణలో 318 శాతం, ఇది మనకు గర్వకారణం కాదా అధ్యక్షా. ఇవ్వాళ దేశంలో నెంబర్ వన్‌గా సిక్కిం, గోవా తరువాత, ఆ చిన్న రాష్ట్రాల తరువాత తలసరి ఆదాయంలో మనం ఉంటే, దానికి కూడా ఒప్పుకోకపోతే ఎట్లా?

అదే విధంగా మొన్న చెన్నైలో డీలిమిటేషన్ మీటింగ్‌లో చెప్పాను 2.8 పర్సెంట్ ఉన్న తెలంగాణ ఇవ్వాళ భారతదేశంలో 5 పర్సెంట్ జీడిపికి కాంట్రిబ్యూట్ చేస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు మన కాంట్రిబ్యూషన్ 4 శాతం. Today, we are contributing 5.1 percent. ఇది మనకు గర్వకారణం కాదా? నిజం గానే మీరన్నట్లు దివాళా తీస్తే, అది తగ్గుతదా, పెరుగుతదా? Multi-dimension poverty తగ్గింది. House-hold income పెరిగింది. ఇవన్నీ రిపోర్టు ఉన్నాయి, నేను వాటి జోలికి పోను. మొన్న ఫిబ్రవరి 17, 2025 నాడు మన రాష్ట్ర ప్రభుత్వం ఒక రిపోర్టు విడుదల చేశారు. అందులో 10 సంవత్సరాల achievements చూస్తే, మరి ఎందుకో గాని, తెల్లారేసరికి డిలీట్ చేయించారు. పది సంవత్సరాల డెవలప్‌మెంట్ చూపించినందుకు కొంతమంది ఉద్యోగుల మీద చర్య కూడా తీసుకున్నారని చెప్పి నేను విన్నాను.

ఆనాడు మిగులు రాష్ట్రంగానే మన ప్రయాణం మొదలైంది. మేము ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ఉన్నప్పుడు పెద్దలు కేసీఆర్‌గారు, జయశంకర్‌గారు ఎప్పుడూ చెబుతుండేవారు. తెలంగాణ 1948లో surplus స్టేటే, 1956లో ఆంధ్రాతో కలిసిన నాడు కూడా సర్‌ప్లస్ స్టేటే, 1968 లో ఉద్యమం ప్రారంభమైనప్పుడూ సర్‌ప్లస్ స్టేటే, 2001లో సర్‌ప్లస్ స్టేటే, 2014 లో సర్‌ప్లస్ స్టేటే, 2025లో కూడా సర్‌ప్లస్ స్టేటే, మిగులు రాష్ట్రమే. నేనేదో ఊరికే చెప్పడం లేదు. సర్‌ప్లస్ అంటే ఏంది అధ్యక్షా? తెలంగాణ రెవెన్యూ రిసీట్స్ ఉంటాయి, తెలంగాణ రెవెన్యూ expenditure ఉంటుంది. రెవెన్యూ రిసీట్స్ అంటే రాష్ట్రం యొక్క సొంత పన్నుల ఆదాయం, పన్నేతర ఆదాయం, Non-Tax Revenue. అదే మాదిరిగా మనకు కేంద్రం నుండి వచ్చే సెంట్రల్ షేర్, అలాగే గ్రాంట్స్ ఇన్ ఎయిడ్. ఈ నాలుగు కలిపితే Revenue Receipts. Revenue Expenditure అంటే జీతాలు, పెన్షన్లు, మిత్తీలు, అదే విధంగా సబ్సిడీలు. ఈ నాలుగు. రెవెన్యూ రిసీట్స్, రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ కంటే ఎక్కువగా ఉంటే అది Revenue

Surplus అంటారు. Today, I am going to share the details with you Sir. మీరు 2014లో రాష్ట్రాన్ని మాకు అప్పచెప్పినప్పుడు, ఆ నాడు కాంగ్రెస్ పార్టీ రూ.369 కోట్ల రెవెన్యూ మిగులుతో మాకు అప్పచెప్పారు. మళ్లీ మేము మీకు తిరిగి అప్పచెప్పేటప్పుడు 2023 లో రూ.5944 కోట్ల రెవెన్యూ సర్ప్లస్‌తో మీకు అప్పచెప్పినం. ఈ రోజు మీరు బడ్జెట్ పెట్టారు. ఇందులో ఏం పెట్టారు? రూ.2,700 కోట్ల రెవెన్యూ సర్ప్లస్ అని పెట్టారు. నేను అడుగుతా ఉన్న భట్టి విక్రమార్క గారిని, పెద్దలు ముఖ్యమంత్రిగారిని. తెల్లారి లేస్తే చెబుతారు అధ్యక్షా. అప్పులు, నడ్డీలు కట్టడానికే మాకు డబ్బులు లేవని. వాస్తవం ఏంటి అధ్యక్షా మరి? ఐతే మీరు బడ్జెట్‌లోనన్నా తప్పు చెబుతున్నారు, లేదా బయటనన్నా తప్పు చెబుతున్నారు. ఒకదిక్కేమో మీరు సర్ప్లస్ చూపెడుతున్నారు. సర్ప్లస్ అంటే ఏంటిది? జీతాలు కట్టంగ, మిత్తీలు కట్టంగ, పెన్షన్లు ఇవ్వంగ, సబ్సిడీలు ఇవ్వంగ, మా దగ్గర రూ.2,700 కోట్లు రెవెన్యూ మిగులు ఉంది అని మీరే బడ్జెట్‌లో చెప్పిన్రు. మరి ఇంకో దిక్కేమో అప్పుల కోసం అప్పులు తెస్తున్నాం, we are not a surplus State అన్నట్లు మనమేదో నిజంగానే చిప్ప పట్టుకుని నిల్చున్నట్లు ఈ రకంగా మాట్లాడటం మంచిది కాదు. (బెల్) నేను మొత్తం సబ్జెక్టే మాట్లాడుతున్నా సార్.

మిస్టర్ స్పీకర్:- టైం ఎట్లా డిసైడ్ చేసినామంటే, కేటిఆర్‌గారికి 30 నిమిషాలు, మహేశ్వర్ రెడ్డి గారికి 15 నిమిషాలు, అక్బరుద్దీన్ ఓవైసీ గారికి 15 నిమిషాలు, సిపిఐ సాంబశివరావు గారికి 5 నిమిషాలు, శంకరయ్య గారికి 30 నిమిషాలు. మీరిప్పటికే 45 నిమిషాలు మాట్లాడారు.

శ్రీ కె. తారక రామారావు:- దయచేసి మరొక 45 నిమిషాలు ఇవ్వండి అధ్యక్షా. నేను కంప్లీట్ చేస్తా. ఎందుకంటే నేను సబ్జెక్టే మాట్లాడుతున్నా తప్ప, వేరే విమర్శ కూడా చేస్త లేను. రాష్ట్రం ఏర్పడిన నాడు సగటు ఆదాయం నెలకి మూడున్నర వేల కోట్లు. మన ముఖ్యమంత్రిగారు చెప్పినారు నెలకు సగటు ఆదాయం ఈ రోజున 18 వేల కోట్లు. మరి పెరిగిందా, తగ్గిందా? అంటే నేను ఎందుకు చెబుతున్నానంటే మీరే బడ్జెట్‌లో ఒక మాట చెబుతారు, మీరే బయట ఇంకొక మాట చెబుతారు.

J. 43-14

3.10 సా. ఇక్కడేమో రెవెన్యూ సర్ప్లస్ అని, బయట అప్పులు కట్టడానికి, మిత్తీలు కట్టడానికే పైసలు సరిపోక అప్పులు తెస్తున్నామని చెబుతున్నారు. అప్పులు, వడ్డీలు, జీతాలు పెన్షన్స్ వీటిని కమిటెడ్ ఎక్స్‌పెండీచర్ అంటారు. రూపాయికి 47 పైసలు మాత్రమే సోషియో ఎకనమిక్ అవుట్‌లుక్‌లో చెప్పినప్పుడు, వాటికి పోగా ఇంకొక 53 పైసలు అభివృద్ధి కోసం మిగిలి ఉంటాయి కదా, ముఖ్యమంత్రిగారు ఢిల్లీలో రూ. 18 వేల కోట్లలో రూ. 6000 కోట్లు, రూ.6000 కోట్లు అటు నాకు క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌కి మిగిలేది రూ.5000 కోట్లు అని చెబుతున్నారు. ఇదెక్కడి అబద్ధం, ఇదెక్కడి పద్ధతి.

ఈరోజు ఇప్పుడున్న పరిస్థితిల్లో భారతదేశంలోనే అత్యధిక ఆదాయం గల ధనిక రాష్ట్రం తెలంగాణ అని ఆనాడు రేవంత్‌రెడ్డిగారు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు చెప్పిన మాట. ఎందుకు చెప్పారంటే ఆనాడు ఇన్ని హామీలిస్తున్నారు కదా, వీటిని ఏ విధంగా అమలు చేస్తారని అడిగితే అటు భట్టిగారు, ఇటు రేవంత్ రెడ్డిగారు మా కాంగ్రెస్‌పార్టీకి అనుభముంది, అవగాహన ఉంది, పేదలకు చేయాలనే సంకల్పం ఉంటే చాలని చేస్తామని చెప్పారు. చేయండి. You should succeed అని మేము కోరుకుంటున్నాము.

ఈరోజు వీళ్లు ఎందుకు ప్రచారం చేస్తున్నారు అధ్యక్షా? అప్పులు, అప్పులు.. తెల్లారి లేస్తే థాట్ పోలీసింగ్, ఒక ప్రాపగాండ పెళ్లి .. ఎందుకు చేస్తున్నారు? మాకు, ప్రజలకు కూడా తెలుసు. వీళ్లు అలవిగానీ గ్యారెంటీలు, నూరు రోజుల్లో 6 హామీలు, అఫిడవిట్లు, బాండ్‌పేపర్లు డిక్లరేషన్ల పేరిట మొత్తం 420 హామీలిచ్చి, కేవలం ఈరోజు వాటిని ఎగ్గొట్టడానికి, వీటన్నింటిని మూటగట్టి ఏట్లో పారేయడానికి, గ్యారేంటీలను గంపగుత్తగా గంగలో కలపడానకి, డిక్లరేషన్లను మూట గట్టి మూసీలో పారేయడానికి అప్పులు, అప్పులు అంటూ సాకులు వెతుకుతున్న విషయం వాస్తవం. అన్నిసార్లు మోసం చేయవచ్చు, కొందరిని కొనిసార్లు మోసం చేయవచ్చు గానీ అందరినీ అన్నిసార్లు మోసం చేస్తారనుకుంటే మాత్రం కుదరదన్న విషయాన్ని తెలియజేస్తున్నాను.

ప్రభుత్వానికి 5 బడ్జెట్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంటుంది, ఇది వీరు రెండవ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు అంటే దీనిలో 40 శాతం, మీ విధానాలు, ఆలోచనలు, ప్రాధాన్యాల గురించి చెప్పారు కానీ 100 రోజుల్లో 6 గ్యారెంటీలన్నారు, 500 రోజులు గడుస్తున్నాయి, డబ్బులు, గ్యారెంటీలు ఎప్పుడెప్పుడొస్తాయని ప్రజలు ఎదురుచూస్తున్నారు. 15 నెలల ప్రయాణంలో నిజాయితీ ఉంటుందేమో, ఆత్మవిమర్శ చేసుకొని సరిచేసుకొని కొత్త పథకం ఒక్కటన్నా పెడతారేమో అనుకొని చూస్తుంటే సోనియాగాంధీగారు, రాహుల్‌గాంధీ గారు 6 గ్యారెంటీలకు వెంటనే చట్టబద్ధత కల్పిస్తామని స్వయంగా చెప్పిన మాటకు మంగళం పాడినట్లే కనిపిస్తోంది. 15 నూసాల్లో శ్వేతపత్రాలు, దరఖాస్తులు తప్ప సాధించిందేమీ లేదు. ఈరోజు తెలంగాణ మంత్రులను అడిగితే 6 గ్యారెంటీలు అమలు తెలియదు, 420 హామీలు తెలియదు, డిక్లరేషన్లు మర్చిపోయాము, గుర్తులేదంటూ అభినవ గజినీలుగా మారిపోయి అంటున్న మాటలు పాపులర్ డైలాగ్‌లు అయిపోయి, వీళ్లు హామీలు తాటాకంత, ఇచ్చినవి ఈతాకంత ఉన్నాయి. ఎగవేతలు, కోతలు, పంగనామాలు చెప్పుకుంటూ పోతే చాలా పెద్దగా ఉన్నాయి. అహా నా పెళ్లంట సినిమాలో కోటా శ్రీనివాస్ రావు చికెన్ పెడతానని కోడిని చూపించుకుంటూ తినూ అన్నట్లుగా వీరి 6 గ్యారెంటీలు, డిక్లరేషన్లు, 420 హామీలు తప్పిన ప్రతి మాట ప్రజల్లో మన విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. Some promises are failed. When the leadership fails then the entire system suffers. ఎన్నికల ఏరు దాటిన తరువాత హామీల బోటును తగలేస్తున్నారు, విశ్వాసం కల్పించి విశ్వాస ఘాతకం చేస్తున్నారు. ప్రజలకు, మనకు మధ్యలో అనేది ఒక ప్రమాణ పత్రము ఉంటుంది. మేనిఫెస్టోతోనే ఎన్నికల్లో గెలుస్తాము. కానీ ఈరోజు, ఈ రాష్ట్రంలో ఒక సింగిల్ డే లావాదేవీలాగా మేనిఫెస్టో మారిపోయింది. ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవడం, గద్దనెక్కిన 5 ఏళ్లు మర్చిపోయే పరిస్థితి ఏర్పడింది. మేనిఫెస్టో అమలు చేయకపోతే అడగవలసిన బాధ్యత ప్రతిపక్షంగా మాది కాబట్టి, మీరు అమలు చేయకపోతే ఖచ్చితంగా అడిగి చేసేదాకా వెంటపడతాము. కానీ దుర్మార్గం ఏమిటంటే ఇవ్వని వాటిని కూడా జాతీయ మీడియాలో, వివిధ రాష్ట్రాలలో మహాలక్ష్మీ పథకం ఛాల్ అయ్యిందని, 90 లక్షల మందికి నెలకు రూ.2500 ఇస్తున్నామని వారి సోషల్ మీడియా కన్వీనర్ శ్రీప్రియా శ్రీనాథ్‌గారు చెప్పడం.. ఇవే కాకుండా ఇంకా చాలా రకాలుగా ప్రచారం చేయడం కరెక్టా అధ్యక్షా? ఎన్నికలు 5 సంవత్సరాలకు ఒకసారి వస్తాయి, అదృష్టం , ప్రజల దయ ఎవరి మీద ఉంటే వారు గెలుస్తారు. మేము అధికారంలో పది సంవత్సరాలుంటాము, మీరు 5 ఏండ్లు ఉంటారు అంటే, భవిష్యత్తులో ఎవరు అధికారంలోకి వస్తారో ప్రజలే నిర్ణయిస్తారు. ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ, ఒకరు వస్తారు, ఒకరు పోతారు, ఒక రాజ్యాన్ని ఇంకొక రాజ్యం దండెత్తి ఆక్రమించుకోవడం కాదు, ఓడిపోయిన రాజులను తీసుకొచ్చి బంధీఖానాలో వేయడం, శాసనాలు చెరిపేయడం, రాజముద్రికలు మార్చడం ఆనాడు జరిగేవాటి గురించి ఎందుకు చెబుతున్నానంటే, మీ ఆనవాళ్లు చెరిపేస్తాను, కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తాను అనే ఒక విపరీత ధోరణిలో 15 నెలలుగా రాష్ట్రంలో చేస్తున్న శపథాలు ఈరాష్ట్రానికి శాపాలౌతున్నాయి.

నేను ముఖ్యమంత్రిని కోరేదేమంటే పాలకులకు కావలసింది క్ష కాదు, మీరు చిన్న వయసులో ముఖ్యమంత్రి అయ్యారు. మంచిగా ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకొని మంచి సర్వీసు చేస్తే ప్రజలు మళ్లీ అనుగ్రహించినా ఆశ్చర్యం లేదు, కానీ మీరు ఈ విధానంలోనే కొనసాగితే కేవలం క్షతో, పగతో, ప్రతీకారంతో తుడిచేస్తా, చెరిపేస్తా, కూల్చేస్తా అంటే మాత్రం మీరే నష్టపోతారని, మాకేమీ కాదని, పేరు, ప్రఖ్యాతులు పెంచుకోవాలంటే లాంగ్ లాస్టింగ్ లెగసీ ఉండాలంటే తప్పకుండా మంచి పనులు చేయాలి, మా కంటే ఎక్కువ చేయండి, కాదనడం లేదు కానీ. రివెంజ్ పాలిటిక్స్ వల్ల రాష్ట్రం ఆగమౌతుంది. సంక్షేమం నుండి సంక్షోభం వైపు వెళుతుంది, నిన్న గాక మొన్న ముఖ్యమంత్రిగారు స్టేషన్ ఘన్‌పూర్‌లో ఏం చెప్పారంటే..,

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి(గౌరవ ముఖ్యమంత్రి):- సమయానుకూలంగా సలహాలు, సూచనలు ఇవ్వడానికే ఉంటాయని, పాటించడానికి ఉండవని కొంతమంది అనుకుంటారు. ఎందుకంటే తమ బాటలో వస్తే గానీ తమకు అర్థంకాదన్నట్లు నిజంగానే క్ష సాధింపు చర్యలకు పాల్పడే

ఉద్దేశం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉండి ఉంటే, ఈరోజు అక్కడ కూర్చోని, అక్కడ నిల్చోని నోటికొచ్చింది మాట్లాడే అవకాశం ఉండకపోతుండే. చంచల్‌గూడ, చర్లపల్లిలో మమ్మల్ని ఏ విధంగా డిటెన్షన్ సెల్‌లో పెట్టించి, ఎవరినీ కలవకుండా నిర్బంధించారో అక్కడే మీరు కూడా ఉండేవాళ్లు. కానీ మా ప్రభుత్వం 15 నెలల్లో ఎవరి మీద కూడా కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదు. ఎవరైనా అనుమతి తీసుకోకుండా డ్రోన్ ఎగరవేస్తే ఆ డ్రోన్‌కు రూ.500 ఫైన్ వేసి, 7 సంవత్సరాల కంటే చిన్న వయస్సు వారైతే రిమాండ్‌కే పంపించకుండా పోలీస్ స్టేషన్ బెయిల్ ఇవ్వాలి. కానీ పార్లమెంట్ సభ్యుడిగా, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న నన్ను అరెస్ట్ చేసి జైలుకి పంపించారు. కానీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని అన్ని రకాల వ్యవస్థలను ప్రభావితం చేసి చర్లపల్లి జైలుకు పంపించి నక్సలైట్లు, ఐఎస్ఐ తీవ్రవాదులు ఉండే డిటెన్షన్ సెల్‌లో ఒక కాంపౌండ్‌లో ఏ ఒక్క ఖైదీ లేకుండా 7 ఫీట్ల నుండి 12 ఫీట్లు ఉన్న గదిలో 3 1/2 ఫీట్ల దిమ్మ పండుకోవడానికి, ఒక చిన్న బాత్‌రూమ్ ఉంటుంది. 16 రోజులు ఒక మనిషిని చూడకుండా డిటెన్షన్ సెల్‌లో నన్ను నిర్బంధించినా ఆ కోపాన్ని దిగమింగుకొని రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇదంతా చేస్తున్నాను. 7 ఫీట్లలో 3 1/2 ఫీట్ల దిమ్మ ఉంటే ఇంకొక 3 1/2 ఫీట్ల గ్యాప్ ఉంటుంది. రాత్రిపూట పండుకోకుండా ట్యూబ్‌లైట్లను ఆన్‌లో పెడితే, అది ఓపెన్ ఎయిర్ జైలు అయినందున పైన పురుగులను తినడం కోసం ఇంతింత లావు 20,30 బల్లులు పరిగెత్తి వస్తుంటే ఏ ఒక్కరోజు కూడా నిద్ర పోకుండా మెలకువతోనే ఉన్నాను. లైటు స్విచ్‌బోర్డు బయట ఉన్నందున లైట్లు బంద్ చేయమని బయట కానిస్టేబుల్‌ను అడిగితే, ఆ లైట్ బంద్ చేస్తే మీరు పండుకుంటారు, అందుకే వాటిని ఆన్‌లోనే పెట్టమని మాకు పైనుండి ఆదేశాలొచ్చాయని చెప్పారు. చిన్న బాత్‌రూమ్ కూర్చుంటే బయటికి కనిపించేటట్లు ఉంటది, హోంశాఖ కూడా నా దగ్గరే ఉన్నందున మంత్రులను, ఎమ్మెల్యేలందరినీ ఒకసారి తీసుకెళ్తాను. ఏ జైలులో ఐఎస్ఐ తీవ్రవాదులను, కరుడు గట్టిన నక్సలైట్లను బంధిస్తారో పార్లమెంటు సభ్యుడినైన నన్ను 16 రోజులు బందిస్తే ఏ ఒక్క రోజు కూడా నేను నిద్రపోలేదు. ఉదయం 6 గంటలకు ఖైదీలను బయటికి వదిలే సమయంలో నేను బయట ఒక చెట్టు ఉంటే 16 రోజులు ఆ చెట్టు క్రిందనే పండుకున్నాను. అయినా కూడా నేను కోపం ప్రదర్శించలేదు. వీటిన్నింటిని దేవుడనేవాడు చూస్తాడని, అంతకు నాలుగింతలు అనుభవిస్తారని నేను అనుకున్నాను. సరిగ్గా నేను ప్రమాణ స్వీకారం చేసే రోజే నామీద కక్ష సాధించినవాళ్లని దేవుడే చూపించి దవాఖానాలో చేర్పించాడు. నేను ఎవ్వరినీ ఏం అనవలసిన పని లేదు. మొదటిసారి నన్ను ఎన్నిరోజులు జైలులో పెట్టించారో వాళ్లకి తెలుసు. నా బిడ్డ లగ్గం ఉంటే ఇంటెరిమ్ బెయిల్.., రెండు గంటలు లగ్గం చూడడానికి కూడా అభ్యంతరం పెట్టి ఢిల్లీ నుండి న్యాయవాదులను తీసుకొచ్చి ఆయన బిడ్డ లగ్న పత్రిక రాసుకోవడానికి కూడా వీలులేదని కోర్టులో వాదించిన వాదనలు కూడా ఉన్నాయి. కోర్టు నాకు కండిషనల్ బెయిల్ ఇచ్చింది. చర్లపల్లి జైలు నుండి ఎన్.కన్వెన్షన్ ఫంక్షన్ హాలుకి వెళ్లి నా బిడ్డ లగ్న పత్రిక రాసుకొని అక్కడ నుండి సీదా చర్లపల్లి జైలుకు వెళ్లాను అధ్యక్షా.

3.20 సా. రాజకీయ కక్ష సాధింపు మీదా, నాదా? నా బిడ్డ లగ్గానికి పోకుండ నన్ను అడ్డుకున్నా.., ఎవరికైనా ఈ భూమి మీద మన పిల్లలకంటే ఇంకా ఏం ఉంటుంది అధ్యక్షా? నా బిడ్డ లగ్గానికి లగ్న పత్రిక రాసుకోవడానికి వెళుతున్నపుడు అడ్డుకుంటే కూడా నేను మిమ్మల్ని ఏమి అనలేదు. నేను పార్లమెంట్ సభ్యునిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు ఎవరో జర్నలిస్టు డ్రోన్లు ఎగరేసి వారి విలాసవంతమైన బంగ్లాల వివరాలు తీసుకొచ్చి నాకు అందిస్తే, వాటిని పత్రికలోకి విడుదల చేసిన పాపానికి నాపై అక్రమ కేసులు పెట్టి, అదే చర్లపల్లి జైలులో డిటెన్షన్ సెల్‌లో పెట్టారు. పార్లమెంట్ సభ్యునిగా, పార్లమెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా 16 రోజులపాటు నిద్రలేని రాత్రులు గడిపాను. అయినా నేను కక్ష చూపివ్వలేదు. నిజంగా నేను కక్ష చూపించదలచుకుంటే, వారి కుటుంబంలో ఒక్కరు కూడా బయట ఉండరు అధ్యక్షా. అందరూ చర్లపల్లి జైలులో.., నేను ఎన్నికల ముందు చెప్పినట్లు, మీరు డబుల్ బెడురూం ఇండ్లు పేదలకు కట్టించలేదు. మీ కుటుంబానికి గ్యారంటీగా డబుల్ బెడ్‌రూం కట్టిస్తానని.., ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని వారు అంటున్నారు కదా అధ్యక్షా. ఎన్నికల అప్పుడు ఈ హామీ కూడా ఇచ్చాను. ఆ

కుటుంబానికి చర్లపల్లి జైలులో డబుల్ బెడ్‌రూం కట్టిస్తా. కొడుకు, కోడలు, అల్లుడు, బిడ్డా వేరే వేరే ఎందుకు ఉంటారని అందరికి కలిపి ఒకే చోట కట్టిస్తానని హామీ ఇచ్చాను అధ్యక్షా. కానీ, ఈ హామీ కూడా నేను అమలు చేయలేదు. ఎందుకంటే, నేను విజ్ఞత ప్రదర్శించాలని అనుకుంటున్నాను. ఈ అధికారం ప్రజలు ఇచ్చింది. ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పారదర్శకమైన పరిపాలన అందించడం కోసం నాకు అధికారం ఇచ్చారు. ప్రజలు ఇంత పెద్ద అధికారాన్ని, బాధ్యతను ఈ వయస్సులో నాకు అప్పజెప్పడం జరిగింది. నా కోపం కోసమో, లేకపోతే నా పట్ల వారు వ్యవహరించిన విధంగానో, వారి పట్ల నేను వ్యవహరించిన విధంగానో ప్రజలు నాకు అధికారం ఇవ్వలేదని విచక్షణను ఉపయోగించి ఈ రోజుకి కూడా వాళ్ళ మీద ఇంతవరకు అక్రమ కేసులు పెట్టలేదు. కానీ, సొంత పార్టీ ఆఫీసులో కూలీ మనుషులను తెప్పించి రికార్డు చేయించి, పచ్చి బూతులు తిట్టిస్తే, చెంపలు పగలకొట్టేంత శక్తి ఉన్నప్పటికీ, సంయమనంతో ఊరుకున్నాను. ఎవరైనా బజార్‌లో ఏదైనా మాట్లాడితే, మాట్లాడిన దానిని సెన్సార్ చేస్తాము. బూతులు మాట్లాడినప్పుడు టెలికాస్ట్ చేయకూడదని ఒక బీప్ పెడతాము. కూలి పైసలు ఇచ్చి, కిరాయి మనుషులను పెట్టించి, మీరు పచ్చి బూతులు మాట్లాడిచ్చినా, నేను ఏ మాత్రం కూడా కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదు. కాబట్టి ఈ రోజు మేము ఏదో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు.., మేము కక్షసాధింపు చర్యలకు పాల్పడితే, ముఖ్యమంత్రికి ఉన్న విశేషమైన అధికారాలతో మీరు ఒక్కరైన బయట ఉండేటోళ్ళా? ఈ రోజు తెలంగాణ సమాజం అన్నింటిని గమనిస్తుంది. ఎక్కడికి వెళ్ళినా నన్ను అడుగుతున్నారు. ఇంకా ఎన్ని రోజులు బయట పదిలేస్తావు, తీసి లోపల వెయ్యమని, అసలు నువ్వులోపల వేస్తావనే నీకు ముఖ్యమంత్రి పదవి ఇచ్చింది. నువ్వు ఎందుకు ఇట్లా సంయమనం పాటిస్తున్నావు? లోపల వేయమని అంటే కూడా నేను ఏ రోజు కూడా వేయలేదు అధ్యక్షా.

అదేవిధంగా ధనిక రాష్ట్రం.. మేము హామీలను అమలు చేశాము. మేమ సత్యహరిశ్చంద్రులం, సత్య హరిశ్చంద్రుడు కూడా మమ్మల్ని చూసే నేర్చుకోవాలి, ఆయన కూడా మమ్మల్ని ఆదర్శంగా తీసుకోవాలి, ఇటువంటి మాటలు మాట్లాడుతున్నారు. పర్వాలేదు, వారి గొప్పతనాలు వారు చెప్పుకుంటే నా వీపు నువ్వు గోకు, నీ వీపు నేను గోకుత అనే పాలసీలో వాళ్ళ గురించి వాళ్ళు గొప్పలు చెప్పుకుంటామని అంటే నాకేమి అభ్యంతరం లేదు. కానీ, ఒకట్రెండు విషయాలు చెప్పాలి. తెలంగాణ సమాజం అంటే వ్యవసాయ కూలీలు, వ్యవసాయ రైతులు. తెలంగాణలో వ్యవసాయం మీదనే ఆదారపడిన ప్రజలు దాదాపు 70% మంది ఉన్నారు. 2014 ఎన్నికల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని ఘనత వహించిన చంద్రశేఖర్‌రావు గారు రైతులకు హామీ ఇచ్చారు. ఎన్నికలు అయ్యి అధికారంలోకి వచ్చిన తరువాత ఏకమొత్తం ఏకదాటిగా లక్ష రూపాయల రుణమాఫీ చెయ్యము, ప్రతి సంవత్సరం 25 వేల రూపాయల చొప్పున 4 విడతలుగా చేస్తామన్నారు. 2014 నుండి 2018 వరకు మొదటి 5 సంవత్సరాలు ఎన్నికల వరకు చేసిన రుణమాఫీ రూ. 16,143 కోట్లు అధ్యక్షా. ఇందులో 4 విడతలుగా వాయిదాల మీద రుణమాఫీ చేసినందుకు, దాదాపు మిత్తి క్రింద రూ.2,630 కోట్లు పోయింది. నికరంగా మొదటి 5 సంవత్సరాల్లో రూ. 13,514 కోట్లు చేశారు. రెండవసారి అధికారంలో వచ్చినప్పుడు మొదటిసారి చేయలేకపోయాము, రెండోసారి గ్యారంటీగా చేస్తాము, ఈసారి మమ్మల్ని నమ్మండని అన్నారు. సరే! తెలంగాణ ప్రజలు మంచోళ్ళు. కొత్తగా వచ్చిన రాష్ట్రం ఇప్పుడిప్పుడే సంసారం మొదలు పెట్టారు కాబట్టి మొదటిసారి గెలిచినప్పుడు చేయలేదని, రెండోసారైన ఇచ్చిన మాటన నిలబెట్టుకుంటారని మొదటిసారి చేసిన తప్పు రెండోసారి చేయరని ప్రజలు వారినే కనికరించి అధికారమిచ్చారు. రెండోసారి ఏం చేశారు అధ్యక్షా? మొదటిసారైనా సంవత్సరానికి కొంత కొంత నాలుగు సంవత్సరాలు ఇచ్చారు. రెండవసారి 4 సంవత్సరాల్లో ఒక్క రూపాయి ఇవ్వలేదు అధ్యక్షా. నాలుగు సంవత్సరాల్లో వారు చేసిన రుణమఫీ ఎంత అంటే 21 లక్షల 35 వేల 557 మంది రైతు కుటుంబాలకు రూ. 11,909 కోట్లు రుణమాఫీ చేశారు. ఈ రూ. 11,909 కోట్లు రుణమాఫీలో మిత్తి క్రింద రూ. 8,515 కోట్లు పోయింది. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఉండిపోయిందని రూ. 11,909 కోట్లు రెండవ విడత నాలుగు సంవత్సరాల తరువాత రుణమాఫీ

చేస్తే, 4 ఏండ్లు సున్నా రుణమాఫీ చేసినందుకు మిత్తి క్రింద రూ. 8,515 కోట్లు పోయింది. రెండుసార్లు ప్రజలు అధికారాన్ని వారికి అప్పగిస్తే, రెండోసారి రూ. 3,394 కోట్లు, 10 సంవత్సరాల్లో మొదటిసారి చేసిన రుణమాఫీ, రెండోసారి చేసిన రుణమాఫీ రెండూ కలిపి రూ. 16,908 కోట్లు చేశారు. మొదటిసారి లక్ష రూపాయలు, రెండోసారి లక్ష రూపాయలు చొప్పున మొదటిసారి విడతల వారీగా, రెండోసారి నాలుగో సంవత్సరంలో రూ. 16,908 కోట్లు రుణమాఫీ చేశారు. నువ్వు ఎన్నికల్లో హామీ ఇచ్చావు కదా, చేశావా చేయలేదా అని నన్ను అడుగుతున్నారు, నేను అది కూడా చెప్తాను అధ్యక్షా. పదినెలల పరిపాలనలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులకు రూ. 20,617 కోట్లు నేను రుణమాఫీ చేశాను. పదేళ్ళ కాలంలో ఆనాటి చంద్రశేఖర్‌రావు గారు చేసిన రుణమాఫీ రూ. 1 6,908 కోట్లు అయితే, పదినెలలు తిరగక ముందే 25 లక్షల 35 వేల 964 మంది రైతులకు రూ. 20,617 కోట్లు నేను రుణమాఫీ నేను చేశాను. రెండు లక్షల రూపాయల వరకు రైతుకు రుణమాఫీ చేసింది నేనేనని ఈ సందర్భంగా తెలుపుతున్నాను.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

ఈనాడు తమరి ద్వారా వారిని అడుగుతున్నాను. పదేండ్లలో మీరు చేసింది ఎంత, పది నెలల్లో మేము చేసినది ఎంత? ఇప్పటికైనా మీ ఆలోచన విధానంలో మార్పు రాకపోతే ప్రజలు శిక్షంచినా, ప్రజలు ఉరితీసినా మీ ఆలోచన విధానంలో మార్పు రాలేదు.

అదేవిధంగా వారు రైతు బంధు గురించి చెప్తారు. రైతు బంధు ఎన్నికల ముందు ఎగనామం పెట్టి ఎలక్షన్ కోడ్‌ను అడ్డం పెట్టి పారిపోయారు. ఎలక్షన్ కోడ్‌ను అడ్డం పెట్టుకొని ప్రజలకు పంగనామం పెట్టి పారిపోతే, ఎన్నికల తరువాత డిసెంబర్ 7, 2023 నాడు నేను అధికారం చేపట్టిన తరువాత, వారు ఎగ్గొట్టిన రైతు బంధు రూ.7,625 కోట్లు నేను చెల్లించాను. వారు పారిపోయారు కదా అని నేను వదిలివేయలేదు. రైతులపట్ల నాకున్న చిత్తశుద్ధి, వారు ఇస్తామని ఎగనామం పెట్టిన రైతు బంధు పథకాన్ని కూడా నేను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మా మిత్రులు భట్టి విక్రమార్క గారు ఆర్థిక మంత్రిగా అయ్యో! రైతులు మనోళ్ళు, దిగిపోయినోడు ఎలాగు దిగిపోయిండు దిగిపోయినోడి మీద నెపం పెట్టి మనం రైతులకు అన్యాయం చేయవద్దు, ఈ రైతులను ఆదుకోవాలనంటే రూ.7,625 కోట్లు మొదటి విడత రైతు బంధు పథకాన్ని నేను చెల్లించాను.

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

రెండుసారి వీళ్ళు సంవత్సరానికి పది వేల రూపాయలు అంటే, దానిని పెంచి సంవత్సరానికి రూ.12 వేలు అని మార్చి, రూ. 4 వేల 666 కోట్ల 59 లక్షలు రైతులకు రైతు భరోసా పథకం క్రింద నేను చెల్లించాను. ఇప్పటి వరకు మొత్తం రైతు భరోసా పథకం క్రింద 12 వేల 291 కోట్ల 73 లక్షల రూపాయలు రైతులకు ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతు భరోసా పథకం క్రింద చెల్లించాను. అదేవిధంగా ఆనాడు వరి వస్తే ఉరి వేసినట్లేనని, వారు మాత్రం వరి పండించుకొని ఫామ్ హౌజ్‌లో 150 ఎకరాల్లో కావేరి సీడ్‌కు రూ. 4,500/- అమ్ముకున్నారు. రికార్డు ఉంది. రూ. 4,500/- అధ్యక్షా, వారు పండించిన పంటలో బంగారం పండుతుందా అధ్యక్షా? రూ. 4,500/-క్వింటలకు దొరవారి ఒడ్లు కొనుక్కుంటారు. పేదరైతుల పండించిన రైతులకు మీరు వరి వేస్తే, ఉరి వేసుకున్నట్లేనని వారు రైతులను వరి వేస్తే ఉరి తీస్తామని చెబితే నేను వచ్చిన తరువాత ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు, నేను కలిసి మీరు వరి పండించండి, చివరి గింజ వరకు కొంటాం, మీరు సన్న వడ్లు పండిస్తే రూ. 500 బోనస్ కూడా ఇస్తాం, కనీస మద్ధతు ధరతో బాటు రూ. 500 బోనస్ ఇస్తామని, సన్న వడ్లు పండించిన రైతులకు 11వందల 62 కోట్ల రూపాయలు బోనస్ క్రింద చరిత నాది అధ్యక్షా. సంవత్సరం తిరిగే లోపల రైతులకు మేము అందించింది ఇది.

3.30 సా. ఉచిత కరెంట్.. ఉచిత కరెంటుతో వాళ్ళకు ఏ సంబంధం అధ్యక్షా? ఉచిత కరెంటును కనిపెట్టిందే కాంగ్రెస్ పార్టీ. ఈ దేశంలో కరెంటును కనిపెట్టిందే కాంగ్రెస్ పార్టీ. ఈ రాష్ట్రంలో కరెంట్ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ. ఈ రాష్ట్రంలో రైతాంగానికి ఉచిత కరెంట్ ఇవ్వాలన్నదే కాంగ్రెస్ పార్టీ, కనిపెట్టిందే కాంగ్రెస్ పార్టీ. ఉచిత కరెంట్‌కు పేటెంటే

కాంగ్రెస్ పార్టీ. మా రాజ్ ఠాకూర్ చెప్పినట్లుగా కాంగ్రెస్ అంటేనే కరెంట్, కరెంట్ అంటేనే కాంగ్రెస్. అట్లాంటి కాంగ్రెస్ పార్టీ 29 లక్షల 14 వేల 692 మంది రైతులకు ఉచిత కరెంట్ మీద 15 వేల 333 కోట్ల రూపాయలు మా ప్రభుత్వం వెచ్చించింది.

అదే విధంగా, రైతు బీమా.., మీరంటున్నారు, రైతు బీమా ఈ పథకాన్ని కొనసాగించాము. 15వందల 55కోట్ల రూపాయలు 26,620 మంది రైతుల కుటుంబాలకు ప్రీమియం చెల్లించి రైతు బీమా పథకాన్ని అమలు చేశాము. ఇవాళ నేను తమరిని అడుగుతున్నాను. మీరు ఎగ్గొట్టిన రైతు బంధు మేమే చెల్లిస్తిమి, మీరు ఎగ్గొట్టిన రైతు రుణ మాఫీ మేమే చేస్తిమి, మీరు వరి వేసుకుంటే ఉరి వేసుకున్నారని మీరు చెబితే కూడా మేము ఆ వరిని ఇయ్యడమే కాకుండా, రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేశాము.

ఉచిత కరెంట్‌ను 24గంటలు కొనసాగించి వేల కోట్ల రూపాయలు మేమే చెల్లించాము. ఇవాళ రైతు బీమా పథకాన్ని మేమే చేస్తిమి. ఎన్నికల హామీలను ఎక్కడ అమలు చేయలేదు? మీరు పది సంవత్సరాల్లో చేయలేని పనులు పది నెలల్లో మేము చేసినప్పుడు కళ్ళల్లో నిప్పులు పోసుకునే బదులు, కడుపులో కత్తులు పెట్టుకొని కొగిలించుకునే బదులు, పిల్లగాడైన, యువకుడైన బాగా చేసావయ్యా, మంచిగుంది, ఇంకా కష్టపడు, ఇంకా బాగా చెయ్యమని ప్రతిపక్ష నాయకుడు వచ్చి ప్రోత్సహించవచ్చు కదా. వారి వయస్సుకి, వారి అనుభవానికి మేము గౌరవం ఇస్తామని అన్నాం కదా అధ్యక్షా. వారు ఒక్క రోజైన, ఒక్క మాటైన.., నన్ను అభినందించడం వారికి ఇష్టం లేకపోవచ్చు, ఎందుకంటే వారి కుర్చీని నేను గుంజుకున్న కాబట్టి నా మీద వారికి కోపం ఉండవచ్చు, తప్పు లేదు. కానీ ప్రభుత్వాన్ని అయినా అభినందించాలి కదా.

ఇది పక్కన పెడితే గతంలో అకాల వర్షాల వల్ల, వడగండ్ల వల్ల పంట నష్టం జరిగితే ఏ రోజూ ఇవ్వలేదు. ఈ రోజు వడగండ్ల వానతో, అకాల వర్షాలతో పంట నష్టం జరిగితే, ప్రాంతాలు పర్యటించి ఎకరాకు రూ.10,000 లాగా పంట నష్టపరిహారం మేము అందించాము. అట్లా కూడా రైతులను మేము ఆదుకున్నాం.

అదే విధంగా, ఇప్పుడు వారు చెబుతున్నారు, ధనిక రాష్ట్రాన్ని దివాళా తీసిన రాష్ట్రం అని ఎట్లాంటారని అంటున్నారు. నేను కొన్ని లెక్కలు చెబుతాను. ఈ లెక్కలన్నింటిని విన్న తరువాత, ఈ రోజు మనము "ఊపర్ పేర్వాణి, అందర్ పరేషాణి" అనేది ఉందా లేదా అని ఈ రోజు రాష్ట్ర ప్రజలు ఆలోచన చేస్తారు.

దాదాపుగా 1956 నుంచి 2014 వరకు దాదాపు 60 సంవత్సరాలు లెక్క వేసుకుంటే పదహారు మంది ముఖ్యమంత్రులు చేసిన అప్పు.. రాష్ట్రాలకు నాలుగు రకాల అప్పులు చేయడానికి ఉంటుంది. ప్రత్యక్షంగా రాష్ట్రప్రభుత్వం అప్పు చేయడాన్ని ఎఫ్ఆర్‌బియం అంటారు. అది ఒక అప్పు. గవర్నమెంట్ గ్యారెంటీ ఇచ్చి స్పెషల్ పర్పస్ వెహికిల్ క్రింద వాళ్ళు పెట్టుకున్న కార్పోరేషన్స్ మీద మన గవర్నమెంట్ గ్యారెంటీ ఇస్తుంది కానీ చెల్లించేది కూడా మనమే. మూడవ రకం.., గవర్నమెంట్ గ్యారెంటీ ఇస్తుంది, కార్పోరేషన్స్ తెచ్చుకున్నా, గ్యారెంటీ ఇచ్చినా ఆ కార్పోరేషన్స్ తిరిగి చెల్లించుకుంటాయి. నాలుగవది, గవర్నమెంట్ గ్యారెంటీ ఉండదు, వాళ్ళు సొంతంగా చేసుకుంటారు. ఈ నాలుగు రకాల అప్పులను చేసే వెసులుబాటు రాష్ట్రప్రభుత్వానికి ఉంటే ఎఫ్ఆర్‌బియం పరిధిలో జూన్ 2, 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రోజు వారికప్పజెప్పినప్పుడు తెలంగాణ రాష్ట్రం యొక్క అప్పు 72వేల 658 కోట్లు ఉంది. ఇది నికరంగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు. అదే విధంగా, Government guaranteed loans raised by SPVs, that are serviced by Government, అంటే ఎస్‌పివిల మీద లోన్స్ ఉన్నా ప్రభుత్వమే కడుతుంది. అవి 11వేల 609 కోట్లు అధ్యక్షా. అదే విధంగా, Government guaranteed loans which are raised by SPVs and served by them, అంటే ప్రభుత్వం కార్పోరేషన్లకు గ్యారెంటీ ఇస్తుంది, తిరిగి కార్పోరేషన్లు కుట్టుకుంటాయి. ఆ పేరు మీద 5వేల 8వందల 93 కోట్లు ఉంది. అదే విధంగా ప్రభుత్వం గ్యారెంటీ లేకుండా వాళ్ళే తెచ్చుకుంటాయి, ఆ రోజు అవి 0, అంటే ఒక్క రూపాయి కూడా అప్పు లేదు. ఈ మొత్తం కలిపితే, మూడు రకాల అప్పులు కలిపినప్పుడు జూన్ 2, 2014 నాటికి, సభ్యులందరూ కూడా వినాలి, 90వేల 161 కోట్ల రూపాయల

అప్పుతోని ధనిక రాష్ట్రంగా మేము వారికి అప్పజెప్పడం జరిగింది. తెలంగాణ రాష్ట్రమివ్వడమే కాకుండా, హైదరాబాద్ రాష్ట్రంతో కూడుకున్న తెలంగాణను మిగులు బడ్జెట్‌తో కేవలం 90 వేల 161 కోట్ల రూపాయల అప్పుతోని వాళ్ళకు రాష్ట్రాన్ని అప్పజెప్పాము.

అధ్యక్షా, పది సంవత్సరాల్లో వారు చేసింది కూడా చెబుతాను. డిసెంబర్ 7, 2023న బాధ్యత తీసుకున్నాను గానీ, లెక్కలను మాత్రం ఆ నెల వరకు అంటే 1.12.2023 తీసుకున్నాము. 1.12.2023 నాటికి ఎఫ్ఆర్‌బియం అప్పులు 3 లక్షల 87 వేల173 కోట్లు ఉంది. అంటే దాదాపు 3 లక్షల 20 వేల కోట్లు గత పది సంవత్సరాల్లో వీళ్ళు తీసుకొచ్చారు. అదే విధంగా Government guaranteed loans raised by SPVs and served by Government, 1లక్ష 27వేల 209 కోట్లు, అదే విధంగా, మూడవ కేటగిరి క్రింద తెచ్చుకున్న లోన్లు 95 వేల 461 కోట్లు ఉన్నాయి. నాలుగు, non guarantee loans which are paid by Corporations 59వేల 414 కోట్లు ఉన్నాయి. ఈ నాలుగు కేటగిరీల క్రింద 1.12.2023 నాడు మాకు అధికారాన్ని అప్పజెప్పేటప్పుడు, భట్టి విక్రమార్కగారికి వారు అప్పజెప్పిన అప్పు 6 లక్షల 69 వేల 257 కోట్ల రూపాయలు ఉంది. ఇవి నికరంగా అప్పులు.

ఇది కాకుండా పెండింగ్ పేమెంట్లు వీరు ఇచ్చిపోయారు. వీళ్ళు మేము అభివృద్ధి చేశాము, అభివృద్ధి చేశాము అని ఏదైతే చెప్పుతున్నారో, వీళ్ళు చేసిన అభివృద్ధి ఏంటి, అంటే మాకు అప్పులన్నీ ఇచ్చి పోయారు. 6 లక్షల 69 వేల 257 కోట్ల రూపాయల అప్పులు నికరంగా వీళ్ళు చేసిన నాలుగు రకాల అప్పులు. అవి కాకుండా పెండింగ్ బిల్స్, ఇప్పుడు ఆ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు కదా ఆ ప్రభుత్వంలో, ఇప్పుడు సర్పంచులు ధర్నాలు చేస్తున్నారు కదా. ఇట్లాంటి సర్పంచులే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సిన జీతభత్యాలు, పెన్షన్లు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అన్ని 40 వేల 154 కోట్లు ఉన్నాయి. ఇవే కాకుండా అదర్ పెండింగ్ బిల్స్, అన్ డిక్లేర్డ్ బిల్స్ అంటే ఈ రోజు ఉచిత కరెంట్ క్రింద విద్యుత్తు శాఖకు, అలాగే సింగరేణి నుండి కొన్న బొగ్గుకి, డిస్కాం ఎనర్జీ డ్యూస్, సింగరేణి పవర్ డ్యూస్, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ బ్యాక్‌లాగ్ పేమెంట్స్ 1 లక్ష 9 వేల 740 కోట్లు ఉన్నాయి. 1.12.2023 నాటికి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారు రాష్ట్ర ప్రభుత్వాన్ని మాకు అప్పజెప్పినప్పుడు 8లక్షల 19 వేల 151 కోట్లు అప్పు ఉంది. ఇంకా వాళ్ళు సాధించిన అభివృద్ధి ఏంటో, వాళ్ళు ఎలగబెట్టింది ఏంటో, ఆ ఎలగబెట్టుడుతోని తెలంగాణ వెలిగింది ఏంటో, 90 వేల కోట్లతో అప్పజెప్పితే, పది సంవత్సరాల్లోనే 8 లక్షల 19 వేల కోట్ల అప్పుతో మాకు అప్పజెప్పారు. అరవై సంవత్సరాలు పదహారు మంది ముఖ్యమంత్రుల కలిసి చేసిన అప్పు 90 వేల కోట్లైతే, ఒక వ్యక్తి, ఒక కుటుంబం, ఒక పార్టీ ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేసింది అధ్యక్షా.

3.40 సా. ఏడున్నర లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి మాకు అప్పజెప్పితే, అంటే దివాళా తీసిన రాష్ట్రాన్ని మాకు అప్పజెప్పితే ఈరోజు మేం నానా తిప్పలు పడి ఏదో దాన్ని సరిదిద్దడానికి ప్రయత్నం చేస్తుంటే దాన్ని కాదు, కూడదు అంటున్నారు.

ఇంకొక లెక్క చెబుతాను అధ్యక్షా, గతంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన ఆయన లక్షా యాభై రెండువేల కోట్ల రూపాయల అప్పు మేం చేశామని అంటున్నారు. లక్షా యాభై రెండు వేల కోట్ల రూపాయలు కాదు మేము అధికారంలోకి వచ్చిన పదిహేను నెలల్లో ఒక లక్షా యాభై ఎనిమిది వేల నలభై ఒక్క కోటి రూపాయలు అప్పు చేశాము. మేము తక్కువ చెప్పడం లేదు, ఎక్కువ చెబుతున్నాము. ఒక లక్షా యాభై మూడు వేల 359 కోట్ల రూపాయలు గత ప్రభుత్వం చేసిన అప్పుకు, తప్పుకు మేం తిరిగి చెల్లించాము. గత ప్రభుత్వం చేసిన అప్పులకు అసలుకు 88 వేల 591 కోట్ల రూపాయలు కడితే, మిత్తికి 64 వేల 748 కోట్ల రూపాయలు కట్టాము. మేం అధికారంలోకి వచ్చిన పదిహేను మాసాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు ఒక లక్ష 58 వేల 41 కోట్ల రూపాయలైతే గత ప్రభుత్వం చేసిన అప్పులకు నేను కట్టింది ఒక లక్షా 53 వేల 559 కోట్ల రూపాయలు. నికరంగా పదిహేను మాసాలలో మేం చేసిన అప్పు నుంచి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్వహించడానికి 4 వేల 682 కోట్ల రూపాయలు మాత్రమే.

కార్పోరేషన్‌ల అప్పుల గురించి ఏ కార్పోరేషన్ నుంచి ఎంత తెచ్చారనేది కూడా నేను చెప్పదల్చుకున్నాను. ఈ కార్పోరేషన్ అప్పులకు సంబంధించి కూడా మేం ఎంత కట్టామనేది చెబుతాను. కావాలంటే నేను మాజీ ఆర్థిక శాఖామంత్రి గారికి కాపీ పంపిస్తాను. తేది. 01.12.2023 వరకు కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కింద 74 వేల 590 కోట్ల రూపాయలు వాళ్లు అప్పుతో మాకు అప్పజెప్పితే ఈరోజు మాకు ఆ అప్పు 68 వేల 947 కోట్ల రూపాయలకు తగ్గింది. నేను వాళ్లు తెచ్చిన అప్పులో నుంచి 5 వేల 643 కోట్ల రూపాయలు కూలిపోయిన కాళేశ్వరానికి కట్టడం జరిగింది. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర రిసోర్సెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ 14 వేల 60 కోట్ల రూపాయలతో మాకు అప్పు అప్పజెప్పితే ఈరోజు ఉన్న అప్పు అంటే తేది. 28.02.2025 నాటికి 12 వేల 816 కోట్ల రూపాయలు. అంటే గత ప్రభుత్వం చేసిన అప్పు 12 వేల44 కోట్ల రూపాయలను నేను చెల్లించాను.

అదే విధంగా తెలంగాణ డ్రింకింగ్ వాటర్ సప్లై కార్పోరేషన్ లిమిటెడ్ కింద మిషన్ భగీరథ అని గత ప్రభుత్వం పెట్టి దానికి తేది. 01.12.2023 20 వేల 200 కోట్ల రూపాయలు అప్పు అప్పజెప్పారు. ఈ రోజు అంటే తేది. 28.02.2025 నాటికి ఈ అప్పు 17 వేల 200 కోట్ల రూపాయలకు తగ్గింది. మూడు వేల కోట్ల రూపాయల అప్పు గత ప్రభుత్వం చేస్తే మా ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క గారు వాటిని చెల్లించారు.

అదే విధంగా టి.జి.హౌజింగ్ కార్పోరేషన్ లిమిటెడ్‌ను మాకు అప్పజెప్పిన రోజు 6 వేల 470 కోట్ల రూపాయల అప్పు ఉంటే ఈరోజు 5వేలా 820 కోట్ల రూపాయల అప్పు మాత్రమే ఉన్నది. నేను గత ప్రభుత్వం చేసిన అప్పులకు 650 కోట్ల రూపాయలను చెల్లించాను. అదే విధంగా ఈ రోజు టి.జి రోడ్ కార్పోరేషన్ లిమిటెడ్‌కు గత ప్రభుత్వం 2 వేల 951 కోట్ల రూపాయల అప్పు చేస్తే ఇప్పుడు 2 వేల 646 కోట్ల రూపాయల అప్పు ఉన్నది. అంటే 305 కోట్ల రూపాయలను మేం తిరిగి చెల్లించాము. అదే విధంగా హైదరాబాదు మెట్రోపాలిటన్ వాటర్ ప్లాంట్ అండ్ సీవరేజ్ బోర్డుకు 2 వేల 352 కోట్ల రూపాయలు వాళ్లు నాకు అప్పుగా అప్పజెప్పితే ఈ రోజు 1830 కోట్ల రూపాయలు మాత్రమే అప్పు ఉన్నది. అంటే 520 కోట్ల రూపాయలను మేం చెల్లించాము.

అదే విధంగా హైదరాబాదు మెట్రో రైల్ లిమిటెడ్ 286 కోట్ల రూపాయలతో నాకు అప్పు అప్పజెప్పితే ఈరోజు 263 కోట్ల రూపాయలకు ఉన్నది అంటే 23 కోట్ల రూపాయలను మేం చెల్లించాము. అదే విధంగా తెలంగాణ షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ నుంచి గత ప్రభుత్వం గొర్రెలు, బర్రెలను బాగా సంపిణీ చేశామని చెబుతున్నది. దీంట్లో 907 కోట్ల రూపాయల అప్పును నాకు అప్పజెప్పితే ఇవ్వాళ 214 కోట్ల రూపాయల అప్పు ఉన్నది. గొర్రెల పేరు మీద గత ప్రభుత్వం చేసిన స్కాంకు, పాపాలకు 692 కోట్ల రూపాయలను మేం చెల్లించాము. అదే విధంగా ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ లిమిటెడ్ 125 కోట్ల రూపాయల అప్పు అప్పజెప్పితే ఈరోజు అప్పు కేవలం 56 కోట్ల రూపాయలు ఉన్నది. దానికి 69 కోట్ల రూపాయలు మేం చెల్లించాము. అదే విధంగా తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్‌ను 132 కోట్ల రూపాయల అప్పుతో నాకు అప్పజెప్పితే 73 కోట్ల రూపాయలు ఈరోజు అప్పు ఉన్నది. అంటే 53 కోట్ల రూపాయలను మేము చెల్లించాము. అదే విధంగా టి.జి.పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్‌ను 168 కోట్ల రూపాయల అప్పుతో నాకు అప్పజెప్పితే ఈరోజు ఉన్న అప్పు 37 కోట్ల రూపాయలు అంటే 132 కోట్ల రూపాయలను మేం చెల్లించాము. టోటల్‌గా ఒక లక్షా 27 వేల 209 కోట్ల రూపాయలను ఈ పద్దెనిమిది కార్పోరేషన్‌ల అప్పును నాకు గత ప్రభుత్వం అప్పజెబితే ఈరోజు ఈ కార్పోరేషన్‌ల మీద ఉన్న అప్పు ఒక లక్షా 17 వేల109 కోట్ల రూపాయలు.

ఈ 15 నెలలల్లో గత ప్రభుత్వం చేసిన అప్పులకు 10 వేల ఒక వంద కోట్ల రూపాయలు ఈ 18 కార్పోరేషన్లలో కట్టాము. ఆ అప్పు ఇంకా అయిపోలేదు, ఇంకా ఉన్నాయి. అదే విధంగా ఏదైతే ఎస్‌పివిలు, కార్పోరేషన్స్ చేసే దాంట్లో తేది. 28.02.2025 నాటికి ఈరోజు తెలంగాణ స్టేట్ సివల్ సప్లైస్ కార్పోరేషన్ అంటే పౌరసరఫరాల శాఖ రూ. 56,146 కోట్ల రూపాయల అప్పు అప్పజెప్పితే ఈరోజు మా ప్రభుత్వం

ఇన్ని అభివృద్ధి పనులు చేస్తే కూడా రూ. 57,824 కోట్లు అయింది. మేము ఆన్ టైమ్‌లో అప్పులు చెల్లించాము. అదనంగా మేము చేసిన అప్పు రూ. 1722 కోట్లు. టి.జి.రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ రూ. 1270 కోట్లతో మాకు అప్పజెప్పితే నేడు రూ. 735 కోట్లు అప్పు ఉన్నది అంటే రూ. 535 కోట్లు మేము తిరిగి చెల్లించాము. అదే విధంగా జిహెచ్ఎమ్‌సి రూ. 1332 కోట్ల రూపాయలతో మాకు అప్పజెప్పితే నేడు రూ. 1086 కోట్లు అప్పు ఉన్నది. అంటే రూ. 246 కోట్లు జిహెచ్ఎమ్‌సిలో వాళ్లు చేసిన అప్పులకు మేము చెల్లించాము. అదే విధంగా డెయిరీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డెవలప్‌మెంట్ ఫండ్ రూ. 103 కోట్లతో మాకు అప్పజెప్పితే నేడు రూ. 129 కోట్లు అయింది. రూ. 26 కోట్లు ఇక్కడ పెరిగింది. తెలంగాణ నార్దర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ అంటే విద్యుత్తు సరఫరా చేసే నార్దర్న్ కార్పొరేషన్‌లో వాళ్లు ఆరోజు అప్పజెప్పింది రూ. 12,544 కోట్లు అయితే నేడు రూ. 17,209 కోట్లు పెరిగింది. సుమారు నాలుగు వేల కోట్ల రూపాయలు మేము అదనంగా అప్పు చేశాము. మొత్తంగా నేడు మేము చేసిన అప్పులు, అప్పులు అని మాట్లాడే దాంట్లో వీళ్లు రూ. 95,461 కోట్ల రూపాయలతో మాకు అప్పు అప్పజెప్పితే రూ. 1,24,419 కోట్లు మేము వీటన్నింటిని దాదాపు ఈ 14 కార్పొరేషన్ల మీద అదనంగా చేసిన అప్పు రూ. 28,957కోట్లు.

అదే విధంగా ఎనర్జీలో కూడా సేమ్ ఇందులో ఇప్పుడు ట్రాన్స్‌కో కానీ లేకపోతే తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ కాని తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కాని, సింగరేణి కాలరీస్ కాని జిహెచ్ఎమ్‌సి కాని వీటన్నింటిని లెక్కవేసుకుంటూ వస్తే రూ. 59,414 కోట్లతో వాళ్లు అప్పజెప్పితే, నేడు రూ. 59,956 కోట్లు అంటే రూ. 543 కోట్లు మాత్రమే ఈ 11 కార్పొరేషన్ల మీద అదనంగా అప్పు ఉన్నది. మాజీ ఆర్థిక శాఖ మంత్రిగారు లక్షా యాభై ఎనిమిది వేల కోట్ల రూపాయలు మీరు అప్పులు చేసి అసత్యాలు చెబుతుంటే ఏమి చెప్పాలి. లక్షా యాభై ఎనిమిది వేల కోట్ల రూపాయలు మేము చేసిన అప్పు.. మీరు చేసిన అప్పులకు ఒక లక్షా యాభై మూడు వేల కోట్ల రూపాయలు చెల్లించాల్సి వచ్చింది. మేం అధికారంలోకి వచ్చి 15 నెలలు అయిపోయింది. రాబోయే 45 నెలలలో .. 60 నెలలు మేము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే యావరేజ్‌గా ప్రతినెలా పది వేల కోట్ల రూపాయలు ఎఫ్ఆర్‌బిఎమ్ పరిధిలో కాని కార్పొరేషన్ల పరిధిలో కాని కార్పొరేషన్లు తిరిగి చెల్లించే పరిధిలో కాని ఈ నాలుగు రకాల అప్పులలో ప్రతి నెలా రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చి వాళ్లు చేసిన తప్పులకు పరిహారాలు చెల్లించాము. ఈ లక్షా యాభై రెండు వేల కోట్లు మాత్రమే కాదు. రాబోయే 45 నెలలలో కూడా వాళ్లు చేసిన అప్పుల కోసం చెల్లించడానికి ప్రతి నెల రూ. 10 వేల కోట్లు యావరేజ్‌గా అప్పు చేయాలి. 60 నెలలు అంటే ఆరు లక్షల కోట్ల రూపాయలు గత ప్రభుత్వం చేసిన అప్పులకు తిరిగి చెల్లించడానికి అప్పులు చేయాల్సి వచ్చింది.

అదే విధంగా ఉద్యోగాల గురించి మాట్లాడుతుంటారు. నోటిఫికేషన్లు అన్ని మేమే ఇప్పించామని అంటుంటారు. వారు నోటిఫికేషన్లు ఎప్పుడెప్పుడు ఇచ్చారో మొత్తం వివరాలు ఉన్నాయి. రెండు, మూడు ఉదాహరణగా చెబుతాను. ల్యాబ్ టెక్నీషియన్స్ గ్రూప్-2, 2017లో నోటిఫికేషన్ ఇచ్చారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు 2017లో నోటిఫికేషన్లు ఇచ్చారు. ఫిజియో థెరపిస్టులకు 2017లో నోటిఫికేషన్లు ఇచ్చారు. 2017లో నోటిఫికేషన్ ఇచ్చి 2023 వరకు వీళ్లు నియామకాలు చేపట్టకపోవడం వల్ల 24 శాఖలలో వీళ్లు ఇచ్చిన నోటిఫికేషన్లు నియామకాలు చేపట్టక నోటిఫికేషన్ ఇస్తారు, పరీక్షలు నిర్వహించరు. పరీక్షలు నిర్వహిస్తారు, కోర్టులో కేసులు వేయించి స్టేలు తీసుకొస్తారు. ఈ రకంగా వాళ్లు వాళ్ల కుటుంబం, వాళ్ల ఉద్యోగాలు .. ఎన్నికలలో ప్రజలు తిరస్కరించినా కారుణ్య నియామకాల పేరు మీద ఎమ్మెల్సీలు, ప్లానింగ్ కమిషన్ వైస్‌ఛైర్మన్ల పేరుతో వాళ్ల కుటుంబ సభ్యులందరినీ కారుణ్య నియామకాలు చేసుకున్నారు.

3.50 సా. కానీ, నేను వచ్చిన తరువాత ప్రభుత్వంలో పంచాయతీరాజ్ కావచ్చు, సింగరేణి కావచ్చు, వివిధ శాఖలల్లో పదేండ్ల నుండి ఎదురు చూసి కారుణ్య నియామకాలు చేపట్టకపోతే, కారుణ్య నియామకాలతోపాటు మొత్తం నేను చేపట్టిన నియామకాల పూర్తి వివరాలు నేను చెప్పదలచుకున్నాను. ఎందుకంటే, ప్రజల్ని తప్పుదోవ పట్టించి

ఉన్నది లేంది, లేంది ఉన్నది మీడియా మా చేతుల్లో ఉంది మేము కొనుక్కున్నాం. మేము పెట్టుబడి పెట్టాం మా దగ్గర అన్ని ఉన్నాయి కాబట్టి, మేమసు ఏమైనా ప్రచారం చేసుకుంటాం. నా దగ్గర అవినీతి సొమ్ము ఉంది కాబట్టి, మేమసు ఇట్లనే ప్రచారం చేస్తామని బరితెగించి మాట్లాడుతుంటే ఇక ఎక్కడనో ఒక దగ్గర నిజాలు చెప్పక తప్పని పరిస్థితి వచ్చింది. అందుకే ఈరోజు ఉద్యోగ నియామాకాలకు సంబంధించి వివరాలన్ని చెప్పదలచుకున్నాను.

ఎన్ని ఉద్యోగాలు మేము ఇచ్చామో, నేను సూటిగా ఈ సభ ద్వారా సవాల్ విసురుతున్నాను. మేము ఇచ్చిన ఉద్యోగాలు శాఖల వారీగా టోటల్‌గా నేను చెబుతాను ఈరోజు. వీటన్నింటినీ తీసుకొని 25 శాఖలల్లో నేను చేపట్టిన నియామాకాలు.. Agriculture And Co-operation Department-208, Animal Husbandry, Diary Development and Fisheries Department - 173, Backward Classes Welfare Department - 5764, Energy Department - 850, Environment, Science And Technology Department-23, Finance Department - 308, Food and Supplies Department - 71, General Administration Department - 5, Health, Medical and Family Welfare Department - 7517, Higher Education Department - 2361, Home Department -15,526, Industries and Commerce Department -7, Irrigation and Command Area Development Department - 1235, Labour and Employment Department - 128, Minorities Welfare Department - 15084, Municipal Administration and Urban Development Department - 3148, Panchayat Raj and Rural Development Department - 1232, Planning Department -2, Revenue Department - 3048, Scheduled Castes Development Department - 2562, Secondary Education Department - 10211, Transport, Roads and Buildings Department - 442, Tribal Welfare Department -1413, Women, Child, Disabled and Senior Citizens Department - 115, Youth Advancement, Tourism and Culture - 13.. మొత్తం కలిపి 57,946 ఈ 15 నెలల్లో నా ప్రభుత్వం ప్రభుత్వ నియామాకాలు చేపట్టింది. Department-wise ప్రతి వివరాలు నేను ఇక్కడ ఈ సభ ముందు పెడుతున్నాను.

ఈ దేశంలోనే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఏ ప్రభుత్వం కూడా including congress Governments, నరేంద్ర మోదీ గారు ప్రాతినిధ్యం వహిస్తున్న గుజరాత్‌లో రైతులకు ఇన్ని వేల కోట్ల రూపాయల రుణమాఫీ జరగలేదు. రైతులకు రైతుబంధు ఇవ్వలేదు. రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వలేదు. రైతులు పండించిన పంటకు బోనస్ ఇవ్వలేదు. రాష్ట్రంలో ఉన్న అప్పులను, వాళ్లు చేసిన అప్పులన్నింటికీ మళ్లా అప్పులు చేసి తిరిగి చెల్లించి, రూ. 1,52,000 కోట్లు తిరిగి చెల్లించి ప్రతి నెల మొదటి తారీఖు నాడు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలిస్తున్నాము. మీరున్నప్పుడు నెలాఖరు వరకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు విడతల వారీగా జీతభత్యాలు ఇచ్చిన మీరు ఈయాల మమ్మల్నా తప్పు పట్టేది? ఈయాల 57,946 ఉద్యోగాలు మేమిస్తే, మీ కుటుంబంలో రెండు కారుణ్య నియామకాలు, నాలుగు మంత్రి పదవులు తీసుకున్న మీరు మాకు వచ్చి ఇక్కడ నిల్చోని నీతులు చెప్తరా? మీ నీతులు చెబితే మేము వినాల్నా? కాబట్టి, ఇప్పటికైనా మీ ఆలోచన విధానాన్ని మార్చుకోండి. మేం కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడలేదు. మేం కక్ష అంటూ సాధించడం మొదలుపెడితే మీరెవ్వరు ఇక్కడ ఉండరు. మీరందరు చర్లపల్లిల్నో, చెంచల్‌గూడల్నో ఉండేవాళ్లు. మీరు ఆనాడు కృష్ణమాదిగను వదలలేదు, రవి ప్రకాశ్‌ను వదలలే, రేవంత్ రెడ్డిని వదలలే, కనిపించిన ఎవ్వరినీ వదలలే. ఈరోజు మీరు మెసకేసుకు వచ్చిన ఎవరైతే జర్నలిస్ట్ అని ముసుగు తొడిగి మీరు పోయి కలిసి వచ్చారో ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టి మీరు జైల్లో వేస్తే ఆ అమ్మాయికి కూడా అడ్వకేట్‌ను పెట్టి బెయిల్ ఇప్పించింది నేను. ఈయాళ మీరు మీ దగ్గర అక్రమ సంపాదన ఉందని చెప్పి అబద్ధాలు ప్రచారం చేసి ఈ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని నోటికి వచ్చింది మాట్లాడితే ఎట్లా అధ్యక్షా? ఇప్పటికీ పది సంవత్సరాలు మీరు చేసిన అప్పులకు, తప్పులకు తెలంగాణ రాష్ట్రం శిక్ష అనుభవిస్తోంది.

ఈరోజు తెలంగాణ రాష్ట్రానికి ఉన్న అప్పు.. మీరు చెప్పినట్లు మేము ఒకవేళ రూ. 1.58,000 కోట్లు అప్పు చేసి ఉంటే ఈ అప్పు ఈరోజు ఎనిమిది లక్షల పై కోట్లుగా ఉండేది. కానీ, ఈరోజు తెలంగాణ రాష్ట్రానికి ఉన్న అప్పు ఒకటి – 28-2-2025 నాటికి రూ. 7,38,707 కోట్లు మాత్రమే

అప్పు ఉన్నది. ఇదేం తక్కువ కాదు. ఇవన్నీ మీరు ఇచ్చిపోయిన వారసత్వం. ఆస్తులు సృష్టించావని అంటున్నారు. ఏమి సృష్టించారు అధ్యక్షా? ఒక్కటి చెప్పమనండి. కాళేశ్వరం, మా వెంకటరెడ్డి గారు చెప్పారు అది కూళేశ్వరం అని. మూడేండ్లళ్లో రూ. 1,02,000 కోట్లు కాంట్రాక్టర్లకు పే చేశారు. మొదటి ఐదు సంవత్సరాలు ఒకాయన మంత్రి, రెండో ఐదు సంవత్సరాలు ఇంకో ఆయన మంత్రి ఆ శాఖకు. ఇద్దరు కలిసి పోటీలు పడి మొత్తం వాళ్లే. ఇంజనీరు, సైంటిస్ట్, డాక్టరు, లాయరు. ఒకటి గోవిందసినిమా ఉంటుంది. వాళ్ల ఇంటినిండా ఫోటోలు ఉంటాయి. డాక్టర్‌గా, లాయర్‌గా, ఇంజనీర్‌గా, సైంటిస్ట్‌గా. నిజంగానే ఆ అమ్మాయి పెళ్లి సూపులకు వచ్చి అవన్నీ చూసి ఇవన్నీ చదువుకున్నడని పెళ్లి చేసుకుంటుంది. తరువాత చూస్తే వానికి ఓనమాలు కూడా రావు. ఇడిచిపెట్టి పోతా అంటది. ఇక పెద్దలందరూ కూర్చోని పంచాయతీ చేస్తారు. అట్ల కాదుర నాయనా, పెళ్లి అయింది. ఎట్లోగట్ల సంసారం చేయి, గిట్ల కాదు కుదరదు, వాడికి ఫోటోలు దిగే పిచ్చి ఉన్నది. ఇవన్నీ పిచ్చిపనులు చేస్తూ ఉంటడు, కాకపోతే మనిషి మంచోడే అని. ఈయాళ డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, 80 వేల పుస్తకాలు.. అన్నీ మీరే చదివినమని చెప్పి కడితే అది కుప్పకూలిపోయింది. దాంట్లో నీళ్లు నింపండి అంటుండు. నీళ్లు నింపితె కొట్టుకుపోతుందని NDSA చెబుతుంది. నీళ్లు నింపి కొట్టుకుపోతే, చూసినవా కాంగ్రెసోళ్లు మేము కడితే కూలింది, కూలింది ఇప్పుడు వీళ్లు కొట్టుకపోయేటట్లు చేసిండ్రు అని మమ్మల్ని బద్నాం చేయాలని కంకణం కట్టుకొని తిరుగుతున్నారు. 5 మంది రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్లతో వాళ్లే కమిటీ వేశారు కూళేశ్వరాన్ని ఎక్కడ కట్టాలని. ఈడ కడితే గ్యారంటీగా కూలిపోతది ఇది మాత్రం వద్దని వాళ్లు వేసుకున్న రిటైర్డ్ తెలంగాణ ఇంజనీర్లు నివేదిక ఇచ్చారు. తమ్మిడిహట్టి దగ్గరనే కట్టండి. తరువాత ప్రత్యామ్నాయాల కిందఒకవేళ మేడిగడ్డ దగ్గర గిట్ట కట్టిండ్రంటే ఇది కుప్పకూలుతుందని వాళ్లు తెలంగాణ వచ్చిన తరువాత విజ్ఞత కలిగిన రిటైర్డ్ తెలంగాణ చీఫ్ ఇంజనీర్లు 5 మందితో వాళ్లు కమిటీ వేస్తే స్పష్టమైన నివేదిక ఇచ్చారు అక్కడ కట్టవద్దని. కానీ, బరితెగింపుతో అక్కడ కడితే అది కూలిపోయింది. ప్రజలకు క్షమాపణ చెప్పి తప్పు జరిగింది ఏం చేద్దామని అడుగకుండా ఇంకా బుకాయించే పని. అంతకుముందు ఏ ఊర్లో ఏది పండనివ్వండి, జొన్నలు పండనివ్వండి, ఆముదాలు పండనివ్వండి, కొడంగల్‌లో కందులు పండనివ్వండి, తాండూరులో ఏదైనా పండనివ్వండి కాళేశ్వరం నీళ్లతోనే అని. సూర్యపేటలో ఏదైనా పండితే అదే అంటరు, ఈడ అయితే అదే. కాళేశ్వరంతోని మొత్తం ప్యాడీని ప్రపంచానికే వడ్లలో ఆదర్శమని.

అధ్యక్షా, కాళేశ్వరం కూలిపోయిన తరువాత మొన్న జరిగిన వానా కాలంలో 1.56 కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించాము. అది శ్రీరాం సాగర్, శ్రీపాద ఎల్లంపల్లి, శ్రీశైలం, నాగార్జున సాగర్, జూరాల, బీమా, కల్వకుర్తి, నెట్టంపాడు, కోయిల్‌సాగర్, మంజీర క్రింద. అదేవిధంగా ఇక్కడున్నటువంటి షన్నీ ఆనాడు కాంగ్రెస్ పార్టీ, లేకపోతే నిజాం సర్కార్ కట్టినటువంటి ప్రాజెక్టుల కింద 1.56 కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు మనం పండిస్తే, ఈ గొప్పతనం అంతా తీసుకెళ్లి ఫాంహౌజ్‌లో పండుకున్నోళ్లు వాళ్ల ఖాతాల రాసుకుంటారు. ఎట్ల అధ్యక్షా, అబద్దాలకు కూడా హద్దు ఉండాలి కదా అధ్యక్షా? అబద్దాల పోటీ పెడితే వాళ్లే 1, 2, 3, 4.. 1 నుండి 100 వరకు అవార్డులన్నీ వాళ్లే కొట్టేసేటట్టు ఉన్నారు. ఎట్లా అధ్యక్షా ఇది? అందుకే నేను ఈరోజు చెబుతున్నాను అధ్యక్షా. ఇట్లాంటి అబద్దాల పునాదుల మీద మళ్లా మీరు గెలవరు. ఇట్లాంటి అబద్దాలు మీరు మానకపోతే.. పార్లమెంట్ ఎన్నికల్లో మీకు గుండుసున్న ఇచ్చారు. తరువాత ఎన్నికల్లో అభ్యర్థులు పెట్టుకోలేని పరిస్థితి వచ్చింది. పోటీ చేయలేని పరిస్థితి ఉంది. పార్టీ కుప్పకూలినాక కూడా ఇంకా అర్థం చేసుకోకుండా ఇంకా శిథిలాలల్లోనే వెతుక్కోవాలని. మా తాతలు నేతులు తాగారు, మా మూతులు వాసన చూడ్డురు రాండని, ఈ గొప్పలు ఏందీ అధ్యక్షా. పొంకనాల పోషిగానికంటా మూడు ఎడ్లు ఉంటే, 36 దొడ్లు ఉన్నాయని చెప్పిండంట ఎనుకటికి. ఇట్లనే ఉన్నది అధ్యక్షా వీళ్లు చెప్పుకునేది. ఏందిదుంది మీదగ్గర, ఏందుంది? అన్ని పోయినయి. ఏం మిగల లేదు. తెలంగాణకు ఏం మిగల్చ లేదు, మీదగ్గర కూడా ఏం మిగల లేదు. ఇప్పటికైనా మర్యాదగనైనా ఉండడం నేర్చుకోండి. మర్యాదగ ఉంటనే ఏమైనా ఉపయోగం ఉంటది.

ఆ రోజు న్యూయార్క్‌లో, అక్కడెక్కడో దీన్ని కాళేశ్వరం గురించి advertisement ఇచ్చారు. ప్రపంచంలో 8వ వింత అన్నారు. ఏమైంది అధ్యక్షా, మూడేండ్లలో కుప్పకూలింది. ఇప్పటికైనా నా రిక్వెస్ట్ ఒక్కటే. వయసు ఉన్నది. నరేమీరిద్దరు ఆడ ఆశపడుతున్నారు. పెద్ద మనిషేమో వదిలెటట్టు లేడు. మేమందరమేమో పెద్ద మనిషి ఉంటనే బాగుంటుంది. వీళ్ల చేతికిస్తే ఏంచెత్తరో తాడు, బొంగరం లేకుండా అని తెలంగాణ సమాజానికి ఓ భయం ఉంది. వాళ్లిద్దరి పోటీ తెలంగాణ ప్రజల సావుకొచ్చింది అధ్యక్షా. మీరు చూడండి ఎప్పుడైనా, ఒకాయన పొద్దున్నే ట్విట్టర్‌లో పెడుతడు. 11 గంటలకు ఒకాయన ప్రెస్‌మీట్ పెడుతడు. 4 గంటలకు ఇంకొకాయన పర్యటన ఆడికిపోయి ఇది అంటరు. వీళ్లందరని చూసేసరికి సాయంత్రం మేడమ్ గారు అందరినీ పిలిపించి సమావేశం పెడుతది. ఏంపోటీ ఇది, ఎందుకు పోటీ? అసలైన ఆయన, నేను వెనకటికి చెప్పాను అధ్యక్షా. వెనకటికి ఆయన మారుతున్నడు, ఈయనకు ఇస్తుండు అని కొంతమంది పాపం తెలువని అమాయకులు, అందులో ఉన్న మంత్రులు మా పెద్ద సారు పోతున్నడు, చిన్న సారు వస్తున్నడని భజన సంఘం పెట్టి భజన చేశారు.

4.00 సా. నేను ఒకరోజు చెప్పాను. ఈపులు చింతపండైతాయి, పెద్ద మనిషివచ్చి చెప్తాడని. సరిగ్గా నేను చెప్పిన నెలకే వచ్చి చెప్పిండు, ఎవడ్రా వాడు? అన్నోడు... ఈపు చింతపండైతది ఇంకోసారి మాట్లాడితే అని. ఆయన మంచిగున్నడు, ఆయనకేమీ ప్రాబ్లమ్ లేదు. వీళ్ళాశపడ్డా ప్రయోజనం లేదు. ఆయన బాగుండాలి. వందేళ్ళు ఆరోగ్యంగా ఉండాలి. ఆయన ప్రతిపక్షంలో ఉండి ఆయన అనుభవాలతోని మాకు సలహాలివ్వాలి. వాళ్ళిద్దరూ ఆశపడి, పోటీపడి పెద్దమనిషికి ఏమైనా ప్రమాదం తెచ్చెటట్టున్నారు అధ్యక్షా. మీరన్నా ఆ వేదిక మీదనుంచి ఆ పోలీసోళ్ళకు ఆదేశాలిచ్చి, వీళ్ళుక్కూడా ఏదైనా జ్ఞానోదయం కలిగేటట్టు నాలుగు మంచి మాటలు చెప్పండి అధ్యక్షా.

(అంతరాయం)

మా పెద్దలు జానారెడ్డి గారైనా లేకపోయిరి, ఈ సభలో, కనీసం వాళ్ళకైనా మంచో, చెడో చెప్పనీకె. కాబట్టి, దయచేసి ఇట్లాంటి పనులు మాని ప్రతిపక్ష పార్టీగా మీరు సలహాలు, సూచనలివ్వండి, మాకేమీ అభ్యంతం లేదని నేను తెలియజేస్తున్నాను అధ్యక్షా. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్:- కె.టి. రామారావు గారూ...

శ్రీ టి.హరీష్ రావు:- (మైకు లేకుండా) స్పీకర్ సార్, క్లారిఫికేషన్ సార్..., నా పేరు తీసుకున్నారు...

శ్రీ కె. తారక రామారావు:- ఇవ్వండి సార్, క్లారిఫికేషన్... ఇవ్వండి సార్. ముఖ్యమంత్రి గారు మాట్లాడినారు కదా, వారి గురించి కూడా మాట్లాడారు. ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- తరువాత ఇస్తాను. మీరు మాట్లాడండి.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, మరి రిప్లై అయిపోయిందా సార్? లేక..., ఇది రిప్లైయా? ఇంటర్వెన్షనా...? ఏంటి సార్ ఇది? రిప్లై ఇచ్చినా...

మిస్టర్ స్పీకర్:- ఇంటర్వెన్షనే ఇది.

శ్రీ కె. తారక రామారావు:- ఇంటర్వెన్షనా.... ఇది!!

మిస్టర్ స్పీకర్:- రిప్లై ఇస్తారు.

శ్రీ కె. తారక రామారావు:- గంటా ఇరవై నిమిషాలు మాట్లాడారు సార్! అధ్యక్షా, నేను ఒక్కటే రిక్వెస్ట్ చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారికి ఇంత ఫ్రస్ట్రేషన్ పనికి రాదు. రిప్లై ఇవ్వడానికి...., వారు జీవితంలో...., మాకు ఇప్పుడు కాదు అధ్యక్షా, 2009 నుండి చెప్తున్నాడాయన. నేనాడ కూసుంటా, కూసుంటా అని అన్నాడు. కూసున్నడు. కూసున్నంక, కూల్ కావాలిగదా అధ్యక్షా. మరి, ఎందుకింత ఫ్రస్ట్రేషను? ఎందుకింత నిస్పృహ? ఎందుకింత ఆవేశం? మాకైతే అర్థం కావడం లేదు అధ్యక్షా.

అధ్యక్షా, ఈ ముఖ్యమంత్రి గారిలో ఒక అపరిచితుడున్నాడు అధ్యక్షా. ఎందుకంటే, బయట చెప్తున్నారు, మొన్న రవీంద్ర భారతిలో... మమ్మల్నెవ్వడూ నమ్ముతలేడు, మనకు అప్పు పుడతలేదు, ఎవ్వడూ నమ్ముతలేడు దివాలా తీసినవని బయట చెప్తారు. ఇక్కడికొచ్చేమో లక్షా యాభై ఎనిమిది వేల కోట్లు అప్పు చేసినా అని రొమ్ము విరుచుకొని చెప్తున్నారు. మాకు అర్థం కావడం లేదు అధ్యక్షా, ఆయన కరెక్టా! ఈయన కరెక్టా! రామం...? రెమో...నా? (నవ్వుతూ)ఎవలు కరెక్టో తెలుస్తలేదు అధ్యక్షా.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చెప్తున్నారు, నేను పద్దెనిమిది గంటలు పనిచేస్తున్నా. నేను బ్రహ్మాండంగా పనిచేస్తున్నా, ఒక్కరోజు కూడా సెలవుపెట్టలే. నేను 40 సార్లు కాకపోతే, 400ల సార్లు పోతా ఢిల్లీకి..., పో... నిన్నెవరు వద్దన్నారు? బ్రహ్మాండంగా తిరుగు. అధ్యక్షా, పెట్టుబడులు వస్తున్నాయి దావోస్‌లో ఒకటిని మించొకటి, లక్షా డెబ్భై ఎనిమిది వేల కోట్లు, నలభై వేల కోట్లు... తన్నుకొని తన్నుకొని వస్తున్నాయి. సంక్షేమం అద్భుతం. అన్నీ అయిపోయినాయి, ఐదు గ్యారెంటీలు... మరి ఎందుకు అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు... డెబ్భై ఒక్కవేల కోట్ల ఘాటా పడ్డది, ఖతమైపోయింది, డెబ్భై ఒక్కవేల కోట్ల అంచనాలు తగ్గాయని స్టేషన్ ఘన్‌పూర్‌లో చెప్పిన్రు. అందుకే అంటున్నాను అధ్యక్షా, ఒక దిక్కేమో పైసలు లేవంటారు... ఉద్యోగుల డీఏలకు పైసల్లేవు, ఆరు గ్యారెంటీలకు పైసల్లేవు, తులం బంగారంకు పైసల్లేవు... కానీ, మళ్ళా ఇదే ముఖ్యమంత్రి గారు ఏం చేస్తారధ్యక్షా? బ్రహ్మాండంగా... ఫ్యూచర్ సిటీ, హెచ్ఎండీఏకు రూ.20 వేల కోట్లతో టెండర్లు, జీహెచ్ఎంసి లో రూ. 7 వేల కోట్ల టెండర్లు, వాటర్ వర్క్స్‌లో రూ. 14 వేల కోట్ల టెండర్లు, కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్‌లో రూ. 4400 కోట్ల టెండర్లు, ఫ్యూచర్ సిటీలో 6 లైన్ల మెయిన్ రోడ్డు, రెండువైపులా రెండు సర్వీసు లైన్లు.... మొత్తం 10 లైన్లూ రూ.5 వేల కోట్లు, మూసీ సుందరీకరణ లక్షన్నర కోట్లు.... ఇన్నిటికి పైసలున్నాయి గానీ...., ఆరు గ్యారెంటీలకు పైసల్లేవు, తులం బంగారానికి పైసల్లేవు, మహిళలకు ఇచ్చేటందుకు రూ. 2500 ల్లేవు, దేనికీ పైసల్లేవు అధ్యక్షా.

రుణ మాఫీ, రుణ మాఫీ, రుణ మాఫీ..., అధ్యక్షా, నాకొకటి అర్థం కావడం లేదు అధ్యక్షా. రుణ మాఫీ అంటే..., నేను ముఖ్యమంత్రి గారిని నూటిగా అడుగుతున్నాను. వారిది కొండంగల్ నియోజకవర్గం, నాది సిరిసిల్ల నియోజకవర్గం. అధ్యక్షా, ఈరోజుతో సభ అయిపోయింది కదా! రేపు మీరు ఏ టైమ్‌లో అంటే ఆ టైమ్‌లో ముఖ్యమంత్రిగారూ.... పోదాం. కొడంగల్ పోదామా, సిరిసిల్ల పోదామా... ఊరు కూడా మీ ఇష్టం. ఏ ఒక్క ఊర్లోనన్నా వంద శాతం రుణ మాఫీ అయ్యింది అనే మాట చెబితే నేను శాశ్వతంగా రాజకీయాలు వదిలేసి వెళ్ళిపోతా... ఇది నా ఛాలెంజ్.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ శాసనసభ్యులు షేమ్... షేమ్... అన్నారు)

స్వీకరిస్తారా? కొడంగల్‌లో కాదు, పోనీ కొండారెడ్డిపల్లె.... కొండారెడ్డిపల్లె పోదాం. అధ్యక్షా, అంటే చెప్పడానికి కూడా కొంతుండాలి అధ్యక్షా. వారే కదా అధ్యక్షా, రైతులను రెచ్చగొట్టింది. రెండు లక్షలు తెచ్చికోండ్రి, ఎంబడే పొండ్రి, డిసెంబరు 7 నాడు ఇందిరమ్మ రాజ్యం వస్తుంది, 9వ తారీఖునాడు మొదటి సంతకం పెడతా, అయిపోతది రెండు లక్షల రుణమాఫీ... అయ్యిందా అధ్యక్షా? పోదామా ఏ ఊరికైనా? అధ్యక్షా, నేసడుగుతున్నా అధ్యక్షా.

అధ్యక్షా, ఇంకోటన్నారు వారు. దేవుని మీద ఒట్టు పెట్టారు అధ్యక్షా. ఇప్పుడు దేవుళ్ళు బాధపడే రోజు వచ్చింది, ఇదెక్కడి లొల్లి అనిచెప్పి. అధ్యక్షా, వారంటారు... రైతు బంధు, రైతు భరోసా.., నేనడుగుతున్నా అధ్యక్షా, రైతు భరోసా... మీరు చెప్పింది ఏంది? రూ.15 వేలు. ఇదే ముఖ్యమంత్రి ఆనాడు పి.సి.సి. ప్రెసిడెంటుగా రైతు బంధుని ఆపిందే, ఈయన. పోయి, ఎలక్షన్ కమిషన్‌కి లెటర్ ఇచ్చిందే, ఈయన. ఆ లెటర్ కాపీ ఇక్కడుంది, నా దగ్గర (ఒక కాగితపు ప్రతిని గౌరవ సభాపతి గారికి చూపిస్తూ) ఇగో. ఇది లెటర్ కాపీ, రేవంత్‌రెడ్డి గారు స్వయంగా ఎలక్షన్ కమిషన్‌కు ఇచ్చిన ఉత్తరం కాపీ. ఆపిందే మీరు. మళ్ళా మీదికెల్లి మీరు మేము దాచుకున్నాం, మేము ఆపినాం అని చెప్తారు. నేను పంపుతా అధ్యక్షా ఇది మీకు. (ఒక కాగితపు ప్రతిని గౌరవ సభాపతి గారికి పంపించారు).

అధ్యక్షా, రైతుబంధు ఆపుతారు. రూ.7600 కోట్లు ఆపిందే వాళ్ళు, ఆపి, ఏం డైలాగు కొట్టిన్రు అధ్యక్షా వీరు, హరీష్‌రావు ఆపుతుండు, కేసీఆర్ ఆపుతుండని చెప్పి...

(ట్రైజరీ బెంచెస్ సభ్యులచే అంతరాయం)

ఆరోజన్నారు అధ్యక్షా, డిసెంబరు 3 ముందైతే రూ. 5000/-లు, డిసెంబరు 3 తరువాతైతే రూ. 7500/-లు అని చెప్పిందెవరు? అధ్యక్షా, 3 ముందైతే ఐదు వేలు, 3వ తారీఖు తరువాతైతే ఏడువేల ఐదొందలు అని చెప్పిందే ఈ ముఖ్యమంత్రి గారు. అధ్యక్షా, ఇంకా ఎన్ని చెప్పినారు అధ్యక్షా? ఉచిత కరెంటు అంటే కాంగ్రెస్ అంట, కరెంటంటేనే కాంగ్రెస్ అట, కాంగ్రెస్ అంటేనే కరెంట్ అట.

(అంతరాయం)

అధ్యక్షా, నేనేమంటున్నానంటే అధ్యక్షా, ఇక్కడ్నే నుంచొని ముఖ్యమంత్రి గారే చెప్పిన్రు అధ్యక్షా. ఆనాడు తెలుగుదేశం పార్టీలో ఉండి..., ఇక్కడ నుంచొని ఇదే ముఖ్యమంత్రి గారు చెప్పిన మాట, మా నాయనగారు చచ్చిపోతే నెత్తిమీద నీళ్ళు చల్లుకోడానికి అంత కరెంటు లేదు, ఇదేం దౌర్భాగ్యపు ప్రభుత్వమని చెప్పిందే, ఆయన.

(అంతరాయం)

కరెంటంటేనే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే కరెంటంటే..., బయట చూస్తలేరా అధ్యక్షా?

అధ్యక్షా, నేను ఇంకోటంటున్నా. వారంటున్నారు..., పదినెలల్లోనే అంతెందుకు? ఇందెందుకు? అని నేనుంటున్నానని. మేము చెప్పమన్నామా? వంద రోజులు, ఆరు గ్యారెంటీలు, తొడలు గొట్టుడు, మెడలు కోసుకుంటా అనుడు, బాండు పేపర్లు, అఫిడవిట్లు దేవుళ్ళ ముంగట పెట్టుడు.... ఎవరుపెట్టిన్రు అధ్యక్షా.

(అంతరాయం)

వంద రోజులో తులం బంగారం ఇస్తామని ఎవరు చెప్పిన్రు? అధ్యక్షా. ఎందుకిస్తలేరు? తులం బంగారం.

(అంతరాయం)

ప్రజలు గోల్డ్ అనుకొని ఓటేసిన్రు. కానీ, వీళ్ళు రోల్డ్‌గోల్డ్ ఎళ్ళిన్రు అధ్యక్షా. గోల్డ్ అనుకున్నరు, రోల్డ్‌గోల్డ్ ఎళ్ళింది. లంకెబిందెలు దొరికేదాగా ఆగాల్నా అధ్యక్షా, మేము? ప్రజలు ఎప్పటిదాకా ఎదురు చూడాలి? లంకెబిందెల కోసం ఆగాల్నా?

ఇంకా ఎంత అబద్ధం, ఎంత పచ్చిఅబద్ధమంటే అధ్యక్షా, నేనడుగుతున్నాను, ఇక్కడ మీరు చెప్పేది తప్పా? కాగ్ చెప్పేది తప్పా? రేవంత్‌రెడ్డి లెక్కలు తప్పా? కాగ్ లెక్కలు తప్పా? అధ్యక్షా, చెప్పాలి. రేవంత్‌రెడ్డిగారు ఈరోజు చెప్పిన లెక్కలు... లక్షా యాభై రెండు వేల కోట్లు మిత్తి కట్టినా, అప్పులు కట్టినా... ఇది కాదు. మీకు పంపిస్తా, ముఖ్యమంత్రి గారూ, చూసుకోండి. కాగ్ చెప్తున్న ప్రకారం నెలకు రూ.2750 కోట్లు, అసలు మిత్తీ కలిపి. మరి మీరు అక్కడ ఝూట్ చెప్పమనైనా చెప్పుండాలి, ఇక్కడన్నా అబద్ధం చెప్తుండాలి. రెండిట్లో ఏది కరెక్టో చెప్పాలి.

ఆర్థిక అరాచకత్వమన్నారు అధ్యక్షా. ఆర్థిక అరాచకత్వమే నిజమైతే, ఆర్థిక కార్యదర్శిగా... ఆయననే ఎందుకున్నడు? మాకు 11 బడ్జెట్‌లకు సహాయం చేసినాయన, మీకు 3 బడ్జెట్‌లకు సహాయ చేసినాయన, ఆయననే ఎందుకు కొనసాగిస్తున్నారు? మరి. ఏది కరెక్టు? అందుకే అంటున్నా అధ్యక్షా. ఇంకొకటి బోనస్... అది కూడా గొప్పగా చెప్పిన్రు అధ్యక్షా. బోనస్... బోనస్...

ఇదిగో అధ్యక్షా, (ఒక కాగితాల ప్రతులను గౌరవ సభాపతి గారికి చూపిస్తూ) ఇది కాంగ్రెస్ మ్యానిఫెస్టో. పేజి నెంబరు చూసుకోండి, పేజి నెంబరు...8. ఏమి చెప్పిన్రు అధ్యక్షా? ఈ మ్యానిఫెస్టోలో... వరిధాన్యం మద్దతు ధర రూ. 2183/-లు, దేని మద్దతు ధర ఇది, దొడ్డు వడ్లది. రూ. 2183/-లంటే, ఇది దొడ్డు వడ్లది. దొడ్డు వడ్లకు మీరేం చెప్పిన్రు? ఐదు వందలు కలిపి రూ. 2683/-లు ఇస్తమని చెప్పిన్రు. ఇచ్చినా? మీరేం చెప్పిన్రు? మొక్కజొన్న రూ. 1670/-లు, ..కలిపి రూ. 2200/-లిస్తాం. కందులు రూ. 6300/-లు, రూ. 6700/-లిస్తాం. సోయాబీన్ రూ. 3950/-లు, రూ. 4400/-లిస్తాం. పత్తి రూ. 6025/-లు, రూ. 6500-లిస్తాం. మిర్చీకి మద్దతు ధర 15 వేలిస్తాం, పసుపుకు 12 వేలిస్తాం, ఎర్రజొన్నకు రూ. 3500/-లిస్తాం, చెరుకుకు రూ. 4000/-లిస్తాం, జొన్నలకు రూ. 3050/-లిస్తామన్నరు. ఒక్కటన్నా ఇచ్చినా? బోనస్ బోగస్ కాలేదా? రాష్ట్రంలో రైతులు చూస్తలేరా? ఎటుబడితే అటు దబాయిస్తే అయిపోతదా? అధ్యక్షా.

ఇంకా విచిత్రం, నాకు ఇంకా గమ్మత్తనిపించిండాయన... అధ్యక్షా, ఆయనేమైనా స్వాతంత్ర్య ఉద్యమం చేసి జైలుకి పోయిండా? అధ్యక్షా. ఏమి చేసి పోయిండు అధ్యక్షా జైలుకి, పెద్ద... సానుభూతి... మేము పోలేదా? జైలుకి. వరంగల్ జైలుకి నేను పోయినా, తెలంగాణ ఉద్యమంలో. ఎస్... ఉన్నమక్కడ, బరాబర్ ఉన్నం. మీరెందుకు పోయిండ్రండీ, నేనడుగుతున్నా ఈరోజు.

(అంతరాయం)

ఎస్... మీ ఇంటికి, ఇయాల నీ జూబిలీహిల్స్ ప్యాలెస్ మీదికి ప్రైవేటోడు డ్రోన్ పంపితే నువ్వు ఊరుకుంటనా? ఆడ నీ

బిడ్డనో, నీ వైపో ఉంటే, వాళ్ళకిష్టమున్నట్టు ఫోటోలు తీస్తే ఊకుంటవా? ఎవలిళ్ళలోబడితే వాళ్ళిళ్ళల్లో జొరబడతా, నా ఇష్టమున్నట్టు చేస్తా, అరాచకం చేస్తా... అంటే ఊకుంటరా? అధ్యక్షా. ఇది పద్ధతేనా?

అంటే, మీకాడికి వచ్చేవరికి కుటుంబాలు, మీకాడికి వచ్చేవరికి భార్యాపిల్లలు..., వేరే వాళ్ళకి లేరా? అధ్యక్షా, భార్యాపిల్లలు? మీరొనాడు ఇష్టమున్నట్లు మాట్లాడినప్పుడు, లేని రంకులు అంటగట్టినప్పుడు, ఇష్టమున్న సంబంధాలు మాట్లాడినప్పుడు... ఆరోజు లేవా నీతులు? చివరికి మా ఇంట్లో పిల్లల్ని కూడా తిట్టింది మీరు కాదా? ఆనాడు మా ఇంట్లోని చిన్న చిన్న పిల్లల్ని పట్టుకుని, మైనర్లను పట్టుకుని బూతులు మాట్లాడింది మీరూ కాదా?

(అంతరాయం)

ఇవాళ మీరేదో పెద్ద సానుభూతి కోసం మాట్లాడితే..., ఏం పనిచేసి పోయిన్రు? జైలుకి. అయినా, నేనడుగుతున్నా, ముఖ్యమంత్రి గారిని నేనడుగుతున్నా..., అధ్యక్షా, జైలుకి ఎవరు పంపుతారు అధ్యక్షా? ప్రభుత్వాలు పంపుతాయా? కోర్టులు పంపుతాయి. కోర్టులో మీరు ఛాలెంజ్ చేసినారు, నన్ను రిమాండుకి పంపొద్దు అని. మీ లాయర్లు అడిగిన్రు. కోర్టు, కాదు మీరు జైలుకే పోవాలని చెప్పింది. మేమేమి చేస్తాం దానికి. రిమాండుకి పంపేది మేము కాదు సార్. మీరూ కాదు. ముఖ్యమంత్రిగారు హుంకరిస్తున్నారు. నేననుకుంటే అక్కడెవ్వరూ మిగలరు...

(అంతరాయం)

నువ్వేమనుకున్నా ఏమీ ఫరక్ పడదు. నువ్వేమి చేసుకున్నా ఏమీ ఫరక్ పడదు. నువ్వనుకుంటున్నావేమో! పదవి శాశ్వతం, అధికారం శాశ్వతమని. ఏదీ శాశ్వతం కాదు.

అధ్యక్షా, నేను కోరుతున్నాను. ముఖ్యమంత్రికి అపరిమితమైన అధికారాలుండవు... ముఖ్యమంత్రికి అపరిమితమైన అధికారాలుండవు. ఎవరినిబడితే వారిని జైలుకి పంపే అధికారాలుండవు. కోర్టులకి ఉంటది. నిన్ననే కోర్టు పాత్ర తీసుకున్నారు. మీ ముఖ్యమంత్రి గారు ఇందాకేదో గోవిందా సినిమా చెప్పిన్రు కదా! ఆ పాత్ర ఆయనకే సూటవుతది. ఎందుకంటే, అప్పుడే లాయర్ అయిపోతడాయన, అప్పుడే జడ్జి అయిపోతడు, అప్పుడే మళ్ళా స్పీకర్... అధ్యక్షా, మీరు తీసుకునే నిర్ణయం వారు చెప్తారు. సుప్రీమ్ కోర్టు తీసుకునే నిర్ణయం కూడా వారే చెప్తారు. ఉప ఎన్నికలు రావు అంటారు. ఎన్నికల కమిషన్ నిర్ణయాలు ఆయనే చెప్తారు. మీ బహుపాత్రలు అనేది మీకే సూట్ అవుతాయి తప్ప మాకు..

(అంతరాయం)

4.10 సా. స్పీకర్ సార్ మీరు ఇన్ని ప్రాజెక్టుల పేర్లు చెప్పారు. నాగార్జున సాగర్, శ్రీశైలం, మంజీరా, మొత్తం కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల లిస్టులన్నీ చెప్పారు. నేనడుగుతా ఉన్నాను 50 ఏండ్లు అధికారంలో ఉన్నాక ఆ మాత్రం కట్టకపోతే కూడా బాగుండదు కదా? కట్టారు. మరి 2014 ముందు లేవా ఇవన్నీ? 2014 ముందు వానలు పడలేదా? 2014 ముందు ప్రాజెక్టులు లేవా? అప్పుడెందుకు పంటలు పండలేదు? ఎందుకో కేసీఆర్ ప్రభుత్వం వచ్చినాకనే పండినాయి? ఇవాళ ఎలా మాట్లాడుతారు? సూర్యాపేట జిల్లాలో రేవంత్ రెడ్డిగారు, దయచేసి మీరు వినాలి.. రేవంత్ రెడ్డిగారు నేనొక మాట అంటాను. మీరు నేను చెన్నైలో ఒక మీటింగ్‌కు పోయాం. అక్కడ మీరొక ప్రతిపాదన పెట్టారు, పెడితే, నేను మీ పార్టీవాడిని కాదు. మీరు, నేనూ ఇక్కడ ఉప్పు, నిప్పులా కొట్లాడుతాం. అక్కడికి పోయాక నేను మిమ్మల్ని గౌరవించి మా ముఖ్యమంత్రిగారు చెప్పిన మాట కరెక్టు, 33 శాతం కాదు 36 శాతం ఇవ్వొచ్చని చెప్పాను. ఎందుకంటే నాకా సంస్కారం ఉంది. సరిహద్దులు దాటినాక నువ్వు మా ముఖ్యమంత్రివి కాబట్టి నిన్ను కాపాడాలి, నిన్ను గౌరవించాలి, నిన్ను డిఫెండ్ చేయాలి అది నా బాధ్యత. ఇక్కడికి వచ్చిన తరువాత కూడా, మీరు ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్న తరువాత కూడా అంత frustration, రంకెలు వేస్తే కుదరదు.

(అంతరాయం)

ప్రతిపక్షాల మీద పంచ్ డైలాగులతో దాడి చేస్తానంటే కుదరదు. పరిపాలన అంటే పంచ్ డైలాగులు కాదు. పరిపాలన అంటే మీరు చెప్పిన కష్టాలన్నీ ఉంటాయి. 2014లో మేము కూడా అక్కడికి వచ్చాం. ఇవన్ని కష్టాలతోనే మేము కూడా ప్రారంభించాం. మెలమెల్లగ, మెలమెల్లగ ఒకొక్కటి సెట్ చేసుకుంటూనే ఇక్కడి దాకా వచ్చాం. I wish you the

best ... I wish you the best Revanth Reddy గారు. కానీ, దయచేసి.. క్షక సాధింపు లేదని మీరన్నారు కదా, క్షక సాధింపు లేదంటే ఎందుకు రద్దు చేస్తున్నారు మేము తెచ్చిన ప్రాజెక్టులను?..అప్పటికే airport, metro tender అయిపోయాయి. రేవంత్ రెడ్డిగారికి ఒకటే కోపం ఏమిటంటే వీళ్ళు తెచ్చారు, మేము రద్దు చేయాలి.. సరే ప్రభుత్వం మీది, మీ ఇష్టం. ఫార్మా సిటీ రద్దు అన్నారు, ఫార్మా విలేజులు ముద్దన్నారు. ఏమైంది అధ్యక్షా? మీ సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఏం జరిగింది? ఈరోజు నేనడుగుతా ఉన్నా, ముఖ్యమంత్రిగారి తప్పు కాదు, ఆయన సహజంగానే బిజీగా ఉంటారు. ముఖ్యమంత్రి అంటే 18 గంటలు కాదు, 24 గంటలు పని చేసినా కావలసినంత పని ఉంటుంది. కానీ ఏం జరిగింది రేవంత్ రెడ్డిగారు, మీకు లగచర్లలో ఒకటి పెట్టాలనుకున్నారు. పెట్టాలనుకున్నప్పుడు మీరో, మీ బ్రదరో, లేదా మీ నాయకులో అందరు కలిసి కాన్ఫరెన్స్‌లో తీసుకొని అట్లా కాదు, ఇలా చేస్తే మంచి జరుగుతుందని చెప్పి చేయాలి. కానీ, మీరేమి చేశారు..వాళ్ళు ధర్నాలు చేస్తే పట్టించుకోలేదు, రాస్తారోకోలు చేస్తే పట్టించుకోలేదు, 9 నెలలు అక్కడ టెంటు కడితే పోయినవారు లేడు, అడిగేవాడు లేడు, ఆఖరికి అధికార్లు పోతే లొల్లైంది అక్కడ, ఆ లొల్లిని మాకు అంటగట్టి మేమేదో చేశాం అంటే...నేను రేవంత్ రెడ్డిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను..మీరు...మీరు..

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- నేను కేటీఆర్‌గారిని కోరుతున్నాను..పరిశ్రమల శాఖకు సంబంధించి.. వారు కూడా ఈ శాఖను నిర్వహించారు. లగచర్లలో జరిగిన సంఘటన ఎవరు సృష్టించారు? దేని వల్ల సృష్టించారు? ఈ రోజు ప్రభుత్వం ఒక సంకల్పం చేస్తే ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలో అభివృద్ధి జరగొద్దని ఎవరు ఆలోచన చేశారు? ఎవరు రైతులను ప్రేరేపణ చేశారు? రైతులను ప్రేరేపణ చేసి, రెచ్చగొట్టి, ఒక అధికారిని చంపాలని ఆదేశం ఇచ్చినది ఎవరు?

(అంతరాయం)

ఈరోజు తేటతెల్లంగా ప్రజల మధ్యలో ఉంది. నేను కోరుతా ఉన్నది ఒకటే.. ఈరోజు మేము ప్రయత్నం చేస్తున్నాం, ఒక లక్ష్యం పెట్టుకొని పని చేస్తా ఉన్నాం. ఆ లక్ష్య సాధన ప్రయత్నంలో భాగంగా తెలంగాణ రైజింగ్ అని పెట్టి యావత్ ప్రపంచంలోనే, ఒక్క తెలంగాణ, భారతదేశంలో ప్రధానమైన ముఖచిత్రంలో నిలబడాలనే ఆలోచన చేసి ముందుకు నడుస్తా ఉంటే, అనేక సందర్భాలో కోరినాం, అభివృద్ధికి అడ్డురాకండి, అగ్గిపుల్లలు వేయకండి, రైతులను రెచ్చగొట్టకండి, రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే, మీరు మాకు కాదు అన్యాయం చేసేది, రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేస్తా ఉన్నారు, ఆపుచేయండంటే కూడా వినలేదు. ఎవరేశారు శిక్ష, వారికి సంబంధించిన మాజీ శాసన మండలి సభ్యులకు శిక్ష ఎవరేశారు? మేము కాదు అది కోరింది. కేటీఆర్‌గారు ప్రొగ్రెసీవ్ పొలిటీషియన్ అనుకున్నాం, కానీ లగచర్లకు పోయి మళ్ళీ ఆ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. ఇదేంది? ఇంకొక దగ్గర పరిశ్రమ పెడితే దానిని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఎక్కడా అభివృద్ధి జరగద్దనే ఆలోచన చేస్తే.. ఈరోజు మేము చెబుతున్నాం, మాకు తెలుసు ఏ ప్రయత్నం చేయాలో, ఏ విధంగా పరిశ్రమలు తీసుకురావాలో, రేపు రాబోయే కాలంలో ఏ విధంగా ఈ రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చెప్పిన ప్రతి అభివృద్ధి, సంక్షేమ పథకానికి అనుకున్న విధంగా చేయాల.ఈరోజు అనేకసందర్భలలో గౌరవ ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు, నేను అడుగుతున్నాను, 15 నెలలు గడిచింది, 15 నెలలు.. ఒకటి తరువాత ఒకటి మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని ఈరోజు ప్రజలకిచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టే ప్రయత్నంలో ఇబ్బంది ఉన్నాగానీ ప్రయత్నం చేస్తా ఉన్నాం. పది సంవత్సరాల కాలంలో మీరెప్పుడైనా ప్రయత్నం చేశారా? మూడు ఎకరాల భూమి అన్నారు... ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు సంబంధించి ఒక ప్రధానమైన హామీ మీరిచ్చారు. 2014లో దళితుడికి, దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానన్నారు. మిగతా హామీలు పక్కనపెట్టండి, ఇది ప్రధానమైన హామీ.

(అంతరాయం)

కొన్ని హామీలు ఏ విధంగా ఉంటాయి? ఆ హామీలు అమలు చేసే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన తరువాత

ఆ హామీలను నిలబెట్టుకోవడానికి ప్రయత్నం చేసినప్పుడు, దానికొక పాలసీ విధానం తీసుకురావలసి వస్తుంది. దానికి rules, and regulations తీసుకురావలసి వస్తుంది. ఆ క్రమంలో నిధులు సమకూర్చాల్సి వస్తుంది. ఇవన్నీ చేస్తున్నప్పుడు సమయం పడుతుంది. అది వారికి తెలువదా అధ్యక్షా? వారికి తెలువదా? ప్రశాంత్ రెడ్డిగారు మంత్రిగా చేశారు, ఈరోజు ఈ సందర్భంలో ఇవన్నీ కూడా నేను చెబుతా ఉన్నా, ప్రజలకు సంబంధించి మ్యానిఫెస్టోలో ఉన్న ప్రతి అంశాన్ని మా పరంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా దాని పక్షాన నిలబడుతాం. ఆరు గ్యారెంటీలకు సంబంధించి ఈరోజు ముఖ్యమంత్రిగారు ఇక్కడే ఉన్నారు, మేము మంత్రులమంతా ఉన్నాం, మేము తిరిగి మళ్ళీ ప్రజాక్షేత్రంలో 2028వ ప్రజాక్షేత్రంలోకి వెళ్ళినప్పుడు ఈ ఆరు గ్యారెంటీలు నిలబెట్టి అందరికి అందజేసిపోయే కార్యక్రమం చేయకుంటే ఇది కాంగ్రెస్ ప్రభుత్వమే కాదని మీద్వారా మనవిచేస్తున్నాను.

మీరు సలహా సూచనలివ్వండి, ప్రభుత్వం నడుస్తా ఉంది, ఇబ్బందులు పడుతా ఉన్న ప్రభుత్వానికి సహకారం చేసే ప్రయత్న భాగంలో సలహా సూచనలు ఇస్తారని ఆలోచన చేస్తున్నాం. మళ్ళొక్కసారి అదే మాట్లాడుతున్నారేంది అధ్యక్షా? పది నెలల నుంచి ఏం చేశారు, 11వ నెల నుంచి ఏం చేశారు? 12వ నెలల నుంచి ఏం చేశారు అంటున్నారు.. మేము బేరీజు చేసి చెబుతాం, 2014లో వారి ప్రభుత్వం ఏర్పాటు చేశారు. 2014 నుండి 2015 వరకు.. మేము రికార్డులు తెప్పించాం.. ఎన్ని సంక్షేమ పథకాలు మొదలు పెట్టిన్రు? ఈ రాష్ట్ర ప్రజలకు ఎంత మందికి మేలు చేసిన్రు, మీరు చెప్పిన ప్రతి అంశం పైన బేరీజు చేసుకొని మాట్లాడుతాం. ఈరోజు ఒక్క సంవత్సరంలో వారు చేసింది ఏంది, ఒక్క సంవత్సరంలో మేము మొదలుపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఒకసారి బేరీజు వేసుకుందాం. ఈరోజు మేము చెబుతున్నాం, scientific గా, rational గా, logical గా ఈ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రజలకు సంబంధించి రాబోయే కాలంలో వారు కొన్ని విషయాలు చెప్పారు, మన రాష్ట్రం ప్రగతిబాటలో నడవాలని చెప్పారు, మొదలు పది నిముషాలు బాగా మాట్లాడారు, రాష్ట్ర ప్రగతి గురించి చాలా బాగా మాట్లాడారు. మళ్ళీ మా హరీష్‌రావుగారు, ప్రశాంత్ రెడ్డిగారు వారందరూ కలిసి ఎటో పోతా ఉంది అని చెప్పేవరకూ మళ్ళీ మా ప్రభుత్వంపై పడే కార్యక్రమం చేస్తా ఉన్నారు. ఇప్పటికీ నేను చెబుతున్నాను, నేను వారిని కోరుతున్నాను...ఇప్పుడు పరిశ్రమల గురించి మాట్లాడారు. గ్రూప్-1 కావద్దని అనేక పాట్లుపడ్డారు. అశోక్ నగర్ పోయారు. విద్యార్థులను రెచ్చగొట్టారు, అల్లర్లు సృష్టించారు, కానీ మా చిత్తశుద్ధి, మా లక్ష్యంతో గ్రూప్-1 పరీక్షలు నిర్వహించాలి, 2011లో జరిగిన తరువాత ఇప్పుడు ఎట్టి పరిస్థితుల్లో జరపాలి, పారదర్శకంగా ఈ గ్రూప్-1 పరీక్షలు నిర్వహించాలి, చేయాలని చేసినాం. 600 పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి మన పిల్లలందరూ కూడా గ్రూప్-1 అధికార్లు కావడానికి మొట్టమొదటిసారి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక చేయడం చూస్తున్నారు, దాన్ని చూసి సంతోషపడండి. గ్రూప్ 2,3,4కు సంబంధించి అనేక నియామకాలు చేస్తా ఉన్న సందర్భాలలో DSP కి సంబంధించి... సార్.. ఇవన్నీ చేస్తా ఉన్నాం, ఇది మా బాధ్యత. నువ్వెందుకు చేస్తున్నావని అడగొచ్చు, మా బాధ్యతగా చేస్తున్నాం.

మంచి సూచనలు, సలహాలిచ్చే కార్యక్రమం చేయండి. అనేక సందర్భాలలో అనేక విషయాలు మాట్లాడడం జరిగింది. ఇవన్నీ కాదు, మనమంతే చేయాల్సిన పని రాష్ట్ర ప్రజలకు సంబంధించిన సంక్షేమాభివృద్ధి, ఎక్కడెక్కడైతే మిసింగ్ లింక్స్ ఉన్నాయో, వాటిని పూరించే కార్యక్రమం చేస్తాం. ఆరోజు మీరు కాని, మేము కాని, యావత్ రాష్ట్ర ప్రజానీకానికి సంబంధించిన వివిధ సంఘాలు గానీ తెలంగాణ రాష్ట్రానికి ఏం కావాలి? ఎందుకు మనం రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నాం? ఆ ఏర్పాటు కాగానే ఏవైతే మిసింగ్ లింక్స్ ఉన్నాయో అవి చేయాల్సిన బాధ్యత మా పైన ప్రజలు పెట్టారు. తప్పకుండా కష్టనష్టాలను ఓర్చు తప్పకుండా కార్యక్రమం అమలు చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- కేటీఆర్‌గారూ.. కన్‌క్లూడ్ చేయండి ప్లీజ్..

(అంతరాయం)

శ్రీ కె.తారక రామారావు:- ముఖ్యమంత్రిగారు గంట మాట్లాడారు, ఎల్.ఎ.మినిస్టర్ గారు 20 నిముషాలు

మాట్లాడారు. రెండు, రెండు రిప్లైలు, మూడు మూడు రిప్లైలు కరెక్టు కాదు సార్. నేను విమర్శల జోలికిపోను constructiveగా చెప్పమన్నారు, constructiveగానే చెబుతాను. కాకపోతే ఒకటి, లగచర్లలో ఎందుకు పంచాయతీ అన్నారు..నేనొకటే మాట చెబుతాను, దానిలో controversy చెప్తలేను. ఇక్కడ సభ్యులు లేచి, బయట మీరుగానీ ఏం చెబుతున్నారు, ఫార్మా అంటే విషం, ఫార్మా అంటే పొల్యూషన్ అని చెబుతారు, అందుకే ఇక్కడొద్దని చెబుతారు. అందుకే అక్కడెక్కడో పెడ్తామంటారు, వాళ్ళెందుకు ఆహ్వానిస్తారు? వారిని సంజాయించకపోతే, కూర్చోపెట్టి మాట్లాడకపోతే , zero liquid discharge ఉందని చెప్పకపోతే, మీకేమీ కాదు మేమున్నామని చెప్పకపోతే, మీ పక్కనే మా లీడర్లు ఇళ్ళు కట్టుకొని ఉంటారని చెప్పకపోతే వాళ్ళు ఆగుతారా? అదే జరిగింది.

4.20 సా. మీరు వారిని సంజాయించకపోతే, కూర్చోబెట్టక పోతే, మాట్లాడకపోతే జీరో లిక్విడ్ డిస్చార్జ్ ఉందని చెప్పకపోతే, మీకేంకాదు మేమున్నాము అని చెప్పకపోతే, అవసరమైతే మీ పక్కనే మా లీడర్లు ఇల్లు కట్టుకుని ఉంటారని చెప్పకపోతే వాళ్ళు ఆగుతారా? మీరు సంజాయించండి, మేము వద్దు అనడం లేదు. ఫార్మా విలేజ్‌ని పెట్టండి. మేము వద్దు అనడం లేదు.

అధ్యక్షా, మేము ఒకటే అడుగుతున్నాము. ముఖ్యమంత్రిగారు స్వయంగా అంటారు, ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో ఎల్ అండ్ సిఎఫ్ మేము ఎప్పుడూ చేయలేదని. ఇక ఉంటదా ఇన్వెస్టర్ కాన్ఫిడెన్స్? కరెక్టా అది. ఇంకొకటి ఫార్మసీ.. ఎన్ని యు టర్న్‌లు కొట్టారు అధ్యక్షా. కోర్టులోనేమో ఉందంటారు, కోర్టు బయటనేమో లేదంటారు. ఒకరోజు ఫార్మాసిటీ అంటారు, ఇంకొకరోజు ఫ్యూచర్ సిటీ. తెల్లారి ఎ.ఐ సిటీ ఇంకోరోజు పోర్టు సిటీ. ఇన్ని యు టర్న్‌లు ఉంటే నేనడుగుతున్నాను, are you misleading the Court today? ఒక్క ఫార్మా ఇండస్ట్రీకన్నా ఒక్క ఎకరం అక్కడ కేటాయించారా? దయచేసి నేను అడుగుతున్నాను. మీరు రిప్లైలో చెప్పండి. అధ్యక్షా నేనడుగుతున్నాను. ఈరోజు పోటీలు పడి రాయితీలు ఇచ్చే పరిశ్రమలను ఆకర్షించే..

శ్రీ డి. శ్రీధర్ బాబు:- Sir, I would like to enlighten the House, I am not disputing Sir. ఒక చిన్న విషయం. ఎందుకంటే వారికిచ్చిన ఫీడ్‌బ్యాక్‌కు సంబంధించి వారి ఆఫీసు ద్వారా వచ్చిన ఫీడ్‌బ్యాక్ సరికాదని చెప్పడానికే . ఈరోజు మేము గ్రీన్ ఫార్మా సిటీలో భాగంగా ఇప్పటివరకు 13 ప్రధానమైన ఫార్మా కంపెనీలు రావడం జరిగింది. ఒప్పందాలు చేసుకోవడం జరిగింది. అదేవిధంగా ఎ.ఐ.సిటీకి సంబంధించి.. ఈరోజు కోర్టు పరంగా 200 ఎకరాలు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్‌కి సంబంధించిన సిటీని ఏర్పాటుచేస్తామని చెప్పారు. గ్రీన్ ఫార్మా సిటీలో మేమంతా కూడా జీరో డిస్చార్జ్‌కి సంబంధించి ఈరోజు నెట్ జీరో సిటీ ఏర్పాటు చేస్తామని, గ్రీన్ ఫార్మా సిటీని ఏర్పాటు చేయబోతున్నామని చెప్పాము. దానికి సంబంధించి ఒక ఈకో సిస్టంని కూడా డెవలప్‌చేసే ప్రయత్నంలో అక్కడ కావలసిన అన్ని అంశాలు కూడా ఎన్‌రోల్ చేస్తామని చెప్పాము. ఇవన్నీ కలుపుకునే ఫ్యూచర్ సిటీ. ఒక సారి ఫ్యూచర్ సిటీ, ఒకసారి ఏ.ఐ సిటీ.. ఇవన్నీ కాదు అధ్యక్షా. When we are focusing our Telangana's pride, Hyderabad's.. అందువల్ల మీకున్న అనుమానాలేంటో చెప్పండి. మేము నివృత్తి చేస్తామని నేను కెటిఆర్ గారిని అడుగుతున్నాను. మీరు చిన్నగా ఆలోచన చేయొద్దు. మీకు ఎవరైతే ఫీడ్‌బ్యాక్ ఇచ్చారో అదే ఫీడ్‌బ్యాక్‌తోని మేము ముందుకు పోతున్నాము. దయచేసి మేము చెప్తున్నాము. It's called Green Pharma Sir. మీరు గ్రీన్ ఫార్మా, దానిలో 13 ప్రధానమైన సంస్థలు వచ్చి మేము పెట్టుబడులు పెడతామని ముందుకు వచ్చి ఈరోజు ఒప్పందాలు చేసుకోవడం జరిగింది. It's in the public domain అధ్యక్షా. పబ్లిక్ డొమైన్‌లో ఉన్న అంశాలు తెలిసే వారు ఆ విధంగా మాట్లాడతారు. తెలవకుండా మాట్లాడారంటే ఓకే. మేము సమాధానం చెప్తాము. తెలిసీ కావాలనే తప్పుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారు. I want to set the records straight అధ్యక్షా.

శ్రీ కె. తారక రామారావు :- స్పీకర్ సార్. సరే.. గతంలో మీరే మాట ఇచ్చారు. పిసిసి ప్రెసిడెంటుగా మీరు, సిఎల్‌పి లీడరుగా భట్టిగారు అక్కడ పర్యటించారు. ఇప్పుడే మా సబిత గారు కూడా గుర్తుచేస్తున్నారు. దాన్ని రద్దు చేస్తాం, భూమిని

వెనక్కి ఇస్తామని చెప్పారు. ఇప్పుడు ఇవ్వము అంటున్నారు. ప్రజలు చూస్తున్నారు. సరే., ఒకే. మీ ఇష్టం అది. ప్రభుత్వం మీచేతుల్లో ఉంది. కాబట్టి మీ ఇష్టం ఉన్నట్లు మీరు సడుపుతారు, that is fine.

సరే, గ్రీన్ ఫార్మా ఉంటది, ఫార్మాసిటీ అక్కడే ఉంటది. పెద్దలు రంగారెడ్డిగారు కానీ, ఇతరులు కానీ కోమటిరెడ్డిగారు ఆనాడు ఎం.పిగా కానీ, చాలా విషయాలు అక్కడ చెప్పారు. అవన్నీ కూడా ప్రజలు వింటున్నారు. కానీ మీరు ఫార్మాసిటీ అక్కడ కంటిన్యూ చేస్తాం.. ఎందుకంటే ఆనాడు 8,800 ఎకరాలు మొత్తం ఫార్మాసిటీకి. అంతకంటే ఎక్కువ డిమాండ్ మాకు అప్పటికే వచ్చింది. 13 ఇండస్ట్రీలు కాదు శ్రీధర్‌బాబు గారు. అక్కడ దాదాపు మూడు నాలుగు వందల ఇండస్ట్రీలు పెట్టడానికి రడీగా ఉన్నారు. అప్పటికే వారు అంగీకార పత్రాలు చూపించుకోవడానికి రెడీగా ఉండే, మీరు అప్పుడు బదనాం చేశారు. మీరేమన్నారు? రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు, ఇంకొకటి, ఇంకొకటి మాట్లాడారు. నేను వారితోని ఏమంటున్నానంటే మీరు ఫార్మాసిటీనా, ఫోర్త్ సిటీనా, ఏ.ఐ సిటీనా లేదా ఇంకోసిటీనా స్కిల్ సిటీనా అది మీ ఇష్టం, whatever you name it as you are in the Government.

అధ్యక్షా, నేనేమంటున్నానంటే.. నేను చెప్పడం కాదు. అక్బరుద్దీన్ ఓవైసీగారు ఇక్కడ నుంచి రియల్ ఎస్టేట్ కుప్పకూలింది అని చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఎన్నికల ముందు కూడా చెప్పినారు. రియల్ ఎస్టేట్ అంటేనే రేవంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి అంటేనే రియల్ ఎస్టేట్ అని. మరి ఎందుకు అధ్యక్షా ఈరోజు వేణుగోపాల్ రెడ్డి అనే రియల్టర్ ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. ఎందుకు ఈ రోజు సి.ఎంగారికి లెటరు రాసి మరీ ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది?

అధ్యక్షా, మీరు కూడా వికారాబాద్ జిల్లాని చూస్తున్నారు. నిజంగా రియల్టర్స్ పరిస్థితి ఎట్లా ఉందో మీకు తెలుసు, నాకు తెలుసు, రేవంత్‌రెడ్డి గారికి కూడా తెలుసు. నేను ఇంతకంటే ఎక్కువ చెప్పను. కానీ ఒక్కటి మాత్రం వాస్తవం అధ్యక్షా. కొన్ని నెగిటివ్ థాట్స్, నెగిటివ్ పాలసీలు.. ఇవ్వాళ హైడ్రా.. అధ్యక్షా, ఉద్దేశ్యం మంచిదే కావచ్చు. మేము గతంలో ఈ.వి.డి.ఎం అని పెట్టారు. ఇప్పుడు పేరు మార్చారు. ఎక్స్‌టెండ్ చేశారు. దానికి హైడ్రా అని పేరు పెట్టారు. కానీ హైడ్రా ఎట్లా నడుస్తుంది? పేదల మీదనేమో ప్రతాపం, పెద్దల మీదనేమో కాపాడుతారు. పెద్దలు చెరువుని ఆనుకుని బిల్డింగులు కట్టుకున్నా పట్టించుకోరు కానీ పేదల ఇండ్లు మాత్రం ఎప్పుడుపడితే అప్పుడు కూలగొడుతున్నారు, అర్ధరాత్రి కూలగొడుతున్నారు. హైకోర్టు ఎన్ని సార్లు చెప్పినా, అక్కడ మాత్రం రెస్పాన్సు ఉండదు.

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ రెవెన్యూ తగ్గింది. జి.ఎస్.టి తగ్గింది, వెహికిల్ టాక్స్ నుంచి వచ్చే రెవెన్యూ తగ్గింది. ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయంటే.. ఒకవైపు పరిశ్రమలు వెళ్ళిపోతున్నాయని పేపర్లో వార్తలు వస్తున్నాయి. Sridhar Babu garu, You can correct me if I am wrong. ప్రీమియర్ ఎనర్జీని సీతారాంపూర్‌లో పెట్టుబడి పెట్టడానికి 1700 కోట్ల రూపాయల ప్రాజెక్టు ఆంధ్రాకి తరలిపోయిందని వార్తలు వస్తున్నాయి. కార్నింగ్ అనే పరిశ్రమ చెన్నైకి తరలిపోయిందని పేపర్లో వార్తలు. అదే మాదిరిగా కేన్స్ అనే పరిశ్రమ అదికూడా వెళ్ళిపోయిందని చెప్తున్నారు. Sridhar Babu garu, I am requesting you to listen.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్, కె.టి.ఆర్ గారికి నేనేమి చెప్తున్నానంటే ప్రధానంగా వారు చెప్పే మూడు సంస్థలకు సంబంధించి మొన్న ఇండస్ట్రీస్ డిమాండ్స్ ఇస్తున్న సందర్భంలో చెప్పడం జరిగింది అధ్యక్షా. ఈ మూడు సంస్థలకు సంబంధించి వారు చెప్పారు., ప్రీమియర్ ఎనర్జీస్‌కి సంబంధించి మా ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత రెండు ప్రధానమైన విభాగాలు ఇక్కడ ఏర్పాటు చేసుకుని.. సార్ మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ ప్రీమియర్ ఎనర్జీకి సంబంధించి రెండు విభాగాలు.. ఇంకోవిషయం అధ్యక్షా, పేపర్లో వచ్చింది ప్రతి ఒక్కటీ కరెక్టు అనుకుని.. వారి సొంత పేపర్లో వచ్చిన కొన్ని అంశాలు కానీ, ఇతర పేపర్లలో వచ్చిన కొన్ని అంశాలు కానీ.. సార్ నేను ఏమంటున్నానంటే.. Sir we don't go by, I am telling you the fact you can also verify. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ప్రీమియర్ ఎనర్జీని రెండు సంస్థలు స్థాపించాయి. మూడవ సంస్థ వారికి సీపోర్ట్ మధ్యలో ఉండాలని ఆలోచనతోని వారంతట వారు అక్కడ గుజరాత్‌లో చూశారు, ఎ.పిలో

వెతికారు లేకపోతే మంగుళూరులో చూశారు. ఆ మూడు ప్రధానమైన కంపెనీలవాళ్ళు పోర్ట్‌లు చూశారు. పోర్టు పరంగా ఇక్కడ లేకున్నా కానీ ఇక్కడ పెట్టాలనే ఆలోచన ఎవరికి వచ్చిందో, మరి పేపర్లో ఎవరు రాశారో?

కార్నింగ్ అనే సంస్థ విషయంలో, అప్పుడు మంచి ఉద్దేశ్యంతోనే చేశాము కె.టి.ఆర్ గారు. ఒప్పందం లేదు, ఎం.ఒ.యు లేదు. కానీ ఆ కార్నింగ్ సంస్థ ఇక్కడ పెడతామని చెప్పను కూడా లేదు. వారు కె.టి.ఆర్ గారిని కలిసి ఉంటారు. ఒక మంచి ఉద్దేశ్యంతోని ఇక్కడ ఆ సంస్థను పెడతామని చెప్పి ఉంటారు. వారు ప్రోయాక్ట్ క్రింద తీసుకుని డిక్లేర్ చేసేశారు ఇక్కడ కార్నింగ్ సంస్థ వస్తుందని. వారు మాకు చెప్పిందీ లేదు, చేసిందీ లేదు. కార్నింగ్ సంస్థ చెన్నైలో పెట్టడం జరిగింది.

నేను ఇంకొక విషయం కూడా చెప్తాను అధ్యక్షా. వారి ప్రభుత్వ హయాంలో కూడా కొన్ని సంస్థలు గుజరాత్‌కు వెళ్ళిపోయాయి. నేను అనేక సందర్భాలలో ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళ్ళినపుడు కూడా ప్రధానమంత్రిగారితో చెప్పారు. ఈరోజు Indian Semiconductor Mission (ISM) క్రింద మాకు కూడా ప్రోత్సాహం చేయండి, ప్రోత్బలం చేయండి. చిప్ మ్యానుఫ్యాక్చరింగ్‌కి సంబంధించి మాదగ్గర కూడా చాలా మంది ఆసక్తి చూపెడుతున్నారు. ఐ.ఎస్.ఎం క్రింద మీరు ప్రోత్సహించాలని చెప్పడం జరిగింది. ఆరోజు మైక్రాంలని మీ ప్రభుత్వ హయాంలోనే ఆరోజు చేస్తే ఎందుకు పోయింది అనే ఆలోచనతోని మేము కూడా మాట్లాడలేదు. మాట్లాడాలి అనుకుంటే రెండు నిమిషాలు. ఎందుకు పోయింది, ఏ విధంగా పోయింది మాకు తెలుసు. వాస్తవంగా ఎందుకు పోయిందో. ఈరోజు రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని.. రాజకీయం చేయాలంటే ప్రతీ ఒక్క అంశం రాజకీయం చేయొచ్చు. మూడు సంస్థలకు సంబంధించి, ఈరోజు మేము ఖచ్చితంగా చెప్తున్నాము.. mark my words, mark our Chief Minister's words, ఒక్క రూపాయి మీద ఎవరన్నా వచ్చి తిరిగి పోతే, మనకున్న ఈ రాష్ట్రానికున్న దమ్ము, ధైర్యం, ఇక్కడున్న ఈకో సిస్టం ద్వారా ఒక్కరూపాయి పోతే వంద రూపాయల పెట్టుబడి తీసుకువచ్చే దమ్ము, ధైర్యం, బలం మాకుంది. అయ్యయ్యో పోయింది అని భయపడే అంశం కాదు అధ్యక్షా. we believe in your strength and we believe in our talent. ఇక్కడున్న ఈకో సిస్టంని బిలీవ్ చేస్తాము. ఒక్క రూపాయి.. సపోజ్, ఒక పైసా సంస్థ వచ్చి వారి వారి ప్రయోజనాలను చెప్పి ఇంకొక రాష్ట్రానికి పోతావు అని బెదిరించినా, లేకపోతే వారి వారి లావాదేవీలతోని ఆలోచన చేసి ఒక్క రూపాయి పోతే, నేను చెప్తున్నాను అధ్యక్షా. I will speak, మళ్ళీ మూడు సంవత్సరాల తర్వాత మేము కూడా మాట్లాడతాం. ఒక్క రూపాయి పోతే, వంద రూపాయల పెట్టుబడులు తీసుకువచ్చే దమ్ము, ధైర్యం, బలం, ప్రజల నమ్మకంతో ముందుకు పోతాం. Because of knee-jerk reaction మన రాష్ట్రాన్ని తప్పుగా చూపించే ప్రయత్నం చేయొద్దని, మంచి ఆలోచనతో ఒక పాజిటివ్ దృక్పథంతో ముందుకు పోయే ఆలోచన చేయాలని మా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

4.30 సా. అధ్యక్షా, ఈ రోజు వారు మాట్లాడింది కరెక్ట్, నేను మాట్లాడింది సత్యదూరం అనడం కరెక్ట్ కాదు. ఈ రోజు నేను చెబుతున్నాను. సార్, ఇవ్వన్నీ కూడా ఒకటి తరువాత ఒకటి చెప్పమంటే చెబుతాను. ఈ రోజు మేము పాజిటివ్ ఇకో సిస్టంను క్రియేట్ చేసుకుంటూ పోతున్న సందర్భంలో, ఒకసారి ఆలోచన చెయ్యమని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు పదవీ బాధ్యతలు చేపట్టగానే ఒక మాటన్నారు. మనకు సంబంధించి పెట్టుబడిదారులుగాని, పారిశ్రామికవేత్తలు గాని ప్రోత్సాహం చెయ్యాలనే ఉద్దేశంతో, మేము పాత ప్రభుత్వ విధానాలను మార్చము, పద్ధతులను మార్చము, రాష్ట్రప్రయోజనాలకు సంబంధించి మంచి ఆలోచన చేసి, ఆ పాలసీ విధానాన్ని తీసుకువచ్చినట్లయితే, దాన్ని మార్చే ప్రయత్నం చేయము అని చెప్పారు. ఈ రోజు అదే విధంగా మన రాష్ట్రానికి సంబంధించి మనకున్న కల్చర్, మనకున్న సంస్కృతి, 1990 లో మొదలుపెట్టిన పారిశ్రామిక కార్యక్రమాలను ఎన్ని ప్రభుత్వాలు మారినా, పాలసీ విధానాలను కక్షగట్టుకుని ఎవరూ మార్చలేదు అధ్యక్షా. మేము ఆ విధంగా ఒక broad దృక్పథంతో ముందుకు పోవాలని ఒక నమ్మకం, ఒక Trust పెట్టుబడిదారులకు క్రియేట్ చెయ్యాలని చెప్పడం జరిగింది. He told to create

confidence among the investors. నేను ఏమంటున్నా, మీ గవర్నమెంట్‌లో అప్పుడున్న వాతావరణం లేదా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వాతావరణం గాని ఇక్కడున్న ఇకో సిస్టంగాని, దావోస్‌లో పెట్టుబడులు తెచ్చి,ఉండొచ్చు. Sir, I am telling you, we have confidence. దయచేసి మీరు సత్యదూరమైన మాటలు మాట్లాడకండి. మీరు మంచి సలహాలు ఇవ్వండి. You are experienced. Kindly give me good suggestions. పారిశ్రామికరంగాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి కార్యక్రమం ఉంటే చెప్పండిగాని, సత్యదూరమైన మాటలు మాట్లాడవద్దని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి(గౌరవ రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు):- అధ్యక్ష, గౌరవ సభ్యులు కేటీఆర్‌గారు మాట్లాడుతూ, ఫార్మా సిటీ గురించి చెప్పారు. అప్పుడు మేము ఏం చెప్పాము? ఒక వెయ్యి ఫార్మా ఇండస్ట్రీలు ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని చెప్పి, రైతులను బెదిరించి అసైన్డ్ భూములతో పాటు, అక్కడున్న స్థానిక ఎమ్మెల్యేగారు దాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, రియల్ ఎస్టేట్ సంస్థగా మారుస్తూ ఉంటే,అప్పుడు మేము ఒకటే రిక్వెస్ట్ చేశాము. ఒకటే చోట ఇన్ని కంపెనీలు పెడితే వాతావరణం దెబ్బ తింటుందని చెప్పాము. యాచారంతో పాటు,అక్కడున్న మంచాల గాని, ఇబ్రహీంపట్నం గాని, ఎయిర్‌పోర్ట్ దాకా పొల్యూషన్ వస్తుంది, ఇది మంచిది కాదు అని చెప్పి, దాని మీద మేము పోరాటం చేశాము. అప్పుడు మా రంగారెడ్డిగారు, కోదండరెడ్డి గారు అన్ని అఖిల పక్షాలు కలిసి పోరాటం చేసి, ఒకటే చోట ఇన్ని సంస్థలు వద్దని చెప్పి ఆ రోజు మేము కోరాము. అలాగే హైడ్రా పెట్టి, పేదల ఇళ్లు కూల్చేస్తున్నామని అన్నారు. ఎన్ కన్వెషన్ గురించి ఇదే సభలో హరీష్‌రావు గారు దీనిని ఎఫ్‌టిఎల్‌లో కట్టారని మాట్లాడిన మాటలు, ఆ తరువాత వాళ్ల ప్రభుత్వం వచ్చిన తరువాత కేసీఆర్‌గారు, ఇంక్లూడింగ్ అయ్యప్ప సొసైటీ మీద సర్వే చేయించారు. అవి మొత్తం FTL లోనే ఉన్నాయి. Not buffer zone. చెరువులోనే ఉన్నాయని ఇదే హరీష్‌రావుగారు కోర్టులో పిల్ వేశారు. కాని వారు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు మాట్లాడలేదు. హైడ్రా ఏర్పాటు దేని కొరకు అంటే, చెరువులను రక్షించుకోవాలి. వాటిని కాపాడాలని మా ముఖ్యమంత్రిగారు చెప్పారు. పేదలకి ప్రత్యామ్నాయంగా ఇళ్లు కట్టించి ఇద్దాం, మూసీని సుందరీకరణ చేద్దాం, నల్గొండ జిల్లా ప్రజల జీవితాలు, ఆరోగ్యాలు నాశనమయిపోతున్నాయని, మేము దాని ప్రక్షాళన మొదలుపెడితే, మూసీ పనులు చెయ్యొద్దు అంటున్నారు. మూసీ నిర్వాసితులకు ప్రత్యామ్నాయంగా ఇళ్లు కట్టించి, డబుల్ బెడ్‌రూంతో పాటు, నల్గొండ, రంగారెడ్డి, హైద్రాబాదే కాదు అనేక పరిసర ప్రాంతాల ప్రజలు రోగాల బారిన పడకూడదని ప్రభుత్వం భావించింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కోర్టులకి వెళ్లడం, ఎన్ కన్వెషన్ గురించి అధికారంలో ఉన్నప్పుడు ఒక రకంగా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక రకంగా మాట్లాడుతున్నారు. అటువంటిని మాకు అలవాటు లేదు. ప్రజల జీవితాలను కాపాడడానికి మూసీ ప్రక్షాళన చేస్తున్నాం, హైదరాబాద్‌లో చెరువుల సంరక్షణ చేస్తున్నాం, అవన్నీ చేసి చూపిస్తాం, మా ముఖ్యమంత్రిగారి సంకల్పం ఇది. నల్గొండ ప్రజలు హర్షిస్తూ, తీర్మానం కూడా చేశారు. మాకు మంచి రోజులు వస్తున్నాయి అని వాళ్లు సంతోషపడుతుంటే, నల్గొండ బాగుపడొద్దు, మూసీని క్లీన్ చేయవద్దు, మీరు చేసినవేమో మంచి పనులు, కూలిపోయిన కూలేశ్వరం కడితేనేమో మంచిది. ఫార్మాసిటీ కంపెనీలు వచ్చి, మా లంగ్స్ ఖరాబవుతున్నాయి. క్యాన్సర్లు వచ్చి, ప్రజలు చావాలి. మరి గజ్వేల్‌లో ఎందుకు పెట్టుకోలేదు ఈ ఫార్మా సిటి? మీకు అక్కడ ల్యాండ్ దొరకలేదా, ఈ రోజు మేము గ్రీన్ ఫార్మా సిటీ అని తీసుకువచ్చాము. డేటా సెంటర్లతో పాటు, ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయి. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే మేము ముందుకు వెళుతున్నామని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- స్పీకర్ సార్, నా టైమంతా వాళ్లే తీసుకున్నారు. వాళ్లు గంటన్నర పైన మాట్లాడారు. నేను ఏమంటున్నానంటే దయచేసి ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వానికి ఒక consistency ఉండాలి. ఇప్పుడు కొత్త టెక్నాలజీ వచ్చింది. జీరో లిక్విడ్ పద్ధతులు వచ్చాయి. గ్రీన్ ఫార్మాసిటీ అని మీరంటున్నారు. కాని దాన్ని పెట్టిందే మేము. నేను ఏమంటున్నానంటే ఇక్కడ ఒక మాట, బయట ఒక మాట మాట్లాడితే, ప్రజలు అర్థం చేసుకుంటారు. Economic

Times and Times of India పత్రికల్లో రాశారు. మూడు కంపెనీలు. Premier Energies, Canes and Carning. ఇవి వెనక్కు పోయినాయని రాశారు. వాటిని స్పీకర్ గారికి పంపుతున్నాను. చూసుకోండి. ముఖ్యమంత్రిగారు తరచూ కాళోజీ నారాయణరావు గారిని కోట్ చేస్తుంటారు. కాళోజీ గారు చెప్పారు అధ్యక్షా, రాజుల రాజ్యాలు, యోధుల యుద్ధాలు, వర్తకుల వాణిజ్యాలు కర్షకుల కర్రు కదిలినన్ని నాళ్లే అని. అంటే రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని కాళోజి నారాయణరావు గారు చెప్పారు. కాని నేడు తెలంగాణలో ఏమయింది? పంటలు ఎండుతున్నాయని చెప్పి, ఇవ్వాళ ట్యాంకర్ల నీళ్లతో పంటలు కాపాడుకునే ప్రయత్నం రైతులు చేస్తున్నారు. మాట్లాడితే కూలేశ్వరం అంటున్నారు. మీరు మంత్రులు. అలా అనాలోచితంగా, అంత ఈజీగా కూలేశ్వరం అని మాట్లాడితే మన రాష్ట్రానికే నష్టం అధ్యక్షా. అదేదో కేసీఆర్‌గారు వ్యక్తిగతంగా ఆయన కోసం కట్టుకున్న ప్రాజెక్టో, లేక ఇంకొకళ్ల కోసం కట్టిన ప్రాజెక్టో కాదు. కాళేశ్వరంలో ఒకటి కాదు, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మూడు బ్యారేజీలు. 19 రిజర్వాయర్లు. 21 పంప్ హౌజ్‌లు. వందల కిలోమీటర్ల సొరంగ మార్గాలు. వేల కిలోమీటర్ల కాలువలు. కాళేశ్వరం కూలిపోయింది అంటున్నారు అధ్యక్షా. ఇదే ముఖ్యమంత్రిగారు మళ్లా కొండపోచమ్మ సాగర్ నుండి, మల్లన్న సాగర్ నుండి హైదరాబాద్ సిటీకి నీళ్లు తెస్తామంటున్నారు. అందుకే అంటున్నా అధ్యక్షా, అపరిచితుడు. కాళేశ్వరం కూలేశ్వరం అని వాళ్లే అంటరు. మరి కొండపోచమ్మ సాగర్, రంగనాయక్‌సాగర్ దగ్గరకు పోయి మంత్రులు లక్ష ఎకరాలకు నీళ్లు ఇస్తున్నామని చెబుతారు. అమరి కాళేశ్వరం కూలిపోతే కొండపోచమ్మ సాగర్ ఎక్కడిది? మల్లన్నసాగర్ ఎక్కడిది? గంధమల ఎక్కడిది? బస్వాపూర్ ఎక్కడిది? కట్టిన రిజర్వాయర్లు... 200ల టీ.ఎం.సీ.లు....

(అంతరాయం)

4.40 సా. శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (గౌరవ ముఖ్యమంత్రి):- నోరు తెరిస్తే అబద్ధాలు మాట్లాడి, అబద్ధాలతో బ్రతకాలనే ఆలోచన ఇంకా ఎంతకాలం చేస్తారో నాకు తెలియదు. ఈరోజు ఎస్ఆర్ఎస్పి, శ్రీపాద ఎల్లంపల్లి ఈ ప్రాజెక్టుల ఫీడర్ ఛానల్స్ నుండి మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నుండి చుక్క నీరు తీసుకోకపోయినా, ఈరోజు మల్లన్నసాగర్ నుండి గోదావరి జలాలను ఏ రకంగా తీసుకురావాలో

(అంతరాయం)

వినయ్యా సామి, మల్లన్నసాగర్‌కు ఎక్కడ నుండి నీళ్లు వస్తాయి, మీరు ఏదో పెద్ద చదువు చెబుతున్నారు.

(అంతరాయం)

కరెక్ట్. మీరు ఏదైతే లిఫ్ట్‌లు, పంపులు పెట్టి కూలగొట్టారో కూలగొట్టినదానికి సంబంధం లేదు. శ్రీపాద ఎల్లంపల్లి, శ్రీరాంసాగర్ మీ తాత కాలంలో మా కాంగ్రెస్ పార్టీ కట్టిన ప్రాజెక్టులు. ఆ ప్రాజెక్టులతో ఈరోజు మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, కొండపోచమ్మ మీరు కట్టినవి లేకపోయినా, కూలిపోయినవి కూలిపోయినా కూడా నీళ్లు ఇవ్వడానికి ప్రాజెక్టులున్నాయి. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం, మీరు పంపులు, లిఫ్ట్‌లతో కొల్లగొట్టిన లక్ష కోట్ల ప్రాజెక్టులు గుండుసున్నా. ప్రాజెక్టులు లేకపోయినా నీళ్లు ఇవ్వవచ్చు. మీరు లేని అబద్ధాలతో ప్రజలను తప్పదారి పట్టించకండి.

మీరు ఈరోజు పదే పదే లగచర్ల సంఘటన జరిగిందని పదేపదే చెబుతున్నారు. మల్లన్నసాగర్ కట్టినరోజు ఏటిగడ్డ కృష్ణాపూర్, వేములఘాట్, 14 గ్రామాలు, తండాలు కలిసి పరిగెత్తించి, పరిగెత్తించి మిమ్మల్ని పోలీసులు కొట్టి, బూటుకాలితో తొక్కించిన రోజు ఆరోజు గజ్వేల్ నియోజకవర్గంలోనే కదా జరిగింది! గజ్వేల్ నియోజకవర్గంలో సిద్ధిపేట జిల్లాలో ఉన్న వేములఘాట్, ఏటిగడ్డ కృష్ణాపూర్ భూసేకరణకు వ్యతిరేకంగా కాకుండా, నష్టపరిహారం పెంచమని 48 గంటలు నేను దీక్ష చేసాను. మీరు 3 లక్షలు ఇస్తే, మేము 7 లక్షలు ఇవ్వమన్నాము. మీరు ప్రతి ప్రాజెక్టు ప్రక్కన వందల ఎకరాలు ఫామ్ హౌజులు కొనుక్కున్నారా? లేదా? ఈరోజు కొండపోచమ్మ ప్రాజెక్టుల నుండి డైరెక్ట్‌గా మీ ఎర్రవల్లి ఫామ్ హౌజ్‌కు కాల్వలు తీసుకొని మీరు వందల ఎకరాలు నీళ్లు తీసుకొని వెళ్లారా? లేదా? ఈరోజు రంగనాయకసాగర్ దగ్గర హరీష్‌రావుకి ఫామ్‌హౌజ్ ఉందా? లేదా? మీరు ప్రాజెక్టులను కట్టిందే మీ ఫామ్‌హౌజుల కోసం. ప్రాజెక్టులు కట్టిన చోట ఫామ్‌హౌజ్‌లు తీసుకున్నారు. దుర్మార్గమైన ఆలోచన మీది?

విచారణకు మీరు సిద్ధంగా ఉన్నారా? కొండపోచమ్మ దగ్గర ఎవరి ఫామ్‌హౌజ్ ఉంది? రంగనాయకసాగర్ దగ్గర ఎవరికి ఫామ్ హౌజ్ ఉంది? ప్రాజెక్టులు కట్టిన దగ్గర ఎవరికి భూములున్నాయి? ఎవరికి ఫామ్ హౌజ్‌లున్నాయో నిజనిర్ధారణ కమిటీ.. నేను కాదు, ఈ సభలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నుండి ఒక్కరు కూడా వద్దు, బీఆర్ఎస్ నుండి, బీజేపి నుండి, ఎంఐఎం నుండి, సిపిఐ నుండి శాసన సభ్యులతో కూడిన నిజనిర్ధారణ కమిటీని వేద్దాము. కట్టుకున్న ప్రాజెక్టులలో మీ చుట్టాల భూములను, మీ భూములను ఎట్ల తొలగించారు? డైరెక్టుగా కేసీఆర్ ఫామ్‌హౌజ్‌కి కాలువలు తీసుకెళ్లి ఫామ్‌హౌజ్ చుట్టూ తిప్పిన ఆధారాలను చూపించాలా? దుర్మార్గమైన ఆలోచన మీకు ఉంటది గానీ మాకెందుకుంటది? ఇప్పటికీ కూడా అబద్ధాలు చెప్పడం వానండి. ఎందుకు ఇంకా బుకాయించాలని, దబాయించాలని? ఎన్ని రోజులు అధ్యక్షా?

భూసేకరణ జరిగినప్పుడు భూములను కోల్పోయిన నిర్వాసితులకు చాలా బాధ, దుఃఖముంటది. ఆబాధ, దుఃఖమున్నవాళ్లకు నష్టపరిహారం ఇవ్వాలని మా ఆలోచన. ఆనాడు మల్లన్నసాగర్‌లో మూడు లక్షల నుండి మొదలుపెట్టిన మీరు మేము కొట్లాడితే చివరికి రూ. 10 నుండి రూ.12 లక్షల వరకు వచ్చింది. ఈరోజు కొడంగల్‌లో, లగచర్లలో అసైన్డ్ భూములకు రూ. 20 లక్షలు ఇచ్చాము. ఇందిరమ్మ ఇండ్లకు రూ. 5 లక్షల ఇచ్చాము. 150 గజాల ఇంటిస్థలం ఇచ్చాము. మేము ఈరోజు one of the best packagesను కొడంగల్‌లో ఇస్తే మీ మాజీ ఎమ్మెల్యే, మీరు పర్సనల్‌గా వెళ్లి మీరు ఏమైనా చెయ్యండి, అధికారులను చంపండి, మేము చూసుకుంటామని చెప్పిన మాట పబ్లిక్ డొమైన్‌లో ఉంది. ఆరోజు టీవీలల్లో, పేపర్లలో ప్రముఖంగా వచ్చింది. వచ్చినవాళ్లని వచ్చినట్లు చంపమని, హరీష్‌రావు, కేటీఆర్ చూసుకుంటారని మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి పబ్లిక్‌లో స్టేట్‌మెంట్ ఇచ్చాడు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న మీరు అధికారులను చంపమని, ఏ అధికారులైతే ఈ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నారో ఆ అధికారులను చంపమని ప్రోత్సహించిన మీరు ఈరోజు వచ్చి మీరు భూసేకరణ గురించి మాట్లాడుతున్నారా? మీరు మాకొచ్చి చదువు చెబుతున్నారా? మా కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులు కట్టలేదా? నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు మీరు కట్టారా? కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ మీరు కట్టారా? ఏం మాటలు మాట్లాడుతున్నారు? కమీషన్ల కోసం ప్రాజెక్టుల రీ-డిజైనింగ్ పేరు మీద రూ. 36 వేల కోట్లు విలువ ఉన్న ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులు, కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద రూ. 1 లక్షా 50 వేల కోట్లకు అంచనాలు పెంచారు. మీరు అధికారం నుండి దిగిపోయేనాటికి రూ. 1 లక్ష 2 వేల కోట్లు బిల్లులు చెల్లించారు. మీరు అత్యంత అవినీతికి పాల్పడిన ప్రాజెక్టు మీద పన్‌మేన్ కమిషన్ విచారణ జరుగుతుంది. మీరు చెప్పిన సెంటిమెంటు అయిన పవర్ ప్రాజెక్టు విద్యుత్తు ముసుగులో వేల కోట్ల రూపాయలు కొల్లగొడితే పన్‌మేన్ కమిషన్ సుప్రీంకోర్టులో కొట్లాడి సుప్రీంకోర్టు జడ్జీ వచ్చి వీరు ఫ్రాడ్ చేశారు, ఫ్రాడ్ చేసినందుకు శిక్షించమని ఈరోజు కమిషన్ ఇచ్చిన నివేదికలోనే ఉంది. మేము ఆరోపణ చేయడం లేదు. తొందరలోనే వీళ్లు జైలుకు పోతారు. జైలుకు వెళ్లడానికే చెప్తున్నారు. ఏదైతే విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు కాళేశ్వరం మీద నివేదిక ఇవ్వడం జరిగిందో ఆ నివేదిక తెచ్చి ఇదే సభలో చర్చ పెడదాము. ఎవరెవరూ ఏ రకంగా రీ-డిజైన్ పేరు మీద ఏ విధంగా కొల్లగొట్టారో వాటన్నింటిని తీసుకొద్దాము. వీళ్లు ఎంతసేపైనా అబద్ధాలే చెబుతారు. 2013లో భూసేకరణ చట్టం ఉంటే దానిని కాదని, జీఓ నెంబర్ 123 అనే కొత్త జీఓ తెచ్చి, కొత్త రాజ్యాంగం కనిపెట్టి బైయింగ్ అండ్ సెల్లింగ్ ప్రాసెస్‌లో ఒక నోడల్ ఆఫీసర్‌ని పెట్టి డబ్బులిస్తామని, భూములు గుంజుకుంటామని చెబితే కోర్టు కొట్టివేయలేదా? కోర్టు మివ్వల్ని తిట్టలేదా? ఎన్ని నోటిఫికేషన్లను రద్దు చేసింది? ఈరోజు బలవంతంగా రైతుల భూములను గుంజుకున్నది మీరు? ఒకటే మాట మేము చెప్పదలుచుకున్నాము.

ఈరోజు వారు అర్థం చేసుకోవలసింది కామారెడ్డిలో ప్రజలు చంద్రశేఖర్ రావుని ఓడగొట్టారంటే ప్రజల ఆగ్రహం ఎట్లా ఉందో.., నేను ఓడినా, గెలిచినా, మాకు ఓటమి కొత్తేమీ కాదు. కానీ, ఆయన ఇంద్రుడు, చంద్రుడు, దేవుడు, తెలంగాణ ప్రదాత, తెలంగాణను ఉద్ధరించడానికే .., తెలంగాణకే ఆయన జాతిపిత అని, తెలంగాణ జాతిపిత అని

చెప్పుకునే వీళ్లను ప్రజలు బండకేసి కొట్టి ఒక సామాన్యుడిని ఎమ్మెల్యేగా గెలిపించారు. నేను పోతా పోతా నిన్ను పట్టుకొని పోతానని ఆరోజే చెప్పాను. కామారెడ్డిలో ప్రజలు ఓడగొట్టినా, ప్రజలు తిరస్కరించినా, ఎందుకు ఇంకా బుకాయించాలనుకుంటున్నారు? ఎందుకు బుకాయిస్తున్నారు? ఇప్పటికైనా మూసీ ప్రాజెక్టును కట్టాలా? వద్దా? మీరు చెప్పండి. మెట్రో రైలును విస్తరించాలా? వద్దా? మీరు చెప్పండి. రేడియల్ రోడ్స్ వెయ్యాలా? వద్దా? మీరు చెప్పండి. రీజనల్ రింగ్ రోడ్డును నిర్మించాలా? వద్దా? మీరు చెప్పండి. హైదరాబాద్ నగరానికి గోదావరి జలాలను తరలించాలా? వద్దా? మీరు చెప్పండి. తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులను తేవాలనుకుంటున్నారా? వద్దా? మీరు చెప్పండి. ఈరోజు ప్రపంచంలోనే అత్యధికంగా విప్రో, ఇన్ఫోసిస్ సంస్థలలో ఉద్యోగాలు ఎక్కువగా ఉన్నాయి. మేము అధికారంలోకి వచ్చిన తరువాత విప్రో, కాగ్నిజెంట్ సంస్థలను విస్తరించాము. Angen Biotech అనే అమెరికా కంపెనీని మొదటిసారి హైదరాబాదుకు పెట్టుబడుల కోసం తీసుకొచ్చాము. ఆయన పది సంవత్సరాలు మంత్రిగా ఉంటే దావోస్‌కు వెళ్లి దాదాపు రూ.20 వేల కోట్లు పెట్టుబడులు తీసుకొస్తే, నేను ఒక్క సంవత్సరం తిరిగేలోపు రూ. 2 లక్షల 20 వేల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చిన సమర్థత నాది. ఆయన ఏం అనుకుంటాడంటే గుంటూరులో చదివిన తెలివితేటలు ఇక్కడ పనికొస్తాయని అనుకుంటుండు.

ఇంగ్లీష్ భాష అనేది నాలెడ్జ్ కాదు. నాలుగు ఇంగ్లీష్ ముక్కలు ఆయనకి రావొచ్చు. ఈ ప్రపంచంలో చైనాలో ఉండేవాడికి ఇంగ్లీష్ రాదు, జపాన్‌లో ఉండేవాడికి ఇంగ్లీష్ రాదు, జర్మనీలో ఉండేవాడికి ఇంగ్లీష్ రాదు కానీ, ఈరోజు చైనా, జపాన్, జర్మనీ దేశాలు ప్రపంచాన్ని శాసిస్తున్నాయి. నాలుగు ఇంగ్లీషు ముక్కలు వస్తే హోటల్‌లో ఆర్డర్ తీసుకోవడానికి పనికొస్తుంది, బట్టల షాపులో బట్టలు అమ్మడానికి పనికొస్తుంది, గుంటూరులో చదివిన తెలివితేటలన్నీ మాదగ్గరొచ్చి చూపించవొద్దు అధ్యక్షా. మేము గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియంలో చదివొచ్చాము. మేము గుంటూరులో చదువుకోలేదు, ఆ తరువాత పూణేకు వెళ్లలేదు, ఆ తరువాత విదేశాల్లో తిరగడానికి పోలే. మేము ఇక్కడే పుట్టాము, ఇక్కడే పెరిగాము, ఇక్కడే చదువుకున్నాము, లోకల్ పరిజ్ఞానంతోనే పనిచేస్తున్నాము, ప్రజల బాధ తెలిసిన వాళ్లం. నాలుగు ఇంగ్లీష్ ముక్కలు వచ్చినంత మాత్రాన అదేదో గొప్పతనమని, ఇంగ్లీష్‌లో ఉపన్యాసాలిచ్చి ఏదో సాధించామని.., కాబట్టి ప్రపంచంలో అత్యధికంగా శాసిస్తున్నది చైనా, జపాన్, జర్మనీ దేశాలలో ఇంగ్లీష్ ఎవ్వరికీ రానప్పటికీ వారు ప్రపంచ ఆర్థికవ్యవస్థను శాసిస్తున్నారు. అట్లాంటిది తెలంగాణ గ్రామీణ రైతు కుటుంబం నుండి వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియంలో చదివిన నేను ముఖ్యమంత్రిని అయితే ఎందుకు మీకు కడుపుమంట? ఏందా బాధ? నేను ఇక్కడ కనిపించగానే కళ్లలో నిప్పులు పోసుకుంటారు. ఆయన చూడనీకే వస్తలేదు? చూస్తే అదేదో పాపమైనట్లు. కాబట్టి, దయచేసి ఇప్పటికైనా ఈ 5 సంవత్సరాలే కాదు, వచ్చే 5 సంవత్సరాలు కూడా మేమే అధికారంలో ఉంటాము. మీరు అక్కడ ఉండాలనుకుంటే సలహాలు ఇవ్వండి. మళ్లా కూడా చెబుతున్నా. పెద్దాయన మీకు కుర్చీ ఇవ్వడు, పెద్దాయన గురించి మీకు ఎంత తెలుసో తెలియదో గానీ, నాకు బాగా తెలుసు. ఆశించకు అని వెనుకటికి నీకు కూడా చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నా. తెలంగాణ కోసం కొట్లాడిండని మీరే చెబుతున్నారు. ఆయన పెద్దమనిషి పాపం ఉండనీయండి, మీరిద్దరూ కలిసి ఆయన కుర్చీ మీద కన్నెస్తారేమిటి, ఎందుకు ఆయన మీద పగ పట్టారు? కుటుంబంలో పెద్ద దిక్కుగా ఒకాయన ఉండాలి, ఉంటేనే గౌరవం ఉంటది, పెద్దాయనని కూడా ఖతం చేసి కుర్చీలో కూర్చోవాలనే స్కీమ్‌లు వేయకండి. ఇంతకు ముందే కాగితం తెచ్చి ఇస్తే ఏమిటో అనుకున్నా మా వాళ్లు చెబుతున్నారు, గతంలో నేపాల్ యువరాజ్ దీపేందర్ పదవి ఇవ్వలేదని తమ కుటుంబంలోని 8 మందిని AK- 47 గన్‌తో కాల్చేసిండు అంట.

4.50 సా. నేపాల్ రాజు వాళ్ళ పిలగాడు కుటుంబంలో పదవులు ఇస్తలేరని రాత్రి డిన్నర్‌కు పిలిచి ఇంట్లో ఉన్న వారందరినీ ఏకే-47 పెట్టి కాల్చేశాడట. అటువంటి పరిస్థితులు తెలంగాణాలో రాకుండ చూడండి. వారికి చెప్పండి. చదువుకుంటే చదువుకున్నారు గుంటూరు తెలివితేటలు ఉంటే ఉన్నాయి. అవి ఉపయోగించి తెలంగాణకు ఏమైనా ప్రయోజనం చేకూరేటట్లు చెప్పమని చెప్పండి అధ్యక్షా.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- కేటీఆర్ గారు ఒక్క 5 నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీ కె. తారక రావూరావు:- ఎందుకు సార్, కూర్చుంటాను లేండి. మీకు వాళ్ళదే బాగా వినుసొంపుగా ఉంది. మీరు కూర్చోమంటే కూర్చుంటాను.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- మీ టైం అయిపోయింది.

శ్రీ కె. తారక రామారావు:- వాళ్ళకు రెండు గంటలు టైం ఇచ్చారు కదా సార్. ఎట్లా సార్ ఇది?

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- మీరు కూర్చోండి. ప్లీజ్.

శ్రీ కె. తారక రామారావు:- అది కాదు సార్, మీరు ఒక కమ్యూనిస్టు యోధులు. తెలంగాణ కోసం నిరాహార దీక్ష చేసిన కొత్తగూడెం బిడ్డ మీరు. అట్లాంటిది మీరు కూడా మమ్మల్ని ఇట్లా గొంతు నొక్కితే ఎట్లా సార్? ముఖ్యమంత్రిగారు అంత frustrationలో, అంత ఆవేశంలో, అంత ఆవేశం అయ్యయ్యో.., పదవిలోకి వచ్చిన తరువాత కూడా ఇంత frustration.. నా జీవితంలో ఎవరినీ చూడలేదు నేను. అరెరే, మొత్తం ఇంత దాడి, ఇంత ఉక్రోషం, ఏం వర్లేదు. రేవంత్ రెడ్డిగారూ, ఇంకా తిట్టాలనుకుంటే ఇంకో రెండు గంటలు తిట్టండి, మాకేమీ అభ్యంతరం లేదు. ఎందుకంటే, మీ మైక్ కట్ కాదు. మీకు ఎంత ఉందో అంతా తీసుకోండి, నాకేమీ ఇబ్బంది లేదు. మీ తిట్లన్నీ మాకు దీవెనలు.. మీ తిట్లన్నీ మాకు దీవెనలు.. మాకు ఆశీర్వాదాలు. మీరు ఎంత మాట్లాడితే మాకంత మంచిది.. ఎందుకంటే, మీ వల్ల ఖచ్చితంగా ఇంకొక 20 ఏండ్లు కాంగ్రెస్‌కు ఓటు వేయాలంటే ఎవ్వరైనా భయపడే పరిస్థితి తెలంగాణ మొత్తంలో వస్తున్నది. మీరు పోయి ప్రచారం చేశారు. మహారాష్ట్రలో ప్రచారం చేశారు, హర్యానలో చేసినారు, ఢిల్లీలో చేసినారు, అద్భుతాలు సాధించారు. మొన్నపోయి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా చేశారు, 57 వేల ఉద్యోగాలు నేనిస్తే నాకు ఓటేయండన్నారు. వేశారా ఓట్లు మీకు? అందుకే అంటున్నా రేవంత్‌రెడ్డి గారూ, రంకెలతో ఏమి రాదు. ప్రతిపక్షాల మీద దాడి చేస్తే కాదు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత పెద్దవాగు రెండుసార్లు కొట్టుకొని పోయింది. సుంకిశాల కూలిపోయింది. భక్తరామదాసు మోటర్లు మునిగిపోయాయి. సాగర్ ఎడమ కాలువకు...

(ఈ సందర్భంగా శ్రీ బీర్ల అయిలయ్య గారు మైకు ఇవ్వాలని ప్యానల్ స్పీకర్ గారిని కోరగా, వారు మైక్ ఇవ్వడం జరిగింది.)

శ్రీ బీర్ల అయిలయ్య (గవర్నమెంట్ విప్):- అధ్యక్షా, తారకరామారావు చెప్పేవన్నీ ఎలా ఉన్నాయంటే, 'ఉన్న మాట చెబితే ఉలికిపాటు' అన్నట్లు మా ముఖ్యమంత్రి గారు ఆ మాట అనగానే..... సచ్చిన పామును చంపే అలవాటు మాకు లేదు అధ్యక్షా.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు శ్రీ కె. తారక రామారావు గారికి మైకు ఇవ్వాలని వెల్ వద్దకు వచ్చి నిరసన తెలిపారు.)

ఆయన అన్ని అబద్ధాలే చెప్పి మా ముఖ్యమంత్రి గారు చెప్పే నిజాలను జీర్ణించుకోలేక సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. వారు అధికారం పోయిన ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారు. వాళ్లు వాళ్లు కుర్చీ కోసం కొట్లాడుతున్నారు. వారి ఇంటి వ్యవహారం గానీ, మా గౌరవ ముఖ్యమంత్రి వచ్చి పదేళ్ళలో వారి చేసిన అప్పులను, వారు చేసిన తప్పులను ఒక్కొక్కటి సరిదిద్దుకుంటూ ప్రజాపాలన ద్వారా ఒకవైపు పాబందీ మరోవైపు సంక్షేమం చేస్తుంటే, ఈ రకంగా నిప్పులు పోసుకుంటూ మా ముఖ్యమంత్రిపై ఇంకా కూడా కల్లబొల్లి మాటలు ఏమిటి అధ్యక్షా? మా ముఖ్యమంత్రికి సచ్చిన పామును చంపాల్సిన అవసరం లేదు. మీరు దయచేసి సభలో నిజాలు మాట్లాడండి. మా ప్రభుత్వానికి సూచనలు సలహాలు ఇవ్వాల్సిందిగా మేము కోరుతున్నాము. ధన్యవాదాలు అధ్యక్షా.

MR.PANEL SPEAKER:- If you (Sri K.Taraka Rama Rao) continue disturbance will be like that only?

SRI K. TARAKA RAMA RAO:- Yes, conclude చేస్తాను సార్. ముఖ్యమంత్రి గారు ఏకే-47 గురించి మాట్లాడారు. ఎవరో కాల్చి చంపారట. ఏకే-47 గురించి ఆయనకు తెలిసినంత మాకు తెలియదు. ఎందుకంటే, [1] *** ఇంకొక విషయం అధ్యక్షా. అవును కరెక్టే

1***Expunged as ordered by the Chair

అధ్యక్షా. ఎవరు ఎవరిని చంపి అధికారం లాక్కున్నారు? పాపం పాత కాంగ్రెస్ వాళ్ళందరినీ ఖతం చేసి ఆయన అక్కడ పదవీ లాక్కుని వచ్చి మళ్ళీ అంటే ఎట్లా అధ్యక్షా? ఆయన మాట్లాడుతుంటే నాకు విచిత్రంగా అనిపించింది.

తెలంగాణ రైజింగ్ అంట. దేనికి అధ్యక్షా రైజింగ్? అట్టర్‌ఫ్లాప్ సినిమాకు అట్టహాసంగా శత దినోత్సవం చేసినట్లు విఫల పాలనకు విజయోత్సవాలు నిర్వహించారు వీరంతా కూడా అధ్యక్షా. వీరు చేసింది ఏంది, సంవత్సరం గడిచిపోయింది. వారు ఏం చేశారు సంవత్సర కాలంలో? ఆరు గ్యారంటీలు అమలు చేశారా? తులం బంగారం ఇచ్చారా? రైతు బంధు వేశారా? రుణమాఫీ చేశారా? అందుకే అడుగుతున్నాను. Yes, Telangana is rising. ఎందులో రైజింగ్ అధ్యక్షా? కొన్నింట్లో మాత్రం రైజింగ్ అప్పుల్లో రైజింగ్, అబద్ధాల్లో రైజింగ్, క్రైమ్ రేట్‌లో రైజింగ్, అన్నదాత ఆత్మహత్యలో రైజింగ్, నేతన్నల బలవన్మరణాలలో రైజింగ్, [2] *** అధ్యక్షా ఎన్ని అబద్ధాలు....,

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- కేటీఆర్ గారూ ప్లీజ్ ,ఇంకా ఐదుగురు మాట్లాడాలి, రిప్లై ఇవ్వాలి. మళ్ళీ కౌన్సిల్‌కి వెళ్లాలి. త్వరితగతిన పూర్తి చేయండి.

శ్రీ కె.తారకరామారావు:- సార్ మీరు పెద్దలు. మీరంటే గౌరవం. సాంబశివరావు గారూ మీరంటే గౌరవం. మీరు ఇట్లా మా గొంతు నొక్కితే.., అది కూడా ప్రజాస్వామిక స్ఫూర్తి కలిగిన వారు, గొంతు నొక్కకూడదు సార్. ఎడ్యుకేషన్ బడ్జెట్ 15% పెడతామన్నారు, ఎంత పెట్టారు సార్ వీళ్ళు? 15% అని ఏడున్నర శాతం పెట్టారు. ఎడ్యుకేషన్ గురించి ఎన్ని చెప్పారు అధ్యక్షా? ఇది చేస్తాం, అది చేస్తాం, విద్యా భరోసా కార్డు ఇస్తాం పిల్లల ఫీజులు కట్టాల్సిన అవసరం లేదు. ఏడున్నర శాతం పెట్టినారు. ఎన్ని చెప్పారు education గురించి. ఇది చేస్తాం, విద్యా భరోసా కార్డ్ ఇస్తాం. పిల్లల ఫీజులు కట్టాల్సిన అవసరం లేదు.. integrated schools అని రూ. 11600 కోట్లు పెట్టారు. రూ. 11600 కోట్లు దేవుడెరుగు, ఉన్న 1122 గురుకుల పాఠశాలలని కాపాడాలని తమద్వారా అడుగుతున్నాను. ఇప్పటికీ 89 మంది చనిపోయారు. దయచేసి వాళ్ళకి compensation ఇవ్వండి.

ఇప్పటికే 513 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు, గౌరవ ఎల్.ఎ. మినిస్టర్ గారికి, మీ ద్వారా నేను లిస్ట్ పంపిస్తున్నాను. దయచేసి వీరికి నష్టపరిహారం ఇవ్వండి. అధ్యక్షా, నేనొక్కటే రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈరోజు ఉన్న 1122 గురుకుల పాఠశాలల్లో పిల్లలు విష ఆహారంతో బాధపడుతూ ఉంటే, వారి గురించి మాట్లాడకుండా నెలలు నెలలు, అద్దె భవనాలకు రెంట్ ఇవ్వకుండా ఓనర్లు తాళాలు వేసుకొనిపోతుంటే, గురుకులాలు మూతపడుతుంటే, 40 వేల అప్లికేషన్లు తగ్గిపోతుంటే, మేమేదో విద్యకు చేసినామంటే ఎట్లా నమ్మాలి? 1931 పాఠశాలలు మూతపడ్డాయని చెప్పి మంత్రిగారే స్వయంగా మొన్న పద్దుల్లో చెప్పారు. విదేశీ విద్య మీద కూడా చెప్పలేకపోతున్నారు. రూ.20 లక్షలు కేసీఆర్ ఇస్తే, మేము రూ.25 లక్షలిస్తామన్నారు, కానీ ఇవ్వలేదు. ఇవ్వాలని చెప్పి కోరుతున్నాం. వారు చెప్పారు.., ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల గురించి మాట్లాడుతూ, మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు రూ. 1800 కోట్లు బకాయిలుంటే, మేము కట్టలేదా? మీరొచ్చినప్పుడు బకాయిలుంటాయి. Government is a continuous process.. ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.8 వేల కోట్లు ఉన్న బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. ప్రతి విద్యార్థికి రూ.5 లక్షల విద్యా బంధు కార్డ్ ఇస్తామన్నారు, తల్లిదండ్రులకు ఫీజులు చెల్లించే భారముండదన్నారు. బడ్జెట్‌ను సవరించండి. ఒక రూ.5 వేల కోట్లు కేటాయించండి.

5.00 సా. స్కూటీలు అన్నారు. మరి అందాల పోటీలు మానేసి స్కూటీలు ఇవ్వండి. దాని కోసం ఒక 500 కోట్లు పెడితే కొంతమంది కన్నా స్కూటీలు ఇవ్వచ్చు. విద్యాజ్యోతులన్నారు, పది పాసైతే రూ. 10,000, ఇంటర్ పాసైతే రూ. 15,000, డిగ్రీ పాసైతే రూ. 15,000, పిజి అయితే లక్ష రూపాయలు, రీసెర్చ్ స్కాలర్‌కు నెలకు రూ. 10,000 అదే విధంగా ఇంకా చాలా చెప్పారు. బడ్జెట్‌ను రీ-అప్రాప్రియేట్ చేసి 1000 కోట్ల రూపాయలు వారికి కేటాయించాలని నేను కోరుతున్నాను.

అలాగే, ముఖ్యమంత్రి గారు రెండు లక్షల ఉద్యోగాల గురించి చెప్పారు. అధ్యక్షా వారు కేవలం 11,000 ఉద్యోగాలు ఇచ్చారు. మిగతా నోటిఫికేషన్లు అన్ని మా ప్రభుత్వంలో వచ్చినవే. వీటికి మాత్రమే వీరు కాగితాలు ఇచ్చుకున్నారు తప్ప

2***Expunged as ordered by the Chair

ఇంకొకటి కాదు. గ్రూప్ -1 పోస్టులు 1,000కి పెంచుతామన్నారు. పెంచలేదు. గ్రూప్-2 పోస్టులు 2000 చేస్తామన్నారు చేయలేదు. గ్రూప్-1 కి 1:100 రేషియో ఇస్తామన్నారు చేయలేదు. జీఓ నెం.46 రద్దు చేయలేదు. జీఓ 29 తెచ్చారు, బలహీనవర్గాల నోట మట్టి కొట్టారు. 20,000 టీచర్ల పోస్టులు ఖాళీ ఉన్నాయన్నారు వాటిని భర్తీ చేయలేదు. కేవలం 11,000 ఉద్యోగాలు మాత్రమే చేశారు.

అధ్యక్షా, గిగ్ వర్కర్స్ అని ఉంటారు, మన Swiggy, Zomato లో అన్ని ఆర్డర్ చేస్తుంటాం. Swiggy, Zomato, Flipkart, Amazon, Zepto, Instamart, Rapido, వాళ్ళందరి కోసం రాహుల్ గాంధీ గారు స్వయంగా వచ్చి గిగ్గ్ వర్కర్స్ బోర్డు పెడ్తామని చెప్పారు. పెట్టండి, వారికి ఒక రూ. 500 కోట్లు కేటాయించండి.

అధ్యక్షా, ఆశోక్ నగర్‌లో ఆడపిల్లల మీద అమానుషంగా ప్రవర్తించారు, లాఠీ చార్జీలు కూడా చేశారు. దయచేసి ప్రజాపాలనలో అట్లాంటి పరిస్థితి ఉండకూడదు. తెల్లనారు లేస్తే ప్రజాపాలన అంటారు. కానీ నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో, మీ ప్రజాపాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి అంతే ఉన్నట్లుగా కనబడుతుంది.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్నారు. కానీ అత్త కోడళ్ళకు పంచాయతీ పెట్టారు. మొన్న ఈ మధ్య నేను సూర్యాపేట వెళ్ళాను. పోతే అక్కడ ఒక అవ్వ దగ్గరకు పోతే అక్కడ జరిగిన చిన్న ఉదంతం అధ్యక్షా. ఆ పెద్దమ్మ చెబుతున్నది, నా కొడుక్కి ఆరు నెలల క్రిందట పెళ్ళి చేశాను, నేను మా కోడలు పిల్ల తులం బంగారం తెస్తుందేమో అని అనుకున్నాను. నెలకు రూ. 2,500 వస్తుందేమో అనుకున్నాను. ఆమె ఏమి తేలేదు అని చెబుతున్నది. ఆ కోడలి పిల్ల బాగా గడుసుగా ఉంది, ఆమె కూడా అంటున్నది.. నేను కూడా చెప్పాను సార్, నేను కూడా మా అత్తకు రూ. 4,000 పెన్షన్ వస్తుందని అనుకున్నాను. రావడం లేదు నేను ఏమి చేయాలన్నది. అత్తకి ఇస్తామన్నారు, మామకి ఇస్తామన్నారు, నాలుగు, నాలుగు వేల పెన్షన్ అన్నారు. రావడం లేదని అత్తకోడళ్ళు పంచాయతి పెడ్తున్నారు.

(ఈ సమయంలో అధికార పక్ష సభ్యులు అభ్యంతరం తెలిపారు)

అప్పట్లో నేను చిన్నగా ఉన్నప్పుడు ఉళ్ళల్లో పేర్లు రాసే వాళ్ళు, గోడల మీద రాసేది ఓ స్త్రీ రేపు రా. ఇవాళ వాళ్ళ పరిపాలన అట్లానే ఉన్నది. ఏది అడిగినా ఓ స్త్రీ రేపు రా. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తారంట. వాళ్ళకి ప్లాన్ ఉందో, లేదో కానీ 40% బడ్జెట్ చూసిన తరువాత ప్రజలకు మాత్రం అర్థమయ్యింది. మొత్తానికి అర్థమైపోయింది. 1కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారు. ఖచ్చితంగా నెలకు రూ.2,500 ఇవ్వాలని కోరుతున్నాను. 18సంవత్సరాలు నిండిన ఆడబిడ్డల కోసం 10 వేల కోట్లు అంచనాలు సవరించి కేటాయించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, బంగారం అన్నారు, మరి లంకె బిందెలు దొరికిన తరువాత ఇస్తారా, ఎప్పుడిస్తారో చూడాలి. చూద్దాం అధ్యక్షా. క్లోసర్ కిట్ ఎగిరిపోయింది. న్యూట్రిషన్ కిట్ ఆగిపోయింది, సియం బ్రెక్‌ఫాస్ట్ రద్దు అయింది, మాతా శిశువులకు మంచి జరిగే మంచి పథకాలను రద్దు చేశారు. బతుకమ్మ చీరలు బంద్, రంజాన్ తోఫా బంద్, క్రిస్‌మస్ కార్యక్రమం బంద్, ఆఖరికి ఆశాలు, అంగన్‌వాడీలు మీరు కూడా వారిని రెప్రజెంట్ చేశారు. 18,000 జీతం ఇస్తామని మేనిఫెస్టో ఛైర్‌మెన్ గారు పెట్టారు. వాళ్ళకు కూడా ఇవ్వలేదు. వారికి ఒక 500 కోట్లు కేటాయించండి.

అధ్యక్షా, మొత్తం చెప్పాలంటే ఇంకా చాలా ఉన్నాయి. క్రైమ్ రేట్ పెరిగిపోతుందని హైదరాబాద్‌లో 40% పెరిగిందని, సైబరాబాద్‌లో 64% పెరిగిందని స్వయంగా డిజిపి గారే చెప్తున్నారు. చాలా చాలా జరుగుతున్నాయి. ప్రోటోకాల్ వయోలేషన్స్ వంటివి చెప్తూ పోతే ఇంకా చాలా ఉంటాయి. క్రైమ్ రేట్ ఎట్లా ఉందంటే, పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందంటే మా హరీష్‌రావు గారి మీద ఒక కాంగ్రెస్ నాయకుడు పెట్రోల్ పోసి చంపేస్తా అంటాడు. కానీ చర్యలుండవు, కేసులు కావు. కానీ మా మీద మాత్రం చిన్న చిన్న వాటికి కేసులు, జైళ్ళు. ఏమి ఫర్వాలేదు.

ఉద్యోగులు.., మీరు కూడా మాట్లాడుతుంటారు సార్, ఉద్యోగులు మీ దగ్గరకు కూడా వచ్చారు, మీరే చెప్పారు కొత్త పీఆర్‌సీ ఇస్తాం, డిఏలు ఇస్తామన్నారు. మహాప్రభో అని వేడుకుంటే ఐదు డిఏలలో ఒకటి ఇచ్చారు. ఇప్పుడు

ఉద్యోగులు కొత్త నిర్వచనం చెబుతున్నారు. ఐ.ఆర్ అంటే ఇప్పట్లో రాదు, డి.ఏ అంటే దయచేసి అడగవద్దు, పిఆర్‌సి అంటే పనికి రాని చర్చలు, ఈ రోజు పరిస్థితి అట్లా అయిపోయింది. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ తెస్తామన్నారు, ఎప్పుడు తెస్తారో చెప్పాలని చెప్పి నేను కోరుతున్నాను.

అధ్యక్షా, చాలా మంది బెటాలియన్ పోలీసు వాళ్ళను ఏక్ పోలీస్ అడిగినందుకు వాళ్ళ మీద కేసులు పెట్టి పది మందిని సస్పెండ్ చేశారు. వ్యవసాయ విస్తరణ అధికారులను సస్పెండ్ చేశారు. ప్రజాపాలన అంటారు, వీళ్ళు చెప్పేది ఎట్లా ఉందంటే, ప్రజాపాలన ఎట్లా ఉందంటే వీళ్ళు చేసేది mohabbat ki dukaan, nafrat ka naya baazaar (the shop of love, the new market of hatred) ఇందిరమ్మ రాజ్యం అంటే ఏంటో అనుకున్నాము, ఎమర్జెన్సీ రోజులు తిరిగి తీసుకొచ్చారు.

ప్రజాపాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఎంత ఉందంటే ఇప్పుడే నేను చెప్పాను, నేతి బీరకాయలో నెయ్యి అంత ఉన్నది. మొన్న ఒక పెద్ద మనిషి నాంపల్లి స్టేషన్‌లో దిగాడు. దిగి ఆటో ఎక్కాడు, బెస్ట్ హోటల్‌కి తీసుకొనిపొమ్మనాడు. పాపం ఆటో ఆయన తీసుకొని వెళ్ళాడు. తీసుకుపోతే భోజనం చేశాడు, భోజనం చేస్తే భోజనం మాత్రం చెత్తగా ఉందంట. ఆయన వెళ్ళి నువ్వు బెస్ట్ హోటల్‌కి తీసుకుపొమ్మంటే ఫుడ్ ఇంత వరస్ట్‌గా ఉంది ఎంటి అని అడిగిండంట. సార్, నువ్వు బెస్ట్ హోటల్‌కి తీసుకుపోమ్మనావు కానీ హోటల్ పేరు అడగలేదు కదా, హోటల్ పేరు బెస్ట్ అని అన్నాడంట. మీది కూడా అట్లానే ఉన్నది. ఇంటి పేరేమో కస్తూరీ వారు, ఇల్లంతా గబ్బిలాల కంపు అన్నట్టు, పేరేమో ప్రజాపాలన, చేసేది మాత్రం ప్రజా పీడన.

ఆర్టీసీ కార్మికులు.., మా ప్రభాకర్ అన్నను, మా మిత్రుడు, మా పెద్దన్న వారిని కోరుతున్నాను, 'అపాయింటెడ్ డే ప్రకటించండి', 'అపాయింటెడ్ డే ప్రకటించండి', 'అపాయింటెడ్ డే ప్రకటించండి' దయచేసి వారిని కాపాడండి. వారు ఎదురుచూస్తున్నారు, వారందరూ కూడా అడుగుతున్నారు. ఆటో డ్రైవర్లు 30 మంది ఆత్మహత్య చేసుకున్నారు. వారిని కాపాడండి. పల్లెల్లో.., నిన్ననే సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల గురించి హరీష్ రావు గారు అడిగారు.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- బెల్..,

కె. తారక రామారావు:- అయిపోతుంది సార్.., పల్లెల్లో పెండింగ్ బిల్లుల్ల వల్ల మొత్తం పారిశుద్ధ్యం ఎక్కడికక్కడ పడకేసింది. దయచేసి కోటి రూపాయల వరకు ఉన్న చిన్న చిన్న కాంట్రాక్టర్ల బిల్లుల్లు రిలీజ్ చేయండి. మేము కోటి రూపాయలు వరకు ఉన్న చిన్న చిన్న కాంట్రాక్టర్ల బిల్లులు మార్చి 31, లోపు ప్రతి సంవత్సరం రిలీజ్ చేసేది. దయచేసి మీరు కూడా రిలీజ్ చేయాలని కోరుతున్నాను. ఆ సర్పంచులందరూ ఆందోళన చేస్తున్నారు. వారి కోసం దయచేసి మీరు స్పందించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఆనాడు పెద్దలు సిద్దరామయ్య గారు వచ్చి బీసీ డిక్లరేషన్ చేశారు. రూ. 20 వేల కోట్ల బడ్జెట్ పెడ్తామన్నారు. కానీ రెండు బడ్జెట్‌లు కలిపితే కూడారూ.20వేల కోట్లు కాలేదు. దయచేసి బడ్జెట్‌ను సవరించి రూ.20వేల కోట్లు కేటాయించండి. మీరే తీసుకొస్తామని చెప్పిన బీసీ సబ్‌ప్లాన్‌ను మీరే తీసుకురావాలని కోరుతున్నాను.

అట్లాగే గౌడన్నలకు సంబంధించి వైన్ షాపుల్లో 25% రిజర్వేషన్లు చేస్తామన్నారు. చేయండి. దళితుల విషయంలో, గిరిజనుల విషయంలో మీరే చెప్పారు, కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు క్రింద రూ. 10లక్షలు ఇస్తున్నారు, మేము 12లక్షలు ఇస్తామన్నారు, ఇవ్వాలని నేను కోరుతున్నాను. అంచనాలు సవరించి ఒక రూ.10వేల కోట్లు కేటాయించాలని నేను కోరుతున్నాను.

అదే విధంగా, గిరిజనులకు సంబంధించి వాళ్ళకు కుటుంబానికి రూ.12లక్షలు ఇస్తామన్నారు. 12లక్షలు ఇవ్వాలని కోరుతున్నాను. అంచనాలు సవరించి ఒక 5వేల కోట్లు కేటాయించాలని నేను కోరుతున్నాను. మైనారిటి సబ్ ప్లాన్ తెస్తామన్నారు, తెమ్మని కోరుతున్నాను. గత సంవత్సరం రూ.3వేల కోట్లు బడ్జెట్ పెట్టారు కానీ, వెయ్యి కోట్లే ఖర్చు అయింది. దయచేసి వారికి కేటాయించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇవాళ ఒకటే ఒక మాట చెప్పి నేను ముగిస్తాను. ఇవాళ రాష్ట్రమంతా ఏమనుకుంటున్నారంటే రెండు రోజుల్లో రంజాన్ ఉన్నది, అందుకే చెబుతున్నాను. ఉర్దూ కూడా నాకు చాలా

ఇష్టమైన లాంగ్వేజ్ సార్. రాష్ట్రమంతా ఒకటే అనుకుంటున్నారు. Sirf zubaan pe the jhoote waade, dil me the saare ghalat iraade, Congress ko tha sirf kursi se pyaar, Telangana ki mitti se yeh kaesi ghaddaari? Waado ke dhoke bas yaadon me kho gae, aur awaam ke armaan khwaab ban ke reh gae (False promises were there only on the tongue, all wrong intentions were there in the heart, Congress had love only for the Chair, how is this treachery with the soil of Telangana? Deceptions of the promises were lost only in the memories and the hopes of the public remained only as dreams.) తెలంగాణ అంటే అధ్యక్షా, మోహబ్బత్ కా మకాన్ (the home of love.)

SRI PONNAM PRABHAKAR:- Sir, we also know Hindi and Urdu to a certain extent. The leaders of the Congress are not traitors. Your saying is not right, you have to say sorry. You have learnt the same since last two or three days. Don't make the Congress as traitors. అధ్యక్షా, 2014 మేనిఫెస్టో . ఇప్పటి దాకా కాంగ్రెస్‌కు సంబంధించిన అనేక పదిహేను నెలల అంశాల మీద చెప్పారు. పదిహేను నెలల పరిపాలనకు సంబంధించి అంశాలు చెప్పారు. అధ్యక్షా, 2014 మొట్టమొదటి ముందు మాటనే (ఈ సమయంలో సభకు ఒక పుస్తకాన్ని చూపించారు) ఆంధ్ర వలసవాదుల పరిపాలనలో విధ్వంసమైన తెలంగాణ అని చెప్పి మొట్టమొదటి 7వ పేజీలో ..., ఈ కాపీని వారికి పంపించాలని అధ్యక్షా. పరిపాలనలో ప్రజా సంఘాల ఏర్పాటు జరగలేదు.

(బీఆర్ఎస్ సభ్యులు వారికి మైకు ఇవ్వాలని కోరారు)

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- కంక్లూడ్ చేయండి

కె.తారక రామారావు:- వారు డిస్టర్బ్ చేయకపోతే ఈ పాటికి అయిపోయేది సార్. నేను ఒక్కటే చివరిగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. మొన్న కేంద్ర బడ్జెట్ చూసినా, ఇప్పుడు రాష్ట్ర బడ్జెట్ చూసినా తెలంగాణ ప్రజలకు ఒకటి అర్థమయ్యింది. రెండు ఢిల్లీ పార్టీలు తెలంగాణకు సవతి తల్లులే అన్నది అర్థమైపోయింది. ఖచ్చితంగా మా నాయకుడు చెప్పినట్టుగా ఎన్ని తిట్లన్నా తింటాం, ముఖ్యమంత్రి గారు ఎంత దూషించినా పడతాం, మంత్రులు మమ్మల్ని ఎంత దూషించినా దీవెనలుగా తీసుకుంటాం. జైళ్ళకు భయపడం, కేసులకు భయపడం, మీ ఛార్ సౌ బీస్ హామీల విషయంలో అడుగుతానే ఉంటాం. జై తెలంగాణ, జై కేసీఆర్!

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- ధన్యవాదాలు అధ్యక్షా. ఇప్పటి వరకు కేటిఆర్ గారు కేంద్ర ప్రభుత్వం మీద చాలా అక్కసు గక్కుతూ అనేకమైన ఆరోపణలు చేయడం చాలా బాధకరం.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, వారి ప్రసంగంలో, సరే ఇవన్నీ అంశాల గురించి ప్రస్తావించకుండా నేను ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గానికి సంబంధించిన ఒక అంశం మీద మాట్లాడారు. గతంలో .., గౌరవెల్లి బాధ్యత నాదే సార్, అది కేసీఆర్ గారు వచ్చి చేస్తామన్నారు. ఇప్పటికీ గౌరవెల్లి కాలేదు. అప్పుడు హరీష్ రావు గారు నీటిపారుదల శాఖా మంత్రిగా ఉన్నారు. నేను ఎక్కువ సేపు చెప్పను. ఎందుకంటే నియోజకవర్గ ప్రజలకు తప్పుడు సమాచారం వెళ్ళవద్దని, అప్పుడే పూర్తి అవుతుందనే పరిస్థితి ఉండవద్దని, నిర్వాసితులకు సంబంధించిన అంశం మీద కూడా ఎట్లెట్ల అర్ధరాత్రి కొట్టారో మీకు చూపించే ప్రయత్నం చేస్తున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి (బీజేపీ ఫ్లోర్ లీడర్):- ధన్యవాదాలు అధ్యక్షా, ఈ రోజు అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడే అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇప్పటి వరకు కేటీఆర్ గారు అనేకమైన ఆరోపణలు కేంద్ర ప్రభుత్వం మీద చేయడం చాలా బాధాకరం. వారు అధికారంలో ఉన్న పది సంవత్సరాలు అనేకమైన నిధులు కేంద్రం నుంచి తెచ్చుకొని లక్షలాది కోట్ల రూపాయల అభివృద్ధి చేసిన తరువాత కూడా కేంద్ర ప్రభుత్వం ఏమి చేయనట్లుగా, మరి యూనివర్శిటీనే రానట్లుగా చెబుతున్నారు.

వారి నియోజకవర్గం గజ్వేల్‌లో హార్టికల్చర్ యూనివర్శిటీ వచ్చిన మాట వాస్తవం కాదా. ములుగులో ట్రైబల్ యూనివర్శిటీ రావడం వారు చూడడం లేదా. All India Institute of Medical Sciences ఢిల్లీ తరువాత అంత గొప్ప ఇన్సిస్ట్యూషన్ బీబీనగర్‌లో మనం కట్టుకుంటున్న మాట వాస్తవం కాదా అధ్యక్షా? సనత్‌నగర్‌లో ఇఎస్ఐ హాస్పటల్

మనం కట్టుకున్న మాట వాస్తవం కాదా? ఎన్‌టిపిసి 800 మెగావాట్ల స్టేషన్‌ను రూ. 6200 కోట్లతో, పసుపు బోర్డు గానీ వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసినప్పటికీ ఈ రకమైన నింద వేయడం చాలా బాధాకరం. అంతేకాదు, ఈ రోజు తెలంగాణ ప్రజానికానికి చాలా స్పష్టంగా ఒక అంశం అర్థమైంది. టీఆర్ఎస్ ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అడుగుజాడల్లో, యుపిఏలో జాయిన్ కావాలనే ఉద్దేశంతో వారేస్తున్న అడుగులు ప్రజలు గమనిస్తున్నారు. ఎందుకంటే మొన్న జరిగిన ఒక అంశం. డీ-లిమిటేషన్ పేరు మీద కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోయినప్పటికీ డీ-లిమిటేషన్ సమస్యలు ఉన్నట్లుగా లేవనెత్తి, ఎందుకంటే తమిళనాడులో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు వస్తున్నాయి. అక్కడ ప్రభుత్వం మీద తీవ్రమైన వ్యతిరేకత ఉంది కాబట్టి, దాన్ని కప్పిపుచ్చుకోవడానికి యుపిఏ భాగస్వామి అయినటువంటి డియంకే దుకాణం పెట్టుకున్నది. యుపిఏలో ఉన్నారు కాబట్టి, యుపిఏ మీద ఒత్తిడి తీసుకొస్తే కాంగ్రెస్ పార్టీ గత్యంతరం లేక వెళ్ళి ఉండవచ్చు. కానీ టిఆర్ఎస్ ఎందుకు వెళ్ళింది? యుపిఏ భాగస్వాములు కాదు కదా? అయినా కూడా వెళ్ళారు, ఎందుకంటే దానికి ముందే ఇక్కడ హరీష్ రావు గారు ముఖ్యమంత్రి గారితో మంతనాలు జరిపారు. దానికి ఎంఐఎం బీజం వేసింది. మరి వీరు కలిసిన వెంటనే వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు, మాజీ మంత్రివర్యులు మద్రాస్ వెళ్ళారు.

5.10 సా. వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటిఆర్ గారు మద్రాస్ వెళ్లి వారు మీటింగ్ ఏర్పాటు చేసుకొని మంతనాలు చేసుకున్న తరువాత వారి యాటిట్యూడ్‌లో ఎంత మార్పు వచ్చిందో మనం గమనిస్తూనే ఉన్నాము. ఎందుకంటే ఈ మూడు పార్టీలు కూడా కుటుంబ పార్టీలు. అక్కడ డీఎమ్‌కే గానీ, కాంగ్రెస్ పార్టీ , టీఆర్ఎస్ పార్టీ గానీ వీరంతా బేసికల్లీ భారతీయ జనతాపార్టీకి వ్యతిరేకమైన పార్టీలు కాబట్టి భారతీయ జనాతాపార్టీ ఇక్కడ ఎదుగుతుంటే, అభివృద్ధి చెందుతుంటే అడ్డుకునే భాగంలో ఒక దుకాణాన్ని వేసుకొని డీలిమిటేషన్ పేరు మీద వీరంతా ఒక ప్యానల్ ఏర్పాటు చేసుకునే ప్రయత్నం చేస్తున్నారనే విషయాన్ని ప్రజలు కూడా గమనిస్తున్నారనే విషయం మీకు తెలియజేస్తున్నాను. ఒక ఎజెండా పెట్టుకొని వీరందరు కలిసి భారతీయ జనాతాపార్టీని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న విషయం ప్రజలు గమిస్తున్నారనే విషయం తెలియజేస్తూ నేను డీ-లిమిటేషన్ అంశంలోకి వస్తున్నాను.

ప్రజలకు భరోసా ఇవ్వవలసిన బడ్జెట్ ఇది. కానీ పాలకులే భయపడుతున్నటువంటి బడ్జెట్ ఇది. ఎందుకంటే ప్రజా సమస్యలను పరిష్కరించి ప్రజలకు భరోసా కల్పించవలసిన ఒక ఆర్థిక హామీ పత్రం బడ్జెట్. కానీ ఈ రోజు స్వయంగా ముఖ్యమంత్రి గారే భయపడే పరిస్థితి ఉందంటే మన భట్టి విక్రమార్కగారు ఏరకమైన బడ్జెట్ ప్రవేశపెట్టారో మనకు చాలా స్పష్టంగా కనపడుతుంది. ఎందుకంటే మీరు ఒకసారి చూసినట్లయితే తెలంగాణ రాష్ట్రం అప్పులలో కూరుకుపోయింది. ఉద్యోగుల వేతనాలకు అప్పులు చేయాల్సి వస్తోంది. కొత్తగా అప్పులు పుట్టడం లేదు. అప్పులు పుట్టడం కష్టంగా ఉంది. ఈ అప్పుల క్యాన్సర్ ఎన్నాళ్లు బయటపెట్టకుండా కప్పిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి గారే స్వయంగా చెప్పిన పరిస్థితి మనం గమనించాలి. ఎందుకంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ముఖ్యమంత్రి గారిని భయపెడుతున్నట్లు చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై మాట్లాడిన తీరును బట్టి చూస్తే కొన్ని సంక్షేమ కార్యక్రమాలను ఎత్తివేసే కార్యక్రమం ప్రభుత్వం తీసుకుంటుందనే చర్చ ప్రజలల్లో జరుగుతోంది. ఇప్పటివరకు మొదలు కానటువంటి సంక్షేమ కార్యక్రమాలను చూస్తుంటే ప్రభుత్వం తీసుకున్న అనేక సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం మంగళం పాడబోతుందని ప్రజల్లో ఒక చర్చ వచ్చింది. మహాలక్ష్మి పథకం ఇంకా మొదలు పెట్టలేదు, మహిళలకు 2500 రూపాయల సాయం అనే అంశాన్ని ఈ ప్రభుత్వం ఎక్కడ ఎత్తివేస్తదో దాన్ని ఎక్కడ దాటవేస్తదోనని ప్రజలు భయపడుతున్నారు.

రైతుభరోసా పేరు మీద ప్రభుత్వం ఇచ్చిన మూడు హామీలలో ఇంకా రెండు హామీల జోలికే మనం వెళ్లలేదు. కానీ రైతులకు గానీ, రైతుకూలీలకు గానీ కావలసిని బడ్జెట్ నిధులను కేటాయించకపోవడం ప్రజలు గమనిస్తున్నారు. అంతేకాదు ఇందిరమ్మ ఇళ్లను ఇప్పటివరకు ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం కేటాయించిన నిధులు ఏరకంగా సరిపోయేలా లేవు. యువ వికాసం, విద్యార్థులకు ఐదు లక్షల భరోసా కార్డు నిధులైతే

ఇప్పటివరకు సమకూర్చుకోలేపోయాము. చేయూత విషయంలో పెన్షన్ల పంపిణీకి నిధులు ఎక్కడున్నాయో అర్థం కావడం లేదు. నిరుద్యోగ భృతి, పది పంటలకు బోనస్ అనే విషయాలను బడ్జెట్‌లో ఎక్కడా కూడా చర్చించలేదు. అభయహస్తం వంటి పథకాలు రెండవ బడ్జెట్‌లో కూడా ప్రస్తావన తేకపోవడం, ఆటో డ్రైవర్లకు రూ.12,000 ఇస్తామన్న హామీని కాంగ్రెస్‌ప్రభుత్వం విస్మరించిన విషయాన్ని నేను గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇప్పుడే ముఖ్యమంత్రిగారు చెప్పారు.. ఉపర్ పేర్వానీ అందర్ పరేషానీ అని అన్నారు. ఈ విధంగా ఉన్నప్పుడు మీరు ఎందుకు హామీలను ఇచ్చారు? మీకు ఈ విషయం తెలియక ఇచ్చారా లేక మీరిచ్చిన హామీలను ఎగ్గొట్టడానికి ఈవూట మాట్లాడుతున్నారా? అని ప్రజలలో ఒక భయాందోళన ఏర్పడుతోందని మీద్వారా తెలియజేస్తున్నాను. ఎందుకంటే రాష్ట్రప్రభుత్వానికి ప్రతినెలా 18 వేలకోట్ల రూపాయల నుండి, 18వేల 500 కోట్ల ఆదాయం వస్తోందని, అందులో ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలకు, పెన్షన్ల కోసం 6 వేల 500 కోట్ల రూపాయలను కేటాయిస్తున్నట్లు, 6వేల 500కోట్ల రూపాయలను బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు తీర్చడానికి వినియోగిస్తున్నట్లు, దాంతో ప్రభుత్వానికికేవలం 5వేల 500కోట్ల రూపాయలు మాత్రమే మిగులుతున్నాయని చెప్పారు. ఇవన్నీ కూడా ఎఫ్ఆర్‌బిఎమ్ పరిధిలోని అంశాలు. ఎఫ్ఆర్‌బిఎమ్ పరిధిలో లేని అంశాలను ఇంకా మనం చర్చించలేదు. వాటిమీద అనేక అంశాలున్నాయి. ముఖ్యమంత్రిగారు ప్రతినెల కొన్ని వేల కోట్ల రూపాయలు అవసరం పడుతాయని చెప్పడం జరిగింది. ఒకనెల ఆశావర్కర్లకు, ఒక నెల అంగన్‌వాడి టీచర్లకు జీతాలు ఆపుతున్నామని చెప్పారు. లేదంటే షాదిముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలను పెండింగ్‌లో పెడుతామని అన్నారు. ఒక నెల ఇంటి కిరాయి ఇచ్చేసి , పాలవాడికి, స్కూల్ ఫీజు ఆపినట్లు ఇలా రొటేషన్ పని అవుతుందని చెప్పారు. సీఎంగారి మాటల్లో చెప్పాలంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నిజంగానే ఉపర్ పేర్వానీ, అందర్ పరేషాని అన్నట్లు కనపడుతోంది. ఇదంతా చూస్తుంటే గతంలో ఒక సినిమా గుర్తుకు వస్తుంది. అప్పుల అప్పారావు సినిమా మాదిరిగా ఈరకంగా ఈ రాష్ట్రాన్ని రొటేషన్ చేయడానికి అప్పుల అప్పారావుగా ముఖ్యమంత్రి గారు చేస్తున్నట్లు కనపడుతుంది. దీనికి కారణం మొదటి ముద్దాయి టీఆర్ఎస్ ప్రభుత్వమే. మొదటి ముద్దాయిగా గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అరాచకాలు, విధ్వంసాల కారణంగా లక్షల కోట్ల రూపాయల అప్పు వచ్చింది. కాబట్టి మొదటి ముద్దాయి బీఆర్ఎస్ ప్రభుత్వమైతే, ఈ రోజు అదే బాటలో నడుస్తున్న రెండవ ముద్దాయి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రెండవ ముద్దాయి అని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సోదరులు మహేశ్వర్ రెడ్డి గారికి చెబుతున్నాను. పది సంవత్సరాల కాలం పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారిని మొదటి ముద్దాయి అన్నారు. పది సంవత్సరాల పాటు బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది, మరి ఎపరైతరు అధ్యక్షా? ముద్దాయికి సంబంధించిన అంశలో నెక్స్ట్ ముద్దాయి బీజేపి ప్రభుత్వమే వస్తుంది. మా ప్రభుత్వం ప్రయాణం ఇప్పుడేమొదలు పెట్టాము కాబట్టి ఆ ప్రయాణానికి సంబంధించి వారు ఇప్పుడే ఫలితం తీసుకొచ్చే విధంగా మాట్లాడుతున్నారు. దయచేసి నేను మహేశ్వర్ రెడ్డిగారిని కోరుతున్నాను. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం చేయాల్సింది, మన బాధ్యతలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమానికి సంబంధించి అభివృద్ధి విషయంలో వారు ఏదో చేస్తున్నామని చెబుతున్నారు. బాధ్యతపరంగా కచ్చితంగా చెయాల్సిందే. తెలంగాణ రాష్ట్రం కూడా భారతదేశంలోనే ఉంది. కాబట్టికేంద్ర ప్రభుత్వంబడ్జెట్ పెట్టే సమయంలో తెలంగాణను దృష్టిలో పెట్టుకోవాలి, కానీ వారు పెట్టుకోకుండా స్కీమ్స్ అన్ని వేరే రాష్ట్రాలకు ఇస్తూ మా తెలంగాణకు ఏదో చేస్తున్నట్లు చెబుతున్నారు. ఇంతకుముందే మేము చెప్పాము బీఆర్ఎస్ పార్టీ సభ్యులు కూడా చెప్పారు రూపాయి పోతే 40 పైసలు వాపసు వస్తున్నాయని. అట్లాంటి సందర్భాలను దృష్టిలో పెట్టుకొని మీరు కేంద్రంలో ఉన్న నాయకత్వాన్ని ఒప్పించి మెప్పించి ఈ పథకాలకు సంబంధించి ప్రత్యేకంగా తీసుకొచ్చిన కార్యక్రమాలు ఏమైనా ఉన్నాయా అని గౌరవ సభ్యులను అడుగుతున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు ఇంటర్‌పీన్ అయి సబ్జెక్ట్ డీవియేట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఏరకంగా కేంద్రప్రభుత్వం ముద్దాయి అయితదో తెలియజేయాలి. కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు ఈ రాష్ట్రప్రభుత్వానికి ఇచ్చాక కూడా ఇంకా కేంద్రప్రభుత్వాన్ని నిందించే ప్రయత్నం చేస్తున్నారు. నేనొక్కటే అడుగుతున్నాను. గతంలో యూపీఏ ప్రభుత్వం కూడా అధికారంలో ఉంది కదా, అప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎంత డబ్బు ఇచ్చారో దాని మీద చర్చ పెట్టండి. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు, గౌరవ మంత్రిగారు చెబుతున్నారు డెవల్యూషన్ ఫండ్స్ గతంలో 32శాతం ఉన్న ఫండ్స్ ఇప్పుడు 42శాతం ఉందని. అంటే పదిశాతం వాటా పెంచి కేంద్రం ఇస్తున్న మాట వాస్తవం కాదా? డెవల్యూషన్ ఫండ్స్ పెంచిన తరువాత కూడా ఈ రకంగా మాట్లాడడం సమంజసమా ? గతంలో ఉత్తరప్రదేశ్‌కు వాళ్ల జిడిపి మీద టూ టైమ్స్ ఎక్కువ ఇస్తున్నారు, మహారాష్ట్రకు టూ టైమ్స్ ఇస్తున్నారని అంటున్నారు కదా, అసలు బీమారు తీసుకువచ్చింది ఎవరు? రాజీవ్‌గాంధీ గారు కదా ? బీమారు అంటే ఏంది అసలు? బీహార్, మధ్యప్రదేశ్,రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ (BIMARU).. నాలుగు రాష్ట్రాలకు గతంలో ఎకనమికల్‌గా వెనుకబడ్డ రాష్ట్రాలు కాబట్టి ఈ నాలుగు రాష్ట్రాలు అభివృద్ధి చేయాలనే ఉద్ధేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉత్తర భారతదేశంలో ఈ బీమారు కార్యక్రమం తీసుకొచ్చి ఆ రాష్ట్రాలకు లక్షల కోట్ల రూపాయలను ఇచ్చి వారిని ఎకనమికల్‌గా స్ట్రెంగ్తెన్ చేసింది మీ ప్రభుత్వమా కాదా అని అడుగుతున్నాను? అదేవిధంగా డీలిమిటేషన్ మీద మీ రాహుల్‌గాంధీ గారి స్టాండ్ ఏందని అడుగుతున్నాను. ఇప్పటివరకు మీ రాహుల్‌గాంధీ గారు అపోజిషన్ లీడర్‌గా మీ స్టాండ్ ఏంటో చెప్పలేదు. ఈరోజు మీరు ఇక్కడ మాట్లాడుతున్నారు.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- ముఖ్యమంత్రిగారు రెజల్యూషన్ పెట్టినప్పుడు సమిష్టిగా రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి పొలిటికల్‌గా ప్రాతినిధ్యం విషయంలో మహేశ్వర్ రెడ్డి గారి స్టాండ్ ఏంది? మొట్ట మొదట మనం ఇక్కడ జాతీయ స్థాయిలో మాట్లాడుదాం. బీజేపి డీలిమిటేషన్‌కు సంబంధించిన అంశం విషయంలో కేంద్రం తీసుకున్న నిర్ణయంలో మన రాష్ట్ర రాజకీయానికి సంబంధించిన ప్రాతినిధ్యం అంశంలో ఈ రాష్ట్రానికి సంబంధించిన బీజేపి స్టాండ్ ఏమిటో చెప్పమనండి. మనమందరం కలిసి మా రాహుల్‌గాంధీ గారిని కలుద్దాం, వద్దని అనడం లేదు. ఎందుకంటే రాష్ట్రప్రయోజనాలకు సంబంధించి ఆయన కూడా సానుకూలంగా స్పందిస్తారు. కానీ ఈ రాష్ట్రరాజకీయంలో మీ బీజేపి స్టాండ్ ఏంటో చెప్పండి? మాకు చెప్పకున్నా కనీసం బీఆర్ఎస్ పార్టీ సభ్యులకైనా చెప్పండి.

5.20 సా. **శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :-** శ్రీధర్‌బాబు గారు నిమిషానికి ఒకసారి లేచి మా స్టాండ్ చెప్పమంటే ఎట్లా అధ్యక్షా? మా స్టాండ్ చాలా స్పష్టంగా ఉన్నది. ఇప్పటివరకు విదివిధానాలు రూపకల్పన చేయలేదు. ఇప్పటి వరకు ఆ అంశంలో ఎలాంటి initiative తీసుకోలేదు. కేవలం మీరు ఈరోజు యుపిఏలో భాగస్వామ్యం అయినటువంటి డిఎంకె రెస్క్యూ కొరకు వెళ్లేసి ఏదో ఒక దుకాణం పెట్టుకొని ఈరోజు మీరు మాట్లాడుకుంటున్నారు కదా. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి initiative తీసుకోలేదు. ఇది చాలా స్పష్టం. రూపకల్పన, విధివిధానాలు జరిగినాకా చర్చిద్దాం. కేవలం ఈరోజు మీరు మాకు అవకాశం ఇవ్వకుండా అసెంబ్లీలో ఒక రిజల్యూషన్ తీసేసుకొని చర్చకు కూడా అవకాశం ఇవ్వకుండా మీరు ఈ రకంగా బుల్డోజ్ చేసి మళ్లీ మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి ఇది మంచి పద్ధతి కాదని మంత్రివర్యులు శ్రీధర్‌బాబు గారికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేను ఈరోజు కాగ్ చెప్పిన రిపోర్ట్‌ని ప్రస్తావిస్తున్నాను. 30 శాతం వడ్డీలు కట్టడానికే బడ్జెట్ నిధులు కేటాయించింది అంటే, ఈరోజు మన రాష్ట్రం ఏ పరిస్థితిలో ఉందో మనకు అర్థం అవుతుంది. బడ్జెటేతర రుణాల మీద వడ్డీ కోసమే మనం 30 శాతం బడ్జెట్ అవుంట్ కేటాయిస్తున్నామంటే మన రాష్ట్రం ఏ పరిస్థితిలో ఉందో చాలా స్పష్టం అవుతా ఉంది. గత ప్రభుత్వంలో అనేకమైనటువంటి కార్పొరేషన్ల ద్వారా 11 శాతం, 11.5 శాతం వరకు కూడా వడ్డీలకు తీసుకువచ్చినటువంటి పరిస్థితులు మనం చూశాం. 11 శాతం, 11.5 శాతం వడ్డీలకు తీసుకువస్తే, అప్పుడు పిసిసి

అధ్యక్షులుగా ఉన్నటువంటి, ప్రస్తుత ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి గౌరవ రేవంత్ రెడ్డి గారు అన్నారు. దీంట్లో అనేకమైనటువంటి అవినీతి ఉన్నది. విదేశాల్లో అయితే ఉరి తీస్తారని అన్నారు.. మరి వారు ముఖ్యమంత్రి అయినారు. ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ముఖ్యమంత్రి అయిన తరువాత దానిమీద ఇప్పటివరకు వైట్ పేపర్ రిలీజ్ చేయలేదు. ఎలాంటి చర్యల తీసుకోబోతున్నారు? మీరు కూడా అదేబాటలో ఎందుకు నడుస్తున్నారు? మీరు కూడా ఈరోజు అదేరకంగా వడ్డీలు తీసుకువచ్చి, ఎఫ్ఆర్బిఎం పరిధిలో లేనటువంటి రకరకాల కార్పొరేషన్ లోన్స్, స్పెషల్ పర్పస్ వెహికిల్స్ పేరుమీద మీరు తీసుకువచ్చేటువంటి లోన్స్ గానీ అత్యధిక వడ్డీలకు తీసుకువస్తున్నారు. ఈ గడచిన 15 నెలల్లో దాదాపు రూ. 1,63,000 కోట్లు బుణాలుగా తీసుకువచ్చారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత మొన్న మంగళవారం కూడా వీరు వెళ్లి రూ. 1500 కోట్లు తెచ్చుకున్నారు. ఈ రకంగా బాండ్ల రూపంలో తీసుకువచ్చిన రూ.6,500కోట్లతో కలిపి మొత్తంగా రూ. 1,63,000 కోట్లు. తెలంగాణ రైజింగ్, రైజింగ్ అని చెబుతా ఉంటే దేంట్లనో రైజింగ్ అని అనుకున్నాం గానీ, ఈరోజు అప్పులు తీసుకురావడంలో రైజింగ్ అనేది చాలా స్పష్టం అవుతున్నది, ప్రజలు కూడా గమనిస్తున్నారు.

2014లో ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన మాట నేను చెబుతున్నాను. ఆరోజు మిగులు, ధనిక రాష్ట్రంగా ఉన్నటువంటి తెలంగాణ ఈరోజు ఎందుకని లక్షల కోట్లు అప్పులపాలు అయిందో. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలా? అది కాళేశ్వరమా? మిషన్ భగీరథనా, మిషన్ కాకతీయనా. ఏదీ ఏమైనప్పటికీ వారు చేసినటువంటి లక్షల కోట్ల రూపాయల విధ్వంసం వల్ల, వారు తీసుకున్నటువంటి అనేకమైన నిర్ణయాల వల్ల అప్పుల కుప్పగా మారింది. దానిని గాడిలో పెట్టాల్సినటువంటి ఈ ప్రభుత్వం కూడా అదే తోవలో నడవటం బాధాకరం.

తెలువక చేసేటువంటి తప్పు కాదు. వీరికి ఇప్పుడు తెలుసు. ఎందుకంటే, ఏ రకంగా ఈ రాష్ట్రంలో అప్పులున్నాయని తెలిసి తీసుకున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలు. ఇలా అన్ని తెలిసి తీసుకున్నటువంటి మేనిఫెస్టోనే కదా అధ్యక్షా. అప్పుడు పిసిసి అధ్యక్షుడిగా ఉన్నటువంటి రేవంత్ రెడ్డి గారు గానివ్వండి. మేనిఫెస్టో రచించిన శ్రీధర్‌బాబు గానివ్వండి. మాజీ పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి గానివ్వండి. వీళ్లందరు కూడా అనేక సందర్భాల్లో రూ. 5,50,000 కోట్లు అప్పుజేశారని, రూ. 5,50,000 కోట్లు అప్పుజేశారని పదే పదే గత ప్రభుత్వం మీద అధికారంలో లేనప్పుడు చెప్పినటువంటి ఈ అనేకమైన ఆరోపణలు అధికారంలోకి వచ్చిన తరువాత ఇంత అప్పుల కుప్పగా ఉందని మాకు తెలవదని చెప్పడం ఎంతవరకు సమంజసమని అడుగుతా ఉన్నాను.

అంటే, అప్పులున్నాయని తెలిసీ ఏదో ఒక రకంగా అధికారంలోకి రావాలి కాబట్టి, అప్పులున్నాయని తెలిసి కూడా అధికారంలోకి రావాలనే ఉద్దేశంతోటే మీరు ఈ రకంగా హామీలు ఇచ్చినట్లుగానే కనబడుతోంది. వారు కట్టినటువంటి కాళేశ్వరం ఎక్కడ కూడా Cost Benefit Ratio ఆశాజనకంగా లేకపోయినప్పటికీ, మిషన్ భగీరథ కూడా Cost Benefit Ratio ఆశాజనకంగా లేకపోయినప్పటికీ వారు అనేకమైనటువంటి తప్పిదాలు చేశారు. అదే బాటలో మీరు నడుస్తున్నారు. తెలువక మేము చేశాము, తెలువక హామీలిచ్చాము అని చెప్పి తప్పించుకునే ప్రయత్నం దయచేసి చేయవద్దని తెలియజేస్తున్నాను.

ఎందుకంటే ఆరోజు బిఆర్ఎస్ కూడా చాలా బీరాలు పలికింది. అదే మాదిరిగా మీరు కూడా అదే బాటలో నడవడం ప్రజలు గమనిస్తున్నారని తెలియజేస్తున్నాను. వాళ్లు 9 నుండి 11.5 శాతానికి వడ్డికి తీసుకువస్తే మేమేం తీసిపోలేదు మేము కూడా కార్పొరేషన్ల ద్వారా అదేరకంగా వడ్డీకి తెస్తాం. మేము కూడా నెలకు రూ. 10,000 కోట్లు, సంవత్సరానికి రూ. 1,20,000 కోట్లు, 1,30,000 కోట్లు అప్పు తీసుకువస్తామని మీరు కూడా చెప్పడమనేది ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో దీనిని సమర్థించబోరని నేను తెలియజేస్తున్నాను.

బీఆర్ఎస్ మొదట్లో ఎంత అప్పు చేసిందో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చినాక చెప్పలేకపోయింది, వైఫల్యం చెందింది. ఎందుకంటే, ఈరోజు మీరు ఏదైతే చెబుతా ఉన్నారో, మొదటి

బడ్జెట్ రోజు గానీ, మొదటిసారి బడ్జెట్ అంశంలో చర్చకు వచ్చినప్పుడు గానీ ఈ రకంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో డిసెంబర్, 2023లో విడుదల చేసిన శ్వేత పత్రంలో రాష్ట్ర అప్పులు రూ.6,71,757కోట్లు అని ప్రభుత్వం ప్రకటించింది. ఆ తరువాత ఫిబ్రవరి, 2024లో Vote on Account Budget చర్చలో మంత్రి భట్టివిక్రమార్క గారు వెల్లడించినటువంటి మొత్తం రూ. 7,11,911 కోట్లు. ప్రస్తుత బడ్జెట్ సమావేశంలో గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెబుతున్న సందర్భంగా ఈ రాష్ట్ర అప్పు డిసెంబర్ 1, 2023 నాటికి రూ. 6,69,257 కోట్లని. ఇది ఇలా ఉండగా చెల్లించాల్సినటువంటి పెండింగ్ బిల్లులు రూ. 40,154 కోట్లని, ఇతర పెండింగ్ బిల్లులు రూ. 1,09,740 కోట్లని, ఇప్పుడు ముఖ్యమంత్రి గారు కూడా మెన్షన్ చేసిన సంగతి అధ్యక్షా. వివిధ సందర్భాల్లో ప్రభుత్వ పెద్దలు వెల్లడించినటువంటి అప్పులు రూ. 8,19,151 కోట్లని చెప్పారు.

ముందు గతంలో మీరు ఎందుకు కాంట్రడిక్టరీ స్టేట్‌మెంట్ ఇచ్చారు? గతంలో ఈ అప్పును వాస్తవంగా ఎందుకు చెప్పలేకపోయారు. కారణాలేమిటో మాకు తెలవాలి అధ్యక్షా. కానీ, సభలో ఈరోజు చెప్పినంత స్పష్టంగా ఎప్పుడు కూడా గతంలో ఉప ముఖ్యమంత్రి గారు చెప్పలేకపోయారు. కానీ, ఈరోజు ముఖ్యమంత్రి గారు చెబితే రాష్ట్ర ప్రజానీకానికి అర్థం అయింది రూ. 8,19,151 కోట్లు అప్పు ఉన్నదని చెప్పి. గతంలో ఇది ఎందుకు చెప్పలేకపోయారో అది కూడా మాకు అర్థం కావడం లేదు.

బీఆర్ఎస్ చేసిన ఆర్థిక విధ్వంసంపై కాంగ్రెస్ సర్కార్ ఏమి చర్యలు తీసుకోబోతున్నదో ఇప్పటి వరకు దానిమీద స్పష్టత లేదు. ఎందుకంటే బిఆర్ఎస్ ప్రభుత్వంలో 11శాతం వడ్డీకి రుణాలు తీసుకున్న సందర్భాలున్నాయని గత డిసెంబర్ నెలలో జరిగిన సెషన్స్‌లో ముఖ్యమంత్రి గారే చెప్పారు కదా. అధిక వడ్డీలకు తీసుకువచ్చిన దానిపై ఏ రకంగా చర్యలు తీసుకుంటున్నారో ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బిఆర్ఎస్ ఆర్థిక తప్పిదాలకు కాంగ్రెస్ సర్కార్ కొమ్ముకాయడం వెనక వేరే ఏమైనా మతలబులున్నాయా అనే అనుమానాలు వస్తున్నాయి. ఎందుకంటే ఎనిమిది లక్షల కోట్లు దాటిన అప్పు ముఖ్యంగా Over Draft తో ఆర్థిక పాలన నడుస్తోంది. దాదాపు 120 సార్లు Over Draft కి ఈ ప్రభుత్వం పోయిందా, లేదా అని నేను అడుగుతున్నాను.

ఈరోజు Socio-economic Outlook Report లోనే చెబుతున్నారు. దాదాపు దీంట్లో 120 సార్లు మీరు Over Draft కి వెళ్లినట్లుగా చెబుతున్నారు. దీనిని భట్టి మన ఆర్థిక పరిస్థితి ఏ రకంగా ఉన్నదో చాలా స్పష్టంగా అర్థం అవుతున్నది. మూమూలుగా అధిక వడ్డీలకు వెళ్లినప్పుడు మనం Over Draft తీసుకురాగలుగుతాం. గతంలో మీరు అనేకమైనటువంటి ఆరోపణలు చేసి, ఈ విధ్వంసానికి కారణమైనటువంటి కాళేశ్వరం గానీ, మిషన్ భగీరథ గానీ, మిషన్ కాకతీయ గానీ. వీటన్నింటి మీద చర్యలు తీసుకుంటాం, ఖచ్చితంగా వాటిపై ఎంక్వైరీ వేస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా సిబిఐకి ఇవ్వాలని అడిగినా కూడా ఇవ్వకపోవడానికి గల కారణం ఏందంటే, ఖచ్చితంగా మీ మధ్యలో ఏదైనా understanding, రేపు యుపిఏలో కల్పించుకోవడానికో, మీరిద్దరు కలిసి ముందుకు నడవాలన్న ఒక ఆలోచనతోని ఒక understanding తో నడుస్తున్నారా? వాస్తవంగా 14, 15 నెలలు గడుస్తున్నా దేనికోసమని వాటి మీద ఎందుకు చర్యలు తీసుకుంటలేరని చెప్పేసి ప్రజలకు అనుమానాలు వస్తున్న సంగతి గుర్తు చేస్తున్నాను.

అంతేగాకుండా రాష్ట్రప్రభుత్వం ఆర్‌బిఐ వద్ద Over Draft లో తీసుకున్న Socio-economic Outlook లో చెప్పినట్లుగా ఉద్యోగులకు ప్రతి నెల జీతం ఇవ్వడానికి కూడా 4 వేల కోట్లు Over Draft ద్వారా తీసుకున్నట్లు Socio-economic Outlook Survey Report లో మీరు స్పష్టంగా వ్రాయడం ద్వారా రాష్ట్ర పరిస్థితి ఎట్లా ఉందో అర్థం అవుతుంది. అంటే, రోజువారి ఖర్చులకు కూడా Ways and Means, Advances కు వెళ్లే దుస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి దాపురించింది అంటే ఎలాంటి పరిస్థితుల్లో ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఉన్నదో స్పష్టం అవుతున్నది. కాంగ్రెస్ ఇచ్చిన ప్రధాన హామీలు అమలు కావడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా రూ. 1,32,000 కోట్లు కావాలి. దీంట్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చినటువంటి హామీలు కాకుండా. ఇది కేవలం మీరు

ఇచ్చినటువంటి కొన్ని హామీలకు మాత్రమే రూ. 1,32,000 కోట్లు కావాలి. ప్రతి ఎస్సీ కుటుంబానికి ఇస్తామన్న పన్నెండు లక్షల రూపాయలు దీంట్లో జోడించలేదు.

5.30 సా.

అదేమాదిరిగా ఎస్టీలకు ఇస్తామన్న రూ.12 లక్షలు గానీ, బీసీలలో ప్రతి కుటుంబానికి ఇస్తామన్న రూ. 10 లక్షల గురించి మీరు మాట్లాడకుండానే..., ఈరోజు కేవలం మీరు ఇచ్చినటువంటి హామీలకు లెక్కలు చేస్తేనే రూ. 1,32,000 కోట్లు అవుతోంది. దానికి ఏ రకమైనటువంటి ప్రణాళిక ఏర్పాటు చేసుకున్నారు? ఏరకంగా వాటికి డబ్బు సమకూరుస్తారో సభకు చెప్పే ప్రయత్నం ఎప్పుడూ కూడా మీరు చేయకపోవడం చాలా బాధాకరం.

ఎందుకంటే, 200ల యూనిట్ల ఉచిత విద్యుత్తు గృహజ్యోతి పథకానికి రూ. 2000 కోట్లకుపైగా అవసరం పడుతుంది. బస్సు ప్రయాణం కోసం ఏటా రూ. 4000 కోట్లు, ఐదు వందలకే గ్యాస్‌బండ స్కీమ్‌కి రూ. 700 కోట్లు, తెలంగాణ పేద మహిళల కోసం నెలకు రూ. 2500ల ఆర్థిక సహాయం చేయడానికి, మహాలక్ష్మి పథకానికి రూ. 14000 కోట్లు అవసరం. ఇక రైతులకు, రైతు కూలీలకు పెట్టుబడి సహాయం క్రింద ఏటా రూ. 12,000ల చొప్పున రైతు కూలీలకు ఇవ్వవలసిన డబ్బుగానీ, రైతు భరోసాకు కావలసింది ఏటా రూ. 17,000 కోట్లుగా అంచనా. మరి, రైతు కూలీలకు ఇవ్వవలసిన ఆత్మీయ భరోసా, పంట బోనస్ పథకానికి నిధులు ఎలా సమకూరుస్తారు? వ్యవసాయ కూలీలకు రూ. 12,000ల చొప్పున ఇచ్చే మొత్తాన్ని మీరు ఏరకంగా సమకూరుస్తారు? ఇకపోతే పంటకు క్వింటాలుకు రూ. 500లు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలలో భాగంగా మాటిచ్చింది. గణాంకాల ప్రకారం మన రాష్ట్రంలో ఏటా ఖరీఫ్, రబీ సీజన్‌లలో మొత్తం కోటి ఎకరాలలో వరి సాగు చేయడం జరుగుతోంది. మరి దీనితోపాటు, వీటన్నింటికీ..., రైతు భరోసా, రైతు కూలీ ఆత్మీయ భరోసా, రైతు పంట బోనస్... ఈ 3 పథకాలకు రూ. 42,000 కోట్లు అవసరం. తెలంగాణలో సుమారు 35 లక్షల మంది నిరుద్యోగులుంటారు. వారికి నెలకు రూ. 4000ల చొప్పున నిరుద్యోగ భృతి ఇవ్వాలంటే రూ. 1400 కోట్లు అవసరం. ఈ లెక్కన ఏటా నిరుద్యోగ భృతికి రూ. 16,800 కోట్లు అవసరం. ఇందిరమ్మ ఇళ్ళ కోసం రూ. 20,825 కోట్లు అవసరం. అంతేకాకుండా, సామాజికపింఛన్లను రూ. 2000ల నుంచి రూ. 4000లకు పెంచితే, అలాగే దివ్యాంగులకు రూ. 4000ల నుంచి రూ. 6000లకు పెంచితే, ఏటా రూ. 30,000 కోట్లు అవసరమవుతుంది. అంటే, ఈ సంక్షేమ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా రూ. 1,32,000 కోట్లు అవసరం. ఈ నిధులు సమకూర్చుకునేందుకు మరి ముఖ్యమంత్రి గారు ఆర్థిక పరిస్థితి బాగాలేదనే విషయాన్ని వెల్లడించడం వెనుక ఉన్న మతలబు..., మరి ఈ స్కీములన్నింటినీ కూడా ఎగవేసేటువంటి కార్యక్రమం చేస్తున్నారా? అనేటువంటి అనుమానాలు రాకుండా పోవడంలేదు. అంతేకాదు, వీటిలో ఏ పథకాలు కంటిన్యూ చేస్తారు? ఏ పథకాలు ఎత్తేస్తారో? మీరు సభకు చెప్తే బాగుంటుందని మేము భావిస్తున్నాం.

అధ్యక్షా, రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని తెలిసి కాంగ్రెస్ అలవికాని హామీలివ్వడం ఖచ్చితంగా ఇదొక మోసమే అవుతుంది. మరి ఇది ఉద్దేశపూర్వకంగా, కుట్రపూరితంగా సామాన్యులను నమ్మించి గొంతు కోయడమే. దీన్ని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో హర్షించరు. ఇవి ఖచ్చితంగా తెలిసి చేసినటువంటి హామీలుగానే మేము భావిస్తున్నాం. ఎందుకంటే, ఖమ్మం జిల్లా భద్రాచలం అంబేద్కర్ చౌరాస్తాలో జరిగిన కాంగ్రెస్ మీటింగులో, హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో, ఫిబ్రవరి 15, 2023లో ఆరోజు ప్రస్తుత ముఖ్యమంత్రి గారితోసహా ఇప్పుడు ప్రస్తుతమున్నటువంటి మంత్రులు కూడా ఆరోజు చేసినటువంటి ఆరోపణలలో భాగంగానే... ఈ రాష్ట్రం రూ.5,50,000 కోట్లు అప్పుల్లో ఉందని మీరిచ్చిన స్టేట్‌మెంట్‌ని బట్టి, స్పష్టంగా మీరు ఆర్థిక పరిస్థితి తెలిసే మీరు ఈ హామీలిచ్చారన్న సంగతి తెలుస్తోంది.

అంతేకాదు, మీరు ఇన్ని హామీలు ఎలా ఇచ్చారు? ఎందుకిచ్చారు? అని ఇటీవల ఢిల్లీలో ఇండియా టుడే నిర్వహించినటువంటి కాన్‌క్లేవ్‌లో జర్నలిస్టులు అడిగినటువంటి ప్రశ్నకు గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చినటువంటి సమాధానమేమిటంటే..., ఎన్నికల రేసులో గెలిచేందుకు ఇచ్చాం

అన్నారు. ఎన్నికల రేసులో దిగాక, వెనకబడకుండా ఉండాలంటే...మరి పరిగెత్తాల్సిందే, స్పీడ్ థ్రిల్స్ బట్ కిల్స్ అనే స్లోగన్ తెలుసుకదా, ఇదీ అలాగే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు సమాధానమిచ్చారంటే, వారికి తెలిసీ, కేవలం రేసులో గెలవడానికి మాత్రమే నేను హామీలిచ్చానని వారు చెప్పడమంటే..., ఇది చాలా స్పష్టంగా, వారికి తెలిసీ వారిచ్చినటువంటి హామీలు, ఇది తెలిసీ ప్రజలని మోసం చేసినట్లు కాదా అని మాత్రమే నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- కంక్లూడ్ చేయండి.

శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి:- అందుకోసమని, నేను మొత్తం క్యాబినెట్ మీదనే ఛీటింగ్ కేసు పెట్టాలని నేను తెలియజేస్తున్నాను. క్యాబినెట్ మొత్తం తెలిసి...

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్, ఒక విషయం. హామీలు..., మ్యానిఫెస్టో... ప్రజాస్వామిక ఎన్నికల్లో ఇదంతా ఒక భాగం. నేనేమంటున్నానూ..., నేనంతదూరం పోను. కేంద్ర ప్రభుత్వంలో బీజేపీకి సంబంధించి 2 కోట్ల మందికి ఉద్యోగ అవకాశాలిస్తామన్నారు. ఏమి కేసు పెట్టాలి? ఏమి కేసు పెట్టాలి వారి మీద? ఎవరి మీద కేసు పెట్టాలి?

(అంతరాయం)

ప్రతి బ్యాంకు అకౌంట్లో రూ.15 లక్షలు వేస్తామన్నారు. ఏమి కేసు పెట్టాలి? ఏమి కేసు పెట్టాలి?

(అంతరాయం)

రైతులకు మేలు చేస్తామన్నారు. ఏ మేలు కూడా చేయలేదు... ఏమి కేసు పెట్టాలి?

(అంతరాయం)

ఈరోజు మేము చెప్తున్నాం..., ఎన్నికలకు సంబంధించిన హామీలలో భాగంగా... ప్రజానీకం, చిత్తశుద్ధిని చూస్తారు. మేము హామీలిచ్చాం. మాకున్న పరిధిలో మాకున్న వనరులతో ఎంత వరకు చేయాల్నో, అంతవరకు మా ప్రయత్నం చేస్తూ, మేమిచ్చిన హామీలు నిలబెట్టుకునే ప్రయత్నభాగంలో ముందుకు పోతున్నాం.

ఈరోజు బీజేపీ వారు ప్రత్యేకంగా హామీల గురించి మాట్లాడుతున్నప్పుడు.... మేము చెప్తున్నాం, రూ.15 లక్షలు ప్రతి ఒక్కరికీ... భారతదేశానికి సంబంధించిన ప్రతి ఒక్కరికీ...

(అంతరాయం)

జన్‌ధన్ ఖాతాలో రూ.15 లక్షలు వేసామన్నారు. మరి మీకు పడ్డాయో! ఏమో!... మరి మీకు పడ్డాయేమో! వాళ్ళక్నా పడితే మేము సంతోషపడతాం...

(అంతరాయం)

మహేశ్వర రెడ్డి గారి అకౌంట్‌లోకి రూ.15 లక్షలు మోదీ గారు పంపిస్తే.... సంతోషం. ఏం మాట్లాడుతున్నారు సార్? కేసులు పెట్టాలా? కేసులు పెట్టాలంటే...., మీ అందరిపైనా ఫస్ట్ కేసులు పెట్టాలి.

మిస్టర్ స్పీకర్:- మహేశ్వర రెడ్డిగారూ, కంక్లూడ్ చేయండి, ప్లీజ్...

శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి:- సార్, జస్ట్ స్టార్ట్ చేశాను సార్, 5 నిమిషాలే సార్, నాకు ఫార్టీఫైవ్ మినిట్సే సార్, ఎక్కువ టైమ్ తీసుకోను సార్. ఫైవ్ మినిట్సే అయ్యింది సార్.

మిస్టర్ స్పీకర్:- మీరు స్టార్ట్ చేసి హాఫ్ యాన్ అవర్ అయిపోయింది.

శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి:- సార్, గౌరవ మంత్రిగారు, ఈరకంగా సత్యదూరమైనటువంటి మాటలు..., ఒక మంత్రిగా..., ఒకవేళ భారతీయ జనతా పార్టీ మ్యానిఫెస్టోలో రూ.15 లక్షలు ప్రతి అకౌంట్లో మేము వేస్తామన్నది వారు గనుక చూపిస్తే.... ఏ శిక్షకైనా మేము రెడీ అధ్యక్షా.

(అంతరాయం)

మేము మీలాగా మ్యానిఫెస్టో రాయలేదు. నువ్వు మ్యానిఫెస్టో ఛైర్మన్‌గా ప్రజలను తప్పుద్రోవ పట్టించడం... మొదటి కేసు.., శ్రీధర్‌బాబు మీదనే పెట్టాలని నేను తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్, రెండు కోట్లమంది మన నిరుద్యోగయువతకి ప్రతీ సంవత్సరం ఉద్యోగాలు ఇస్తామన్నారా! లేదా? వారి హామీలో ఉందా, లేదా? వారి మ్యానిఫెస్టోలో ఉందా, లేదా? చూడమనండి సార్.

(అంతరాయం)

శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి:- అధ్యక్షా, ఈ దేశంలో ఏ ప్రభుత్వమూ చేయనటువంటి విధంగా అత్యధికంగా ఉద్యోగావకాశాలు కల్పించినటువంటి ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం. కాబట్టే, భారతీయ జనతా పార్టీని మూడవసారి అధికారంలోకి ప్రజలు తెచ్చుకున్నారు. మేమెప్పుడూ తప్పుడు హామీలు చెయ్యం. మేము హామీ ఇస్తే...., గ్యారెంటీ అంటే మోడీగారి గ్యారెంటీ అధ్యక్షా. ఒక్కసారి మేము చెప్పినామంటే, మాటిచ్చినామంటే..., మోడీగారు మాట ఇస్తే తప్పనటువంటి మనిషిగా దేశ ప్రజలు మూడుసారి గెలిపించుకున్న సంగతి నేను గుర్తుచేస్తున్నాను అధ్యక్షా. మ్యానిఫెస్టోలో రాసుకుని ఈరోజు తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది మీరు. ఈరోజు ప్రజలు కూడా గమనిస్తున్నారు. అభయహస్తంలోని ఆరు గ్యారెంటీల కార్డుతో అధికారంలోకి వచ్చి హామీల ఎగవేతకు చట్టబద్ధత కల్పిస్తారా అని అడుగుతున్నాను. ఈరోజు మీరెలాగూ చట్టబద్ధత కల్పించలేదు, కనీసం ఎగవేస్తామనైనా ఒక చట్టబద్ధత కల్పించమనండి అధ్యక్షా. అట్లనైనా ప్రజలకు అర్థమైపోతుంది.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి, 2023 డిసెంబరు 7వ తేదీన రేవంత్‌రెడ్డి గారు తొలి సంతకం పెట్టారు, అభయహస్తం మీద. మరి దాన్ని సభలో కూడా అనౌన్స్ చేశారు కదా! మరి దాని మీద మా ఎల్.ఏ.మంత్రి గారు, శ్రీధర్‌బాబు గారు మాట్లాడరు. మరి మొదటి సంతకం పెట్టి, సభలో అనౌన్స్ చేసిన తరువాత కూడా, మరి ఎందుకోసమని మేము ఇంప్లిమెంట్ చేయలేకపోతున్నామనే బాధ కూడా కనీసం ఎల్.ఏ.మంత్రి గారికి లేకపోవడం నిజంగా బాధాకరం.

అధ్యక్షా, నేను ఒక్కటే అడుగుతున్నాను. పాత అప్పులు తీర్చేందుకట, కొత్త అప్పులు తీసుకొస్తున్నారట. అప్పుల ఊబిలో కూరుకుపోవడం, బీఆర్ఎస్ సర్కారు అధిక వడ్డీలకు తీసుకొస్తే, అప్పులు తక్కువ వడ్డీలకు రీషెడ్యూల్ చేస్తున్నట్లు ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇకపై అప్పులు చేయదలచుకుంటే..., బడ్జెట్‌కు ముందు మొన్న జనగామలో చెప్పినటువంటి మాట, ఇకపై అప్పులు చేయబోం అని చెప్పారు. చాలా సంతోషం. మళ్ళీ అప్పులు చేయకుండా ఉన్నవాటితోనే మీరు నడిపిస్తామంటే, ఏరకంగా నడిపిస్తారో దాన్ని కూడా మాకు తెలియజేస్తే బాగుంటుంది. కేసీఆర్ గారు చేసిన అప్పులకు లక్షా యాభైమూడు వేల కోట్లు బ్యాంకులకు అసలు, మిత్తీలు కట్టినాం, రూ. 88,000 కోట్లు అసలు, రూ. 65,000 మిత్తీ కట్టామనీ, రాష్ట్రమెంత దారుణమైనటువంటి పరిస్థితిలో ఉందో ఒకసారి ఆలోచన చేయాలని వారు కోరుతున్నారు, అధ్యక్షా.

కానీ, మళ్ళీ ఈ ఏడాది బడ్జెట్‌లో ద్రవ్యలోటుని పూడ్చుకునేందుకు మళ్ళీ రూ. 69,639 కోట్లు అప్పు చూపిస్తున్నారు కదా! మరి గత ఏడాదికన్నా రూ.7527 కోట్లు అధిక రుణాలు తీసుకొస్తామని చెప్తున్నారు. ఒక వైపేమో అప్పులు చేయమంటారు. మళ్ళీ ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోనే వారు చూసిస్తున్నటువంటి... గత సంవత్సరం బడ్జెట్‌కన్నా మళ్ళీ రూ. 7527 కోట్లు ఎక్కువ రుణాలు మేము తీసుకొస్తామని వారే చెప్తున్నారు. అంటే, ఇది కాంట్రాడిక్టరీ స్టేట్‌మెంట్ కాదా! అధ్యక్షా.

5.40 సా. ఈరోజు దాదాపు తెలంగాణ... ఏడాదికి రూ. 40 వేల కోట్లు ఋణ మాఫీ చేస్తాను, కడుపుకట్టుకుంటే రూ. 40 వేల కోట్లు అలా జమైపోతాయని ముఖ్యమంత్రిగారు చెప్పారు. దేనికోసమని చెప్పి వారు మంత్రులు, ముఖ్యమంత్రిగారు ఎందుకు కడుపుకట్టుకుంటలేరో? ఎందుకోసం ఆ రూ.40 వేల కోట్లు సమకూర్చి రైతులకివ్వడం లేదో సమాధానం చెప్పాలి.

నేనొకటే అంటున్నాను..దళిత బంధు కోసం, గిరిజన బంధు కోసం, బీసీ బంధు కోసం కుటుంబానికి మీరిస్తామన్నటువంటి రూ. 12 లక్షల రూపాయలు ఎప్పటివరకు సమకూరుస్తారు? ఏ రకంగా సమకూరుస్తారు. అది కూడా తెలియజేయాల్సిన అవసరమున్నది. Yes, మేమర్థం చేసుకుంటాం, ఈ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా గత ప్రభుత్వం మార్చింది. ఈ రాష్ట్రం అంతా కూడా పూర్తిగా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని చెప్పిన తరువాత కూడా మీరు కూడా వారిలాగా బేరాలకు వెళుతూ ఉన్నారు. మీరు వాస్తవాలు చెబుతూనే మరొవైపు ఇంకా అప్పు తీసుకొచ్చే ప్రణాళిక ఎందుకు ఏర్పాటు చేస్తా ఉన్నారు? దీనికోసం మీదగ్గరేమైనా ప్రణాళిక ఉన్నదా? దీనికోసం ఏ రకంగా మీరు

ముందుకు పోవాలనుకుంటున్నారనేది సభకు, ప్రజానీకానికి మీ ద్వారా తెలియజేయాలని చెప్పి నేను కోరుతున్నాను. ఈరోజున్నటువంటి పరిస్థితుల్లో సాక్షాత్తు సెక్రటేరియట్‌కి ఒక ఫైనాన్స్ మినిస్టర్ ఛాంబర్ దగ్గరికి చిన్నకారు, కాంట్రాక్టర్లు వచ్చేటటువంటి పరిస్థితి ఎవరికీ రావద్దు. అలాంటి పరిస్థితి వస్తుందంటే, ఏ రకమైన పరిస్థితి ఈ రాష్ట్రంలో ఈరోజున్నదో మేము అర్థం చేసుకోగలుగుతాం. కానీ, దానికోసం మనం ఏం మెషర్స్ తీసుకుంటున్నామనేది చెబితే బాగుంటుందని మీ ద్వారా వారిని అడుగుతా ఉన్నాం.

ఉద్యోగులకు వేల కోట్ల రూపాయలు బాకీ పడిన సర్కార్. ఇటీవల ఉద్యోగ ఉపాధి సంఘాలకు, JAC నేతలకు, డిప్యూటి సి.యం. భట్టి విక్రమార్కగారు కలిసినప్పుడు పది వేల కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేయాలని వారడిగితే ఖచ్చితంగా చేస్తామని చెప్పారు. కానీ, మళ్ళీ బడా కాంట్రాక్టర్లకు బిల్లు జరిగేటటువంటి మోక్షం. పాపం ఉద్యోగస్తులకు మాత్రం మీరు మోక్షం కల్పించడం లేదు. చిన్న చిన్న కాంట్రాక్టర్లకు, మాజీ సర్పంచుల బిల్లులకు చిన్న చిన్న కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు ఏ రకంగా వారికి కనికరం చూపించకుండా, కేవలం బడా కాంట్రాక్టర్లకు మాత్రమే పని చేయడం కొంత బాధాకరంగా ఉన్నది. ఎందుకంటే, ఇప్పటివరకు మాకున్నటువంటి సమాచారం ప్రకారం రూ.18 వేల కోట్ల రూపాయలు బడా కాంట్రాక్టర్లకు ఇచ్చినట్లు చెబుతా ఉన్నారు. కానీ, కేవలం వెయ్యి కోట్ల రూపాయలతో పూర్తిగా చిన్న చిన్న సర్పంచుల పేమెంట్స్ కూడా ఆపడం అనేది కొంచెం బాధాకరంగా ఉంది. అది మీ ద్వారా వారి దృష్టికి తీసుకువస్తున్నాను. దానిపై నేను ఆరోపణలు చేయదలచుకోలేదు, ఎందుకోసం ఇస్తున్నారో, దేని కోసం ఇస్తున్నారో బడా కాంట్రాక్టర్లకు ఎందుకు బిల్లులు క్లియర్ చేస్తా ఉన్నారనేఅంశంలోనికి కూడా నేను వెళ్ళడం లేదు, ఎందుకంటే, మళ్ళీ నేనేమైనా ఆరోపణలు చేస్తే శ్రీధర్‌బాబుగారు లేచి, ఓ అంటూ నా మీ పడ్తారు, కాబట్టి నేను దాంట్లోకి వెళ్ళదలచుకోలేదు. బడా కాంట్రాక్టర్లకు ఇవ్వడం వల్ల మీకొచ్చే లాభం ఏమిటో నేను చెప్తలేను, కానీ బడా కాంట్రాక్టర్లకు ఏ రకంగా ఇస్తా ఉన్నారో, అదే మాదిరిగా సర్పంచులకు, చిన్న చిన్న కాంట్రాక్టర్లకిస్తే బాగుంటుందని మాత్రమే నేనడుగుతా ఉన్నాను.

రైతు భరోసా కోసం కూడా రూ.10 వేల కోట్లు తీసుకువస్తున్నాం, దానిలో రూ.9 వేల కోట్లు రైతు భరోసాకి ఇచ్చి వెయ్యి కోట్లు వాడుకుంటామన్నారు. అది నిజం అని నమ్మినాం. TGIIC కి రూ.40 వేల కోట్లు విలువైన భూములను ట్రాన్స్‌ఫర్ చేశారు, దానిలో రూ.10 వేల కోట్లు pledge, mortgage చేశారు, రూ. 10 వేల కోట్లు తెచ్చారు. ఆ డబ్బును రైతు భరోసాకు వాడకుండా, మళ్ళీ కాంట్రాక్టర్ల బిల్లుల కోసం వాడినట్లుగా మేము కథనాలు చదువుతా ఉన్నాం. మరి ఆ రూ. 10 వేల కోట్లు ప్రభుత్వ భూములు తాకట్టు పెట్టి కూడా, తనకా పెట్టి కూడా ఈరోజు ఆ డబ్బుల్ని మన రైతు భరోసా కోసం వాడకపోవడం చాలా బాధాకరం.

మళ్ళీ ఇప్పుడు కొత్తగా వార్తల్లో వస్తా ఉన్నాయి. ఆ భూమిని అమ్మేస్తున్నాం. ఇంకొక రూ. 20 వేల కోట్లు ఆ భూమి ద్వారా సంపాదిస్తాం, దానిని తీసుకునచ్చి మళ్ళీ మీకు ఖర్చుపెడ్తామని చెబుతా ఉన్నారు. ఈ రకంగా భూములమ్ముకుంటూ పోతే రేపు భావితరాలకు ఏం సమాధానం చెబుతామో మరొకసారి మీ ద్వారా ప్రజానీకానికి తెలియజేయాలని కోరుతా ఉన్నాం. ఎందుకంటే, మొన్న రైతు భరోసా పథకాన్ని ఖరీఫ్‌లో ఎగ్గొట్టిన సర్కారు రబీలో కూడా ఇంకా వారికి పూర్తిగా సమాధానం చెప్పలేని పరిస్థితుల్లో ఉంది. కేవలం రెండు, మూడు ఎకరాలకిచ్చారు, పెద్ద రైతులకు ఇంకా రాలేదు. ఎందుకంటే మీ నియోజకవర్గంలో కూడా మీకు తెలుసు. మీరు కూడా ప్రజల్లో ఉండేవారే, ప్రజల్లో తిరిగేవారే. మీరు కూడా సీనియర్ పొలిటీషియన్, మీకన్ని విషయాలు తెలుసు. నేను కూడా ఆ వివరాలలోకి వెళ్ళడం లేదు. రూ.15 వేలు, రూ. 12 వేలు చేస్తామన్నారా? ఎంతిస్తామన్నారు, సరే రూ. 12 వేలైనా ఎప్పటికల్ల ఇస్తారని మాత్రమే నేనడుగుతా ఉన్నాను.

ముఖ్యంగా, బిల్లుల చెల్లింపులపై శ్వేత పత్రం విడుదల చేయాలని నేను అడుగుతా ఉన్నాను. ఎందుకంటే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటికి ఎన్ని వేల కోట్లు పెండింగ్ బిల్లులున్నాయి, వాటిలో 15 నెలల కాలంలో చెల్లించిన

బిల్లులెన్ని, ఇప్పటి వరకు రాష్ట్ర సర్కారు బడా కాంట్రాక్టర్లకు ఎన్ని వేల కోట్లు చెల్లించారు, ఎవరెవరికి ఎంత మొత్తంలో చెల్లించారో, అలాగే చిన్న కాంట్రాక్టర్లకు, మాజీ సర్పంచులకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలు ఎన్ని ఉన్నాయి? కాంగ్రెస్ ఎంత చెల్లించింది? Fee reiumbursement, Aarogyasri వంటి సథకాలకు ఇవ్వాల్సిన బకాయిల వివరాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను. ఎందుకంటే, ఈరోజు కాంగ్రెస్ సర్కార్ ఇప్పటి వరకు రూ.18 వేల కోట్ల పెండింగ్ బిల్లులో మెజారిటీ కేవలం కొంతమందిని టార్గెట్ చేసి రిలీజ్ చేశారు. ఇలాంటి వారందరికీ ఇవ్వలేదని ఆరోపణలున్నాయి. ఆరోపణల నుంచి ప్రభుత్వం బయటపడాలంటే ఒక శ్వేతపత్రం విడుదల చేస్తే బయటపడుతుందని తెలియజేస్తున్నాను.

అంతేకాదు, తప్పుడు అంచనాలతో బడ్జెట్ సైజ్ పెంచారు. ఏడాది చివర్లో భారీ కోతలు తప్పవని గతంలో చెప్పాం. మళ్ళీ అదే చెబుతా ఉన్నాం. 2025-26 బడ్జెట్ అంచనాలలో మొత్తం వ్యయం రూ. 3,04,965 కోట్లు, రెవెన్యూ వ్యయం రూ. 2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ. 36,504. బడ్జెట్‌లో రాష్ట్ర ఆదాయం రూ. 2,29,720 కోట్లకు పైగా చూపారు. 2024-25 సవరించిన బడ్జెట్ గణాంకాలలో ఆదాయం రూ. 2,02,120 కోట్లుగా చూపారు. అయితే ఈ బడ్జెట్‌లో రాబడి ఎందుకు తగ్గింది, ఎంత తగ్గింది? దానిని బట్టి మనకు అర్థం అవుతుంది. 2023-24 ఏడాదిలో వచ్చిన ఆదాయం, కేవలం రూ. 1,69,000 కోట్లు. 2023-24 రూ. 1,69,000 కోట్లు వస్తే, ఎంత తగ్గిందో మీకు తెలుసు కదా, మళ్ళీ అదే రకమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టే ప్రయత్నం చేస్తా ఉన్నారంటే, మీరు వాస్తవాలకు దూరంగా ఈ బడ్జెట్ ప్రవేశపెట్టే ప్రయత్నం చేస్తున్నట్లు చాలా స్పష్టం అవుతా ఉన్నది. అంతేకాదు, గత ఏడాదిలో ఆదాయం రూ. 33 వేల కోట్లు పెరుగుతుందని కాంగ్రెస్ సర్కార్ అంచనా తప్పు అని నేను తెలియజేస్తున్నాను.

గత ఏడాది బడ్జెట్ రూ. 2,91,059 కోట్లుగా తొలుత ప్రకటించినా చివరి ఆదాయం తగ్గడంతో తాజాగా సవరించిన బడ్జెట్ రూ. 2,66,708 కోట్లు. అంటే, బడ్జెట్ సైజు రూ. 24,351 కోట్లకు తగ్గింది కదా? ఇది అలాగే ఉంటుందా? ఇంకా తగ్గుతుందా? ఇంత తెలిసి కూడా ఈ అనుభవం తరువాత కూడా మళ్ళీ ఇదే రకంగా ఇంకా పెంచే ప్రయత్నం చేసి సత్యదూరమైనటువంటి బడ్జెట్‌ని ప్రపోజ్ చేస్తా ఉన్నారు. ఇది ఎంతవరకు సమంజసమని అడుగుతా ఉన్నాం. ఎందుకంటే గతంలో టీఆర్ఎస్ పోయినట్లుగా మీరు కూడా అదే బేషభాలకు వెళ్తా ఉన్నారు. అదే తప్పుడు అంచనాలతో బడ్జెట్ సైజ్‌ను పెంచుతా ఉన్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఇప్పుడు ప్రవేశపెట్టిన అంచనాల బడ్జెట్ వచ్చే ఏడాది మార్చి నాటికి సవరించే బడ్జెట్ మధ్యన వేల కోట్ల రూపాయల తేడా ఉంటుంది. ఇది చూస్తా ఉంటే హిందూ మహా సముద్రం..

శ్రీ డి. శ్రీధర్ బాబు:- చిన్న అప్పీల్ సార్.. మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇక్కడ అప్రాప్రియేషన్ బిల్ పాస్ చేసుకొని, కౌన్సిల్‌కు కూడా వెళ్లాల్సి ఉంది, అందరు గౌరవ సభ్యులు wait చేస్తున్నారు. మహేశ్వర్ రెడ్డిగారు ఇప్పటికీ గంటకు మీదే మాట్లాడారు. గంట మీద మాట్లాడారు. Non stopగా కంటిన్యూస్‌గా ఒక్కరే మాట్లాడుతా ఉన్నారు. ఎవ్వరూ వారిని డిస్టర్బ్ కూడా చేయలేదు. ఒక రెండు నిముషాలలో దయచేసి ప్లీజ్ కన్‌క్లూడ్. మేము మళ్ళీ కౌన్సిల్‌కు పోవాలి. మీ ద్వారా వారిని కోరుతున్నాను సార్, ప్లీజ్ కన్‌క్లూడ్ చేయమనండి.

మిస్టర్ స్పీకర్:- కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- ఈరోజు మేమొక్కరమే opposition Sir. ప్రజలు కూడా ఇప్పుడు మమల్ని ప్రధాన opposition partyగా మమ్మల్ని గుర్తించారు. మొన్న 8 పార్లమెంట్ సీట్లు కూడా సమానంగా గెలిపించారు. వీళ్ళంతా ఎట్లాగైనా ఒకటే కదా. మీరు allied parties కదా సార్. కేవలం allied parties మాట్లాడేసుకుంటే, మరి మాకు అవకాశం ఇవ్వాలి కదా? ప్రజలకు కూడా వాస్తవాలు తెలియాలి కదా? Other side of the coin చూపేది మేమే సార్.. Other side of the coin చూపేది మేమే సార్...

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- కన్‌క్లూడ్ చేయండి ప్లీజ్..

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- ఈరోజు అదే భేషజాలకు వెళ్ళి, అదే తప్పుడు అంచనాలతో బడ్జెట్ ప్రవేశపెట్టడం చూస్తా ఉంటే, ఈ బడ్జెట్ మధ్య పెట్టిన తేడా, హిందూ మహా సముద్రం ఉన్నంత అగాతంలో ఉన్నది. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌గాని, గతంలో చేసిన బడ్జెట్‌గానీ. గతంలో చేసిన బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు కూడా టీఆర్ఎస్ వాళ్ళు కూడా గతంలో 2023-24 అంచనాలు తీసుకుంటే వాళ్ళకు తేడా రూ.29 వేల కోట్లు వచ్చింది. అదే మాదిరిగా మీరు, నరేకొంచెం ఎక్కువగా అప్పు తీసుకువచ్చారు, కొంచెం గ్యాప్‌ను తగ్గించే ప్రయత్నం చేశారు, అయినప్పటికీ కూడా దాదాపు 24, 25 వేల కోట్ల రూపాయల తేడా వచ్చింది. ఇప్పుడు కూడా మీరు ఎన్ని రకాలుగా అప్పులు తీసుకువచ్చినా, ఖచ్చితంగా 40 నుంచి 50 వేల కోట్ల రూపాయలు గ్యాప్ ఉంటుందని గతంలో చెప్పాం. ఇప్పుడు కూడా చెబుతా ఉన్నాం. ఎందుకు ఈ రకంగా తప్పుడు బడ్జెట్‌ని, అంచనాలు పెంచి బడ్జెట్‌ని ఎందుకు ప్రవేశపెడుతా ఉన్నారు? దీని వల్ల మీరు ప్రజానీకానికి ఎం చెప్పదలచుకున్నారు తెలియజేయవలసిందింగా కోరుతున్నాం. ఒకటి, రెండు శాతం తేడా అంటే we can accept, కానీ 8-10 శాతం కంటే ఎక్కువ తేడాతో బడ్జెట్ ప్రవేశపెట్టే ప్రయత్నం చేయడమనేది ప్రజలు గమనిస్తా ఉన్నారు. అందుకే మీ ద్వారా వారికి సూచిస్తున్నాను. నేను విమర్శ చేయడం లేదు. ఏదైనా సరే, పాజిటీవ్‌గానే చెప్తా ఉన్నాను. వారు దయచేసి పాజిటీవ్‌గా అర్థం చేసుకోవాలని నేను చెబుతా ఉన్నాను. ఎందుకంటే, ఒకసారి మీరు అర్థం చేసుకోండి. బీఆర్ఎస్ ఆర్థిక సంవత్సరంలో మొదట భారీగా అంచనాలతో బడ్జెట్ ప్రవేశపెట్టి, ఏడాది చివరికల్లా బడ్జెట్ సైజును భారీగా తగ్గించి, సవరించిన బడ్జెట్‌ను ప్రకటించేది.

అదే విధంగా, అనేకమైన శాఖలకు నిధులు తగ్గించారు, అదే బాటలో ఈరోజు ఈ ప్రభుత్వం నడుస్తున్నట్లు చాలా స్పష్టంగా అర్థమవుతోంది.

వచ్చే ఏడాది బడ్జెట్‌లో రివైజ్డ్ ఎస్టిమేషన్‌లో తేడా 4,5 శాతం కంటే ఎక్కువ ఉంటుందా? అది అడిగితే వారి దగ్గర సమాధానం ఉండదు. ఎందుకంటే, చాలా స్పష్టంగా purposefully తెలిసి వారు ఈ రకమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టే ప్రయత్నం చేస్తా ఉన్నారు. కాబట్టి, మళ్ళీ మీరు అలొకేట్ చేసిన ప్రతి డిపార్ట్‌మెంట్‌కి డబ్బులు తగ్గిస్తారు. మీరు అలొకేట్ చేసిన ప్రతి రూపాయి కూడా, సంక్షేమ కార్యక్రమం ఎలాగూ చేయలేరు, కనీసం డెవలప్‌మెంట్ కోసం అలొకేట్ చేసిన డబ్బులు కూడా..ఎందుకంటే, చివరికి మీరు చేయాలనుకున్న capital investment కూడా చేయలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంటుందేమో అని భయపడి మీ ద్వారా చెబుతా ఉన్నాం.

5.50 సా. ఎందుకంటే అధ్యక్షా, ఆదాయం పెంచుకోడానికి భూములను అమ్మడం ఒకటే కాదు. ఈరోజు మన ఆదాయం పెంచుకోడానికి భూములు మాత్రమే అమ్మాలనే కార్యక్రమం పెట్టుకున్నారు. ఎందుకంటే ద్రవ్యలోటు రూ.54 వేల కోట్లు. ఈ ద్రవ్య లోటును పూడ్చుకునేందుకు 69,639 కోట్ల రూపాయలను రుణాలుగా సేకరించనుంది. అంటే పెరుగుతున్న అంచనాలను చూస్తుంటే రూ.22,619 కోట్లు మాత్రమే కాకుండా రూ.69,639 కోట్లు అప్పుగా తెస్తున్నారు. ఆదాయం పెంచుకోడానికి ప్రభుత్వం ప్రధానంగా భూమి అమ్మకాలు, మద్యం దుకాణాల వేలం ఎల్.ఆర్.ఎస్ పైనే ఆధారపడిందని ఆశించి, ఆశించిన స్థాయిలో భూముల విక్రయాలు జరగకపోతే బడ్జెట్ సైడులో పోతదని నేను మనవిచేస్తున్నాను.

రాష్ట్ర ప్రభుత్వం రాబడి మార్గాలు, సాధ్యాసాధ్యాలు ఒక్కసారి చివరిగా నేను చెప్పదలచుకున్నాను. గత ఏడాది బడ్జెట్‌లో రూ. 2 లక్షల 99 వేల 59 కోట్లు మీ అంచనాల ఆదాయం రాకపోవడంతో తాజా బడ్జెట్‌లో సవరించి రూ.2 లక్షల 66 వేల 708 కోట్లకు తగ్గించాము. ప్రస్తుతం ఉన్నటువంటి రెవెన్యూ కంటే వచ్చే ఏడాది ఇంకా ఆదాయం పెరుగుతుందనే అంచనాలతో మొత్తం బడ్జెట్‌ని రూ.3 లక్షల 4 వేల 446 కోట్లకు పెంచారు. రాష్ట్రానికి నేరుగా ఆదాయం వచ్చే మార్గాలు పన్నుల ద్వారా రూ. 1 లక్ష 75 వేల కోట్లు. అంటే రాష్ట్ర సొంత పన్నుల ఆదాయం 1 లక్ష 45 వేల 419 కోట్లు ఉంటే, కేంద్ర పన్నుల్లో రాష్ట్రవాటా క్రింద వచ్చేవి రూ.29 వేల 899 కోట్లు వస్తుందని అంచనా అధ్యక్షా.

ఇక పన్నేతర ఆదాయం రూ.31 వేల 618 కోట్లు అధ్యక్షా. కేంద్రం నుంచి వచ్చే గ్రాంటు 22 వేల 381 కోట్లు వస్తాయని అంచనా. మొత్తం రెవెన్యూ రిసీట్స్ రూ. 2 లక్షల 29 వేల 720 కోట్లు. ఈ రెవెన్యూ రిసీట్స్ కాకుండా కొత్తగా సేకరించే అప్పు రూ. 69 వేల 639 కోట్లు అని చూపిస్తున్నారు. ఈ రెవెన్యూ రిసీట్స్ మరియు పాజిబులిటీని పరిశీలిస్తే కేంద్రం నుంచి వచ్చే రూ. 22 వేల 782 కోట్లు సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీముల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే 48 శాతం నిధులు చెల్లిస్తే సెంట్రల్ గ్రాంటు వచ్చే అవకాశం ఉంది కానీ దానికోసం కూడా బడ్జెట్ ఎక్కడా కేటాయించినట్లు కనపడతలేదు అధ్యక్షా. ఈరోజు జి.ఎస్.టి క్రింద 58 కోట్లు పైగా, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా రూ. 19 వేల కోట్లు పైగా ఎక్సైజ్ ఆదాయం రూ. 27 వేల కోట్లు పైగా, వ్యాట్ సేల్స్ రూ.37 వేల కోట్లు పైగా, వెహికిల్స్ టాక్స్ ద్వారా రూ.8535 కోట్లు వస్తాయని అంచనా వేసింది. కానీ ఈరోజు స్టాంపు డ్యూటీ లాస్ట్ టైంకి మొన్నటికీ స్టాంపు డ్యూటీలు తగ్గినాయి అధ్యక్షా. ఎందుకంటే రియల్ ఎస్టేట్స్ పడిపోవడం వల్ల స్టాంపు రిజిస్ట్రేషన్ డ్యూటీస్ తగ్గడం వల్ల, అది తెలిసిన తరువాత కూడా మళ్ళీ రెవెన్యూ పెంచి ఈ బడ్జెట్‌లో చూపిస్తున్నారంటే ఇది తప్పిదం కాదా అని నేను అడుగుతున్నాను అధ్యక్షా.

గత ఏడాది 2024-25 ప్రభుత్వ పన్నుల ద్వారా ఆదాయం రూ. 1 లక్ష 38 వేల 181 కోట్లు అంచనా వేసింది. కానీ ఇప్పుడు అంచనాలు రూ. 1 లక్ష 29 వేల 406 కోట్లుగా సవరించింది. అంటే ఆదాయం రూ. 8 వేల 375 కోట్ల మేర మళ్ళీ తగ్గనుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

లిక్కర్ ద్వారా గత ఏడాది రూ. 20 వేల కోట్ల వరకు రాబడి వస్తుందని అనుకుంటే రూ. 25 వేల కోట్లకు పైగా ఆదాయం సమకూరింది అధ్యక్షా. అంటే ఈ రాష్ట్రం మొత్తం లిక్కర్ మీద నడుస్తుందని స్పష్టమవుతుంది. ప్రభుత్వం బెల్టు షాపులు పెంచడం ద్వారానే లిక్కరు రేటు పెరిగింది అధ్యక్షా. బిఆర్ఎస్ బాటలో కాంగ్రెస్ నడుస్తూ తెలంగాణను లిక్కర్ స్టేట్‌గా మారుస్తున్నారు. ఇప్పుడు లిక్కర్ రెవెన్యూ ఇంకా పెరుగుతున్నట్లుగా మీ అంచనాలలో చూపిస్తున్నారంటే బెల్టు షాపులని వీళ్ళే పెంచి పోషిస్తున్నారు, బెల్టు షాపుల ద్వారా లిక్కరుని పెంచి పోషించడమే కాకుండా లిక్కర్ అమ్మకాలను పెంచుతూ ఆదాయం వెంట పడ్డారంటే ఇది చాలా బాధాకరం అధ్యక్షా. ఈ రాష్ట్రంలో రూ.22 వేల కోట్ల రూపాయలు కేవలం లిక్కర్ ద్వారా వచ్చే ఆదాయం మీదనే ఆధార పడటం చాలా బాధాకరమని తెలియజేస్తున్నాను.

చివరిగా నేనొకటి చెప్తున్నాను. అప్పు తగ్గకపోతే శ్రీలంక, వెనిజులా మాదిరిగా తెలంగాణ మారడం ఖాయం అధ్యక్షా. ఈ రకంగా రేపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చక్కబెట్టే ఉద్దేశ్యం ఉంటే కాంగ్రెస్ పార్టీ అలివికాని హామీలు ఇచ్చేది కాదు. అందుకే బిజెపి ఎన్నికలలో అలివికాని హామీలు ఇవ్వలేదు. కాబట్టే జనం కాంగ్రెస్ హామీలకి ఆకర్షితులై ఆ పార్టీని గెలిపించారు. ఇప్పుడు సంపద పెంచుతాం, పంచుతాం అంటున్నటువంటి ప్రభుత్వ పెద్దలు, ఆ సంపద పెంచే మార్గాలేంటో ఈ సభ ద్వారా ప్రజలకు చెప్పాలి. ఇప్పుడిచ్చినటువంటి హామీలను అమలుచేయలేక, బిఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టేందుకే భారీ అప్పులు చేస్తుంది. నిస్సహాయులైన వారికి సంక్షేమ పథకాలు అందిచాల్సిందే. కానీ ఈ పథకాలు ఎలా ఉండాలంటే, చేపలు ఇవ్వడం కాదు, చేపలు పట్టడం నేర్పే మాదిరిగా ఉండాలి తప్ప మీరు చేపల కట్టలనే తెంచేసి..

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్, మహేశ్వర రెడ్డి గారు మంచి సూచనలు ఇస్తారనుకుంటే క్రిటిసిజమ్ చేస్తూ పోతూ చెప్పిందే ఇప్పటికీ రెండు మూడు మార్లు చెప్పడం జరిగింది. చాలా సంతోషం. సూచనలు ఇవ్వమనంటే.. ఇప్పటికే గంటా ఇరవై నిమిషాలు అయిపోయింది. కౌన్సిల్‌కు పోయేది ఉంది. కౌన్సిల్‌కు కూడా పోయేది ఉంది సార్. మీద్వారా వారికి అప్పీల్ చేసినా కానీ మళ్ళీ మాట్లాడుతున్నారు. ఆయన లిక్కర్ గురించి మాట్లాడారు. మేము కూడా చెప్తాం. పన్నుల విషయం మాట్లాడారు. మేము అది కూడా చెప్తాం. అన్ని విషయాలలో మా డెప్యూటి సిఎం గారు సమాధానం చెప్తారు. దయచేసి కోఆపరేట్ చేయమనండి. సమయం కూడా చూడాల్సిన అవసరం ఉంది. మీరు కూడా గంట మీద ఇంకా ఇరవై నిమిషాలు మాట్లాడారు సార్.

MR. SPEAKER:- Respected Akbaruddin Owaisi ji.

SRI AKBARUDDIN OWAISI (FLOOR LEADER - AIMIM):- Hon'ble Speaker Sir, I take the opportunity to speak on the Appropriation Bill relating to the Budget Estimates for the next Financial Year i.e. 2025-26 and the Supplementary Estimates for the current year. Sir, before I go into the specifics, I would like to point out that an Appropriation Bill is a proposed law that authorizes the Government to spend money specifically from the consolidated fund of the State for the services of the Financial Year after the Legislature has approved the Budget and voted on Demands for Grants. Sir, after the State Budget for the Financial Year is presented and the Appropriation Bill is passed by the State Legislature, the Government comes up with the Supplementary Estimates of expenditure towards the closure of the Financial Year. Sir, in last July the State Legislature has passed the Appropriation Bill for the Financial year 2024-25 after presentation of the full-fledged State Budget. Now, the Government has come up with the Supplementary Estimates of the expenditure for the Financial Year 2024-25 which are to be approved through the Bill authorizing the supplementary appropriation. The State Budget for the year 2024-25 provides the appropriation of Rs. 2,91,228 Crore and now supplementary appropriation provides for further expenditure of Rs. 1,56,009 Crore in the year 2024-25.

6.00 సా. Hon'ble Speaker Sir, thus when we calculate the total budgetary appropriation for the financial year including supplementary appropriation, it adds up to Rs.4,47,237 crore Sir. Sir, it breaks all time record in the State's fiscal history Sir. However Sir, it does not mean that the actual expenditure of the State will reach this mega figure especially when the revised estimate for the current financial year indicates a huge shortfall compared to the budget estimate. Sir, the revised estimate expenditure of Rs.2,66,034 crore for the year 2024-25 shows a shortfall of Rs.25,194 crore, an expenditure compared to budget estimate.

Going further ahead Sir, in the General discussion on the Budget also and now in this discussion on the Appropriation Bills also my learned friend, Deputy Chief Minister and Finance Minister saheb is not there. I was expecting that at least he would be there listening to me. I know that the other Ministers are here and making a note but I was expecting him to be here so that we could get some reply, but it is so unfortunate that at the time of my speech on the General discussion on the Budget and also at the time of discussion on the Demands for Grants, Hon'ble Finance Minister was not there. Right now also, he is not here. Sridhar Babu saheb is here. He sits here continuously. I thank him for the same. Thank you very much Sir.

Going further ahead Sir, the supplementary estimates for the year 2024-25 for Rs.1,56,009 crore covers all the 38 Demands for Grants. Sir, the major supplementary allocation includes Rs.1,05,072 crore for Public Debt followed by Irrigation of Rs.17,075 crore, for Finances Rs.9,866 crore excluding public debt, for Energy Rs.3,698 crore, for Panchayat Raj Rs.3,504 crore, for School Education Rs. 2,701 crore, for Medical and Health Rs .2,195 crore and for Home Administration Rs. 2,166 crore Sir. I may say that it has become customary for the officials to propose huge supplementary, additional or excess grants for the Departments to impress their political bosses even though they know that there are substantial shortfalls in expenditure compared to the budget estimates. So the revised estimates also point out the huge shortfall in the revenue receipts, the capital receipts and the expenditure in the current financial year. The revised estimate for the revenue receipts is Rs. 2,02,108 crore as against the budgeted estimate of Rs. 2,21,242 crore. The revised estimate for the capital receipt is Rs. 64,501 crore as against the budget estimate of Rs.69,572 crore. When the State is facing severe resource crunch, where is the financial means for incurring the supplementary expenditure, is a question mark. I hope that the Hon'ble Finance Minister would give me a reply to this concern which I have

raised Sir. I may also recall that while presenting the State Budget for the year 2025-26 the Finance Minister saheb says: "We have struck a perfect balance between welfare and development much like a twin engine system driving the chariot and the good governance forward with exceptional momentum." Hon'ble Speaker Sir, this reminds me of the phrase "sounds like a gem" from the BJP's vocabulary, much like the double engine Government and much like what the Hon'ble Chief Minister saheb had said: "*Bade bhai and chhote bhai ka rishta*" (the relationship between the elder and the younger brother).

Sir going further ahead, the 'Telangana Rising', moreover while this slogan under the BRS Government was 'Bangaru Telangana', now the Congress regime has come up with 'Telangana Rising 2050' vision under the leadership of Chief Minister, Revanth Reddy saheb. 'Telangana Rising 2050' sounds similar to 'Swarna Andhra 2047' vision of TDP Government led by Sri Chandrababu Naidu saheb in Andhra Pradesh. I may assure that our party fully supports the Government's statistics and its road map for Telangana for the next decade envisaging a five-fold expansion of the current 200 billion dollar economy into a trillion dollar economy. I was listening to my learned friend, KTR saheb who was asking as to how you would achieve this and how you are going to do it. I answer to this question has also been sought by me, but I would only like to caution the Government that the road map may be littered with the pitfalls if the State continues to face a precarious financial position which will impact its ability to spend on development, infrastructure and the secondary industries and tertiary services sector Sir. The growth engine for the State to become a one trillion dollar economy are the industries and manufacturing sector and Information Technology and the services sector, because the primary sector agriculture and its allied sectors cannot grow beyond the limits. Sir, while appreciating the efforts of the Chief Minister to mobilize investment of Rs.1,92,900 crore, approximately 2.4 billion dollars in 15 months, I would say that the State will have to mobilize 200 billion dollars of investment in 10 years to achieve the goal of making the State a trillion dollar economy. Sir, incidentally 'Swarna Andhra at 2047' vision of making Andhra Pradesh a 2.4 trillion dollar economy by 2024, I must appreciate Chandrababu Naidu saheb, I remember that he had also come up with the vision 2020 in the then united Andhra Pradesh. The Finance Minister, Bhatti saheb also talks about Mega Master Plan 2050 to make Telangana a leader in modern technology, clean energy and sustainable development. The Mega Master Plan 2050 seeks to decentralize industrial development away from Hyderabad and spread it across the State by promoting sectors, specific industrial cluster in IT, Pharma, Healthcare, Automobile, Manufacturing etc. Hyderabad Warangal Industrial Corridor along with both sides of National Highway 163 is also envisaged with creating a strategic growth corridor that will attract investment and boost regional industrialization. Greenfield Pharma culsters are also planned in Rangareddy and Mahabubnagar districts. Another initiative of the Government is the Future City Plan as India's first Net Zero Future City spread over 765 Sq.kms. across 56 villages between Srisailam and Nagarjuna Sagar Highway. This mega urban project is planned to derive innovation and economic growth. I would like the Government to take the opposition parties into confidence and call an All Party Meeting to elicit their views and suggestions on 'Telangana Rising 2050' vision Mega Master Plan 2050, Hyderabad Warangal Industrial Corridor, Future City, Greenfield Pharma Clusters and similar proposed initiatives Sir. Now Sir, I welcome the vision of 'Telangana Rising 2050', Mega Master Plan 2050, Hyderabad Warangal Industrial Corridor, Future City and Greenfield Pharma Clusters. When we welcome all these things, at the same time, we regret we are surprised as to how you forget the old city of Hyderabad. Sir, kindly make a similar vision for the old city. The city continued to expand and continued to be inhabited and thus moved

forward. If we have to see North, South, East and West, if any area is underdeveloped, that is only the South of Hyderabad i.e. the old city of Hyderabad. On the one side, there is Hi-Tech City and Gachibowli where there are flyovers, underpasses, buildings, towers, parks and playgrounds and all developmental activities are coming up there. In addition to this, we see the continuous developmental activities at L.B.Nagar, Shamshabad etc., but when we see backwards towards the old city, no plans for development are made and there are no intentions for the same. It is only promised that we will develop the old city and make it better, but till today nothing has been done Sir. I welcome the vision of 2050, but I would like to appeal that the old city of Hyderabad may also be included in your vision, so that we will see it changing and growing not today but at least after 20-25 years where everyone would get an opportunity for employment, development, prosperity, happiness and good fortune.

6.10 సా. Sir, I also welcome the speed, smart, proactive, efficient and effective delivery initiative to fast track the completion of 19 key projects within the stipulated time frame. Some of the major projects include Musi River Development Front, Metro Rail expansion, Regional Ring Road, construction of new Osmania Hospital. Foundation Stone has been laid for the Osmania Hospital for which I thank the Hon'ble Chief Minister, but at the same time, I would certainly like to say that when I was looking at the Demands pertaining to the Health, there are no allocations in the Demands for Grants for construction of the Osmania Hospital. It is not known as to how you are going to do that. I hope that you at least will include Osmania Hospital while seeking approval in the Appropriation today. I think that it is my moral duty to thank the Hon'ble Chief Minister and the Hon'ble Minister for Health for laying the foundation stone for the Osmania Hospital complex which would be a 2,000 bedded hospital to an extent of 27 acres of land by spending Rs.2,700 crore. At the same time, I also thank the Hon'ble Chief Minister for the sewerage works being taken up in Chandrayangutta Constituency with a cost of about Rs.300 crore. Rs.200 crore had been given for road widening works and another Rs.100 crore has been given recently. I also thank the Hon'ble Chief Minister and the Hon'ble Minister for Finance for the same. Metro Rail for the old city was kept pending since a long time, I thank them for laying the foundation stone for it. We had separately demanded Rs.100 crore for the road widening works pertaining to the Metro Rail. I hope that you would accept the said demand. Sir, I have been repeatedly requesting for the funds to be given to Quli Qutub Shah Urban Development Authority which has been given the responsibility of taking up Charminar Pedestrianization Project. Mir Alam Tank, Mir Alam Mandi and Murghi Chowk also need to be developed. The responsibility of these works has also been given to Quli Qutub Shah Urban Development Authority, but funds are not there with the said Authority. Sir, through you, I would like to request the Hon'ble Minister if he is noting down the same, to kindly give Rs.100 crore for at least starting all these works. The upcoming GHMC Elections are scheduled to be held in December 2025 or January 2026. There is a major issue in the city especially at Kukatpally, Amberpet, Chandrayangutta and in the outskirts of the city where houses had been constructed under JNNURM about 15-20 years back. The said houses wherein poor people reside, have become very weak and are in a dilapidated condition. Water is leaking through the roofs, walls have become weak, electrical wirings are burnt as a result of which the residents are facing much inconvenience. Through you, I would like to request the Government to release at least Rs.25 crore for starting the maintenance work for those houses. The remaining amount may be given at a later date. I am asking for only Rs.25 crore which is not a big amount. I have repeatedly requested for establishment of a Minorities Study Centre in all the Districts, but this has not been done. Sir, one important thing is that there is a success for every leader in the Assembly. My success is also there in many things. I always remember

Dr.Y.S.Rajasekhara Reddy. Muslim minority students used to be denied scholarships earlier. There was a different scholarship for the SCs, STs, BCs and Minorities. Minority students used to get Rs. 30/-, Rs. 50/- and Rs. 100/- only. They never had any fees reimbursement or scholarships for professional courses. But, I would say that it is a major success of my life. When I was speaking in the House, at that particular time, Chief Minister, Dr.Y.S.Rajasekhara Reddy was not listening to me as he was busy speaking to someone. About 20 years back, I was young. I started shouting stating that I do not know whether I am speaking in Modi's Gujarat Assembly or in Dr.Y.S.Rajasekhara Reddy's Andhra Pradesh Assembly. Dr.Y.S.Rajasekhara Reddy immediately responded and said: Akbar, what are you saying? Are you comparing me with Mr.Narendra Modi? Then I said: "Sir, I know that you are not Mr.Narendra Modi of Gujarat State, but still I am requesting you to see that only Rs.20/- are being paid to the Muslim students, Rs.50/- are being paid to the Muslim students and Rs.100/- are being paid the Muslim students". He was really surprised and shocked. He was sitting in the Andhra Pradesh Legislative Assembly. He rose up from his Chair and said that Muslim students will also be given scholarship on par with SC, ST and BC students till saturation. That announcement was made and it started from there. Till the time Congress Government was there, Muslim students used to get Pre Matric Scholarship. Later on, after the formation of Telangana State the Government of India used to send some funds. Pre Matric Scholarship used to be given from those funds. However, during the BRS regime, Pre Matric Scholarship for minority students was shut down. I have raised this issue earlier and today also I am raising this issue. Sir, you have allocated Rs.3,000 Crore for the welfare of the minorities but the maximum expenditure will not be more than Rs.60 Crore. So, kindly make a note of this and include this Pre-Matric Scholarship for Minority students. The reason why I am saying is that SC, ST and BC students are getting Pre-Matric Scholarships but only Muslim students are not getting Pre-Matric Scholarship Sir. So, this is very important Sir. When I stand here and remember Dr.Y.S. Rajasekhara Reddy saheb, I want to stand here and remember Mr. Revanth Reddy saheb for again starting this Pre-Matric Scholarship for the Muslim students. T.S.Prime for Muslims, T-Hub, V-Hub and Incubators have always been promised for the Muslims Sir, but that has not been happening Sir. So, this is the reason why I request you to include the old city in your Vision 2050. We want I.T Towers, we want incubators, we want startups and we want our youth also to participate in the nation building activities Sir. If we have to see last year, 80% of the Minorities budget was released, but if we see this year where 2-3 days are left, only 45% of the Minorities budget has been released. After taking into consideration the latest releases, the total allocation was about Rs.3,000 crore, but the releases are Rs.1,466 Crore Sir, which is only 49%. Through you, I would like to tell the Hon'ble Minister that in the last year, you had released Rs. 1,755 crore for the Minorities and during the current year, it is Rs.1,466 Crore. Kindly give at least Rs.1,800 crore for this year. We would be happy that some good work is going on.

Again for the third time why I say this is that my two or three speeches were related to the Finance Department and unfortunately the Hon'ble Finance Minister was not there in the House. Sir, last year, the Hon'ble Finance Minister had promised in this House to pay compensation to the family members of the victims who died in the fire mishap at Red Hills, but the same has not been given till today. Sir, when we deliver a speech, we do not get a reply for it. It is true that you do not give a reply for many things. That is your discretion, authority and wish. I cannot force and say that you should give definitely give a reply on this. But, at least you should reply on the promises which you have forgotten and we are reminding you. The assurance and the word which you had given in this House which you have forgotten and we are reminding you, at least reply on that Sir. It is very sad that you had promised to pay them

compensation, but you have not given them the same till date. I hope that you would kindly consider the same.

Sir, I would also like to say about the Waqf properties. In Dharani portal we had requested the earlier BRS Government to include waqf properties in the entries of the prohibited list, and today also we are requesting for the same. Sir, there is a G.O. pertaining to auto log where the notified waqf lands are included in that and it comes under the prohibited list. But, it has not been done in the Bhoomata portal. I hope that through this auto log, notified waqf lands would be included in the prohibitory list in the Bhoomata portal.

ఇందులో భాగంగానే కొంతమంది జర్నలిస్టులు ఉన్నారు, అవుట్ సోర్సింగ్ ఇటువంటి వాళ్లందరూ ఉన్నారు. అవుట్ సోర్సింగ్‌లో మన దగ్గర ఉన్న వాళ్ళను మనం చూసుకోవాలి. ఇక్కడ అసెంబ్లీలో చట్టాలు చేస్తూ చేస్తూ, ఇక్కడే వాళ్ళు ఆకలి బాధలతో నోరెళ్ళబెట్టి మాకేమన్నా అవకాశం ఇవ్వగలుగుతారా? జీతాలు పెరుగుతాయా ? లేదా? అని రోజూ అడుగుతా వుంటారు అధ్యక్షా. ఈరోజు అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులు సెక్రటేరియట్‌లో ఉన్న వాళ్ళు, వాళ్ళకి మినిమం వేజ్ ఇప్పించండి. వాళ్లని పర్మినెంట్ ఇప్పుడు చేయాలి అని నేను అనను కానీ, ఆ విధంగా దాని ప్రకారం వారి జాగ్రత్తలు చూడాలి. జర్నలిస్టులకి సంబంధించి మాత్రం, వారికొక స్కీంని తీసుకురావలసినటువంటి అవసరముందని నేను మీద్వారా ఒక ప్రత్యేకమైనటువంటి జర్నలిస్టు పాలసీ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

చివరిగా శ్యాంపిట్రోడా.. మీకు తెలుసుకదా. He is your advisor. ఆయన రాసింది.. అప్పుడప్పుడు ధన బలంతో కొందరు వ్యక్తులుచే నడుపబడే కేసినోల మాదిరిగా గానీ, స్థానిక మార్కెట్లల్లో, నగదు, సహజవనరులు మోసపూరితంగా తారుమారు చేసి చూపించడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ముఖ్యమైన మార్కెట్లు, స్టాక్ మార్కెట్‌ని ప్రభావితం చేసే అవకాశం దృష్ట్యా వాటి నిర్వహణ యాజమాన్య విషయంలో అధిక పారదర్శకతను, కఠిన నిబంధనలను తీసుకురావలసి ఉంటుంది. అంటే అంత ఫేక్‌గా ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు మార్కెట్లను ప్రభావితం చేస్తారని ఆ శ్యాంపిట్రోడా, he was an advisor to Mr. Rahul Gandhi. ఇప్పుడు లేరనుకుంటా. గొప్ప వ్యక్తి అతను. ఆ తరువాత ఏమి రాశాడంటే మనకు అసంఘటిత కార్మికులను, చిన్న వ్యాపారాలను, స్థానీయ ప్రతిభను, స్థానీయ మార్కెట్లను, స్థానీయ లలితకళలను, స్థానీయ చేతివృత్తులను, స్థానీయ సంగీతాన్ని, స్థానీయ ఆహార వినియోగాన్ని, స్థానీయ సంస్కృతిని, సాంప్రదాయాలను ప్రోత్సహించి దిగువ నుంచి ఎగువకి పనిచేసే ఆర్థిక వ్యవస్థ కావాలి. నేనెప్పుడూ మొత్తుకుంటూ ఉంటానే, అదీ ఈయన రాసింది. క్రింద నుంచి పైకి తీసుకువెళ్ళే ఆర్థిక వ్యవస్థ కావాలి. మనకున్న విస్తృత సంధానిత చిన్న చిన్న వ్యాపారాలన్నిటినీ నెట్‌వర్కింగ్ చేసి అవి ప్రపంచ వ్యాప్తంగా అందుకునేలా చేసి ఒకకొత్త భాగస్వామ్య ఆర్థిక వ్యవస్థను, ఆదాయాలను, సంపదలను, ఉద్యోగాలను, పట్టణ ప్రాంతాల నుంచి గ్రామీణ ప్రాంతాలవైపు శ్రమించేలా, జల్లెడ పట్టేలా అనేక అవకాశాలు సృష్టిస్తుంది. ఇది ఈ మార్పు ఇప్పటికిప్పుడు అవుతుందో? లేదో? తెలవదు కానీ శ్రద్ధ పెట్టాల్సిన అవసరముందని నేను కోరుతున్నాను అధ్యక్షా.

చివరగా, రెవెన్యూకి సంబంధించి చాలా చర్చించాము. అందులోకి నేను వెళ్ళను. కానీ హోంకి సంబంధించి మాత్రం హోం ఎంత బాగుంటే ప్రభుత్వానికి అంత బాగుంటుంది. హోంలో ప్రజలు ఎంత స్వేచ్ఛగా ఉంటే ప్రభుత్వానికి అంత మంచిపేరు వస్తుంది. ప్రజలు స్వేచ్ఛ లేని, స్వాతంత్ర్యం లేని పరిపాలనను ఎప్పుడూ కోరుకోరు. అది మీకు తెలిసి జరిగినా, తెలియక జరిగినా అత్యుత్సాహంతో ఈ ప్రివెంటివ్ అరెస్టులు అవీ, ఇవీ.. ఏదైనా అందోళన అనగానే, సపోజ్ హైద్రాబాదులో ఎవరో పిలుపునిస్తారు. వాళ్ళు ఏ సంఘం వాళ్ళో మాకు తెలియని కూడా తెలవదు. ఆయన ఓ పిలుపు ఇస్తాడు. కొత్తగూడెంలో ఉన్న వాళ్ళను అరెస్టు చేస్తున్నారు. అరే మేము స్నేహ పార్టీ అని అన్నా కానీ వాళ్లకి అదీలేదు, ఇదీలేదు. అందుకని వాళ్ళ అత్యుత్సాహం కొద్దిగా కంట్రోల్ చేయాలని నేను కోరుతున్నాను.

చివరిగా కొన్ని రిప్రజెంటేషన్లు వచ్చాయి. మీ జిల్లావే అధ్యక్షా. తాండూరులో వచ్చే నీళ్ళన్నీ మురికినీళ్ళు. ఆ చెరువులు బాగుచేయాలని మా విజయలక్ష్మీ పండిట్ ఊరికే అడుగుతా వుంటారు. ఆ చెరువు బాగుచేయించమని మీద్వారా కోరుతున్నాను. అక్కడ ఒక కాగ్నా అనే నది

ఉంటదట. ఆ నది నుంచే మురికినీళ్ళన్నీ వస్తావుంటాయట. అదొక్కటి బాగుచేయాలి. ఇంకొకటి ఒక 200 మంది హోంగార్డులని 2011లో అన్యాయంగా తొలగించారని చాలా సార్లు అడుగుతున్నారు. ఈ అంశాలను కూడా.. లెటరుని మీకు పంపిస్తాను. మీద్వారా ఇటువంటి సమస్యలన్నీ పరిష్కారం చేయండి. మంచి పరిపాలన చేయమని కోరుతున్నాము. మంచి పరిపాలన చేయండి. అంకిత భావంతో చేయండి. మీకు మంచి పేరు రావాలి. మీకు మంచి పేరు వస్తే మాకు సంతోషం. మీరు సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను. మీరు సక్సెస్ అవుతారని ఆశిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. శంకరయ్య (షాద్‌నగర్):- అధ్యక్షా ద్రవ్య వినియోగ బిల్లు చర్చలో నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశం పేదరికంతో కూడుకున్న దేశం, అత్యధిక జనాభా కలిగిన దేశం. విభిన్న మతాలు, విభిన్న కులాలు, విభిన్న భాషలు, విభిన్న ప్రాంతాలతో నెలకొన్న భారతదేశం ఇది. ఈ అఖండ భారతదేశాన్ని సామాజికంగా, ఆర్థికంగా, సమానత్వంగా, స్వేచ్ఛగా బ్రతకడానికి ఈ పార్లమెంటు వ్యవస్థను మన నాయకులు, మన జాతిపిత గాంధీమహాత్మా లాంటి వాళ్ళు, అంబేద్కర్ లాంటి వాళ్ళు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థను ఈ భారతదేశంలో ప్రభుత్వాలు పనిచేయాలని ఈ పార్లమెంటు వ్యవస్థను తీసుకువచ్చారు అధ్యక్షా. పార్లమెంటు వ్యవస్థ వచ్చిన తరువాత ప్రజలచేత, ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వాలే ఈ ప్రజాస్వామ్య ప్రభుత్వాలు అధ్యక్షా. ఈ ప్రభుత్వాలు ప్రజలకు నచ్చే విధంగా, ప్రజలు మెచ్చే విధంగా ఈ ప్రభుత్వాలు, ఈ పాలకులు, ఈ పార్టీలు పనిచేయాలి. ఈ దేశంలో ఎంతోమంది ప్రధానమంత్రులు ఎన్నో మార్పులను ఈ భారతదేశంలో తీసుకువచ్చారు. రాష్ట్రాలల్లో కూడా ఎన్నో మార్పులు తెచ్చారు. అంటే ప్రజలు ఇష్టపడే విధంగా, ప్రజలు నచ్చే విధంగా ఈ ప్రభుత్వాలు పనిచేయాలి అధ్యక్షా. కానీ అధికారం కొన్ని కుటుంబాలకే పరిమితమై ఆధిపత్యం మేమే చెలాయించాలని దేశంలో, రాష్ట్రంలో ఒకతంతు జరుగుతున్నది. ఈ రోజు భారతదేశంలో పార్లమెంటు వ్యవస్థ పనిచేస్తున్నది. మన రాష్ట్రంలో కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు సామాజికంగా, ఆర్థికంగా, నీళ్ళపరంగా, నిధుల పరంగా, ఉద్యోగ పరంగా వివక్షతకు గురైందని 60 సంవత్సరాల నుంచి తెలంగాణ కొరకు ఉద్యమం చేసి తెలంగాణ కావాలని పోరాటాలు జరిగినాయి.

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు యుపిఏ ఛైర్ పర్సన్ సోనియా గాంధీగారు తెలంగాణ ఇచ్చారు అధ్యక్షా. ఈ తెలంగాణలో, తెలంగాణ రావడానికి సబ్బండ వర్గాలు, ప్రజా సంఘాలు, మేధావులు, కవులు ఎంతోమంది పోరాటం చేశారు. ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారు అధ్యక్షా. కాలక్రమేణా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ప్రజలు ఒక పార్టీకి అధికారం ప్రజలు ఇస్తే ఆ యొక్క అధికారాన్ని ప్రజలు గమనిస్తుంటారు. అందులో వారి వైఫల్యాలు లేనప్పుడు ప్రజలు ఒక్క అవకాశం ఇస్తారు. ఈ రాష్ట్రంలో పది సంవత్సరాలు పరిపాలించిన పార్టీకి ప్రజావ్యతిరేకత వచ్చి మళ్ళొక్క సారి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారు. చాలా సంతోషం. ఈరోజు మా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అదేవిధంగా ఆర్థిక శాఖా మాత్యులు ప్రవేశ పెట్టిన ఈ ద్రవ్య వినిమయ బిల్లు చాలా వాస్తవంగా ఉంది. చాలా సంతోషంగా ఉంది. అధ్యక్షా, ఈ ద్రవ్య వినియోగ బిల్లు చాలా ఆమోదయోగ్యంగా ఉందని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చినటువంటి తమకు ధన్యవాదాలు, శుభాకాంక్షలు.

7.30 రా. MR. SPEAKER:- Discussion on Appropriation Bills is over. Now the reply by Deputy C.M. గారు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క (గౌరవ ఉప ముఖ్యమంత్రి – ఆర్థిక మరియు ప్రణాళిక, ఇంధన శాఖామాత్యులు):- అధ్యక్షా, మూడు లక్షల, నాలుగు వేల, తొమ్మిది వందల అరవై ఐదు కోట్ల రూపాయలకి సంబంధించినటువంటి ఈ అప్రాప్రియేషన్ బిల్లుని ఈ సభలో ప్రవేశపెట్టడం, ఆ తరువాత దీని పైన సుదీర్ఘంగా సభలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీలకి సంబంధించిన సభ్యులంతా వారి ఆలోచనలని, వారి వారి సూచనలని వారి యొక్క అనుభవాన్ని కూడా సభ దృష్టికి మీ ద్వారా తీసుకొని వచ్చి, పెద్ద ఎత్తున చాలా గంటలు దీని

పైన చర్చ జరిగింది. మనం ఈ రాష్ట్రంలో ప్రవేశపెట్టుకున్న బడ్జెట్ పైన సుదీర్ఘంగా జనరల్ డిస్కషన్ కూడా జరిగింది. అట్లాగే డిమాండ్స్ పైన కూడా సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఇప్పుడు అప్రాప్రియేషన్ బిల్ పైన కూడా వారి వారి అభిప్రాయాలు చెప్పారు. సరే, కొద్దిమంది కొన్ని రాజకీయ కారణాల చేత బాగుందనో, బాగలేదనో చెబుతూనే, కొన్ని సూచనలు చేశారు. కొద్దిమంది ఇది వాస్తవానికి చాలా దగ్గరగా ఉన్న బడ్జెట్ అని, దీని ద్వారా భ్రమలు లేకుండా, ప్రజలని మభ్యపెట్టేటటువంటి కార్యక్రమం లేకుండా జరిగే బడ్జెట్ అని, వారు చెప్పడాన్ని నేను స్వాగతిస్తున్నాను.

అధ్యక్షా, బడ్జెట్ అంటే రాబడి, ఖర్చు, ఏ ఏ శాఖలకి ఎంత కేటాయించుకుంటున్నాం, అది అర్థవంతంగా ఉందా, లేదా, అవసరానికి తగ్గట్టుగా ఉందా, లేదా అనేదే మనం సుదీర్ఘంగా చర్చించుకుంటాం అధ్యక్షా. ఈ రాష్ట్రం కొన్ని దశాబ్దాల పాటు ఈ ప్రాంతంలో ఉండే ప్రజలు పోరాటం చేసి, తెచ్చుకున్నటువంటి రాష్ట్రం. చాలా కోరికలు, ఆశలు, చాలా లక్ష్యాలు, చాలా మార్పులు, చాలా గొప్పగా ఎదగాలని, ఆత్మగౌరవంతో బతకాలని తెచ్చుకున్నటువంటి రాష్ట్రం. సో ఇటువంటి రాష్ట్రంలో, ఇటువంటి బడ్జెట్ పైన చర్చ జరిగినప్పుడు, సహజంగా మనకు వచ్చినటువంటి రాబడిని, పెడుతున్నటువంటి ఖర్చుని మనం ఎంచుకున్నటువంటి లక్ష్యాలకి అనుగుణంగా మనం ఖర్చు చేసుకుంటున్నామా, కేటాయించుకుంటున్నామా, అలా కేటాయించుకున్న నిధులని వాటి కోసమే ఖర్చుపెడుతున్నామా లేక ఇంక దేని కోసమన్నా ఖర్చుపెడుతున్నామా అనేటటువంటి చర్చలు కూడా పెద్ద ఎత్తున ఈ సభలో జరుగుతూ ఉంటాయి, జరగాలి కూడా. అలా జరిగే ప్రక్రియలో చాలా అంశాలు కొన్ని బయటకు వస్తా ఉంటాయి. కొద్ది మంది ప్రజల పక్షాన మాట్లాడతా ఉంటారు. కొద్దిమంది వారి వారి అవసరాల కోసం మాట్లాడతా ఉంటారు. కొద్దివుంది ఇంకా రకరకాలైనటువంటి రాజకీయపరమైన ఆరోపణలు కూడా చేస్తా ఉంటారు. సరే, ఏం చేసినా, అంతిమంగా ఈ సభపూర్తిగా ప్రజల పక్షాన నిలబడి, ప్రజల కోసమే చర్చ జరగాలనేది మా ప్రభుత్వం యొక్క ఆలోచన, ఆశ. తెచ్చుకున్నటువంటి తెలంగాణ రాష్ట్ర లక్ష్యాలు నెరవేరాలనేదే మా అందరి ఆకాంక్ష. అందులో భాగంగానే నేను మొన్న బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు కొన్ని విషయాలు లోతుగా, ప్రతి సంవత్సరం పెట్టినటువంటి బడ్జెట్, జరిగిన ఖర్చు, మిగిలిపాయిన నిధులు, అన్నీ కూడా వివరంగా చెప్పాను. నేను మళ్లీ వాటి లోతుల్లోకి వెళ్లను. కాని మొత్తం కలిపి ఒకటే మాటలో జిస్ట్ మాత్రం చెప్పదలచుకున్నాను. ఉదాహరణకి పది సంవత్సరాలకి మనం ఖర్చుపెట్టినటువంటి నిధులు ఎవరి కోసం ఖర్చు పెట్టాం, బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన, ప్రపోజ్ చేసినటువంటి నిధులని ఏ ఏ వర్గాల కోసం టార్గెట్ గ్రూప్స్ కోసం మనం పెట్టామా, లేదా అనేది మనం ఒకసారి ఆలోచన చేసుకోవాలి. మొత్తం బడ్జెట్‌లో మూడు లక్షల, ఇరవై ఒక్కవేల, రెండు వందల యాభై కోట్లు రూపాయలు పది సంవత్సరాల్లో ఖర్చు పెట్టకపోతే, ఆ ఖర్చు పెట్టని నిధులన్నీ కూడా ఏ వర్గాల కోసం కేటాయించామో, ఆ కేటాయించబడిన వర్గాలకు జరిగిన నష్టమేమిటో అనేది కూడా మనం ఒకసారి ఆలోచన చేసుకోవాలి. ఖర్చు పెట్టలేకపోతే, రాబడి లేదు కాబట్టి ఖర్చు పెట్టలేదు అంటే, రైట్, ఆ ఖర్చు పెట్టనటువంటి టార్గెట్ గ్రూప్స్ ఎవరు అనేది కూడా మనం ఒకసారి ఆలోచన చెయ్యాలి. అలా చూసుకుంటే, నాకు తెలిసి టోటల్‌గా ఈ రాష్ట్రంలో వెల్ఫేర్ మీద పెట్టినటువంటి నిధులు ఏవైతే ఉన్నాయో ఆ నిధులనే పెద్ద ఎత్తున ఖర్చు పెట్టలేదు గత దశాబ్ద కాలంలో.

7.40 రా. ఉదాహరణకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఉమెన్ అండ్ చైల్డ్, మైనార్టీలకు ఒక్క రూపాయి కాదు, దాదాపు రూ. 70,474 కోట్లు.., వీళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీ, ఎస్టీ, సబ్‌ప్లాన్ క్రింద రాబోయే 5, 10 సంవత్సరాల్లో దాదాపు రూ. 70 వేల కోట్లు కేటాయించి ఖర్చు పెడతామని చెప్పిన మాట నాకు ఇంకా గుర్తేఉంది. కానీ, రూ.70 వేల కోట్లు కేటాయించిన నిధులను ఖర్చు పెట్టకుండా వదిలేసిన లెక్కలు ఇవి.

బడ్జెట్‌లో సంబంధిత రంగాలకు కేటాయించిన నిధులను ఖర్చు పెట్టకపోతే అంతిమంగా ఎవరికైతే కేటాయించడం జరిగిందో వాళ్లకి ఆ నిధులు రాకపోతే నష్టపోతారు. ఈ రాష్ట్రంలో మొన్ననే సోషియో, ఎకనమిక్, పొలిటికల్, ఎడ్యుకేషన్, క్యాస్ట్ సర్వే చేసిన లెక్కల వివరాలను తెలియజేస్తాను. ఈరాష్ట్రజనాభాలో దాదాపు 86 శాతం ఈ

వర్గాల వారే ఎక్కువ సంఖ్యలో ఉన్నవారికి కేటాయించిన నిధులను ఖర్చు పెట్టకుండా పదిలేసిన విధంగా కాకుండా ఉండాలనే ఉద్దేశంతో, సంవత్సర కాలంలో మాకొచ్చిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ అంచనాలను పెంచకుండా వచ్చే రాబడిని బట్టి 4,5 శాతం అటు, ఇటుగా ఉంటే వాటిని కూడా ఖర్చు పెట్టడానికి నిధులను పోగేసుకొని సంపూర్ణంగా ఖర్చుపెట్టడం కోసమే బడ్జెట్‌ను పెంచకుండా లాజికల్‌గా ఆలోచన చేసి వాస్తవ రూపేణ వచ్చే ఆదాయానికి, ఖర్చులకు సరిపోయే విధంగా బడ్జెట్‌ను రూపకల్పన చేయడం జరిగింది. ఈ సంవత్సరంలో ఏ ఏ రంగాలకు ఎంత కేటాయించారన్న విషయాలతోపాటు వారు ఖర్చు పెట్టని విషయాలను కూడా చెప్తాను. బీసీ వెల్ఫేర్‌కు రూ. 13,320 కోట్లు, మైనార్టీ వెల్ఫేర్‌కు రూ. 3,542 కోట్లు, ఎస్సీ వెల్ఫేర్‌కు రూ. 42,034 కోట్లు అన్ని శాఖలకు సంబంధించి రూ. 70,474 కోట్లు అంటే 55 శాతం కూడా ఖర్చు పెట్టకుండా వదిలేస్తే, మేము అలా చేయవద్దని, పకడ్బందీగా, పక్కాగా కార్యక్రమాలను చేయాలనే ఆలోచనతో ఈ సంవత్సరం పెట్టిన ఖర్చులను కూడా బయటికి తీసాము.

గత 15 నెలల్లో వచ్చిన స్టేట్ ఓన్ రెవెన్యూ రాబడి రూ. 1 లక్షా 52 వేల 789 కోట్లు, సెంట్రల్ ట్యాక్స్, గ్రాంట్స్ రూ. 50,034 కోట్లు, బారోయింగ్స్ రూ. 73,269 కోట్లు మొత్తం రూ. 2 లక్షల 82 వేల 092 కోట్లు రాగా వీటిలో జీతాలకు రూ. 80,106 కోట్లు, ఇంట్రస్ట్‌లు మరియు రీపేమెంట్స్‌కు రూ. 88,564 కోట్లు,ఇతర ఖర్చులు రూ. 1,32,906 కోట్లు.. మొత్తం రూ. 3,01,576కోట్లు. పెన్షన్స్‌కు రూ. 14,573 కోట్లు, గృహజ్యోతి జీరోబిల్లు 200 యూనిట్లకు సంబంధించి రూ. 1,659 కోట్లు, సన్నబియ్యం బోనస్ సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్ ద్వారా, మహాలక్ష్మి ఆర్టీసీకి రూ. 3,222 కోట్లు ఆర్టీసీ కార్పొరేషన్‌కు, రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ. 1,205 కోట్లు, మహాలక్ష్మి ఎల్‌పీజీ స్కీమ్ రూ. 500 నేరుగా లబ్దిదారుల ఖాతాలలోకి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం భూమి లేని నిరుపేద కూలీల కోసం రూ. 50 కోట్లు నేరుగా లబ్దిదారుల ఖాతాలలోకి, రైతు రుణమాఫీ పథకం కోసం రూ. 20,617 కోట్లు నేరుగా రైతుల ఖాతాలలోకి, రైతుల బీమా రూ.1,564 కోట్లు, రైతులుకు 29 వేల పంపుసెట్లకు పవర్ సబ్సిడీ రూ.14,378 కోట్లు, రైస్ సబ్సిడీ రూ.1,804 కోట్లు, స్కాలర్‌షిప్స్ అండ్ డైట్స్ కోసం రూ. 1,653 కోట్లు, ఆర్టీసీ రూ. 1,375 కోట్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లకు చెక్కుల రూపేణా ఆయా మండలాలకు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్ 60:40 రేషియోలో, క్యాపిటల్ వర్క్స్ రిలీఫ్ అండ్ ఆర్ఆర్ ప్యాకేజ్ అండ్ మార్జినరీ కోసం రూ. 2,810 కోట్లు .ఇవి ల్యాండ్ ఎవరి దగ్గర నుండి తీసుకున్నామో వారి ఖాతాలలోకి, ట్యాక్సుల డిడెక్షన్ డిసెంబర్ 7, 2023 నుండి ఈనాటి వరకు క్లియర్ చేసిన ఏజెన్సీల బిల్స్ రూ. 11,892 కోట్లలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు రూ. 7,547 కోట్లు ఖర్చు పెట్టిన వాటిని విడదీసీ, పేజీల వారీగా, శాఖల వారీగా ఎక్కడా కన్ఫ్యూజన్ లేకుండా చెప్పిన నిధులన్ని ఆర్‌బిఐ నుండి నేరుగా వారి వారి శాఖల ఖాతాలలోకి వెళతాయని చెప్పు, వీటికి సంబంధించిన పేపర్లను వారికి కూడా పంపిస్తాను.

7.50 రా. రోడ్స్ అండ్ బిల్డింగ్స్‌కి రూ.1,582 కోట్లు, పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ రూ.1,175 కోట్లు, మెడికల్ అండ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి రూ.602 కోట్లు, ట్రైబల్ వెల్ఫేర్‌కి రూ.306 కోట్లు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్‌కి రూ.236 కోట్లు, హోం డిపార్ట్‌మెంట్‌కు రూ.151 కోట్లు, సెకండరీ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కి రూ.110 కోట్లు, అదర్ స్మాల్ డిపార్ట్‌మెంట్స్‌కి రూ.141 కోట్లు, మొత్తంగా రూ.11,892 కోట్లు, వేరియస్ డిపార్ట్‌మెంట్స్‌కి పంచింది. మొత్తంగా అదర్స్ స్మాల్‌స్కీమ్స్ రూ.25,132 కోట్లు,మొత్తంగా రూ.3 లక్షల 1,576 కోట్లు this is what we have done. I am placing this information in front of the House. నేను మొత్తం చదివి వినిపించాను. దీనిలో ఎవరికైన డౌట్స్ ఉంటే, పూర్తి స్థాయిలో వెరిఫై చేసుకోవచ్చు.

శ్రీ టి. హరీష్ రావు:- (మైక్ లేకుండా) మాకు కూడా పంపివ్వండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- చెప్తాను. I am coming. మీకు కూడా పంపిస్తాను. ఇంకా చాలా ఉన్నాయి.

శ్రీ టి. హరీష్ రావు:- (మైక్ లేకుండా)10 గంటలకే పూర్తి చేయాలని అంటున్నారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- ఏం పర్వాలేదు. రాత్రి 12 గంటలైనా పర్వాలేదు. సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. Don't worry.

శ్రీ టి. హరీష్ రావు:- (మైక్ లేకుండా)10 గంటలకే పూర్తి చేయాలని అంటున్నారు కదా!

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- 10 గంటలు కాదు, ఉదయం 4 గంటల వరకైనా చెప్పడాని సిద్ధంగా ఉన్నాను.

శ్రీ టి. హరీష్ రావు:- (మైక్ లేకుండా) very good.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- I wish you all the best.

(ఈ సందర్భంగా సభలో నవ్వులు)

వీళ్ళు కొన్ని బిల్స్ పెండింగ్ పెట్టిపోయారు. ఈ మధ్య బిల్స్ కావాలి, బిల్స్ కావాలి, బిల్స్ ఎందుకు ఇవ్వడం లేదని అడుగుతున్నారు.

శ్రీ కె. తారక రామారావు:- (మైకు లేకుండా) మీరు పెండింగ్ పెట్టలేదా బిల్స్?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, చెప్తాను. కేటీఆర్ గారూ, మీకు కూడా చెప్తాను. రూ.5 లక్షల లోపు వాళ్ళు వీరి హయాంలో పనుల చేసి ఉంటారు. గ్రామీణ ప్రాంతాలలో రూ.5 లక్షలంటే, దాదాపు నామినేషన్ల మీద ఇచ్చే పనులే అధ్యక్షా. చిన్న చిన్న వాళ్ళు వారిని ఇబ్బంది పెట్టడం ఎందుకని, వీళ్ళు as on 4.12.2023 కి బిల్స్ జనరేట్ అయ్యి వచ్చాయి. ఇంకా రానివి చాలా ఉన్నాయి. వాటి గురించి కూడా చెప్తాను. రూ.122 కోట్లుంటే, రూ.194 కోట్లు క్లియర్ చేశాను.

శ్రీ టి. హరీష్ రావు:- (మైక్ లేకుండా) రూ.122 కోట్లుంటే, రూ.194 కోట్లు ఎట్ల కట్టారు సార్?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- తరువాత వచ్చి యాడ్ అయ్యాయి. అవి కూడా చెప్తాను. రూ.5 లక్షల నుండి 10 లక్షల వరకు పెండింగ్ బిల్స్ 4.12.2023 కి 86 వచ్చాయి. వాటితో ఇంకొ కొన్ని బిల్స్ కలిస్తే, రూ.146 కోట్లు క్లియర్ చేశాము. Rs.10 lakhs to Rs.1.0 crore bills కి సంబంధించి 749 04.12.2023 కివచ్చి ఉంటే, ఆ తరువాత మళ్లీ బిల్లులు జనరేట్ అయ్యి పస్తే, రూ.916 కోట్లు క్లియర్ చేశాము. మీ టైంలో రూ.957 కోట్లు పెండింగ్ పెట్టిపోతే, పెండింగ్ అంటే, in the sense ఈ టైంకే అప్పటికే బిల్స్ వస్తే మీరు ఇవ్వకుండా పోనివి, శాంక్షన్ చేసి పెట్టినవి చాలా ఉన్నాయి అవి కూడా చెప్తాను. అవి తరువాత వచ్చినవి కూడా రూ.1,257 కోట్లు కూడా మీరు శాంక్షన్ చేస్తే, మీ హయాంలో చేసిన బిల్లులే, మేము వచ్చి శాంక్షన్ చేసినవి కాదు ఇవి.

(అంతరాయం)

I follow exactly what you have followed Harish Rao garu... అధ్యక్షా రూ.40 వేల కోట్లు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పటికీ, వారి హయాంలో శాంక్షన్ చేసిన వర్క్స్‌కి బిల్లులు రెడీ అయ్యి మా దగ్గర పెండింగ్ పెట్టుకొని ఉద్యోగస్తులని కాకుండా టోకెన్ల వరకు వచ్చి పెండింగ్ పెట్టిన బిల్లులు.., అధ్యక్షా ఇవి మాత్రమే కాదు. వీరు ఎంత గొప్ప వాళ్ళంటే, వీరు చేసిన మొత్తం శాంక్షన్ వర్క్స్ ఒక లక్ష 59 వేల 940 కోట్ల రూపాయలు చేశారు. అంటే ఒక లక్షా అరవై వేల కోట్ల రూపాయలు పనులు శాంక్షన్ నారందరితో పనులు చేయించి బిల్లులు ఇవ్వకుండా ఈ రాష్ట్రప్రభుత్వంపై వారందరినీ పడేసి వెళ్ళిన ప్రభుత్వం వీరిది అధ్యక్షా.

(అంతరాయం)

క్యాన్సిల్ చేయవచ్చా లేదా అనేది కూడా చెప్తాను. నాకు తెలుసు, మీరు ఏమైనా చేయగలరు. ఎవరు వచ్చినా, ఏమైపోయినా, ఎవరు ఆత్మహత్య చేసుకున్నా మీకేం బాధ లేదు. ఎందుకంటే, మానవత్వం లేదు కదా మనకు. ఒక లక్ష 59 వేల 940 కోట్లు రూపాయలకు సంబంధించి మీరు శాంక్షన్ చేసి ఇచ్చిపోతే, అప్పటివరకు 40 వేల టోకెన్లు వస్తే, 40 వేలకు మిగిలిన.., అధ్యక్షా, ఇంకా ఒక లక్షా 20 వేల వారి హయాంలో చేసిన పనులకు వాళ్ళు బిల్లులు చేసుకుంటూ వస్తున్నారు. నా దగ్గర ఉన్నది ఎంత? మీరు మాకు అప్పజెప్పిన అప్పుల భారతోపాటు రాబడి అన్ని కలిసి నాకు ఇచ్చింది ఎంత? మా దగ్గర మిగిలింది ఎంత? ఒక లక్షా 60 వేల కోట్ల రూపాయల బిల్లులు ఎప్పుడు క్లియర్ చేయాలి? ఎన్ని రోజులు పడుతుంది?

శ్రీ టి. హరీష్ రావు:- (మైక్ లేకుండా) ఆ రోజు వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు రూ.56 వేల కోట్లు జలయజ్ఞం అప్పు మా మీద పెట్టి పోయిండు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, వీరు మహానుభావులు. ఎంత గొప్ప వారంటే, పెండింగ్ పెట్టడమే కాకుండా లక్షా యాభైవేల పెండింగ్ బిల్స్ కంటిన్యుయస్‌గా వస్తూనే ఉన్నాయి. నేను బడ్జెట్‌లో కూడా చెప్పాను. రూ.2 లక్షల 60 వేలకు సంబంధించి....

శ్రీ టి. హరీష్ రావు:- (మైక్ లేకుండా) ఆ రోజు వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు రూ.56 వేల కోట్లు జలయజ్ఞం అప్పు మా మీద పెట్టి పోయిండు. ఆనాడు బడ్జెట్ రూ.56 వేల కోట్లు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం మా మీద వేసింది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, మిగిలినది ఎంత అనేది వీరికి, సభకు, రాష్ట్రానికి కూడా తెలియాలి. నా దగ్గర ఉన్నటువంటి.., మనకు వచ్చిన రాబడి....

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి(మైక్ లేకుండా):- కొత్తది కాదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, మీ ఇష్టం వచ్చినట్లు చేసుకుంటూ పోతే, అందుకే నేను అంటాను. ఈ రాష్ట్రాన్ని ఆర్థిక పరిస్థితి విషయంలో ప్రక్షాళన చేయాల్సిన పరిస్థితి ఉంది. అందుకే చెబుతున్నాను మీకు. మీరు చేసిన ఆర్థిక అరాచకత్వం మొత్తం సభ ముందు పెడుతున్నాము. salaries, repayments కలిపితే లక్షా 60 వేల కోట్ల రూపాయలు పోతున్నాయి. పథకాలకు లక్షా పది వేల కోట్ల రూపాయలు పోతున్నాయి. అవి, ఇవి కలిపితే 2 లక్షల 30 వేల కోట్ల రూపాయలు పోతే, మన దగ్గర మిగిలి ఉన్నది. ఆర్ఈ ప్రకారం 2 లక్షల 60 వేల కోట్ల రూపాయలు అనుకుంటున్నాను. ఇవి కలిపితే 2 లక్షల 30 వేల కోట్ల రూపాయలు పోతే, నా దగ్గర ఉండేది రూ.30 వేల కోట్లు.

శ్రీ జి. వివేక్ వెంకట స్వామి:- (మైక్ లేకుండా) ఆదాయం పెంచాలి మీరు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, పెంచుతాము. ఎట్లా పెంచాలో కూడా చెప్తాను. పెంచుతాము. రూ. 30 వేల కోట్లకు సంబంధించి మీ రూ. 40 వేల కోట్లు.., అది పెండింగ్. దానికి ఉద్యోగస్తులకు సంబంధించిన అంశం ఎంత గొప్ప పనిచేశారో చూడండి. రూ. 5 వేల కోట్లు పెండింగ్ పెట్టి పోయారు. ఇంకో రూ. 5 వేల కోట్లు ఉద్యోగస్తులు రిటైర్ అవుతుంటే వారికి ఇవ్వాలి. ఈభారం వారిపై పడుతుందని రిటైర్ అవుతున్న వారికి కట్టాల్సిన డబ్బులు వెంటనే కట్టవలసి వస్తుందేమోనని, భారం పడుతుందని వారికి పదవీ విరమణ వయస్సును పెంచారు. ఇంకో 3 సంవత్సరాలు పెంచారు. ఒక వ్యక్తికి 3 సంవత్సరాలు పెరిగితే, 3 సంవత్సరాలు వారు కట్టాల్సిన దానిని పోస్ట్‌పోన్ చేసి వెళ్ళిపోయారు. పోస్ట్‌పోన్ చేస్తే ఏం అయ్యింది. మీరు పెట్టి పోయిన రూ.5 వేల కోట్లు, ఇదొక రూ.5 వేల కోట్లు ఇతరత్రా అన్ని కలిపి దాదాపు రూ.20 వేల కోట్లు పెండింగ్ ఉంటే, దాదాపు రూ.16 వేల కోట్లు క్లియర్ చేయడం జరిగింది. ఎందుకంటే ఈ రాష్ట్రంలో ఆదాయంలో గానీ, పాలనలో గానీ పెద్దఎత్తున భాగస్వాములుగా ఉండి పనిచేస్తున్నటువంటి ఉద్యోగస్తుల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ గానీ, హాస్పిటల్ బిల్స్ గానీ, జీపీఎఫ్‌లు గానీ చూస్తుంటే బాధ అనిపించి, నేనే ప్రయారిటీ ఇచ్చి దాదాపు రూ. 16 వేల కోట్లు ఇచ్చి, వారికొక ఆలోచన కూడా చెప్పాను. ఉన్నది ఎంత? పెండింగ్ బిల్స్ ఎంత? మీది రూ. 9 వేల కోట్లు ఉంది. రెగ్యులర్‌గా వచ్చే బిల్లులను క్లియర్ చేసుకుంటూనే, ప్రతి నెలా ఇంకొక అడిషనల్ అమౌంట్ మీకు ఇచ్చి అతి త్వరలో పెండింగ్ క్లియర్ చేస్తామని వారికి అర్థం అయ్యేట్లు చెబితే, వారు సంతోషంగా సరే, తొందరగా చేయండి సార్ అని అన్నారు.

8.00 రా. వాళ్ళకి అర్థమయ్యే విధంగా చెప్తే వాస్తవాలు తెలుసుకొని తొందరగా క్లియర్ చేయమని అన్నారు. ఇది ఉద్యోగస్తుల పరిస్థితి. వీటన్నింటి భారం మా మీద వేసి వెళ్తే కూడా సాధ్యమైనంత వరకు చేస్తున్నాము. ఇంతకు ముందు కేటీఆర్ గారు మాట్లాడుతూ మేము అప్పులు లాంగ్ టర్మ్ తీసుకొచ్చాము, చాలా గొప్ప పని చేశారు..., షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ రెండూ కూడా ఎంటి అధ్యక్షా. లాంగ్ టర్మ్ అని అంటే ఆ ఎఫ్ఆర్‌బియంలో ఉన్న లోన్లని పది సంవత్సరాల తరువాత నుంచి రీపేమెంటే మొదలయ్యే విధంగా పెట్టారు. షార్ట్ టర్మ్ కూడా అట్లాగే అనిపిస్తుంది. ఇప్పుడు ఏమైందంటే పది

సంపత్సరాలు లక్షల కోట్లు అప్పు తీసుకొచ్చి, అడ్డగోలుగా ఖర్చు పెట్టి, కట్టే పని మా మీద వేసి వెళ్ళిపోయారు. మాకు పదు సంవత్సరం నుంచి రీపేమెంట్ మొదలయింది. అప్పులు తీసుకొచ్చి ఆనందించి..,

(బీఆర్ఎస్ సభ్యులు శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి గారు .. మీరిక్కడే ఉన్నారు కదా సార్ అని అన్నారు)

ఆ రోజు కూడా నేను లెక్కలతో సహా చెప్పాను. ఏ టైం వరకు ఎంత పెరుగుతూ వస్తుందని కూడా చెప్పాను. చివరికి ఏమి చేశారంటే ఆ భారమంతా మా మీద వేసి, పెండింగ్ బిల్లులు రాకుండా, ఆ రీపేమెంట్‌కు సంబంధించి కూడా మా మీదనే వేసి పోతే కూడా ఈ రోజు జాగ్రత్తగా రూపాయి, రూపాయి పోగేసి ఇటు అప్పులు కడుతూ, ఇటు పెండింగ్ బిల్స్ జాగ్రత్తగా క్లియర్ చేస్తూ, భవిష్యత్తులో రాష్ట్రం మీద భారం పడకుండా వాస్తవ బడ్జెట్‌కు దగ్గరకు తీసుకురావాలని, అడ్డగోలుగా మీ లాగా 20% పెంచకుండా బడ్జెట్‌ను జాగ్రత్తగా మేము ప్రజెంట్ చేశాము. దానికి అభినందించాల్సింది పోయి ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్నారు.

(ఈ సమయంలో.. ఇంతకు ముందు మీ సియం గారు రూ. 71 వేల కోట్లు అని చెప్పారు అని బీఆర్ఎస్ సభ్యులు అన్నారు)

అధ్యక్షా, వారు చాలా చక్కగా చెప్పారు. విడమర్చి అన్ని చదివి వినిపించారు. ఇంకా నేను అప్పుల్లోకి కూడా పోవాలంటే అది కూడా చెప్తాను. అధ్యక్షా, నేను అప్పులు, లెక్క , ఆదాయం, ఎఫ్ఆర్‌బియం లోన్లు, ఒక్కొక్క కార్పొరేషన్ ఎంత తీసుకుంది అనే లెక్కలన్నీ తీసుకొచ్చాను. అవి కూడా చెప్పమంటే మీకు చెబుతాను. ఒక్కసారి ముఖ్యమంత్రి గారు చెప్పారు కదా అని నేను దాని జోలికి పోవడం లేదు. మళ్ళీ ఒక్కసారి వినాలని రుచిగా ఉంటే చెప్పండి, అవి కూడా చెబుతాను.

అధ్యక్షా, ఇవన్నీ నేను ఎందుకు చెప్పానంటే, అసలు రాష్ట్రంలో ఏమి జరుగుతుంది, సభకు తెలియాలి, ప్రజలకు తెలియాలి, ఈ రాష్ట్రానికి కూడా తెలియాలి అధ్యక్షా. ఎందుకంటే, జస్ట్, క్యాజువల్‌గా, రన్నింగ్ కామెంట్రీ చేసినంత సులభంగా, లేకపోతే బయట మాట్లడినట్లుగా ఈ సభలో క్యాజువల్ స్టేట్‌మెంట్స్ ఇచ్చేస్తున్నారు. ఈ సభ చాలా పవిత్రమైనది. సభ అంటే కొంత భయం ఉండాలి. సభ అంటే కొంత భక్తి ఉండాలి. సభ అంటే పవిత్రమైనది, ప్రజల కోసం మనం ఇక్కడికి వచ్చాం, మనం మాట్లాడే ప్రతి మాట ఆచి తూచి మాట్లాడాలి. కరెక్ట్‌గా, సక్రమంగా మాట్లాడుతున్నామా అనే ఆలోచనతో ఉండాలి అధ్యక్షా. అప్పుడే ఈ సభలో నిజమైన చర్చలు జరుగుతాయి. అలా చర్చలు జరిగినప్పుడే మన ఆలోచనలన్నీ కూడా ప్రజల చుట్టూ తిరుగుతాయి. అలా లేకపోతే ఇక్కడి ఏది పడితే అది మాట్లాడుకుంటూ పోతే ప్రజల కోసం ఏ అజెండా పెట్టుకొని ముందుకు పోతున్నామో ఆ అజెండాలో ఉన్న లోటుపాట్లు బయటకు రాకుండా ఉండాలనీ, ఒక్కొక్కసారి సభను మిస్‌గైడ్ చేయడం కోసం, టాపిక్‌ను డైవర్ట్ చేయడం కోసం ఏది పడితే అది మాట్లాడే పరిస్థితికి చర్చను తీసుకువచ్చి, అసలు చర్చను పక్క దోవ పట్టించి, ప్రజల అజెండా నుంచి వారి సొంత రాజకీయ అజెండాలోకి తీసుకుపోయే కార్యక్రమం చేస్తున్నారు. ఇది సభకు మంచిది కాదు, రాష్ట్రప్రజలకు అంతకంటే మంచిది కాదు. నేను అందుకే చెబుతున్నాను. అందరికీ చెబుతున్నాను. I am making it very clear.

అధ్యక్షా, మేము ఇక్కడికి ఆషామాషీగా రాలేదు. I am not an accidental politician. నేను యాదృచ్ఛికంగా రాలేదు. నేను చాలా ఆలోచించే రాజకీయాల్లోకి వచ్చాను. తెలంగాణ రాష్ట్రం, తెలంగాణ సమాజం ఒకప్పుడు ఫ్యూడల్ వ్యవస్థ. ఆ ఫ్యూడల్ వ్యవస్థలో ఉన్నటువంటి భావదారిద్ర్యం, ఆ ఫ్యూడల్ వ్యవస్థలో ఉన్నటువంటి అణిచివేతతనం, ఆ ఫ్యూడల్ వ్యవస్థలో ఉన్నటువంటి అనేక రకమైన అనాగరిక కార్యక్రమాలన్నింటినీ కూడా బయటపడేసి, ఈ సమాజాన్ని సమసమాజ అభివృద్ధిలో ముందుకు తీసుకుపోవడం కోసం రావాలి, అది జరగాలంటే ప్రజాస్వామ్యంలో ఏర్పడ్డ చట్టసభల్లో జరిగే చట్టాల ద్వారా మాత్రమే జరుగుతాయి కాబట్టి, ఈ చట్ట సభల్లోకి రావాలనే రాజకీయాల్లోకి వచ్చాను. నేనేమి ఆశామాషీగా, వట్టిగా రాలేదు. అందుకే నేను చెప్తున్నాను.

అధ్యక్షా, ఈ వ్యవస్థలో మార్పు కోరుకున్నాము. అణగదొక్కబడిన వారి కోసం, ప్రజల జీవన స్థితులు

మెరుగుపరచడం కోసం, వాళ్ళ జీవన విధానాలు బాగుపడాలని ఆలోచన చేసి ఈ సమాజంలో అందురూ కూడా ఆత్మగౌరవంతో బ్రతికే పరిస్థితి తీసుకురావడం కోసం ఈ చట్ట సభల్లోకి వచ్చాము తప్ప, ఈ చట్ట సభలని మా స్వార్థపరమైన రాజకీయాల కోసమో, స్వార్థపూరిత అవసరాల కోసమో వాడుకోవడానికి ఇక్కడికి రాలేదు. అధికారం అనేది ఒక బాధ్యతగా తీసుకొని, ఈ బాధ్యతతో సమాజంలోని కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తేవడానికి ఏమైనా అవకాశం ఉంటుందేమో అని ఆలోచన చేసి, అనుక్షణం పని చేస్తూ, వచ్చిన అవకాశాన్ని ప్రజల కోసం, సమాజం కోసం ఉపయోగిస్తూ, ముందుకుపోతున్నాం.

అంతేకాని, వేరే రకమైన ఆలోచనలతో లేదా ఇంకో రకమైన దుర్బుద్ధితో ఇక్కడికి రాలేదు. ఎందుకుంటే, ఆ కంఫర్ట్ లెవల్ మాకు లేదు. నాలా మిగతా ఎవరూ బాధ పడవద్దనే ఆలోచన చేసే వ్యక్తిని నేను. అందుకే, మా ప్రభుత్వానికి, ఆ కమిట్మెంట్ ఉంది కాబట్టే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో, మా నాయకుడు రాహుల్ గాంధీ గారు చెప్పిన మాటను తు.చ. తప్పుండా అమలు చేయాలనే అలోచనతోనే ఈ దేశంలో ఎక్కడా జరగని విధంగా Socio, Economic, Political, Employment, క్యాస్ట్ సర్వే బాధ్యత నాకు అప్పజప్పారు. నేనే ప్లానింగ్ శాఖను చూస్తున్నాను.

అధ్యక్షా, సభూతో సభవిష్యత్.. కేవలం అతి కొద్ది రోజుల్లో ఒక లక్ష పైన అధికారులతో సర్వే చేయించి ఈ రాష్ట్ర ప్రజల జీవన స్థితిగతులు ఎట్లా ఉన్నాయి, వాళ్ళను ఏ రకంగా బాగు చేయాలి, ఏ రకంగా మనం ప్రణాళికలు తయారు చేసుకున్నప్పుడు ఆర్థిక వనరులను వెనకబడిన వర్గాల కోసం ఏ రకంగా పంచాలి, భవిష్యత్తు ప్రణాళిక ఎట్లా ఉండాలి అనే ఆలోచనతో చేసి తొందరలో పూర్తి చేయగలిగామంటే ఆ కమిట్మెంట్ మా ప్రభుత్వానికి, పార్టీకి, మాకు ఉంది కాబట్టే చేయగలిగాము.

దేశం మొత్తం ఈ రోజు తెలంగాణ వైపు చూస్తోంది. ఈ రోజు 56% బలహీన వర్గాలను కానీ,ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన విషయం కానీ, మైనారిటీలకు సంబంధించిన సమాచారం కానీ, లేదా వాళ్ళ ఆర్థిక పరిస్థితులు కానీ, వాళ్ళ ఉద్యోగపరిస్థితులు కానీ లేదా రకరకాలైన మిగతా ఆర్థికపరమైన వనరులు కానీ ఎవరెవరికి అందుబాటులో ఉన్నదనే సమగ్రమైన సమాచారాన్ని తయారు చేయగలిగామంటే దానికి ఒక ఉన్నతమైన ఆలోచన భావం ఉన్నది కాబట్టే మేము చేయగలిగాం. మేము ఇక్కడికి దోపిడి చేయడానికి రాలేదు. ఈ సమాజానికి మేలు చేయాలనే ఆలోచనతో వచ్చాం. అందుకోసమే ఈ సమాజంలో మేము దశాబ్దాలుగా ఎస్సీ క్యాటగిరైజేషన్ కోసం పోరాటం చేస్తుంటే, నిజమే, ఎవరైతే ఎక్కువ వెనకబడి ఉన్నారో వారికి రావాల్సిన వాటా దక్కాలని, వనరులు అందాలనే ఆలోచనతోనే ఈ రోజు క్యాటగిరైజేషన్ చేయగలిగాం. ఇది దశాబ్దాలుగా ఉన్న అత్యంత సెన్సిటివ్ అంశం కూడా అధ్యక్షా. అత్యంత సున్నితమైన అంశాన్ని కూడా కొన్ని దశాబ్దాల పాటు అనేక మంది పరిష్కరించలేని అంశాలను కూడా ఈ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, కేబినెట్, కాంగ్రెస్ పార్టీ, మేమందరం కలిసి చేయగలిగామంటే మాకు ఆ కమిట్మెంట్ ఉంది కాబట్టే చేయగలిగాము.

8.10 రా. కొన్ని దశాబ్దాలుగా సెన్సిటివ్ అంశం. అత్యంత సున్నితమైన విషయాన్ని కొన్ని దశాబ్ధాల పాటు అనేకమంది పరిష్కరించలేని అంశాలను కూడా ఈ రోజు రేవంత్‌రెడ్డిగారి నాయకత్వంలో మా మంత్రివర్గం, మేమందరం కలిసి చేయగలిగామంటే మాకు ఆ కమిట్‌మెంట్ ఉన్నది కాబట్టి చేయగలిగాము. లేకపోతే మేము కూడా చేసేవాళ్లం కాదు. ఆషామాషీగా అడ్డగోలుగా వచ్చి ఏది పడితే అది మాట్లాడి పోగలము కానీ అట్లా చేయదల్చుకోలేదు. దీన్ని అర్థం చేసుకోకుండా మీరు చేయవలసిన పనులు చేయడం లేదని మాట్లాడుతుంటే స్పష్టంగా లెక్కలతో సమాధానం చెప్పాలని చెబుతున్నాను .ఈ రోజు మాకు ఆ ఆలోచన ఉంది కాబట్టి ఈ రాష్ట్రంలో మేము ప్రవేశపెట్టేటటువంటి 3లక్షల 4వేల కోట్లరూపాయలలో ఈ సమాజహితం కోసం ఎంత ఖర్చు పెట్టామో, ఎంత కేటాయించామో నేను చెబుతాను. ఈనాటి వరకు దశాబ్ద కాలంలో ఇంత పెద్ద ఎత్తున నిధులు పెట్టలేదు. ఫస్ట్‌టైమ్ పెట్టాము. దాన్ని స్టడీ చేశాము కాబట్టి పెట్టాము. పెట్టిన దాన్ని తు.చ తప్పకుండా అమలు చేస్తామని

ఘంటాపథంగా చెబుతున్నాము. ఒక్క రూపాయి కూడా పొల్లు పోకుండా ఏ టార్గెట్ కోసం కేటాయించామో సాధ్యమైనంత వరకు అతి తక్కువ పర్సంటేజ్‌లో ఒక 2,3 పర్సంట్ అటు ఇటుగా వాటిని అమలుచేసే బాధ్యత నేను తీసుకుంటాను మా ముఖ్యమంత్రి, మా కేబినెట్, మా యావత్ ప్రభుత్వం తీసుకుంటుంది అసలు వదిలిపెట్టం. మేము మీ గత ప్రభుత్వం మాదిరిగా 70 వేలకోట్ల రూపాయలు వెల్ఫేర్ ఫండ్ కింద కేటాయించి ఖర్చు పెట్టకుండా పదేండ్లు గాలికి వదిలేసి పోయినట్టు మా ప్రభుత్వం చేయదు.

ఉదాహరణకు చూడండి. ఓల్డ్ స్కీమ్స్ ఈ సంవత్సరం రైతు భరోసా నుంచి ఇందిరమ్మ హౌజ్ వరకు చేయూత, గృహజ్యోతి, బోనస్, మహాలక్ష్మి పథకం.. వీటికి 34 వేల 465 కోట్ల రూపాయలు ఖర్చయితే ఈ సంవత్సరం ఒక్కొక్కదానికి రైతు భరోసాకు 18 వేల కోట్ల రూపాయలు కేటాయించాము. చేయూతకు 14 వేలకోట్ల రూపాయలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 600 కోట్ల రూపాయలు, గృహజ్యోతికి 2,080 కోట్ల రూపాయలు, మహాలక్ష్మికి 4,305 కోట్ల రూపాయలు,ఎల్‌పిజీ సబ్సిడికి 783కోట్ల రూపాయలు, ఇందిరమ్మ ఇళ్లకు 12,571 కోట్ల రూపాయలు, రాజీవ్ ఆరోగ్యశ్రీకి 1,143 కోట్ల రూపాయలు, రైతులకు బోనస్ సన్నవడ్లకు 1,800 కోట్ల రూపాయలు .. కేవలం ఇవి ఈ ఆరు గ్యారంటీలకు కేటాయించాము. మొత్తంగా 56 వేల 84 కోట్ల రూపాయలను కేవలం ఈ ఆరు గ్యారంటీల అమలుకు కేటాయించాము.. మేము గ్యారంటీలు చేయడం లేదు, చేయడం లేదు అంటే ఎలా? ఇవన్నీ కేటాయించాము. దీన్ని తు.చ. తప్పకుండా అమలు చేస్తాం. పవర్ సబ్సిడి 11 వేల 500 కోట్ల రూపాయలు, రైతు సబ్సిడీ 3 వేల కోట్ల రూపాయలు.

రాజీవ్ యువ వికాసం.. పది సంవత్సరాలు ఈ రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకుల గురించి ఉద్యోగాల గురించి ఆలోచన చేయలేదు, లేకపోతే వారి కాళ్ల మీద నిలబడేటటువంటి ఎస్సీ, ఎస్టీ మైనారిటీ కార్పొరేషన్‌లను చివరకు EWS ను అన్నింటిని గాలికి వదిలేశారు. మేము కొంత ఆలోచన చేశాము పాపం నిరుద్యోగ యువత ఈ రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేశారు, కొంతమంది ఉరికొయ్యలెక్కారు, మరికొంత మంది అగ్నికి ఆహుతి అయ్యారు. రాష్ట్రం వస్తే మా అందరికి మేలు జరుగుతుందని కలలు కన్నారు. మీ బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు ఏం చేశారు ? సరే ఏం చేశారో మీరు. మేము మాత్రం న్యాయం చేయాలని ఆలోచన చేశాము. 57 వేల మంది పైబడి అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇవ్వడమే కాకుండా పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రక్షాళన చేసి, జాబ్ కాలెండర్ ప్రకటించాము ప్రకటించిన కాలెండర్‌కు కొద్దిగా కులగణన వెసులు బాటు కల్పించాము. మాప్రభుత్వం తు.చ. తప్పకుండా ఖాళీగా ఉన్నటువంటి ఉద్యోగాలన్నింటిని మా జాబ్ కాలెండర్ ప్రకారం భర్తీ చేస్తాం. ఉద్యోగులకు న్యాయం చేస్తాము. రాజీవ్ యువ వికాసం నిరుద్యోగ యువత కోసం 6వేల కోట్ల రూపాయలు అని చెప్పాను. కాంగ్రెస్ కార్యకర్తలో, టీఆర్ఎస్ కార్యకర్తలో వాటి జోలికి వచ్చినప్పుడు అవి కూడా చెబుతాను. నేను చాలా సీరియస్‌గా సమాజం గురించి మాట్లాడుతున్నాను. రాజీవ్ యువ వికాసం నిరుద్యోగ యువత కోసం not only ఎస్సీ,ఎస్టీ, బీసి మైనారిటీ కార్పొరేషన్ చివరకు ఇంకొంచెం ముందుకు వెళ్లి ఆలోచన చేశాము. EWS వాళ్లకి కూడా ఎకనామికల్లీ వీకర్ సెక్షన్స్ కు కూడా ఇందులో చాలా మంది పేద వాళ్లు ఉన్నారు వాళ్లకి కూడా న్యాయం చేయాలని ఆలోచన చేసి మా ప్రభుత్వం 600 కోట్ల రూపాయలను సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కింద ఉన్న స్కీమ్‌ను ఇందులో పొందుపరిచాము. అంతేకాదు వైశ్య కార్పొరేషన్ 6 వేల కోట్ల రూపాయలకు ఇంకా 3 వేల కోట్ల రూపాయలను బ్యాంక్ లింకు వేసి కలిపి మొత్తంగా 9 వేల కోట్ల రూపాయలను ఈ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కింద ఖర్చు పెట్టే బాధ్యత ఈ ప్రభుత్వానిది. చేస్తాం, చేసి చూపిస్తాం. ఈ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ రెండవ తారిఖు నుంచే వీటికి సంబంధించిన శాంక్షన్ లెటర్స్ కూడా అందరికి ఇస్తాం, ఊరికే శాంక్షన్ చేసి వదిలిపెట్టము. రెండవ తారీఖు దానికి కూడా క్యాలెండర్ పెట్టాము. అప్లికేషన్ తీసుకోవడానికి క్యాలెండర్ పెట్టాము, పరిశీలన చేయడానికి కాలెండర్ పెట్టాము. శాంక్షన్ చేయడానికి క్యాలెండర్ పెట్టాము,శాంక్షన్ చేసిన వారికి వారంరోజులు ట్రైయినింగ్‌కి

క్యాలెండర్ పెట్టాము. 15 రోజుకు ఒక క్యాలెండర్ పెట్టాము, నెల రోజులకు ఒక క్యాలెండర్ పెట్టాము. మొత్తంగా శాంక్షన్ చేసిన తరువాత, వారం, పదిహేను రోజుల్లో శాంక్షన్ చేసిన వర్క్ కూడా గ్రౌండ్‌లో ఇంప్లిమెంటేషన్ జరిగే విధంగా క్యాలెండర్ డిసైడ్ చేశాము. అది మా ధైర్యం, మేము చేస్తాం అనే ధైర్యం మాకు ఉంది కాబట్టి క్యాలెండర్ ముందే ప్రకటించాము. 9 వేల కోట్ల రూపాయలను అన్‌ఎంప్లాయిడ్ యూత్ కోసం .. వారితోబాటు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి వైశ్యులు .. పాపం వారు కూడా అనాదిగా ట్రేడింగ్‌లో ఉన్నారు కొంతమంది గుమాస్తా ఉన్నారు. ఆ గుమాస్తాలు కూడా దొరకనటువంటి వారు ఉన్నారు. వాళ్లకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేసి చిన్న చిన్న దుకాణాలు పెట్టకొవడానికి అవకాశం కల్పించాలని వారి కోసం కార్పోరేషన్ పెట్టి మొట్టమొదటి సారి 20వేల కోట్ల రూపాయలు కేటాయించాము.

బ్రాహ్మణపరిషత్తు గతంలో 50 కోట్ల రూపాయలుంటే ఇది కాకుండా ఇంకొ 50 కోట్ల రూపాయలను వారిలో కూడా నిరుపేదలుంటే , ఎవరైనా నిరుద్యోగ యువత ఉంటే వారికి కూడా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కల్పించాలని అదనంగా ఇంకో యాభైకోట్ల రూపాయలను బ్రాహ్మణ పరిషత్తుకు కేటాయించి ముందుకు పోతుంది ఈ ప్రభుత్వం. ఇది మా నిరుద్యోగ యువత కోసం మాకున్న కమిట్‌మెంట్. సంక్షేమం కోసం యావత్ మొత్తం 3లక్షల 4 వేల కోట్ల రూపాయలను రాష్ట్రంలో ఉన్న బలహీన వర్గాల కోసం, నిరుద్యోగ యువత కోసం, ఆర్థికంగా వెనుకబడ్డ వారి కోసం అందరి కోసం ఆలోచన చేసి 1లక్ష 44 వేల 156 కోట్ల రూపాయల for the first time in the history of the Telangana State కేటాయించాము. This is what our commitment. అంతెందుకు నేను ఇంకొక మాట చెప్పదల్చుకున్నాను. ఎప్పుడైనా ఎస్సీ సబ్‌ప్లాన్‌కు సంబంధించి 40 వేల కోట్ల రూపాయలను కేటాయించారా? గతంలో ఖర్చు పెట్టనటువంటి నిధులను carry forward చేసి 40 వేల కోట్ల రూపాయలను మనం ఈరాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ సబ్‌ప్లాన్‌కు కేటాయించాము. రేపు దాన్ని కూడా ఖర్చు చేస్తాం. ఏ ఒక్క రూపాయిని కూడా వదిలిపెట్టమని చెబుతున్నాను. మేము ఇంకొక విషయం చెప్పాలి రాజీవ్ ఆరోగ్యశ్రీ గురించి ఇది సామాజిక బాధ్యత 5లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచాము. గత ప్రభుత్వం బ్రహ్మాండంగా చేశామని చెప్పారు కదా? ఏం చేశారు మొత్తం పదేండ్లలో యావరేజ్ సంవత్సరానికి ఇచ్చింది 545 కోట్ల రూపాయలు మా ప్రభుత్వం 1,205 కోట్ల రూపాయలను ఇప్పటికే రిలీజ్ చేశాము.

8.20 రా. అధ్యక్షా ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ గురించి మాట్లాడుతున్నారు వారు. మేము స్కాలర్‌షిప్స్ ఇచ్చాం. మీరు డబ్బులు రిలీజ్ చేయలేదని అంటున్నారు. అధ్యక్షా, వాళ్లు పెండింగ్ పెట్టి పోయారు. అడ్డగోలుగా శాంక్షన్స్ ఇచ్చి, పాపం అమాయకులు అయినటువంటి పేదవాళ్లని ఊరు, దారి లేనటువంటి వాళ్లకు శాంక్షన్ చేస్తే, మిమ్మల్ని నమ్మి వాళ్లు పాపం అక్కడిదాక పోయారు విదేశాలకి. వాళ్లు అక్కడికి పోతే వీళ్లు డబ్బులు శాంక్షన్ ఇవ్వలేదు, డబ్బులు రిలీజ్ చేయలేదు మీరు. వట్టిగ ఎన్నికల కోసం అడ్డగోలుగా మీకు కావాల్సిన వాళ్లందరికి వ్రాసి శాంక్షన్ చేసిపోతే. మేము వచ్చిన తరువాత ఆలోచన చేసి పాపం బిడ్డలు ఊరు గాని ఊరు వెళ్లారు. అక్కడికి పోయి ఏంచేస్తున్నారో అని చెప్పి. ఆలోచన చేసి రూ.169కోట్లు ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ కోసం రిలీజ్ చేశాం. ఈ సంవత్సరం కూడా మీరు ఇచ్చిన దానికంటే పెంచి ఇంకా పెద్దఎత్తున ప్రోత్సహించి ముందుకు పంపించడం కోసం మా ప్రయత్నం చేస్తున్నాము.

అధ్యక్షా రెంట్స్ గురించి మాట్లాడారు. హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్. రెసిడెన్షియల్ స్కూల్స్‌కి గత పది సంవత్సరాల్లో ఏనాడైనా మీరు భవనాలు కట్టారా? కట్టకపోగా దాదాపు 600 స్కూల్స్ పైబడి ఎక్కడ పడితే అక్కడ కోళ్లఫారాలు, కళ్యాణ మండపాలు లేకపోతే వీళ్లకు సంబంధించిన నాయకులు నేను పేరు చెప్పడం లేదు అధ్యక్షా. వాళ్లకు సంబంధించిన పెద్దలకు సంబంధించిన బిల్డింగ్‌లు ఏవైనా ఉంటే అడ్డగోలుగా రెంట్స్ అన్నీ పెంచేసుకొని వాటికి అప్పనంగా రెసిడెన్షియల్ స్కూల్స్‌గా కట్టివాళ్లకు బిల్లులు ఇప్పించే కార్యక్రమం చేస్తూ మళ్లీ ఈ ప్రభుత్వం రాగానే వాళ్ల మనుషులతో మాకు బిల్లులు రాలేదని తాళాలు వేయించి, బోర్డులు పెట్టి, ఫ్లెక్సీ పెట్టించి రకరకాల యాగీ చేయడం కోసం ప్రయత్నం చేశారు.

నేను మొత్తం సమాచారం తెప్పించాను. ఏ, ఏయే జిల్లాల్లో ఏ, ఏయే రెసిడెన్షియల్ స్కూల్ ఎవరికిచ్చారు. ఏ రాజకీయ పార్టీతో అనుబంధం ఉందనేది మొత్తం లిస్ట్ తెప్పించాను. అవసరమైతే ఆ లిస్ట్ కూడా ఏదో ఒకరోజు ఈ సభలో పెడతాను. అయినా గానీ మేము వేరే రకమైనటువంటి ఆలోచన చేయలేదు. పాపం మన విద్యార్థులందరు చదువుకుంటున్నారు ఇవ్వాలని చెప్పి మేము సంవత్సరానికి యావరేజ్‌గా రూ. 14 కోట్లు రిలీజ్ చేస్తా ఉంటే, మేము రూ. 126 కోట్లు ఈ సంవత్సరం రెంట్స్‌కి రిలీజ్ చేశాం. మరి మేం చేశామా న్యాయం వాళ్లకి మీరు చేశారా? అధ్యక్షా, పదేళ్లు ఆ పాఠశాలలో చదువుకున్నటువంటి వాళ్లకి. అధ్యక్షా, కాంట్రాక్టర్లకి ఎక్సెటెన్షన్స్ మాత్రం సంవత్సరం, సంవత్సరం పెరిగిన ధరలకు అనుగుణంగా ఎస్టిమేషన్స్ పెంచుకొంటూ వచ్చారు. కానీ, ఈ రాష్ట్ర బిడ్డలు చదువుకుంటున్నటువంటి పాఠశాలలకు సంబంధించిన భోజనానికి కావాల్సిన సరకులకు సంబంధించి పెరిగిన ధరలకు అనుగుణంగా వీళ్లు మాత్రం రేట్లు పెంచలేదు పది సంవత్సరాలు. మేము వచ్చిన తరువాత ఆలోచన చేసి, చూసీ 40 శాతం డైట్ ఛార్జెస్ పెంచాం, 200శాతం కాస్మాటిక్ ఛార్జెస్ పెంచాం. ఎవరికోసం, మాకా మీకా మనసుంది. బిడ్డల గురించి ఆలోచన చేసింది మీరా, మేమా? అధ్యక్షా, అంతే కాదు. కేవలం ఇదంతా చేసుకొంటూ పోతే సరిపోదు తప్పనిసరిగా పక్కా గృహాలు కట్టాలనే ఆలోచనతో రూ. 11,600 కోట్లతో ఒకటేసారి ఈ రాష్ట్రంలో, ఈ దేశ చరిత్రలో ఎక్కడా జరగనట్లు 58 స్కూల్స్, అంటే అధ్యక్షా ఒక్కసారి ఆలోచించండి. ఒక్కొక్క స్కూల్ రూ.200కోట్లు. 25 ఎకరాల విశాలమైనటువంటి ప్రాంగణంలో అంతర్జాతీయ స్టాండర్డ్స్‌తో, including teaching staff కూడా అక్కడే ఉండేటట్లుగా, play groundsతో సహా శాంక్షన్ చేయడం జరిగింది. వాటిని ముందుకు తీసుకొని పోతున్నాం. అంతే కాదు అధ్యక్షా. ఇది అయిపోయిన తరువాత ముఖ్యమంత్రి గారు వారి శాఖను దృష్టిలో పెట్టుకొని చెప్పారు. కేవలం ఈ రెసిడెన్షియల్ స్కూల్సే కాదు. ఈవెన్ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి జిల్లా పరిషత్ స్కూల్స్ గురించి కూడా మనం ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని చెప్పి ఒక ఎడ్యుకేషన్ కమీషన్‌ను నియమించి. మొత్తం ఏ రకంగా ప్రక్షాళన చేయాలో, ఏ రకంగా రిఫామ్స్ తీసుకొని రావాలో ఆలోచన చేసి మీరు యాక్షన్ ప్లాన్ ఇవ్వండీ దానిని తూచా తప్పకుండా అమలు చేస్తామని చెప్పి ఒక ఆలోచన, ఒక ప్రణాళిక ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతోంది. ఎందుకంటే, వాళ్ల భవిష్యత్తే ఈ రాష్ట్ర భవిష్యత్తు రేపు. చిన్ననాటి నుండే న్యూట్రీషియస్ ఫుడ్ ఇవ్వకపోతే మనిషి పెరుగుతాడు గానీ, బుద్ధి పెరగదు. తరతరాలుగా తినడానికి సరైన తిండి దొరకక, న్యూట్రీషియస్ ఫుడ్ దొరకక, కావాల్సినంత జ్ఞానం పెరగక ఇబ్బంది పడుతున్నటువంటి బిడ్డలకి ఇప్పటికైనా మనం ఆలోచన చేసి న్యూట్రీషియస్ ఫుడ్ చిన్నప్పటి నుండి అందిద్దాం, వాళ్లు ఈ ప్రపంచంతో పోటీ పడతారు. ఆ పోటీ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తలమానికంగా మారుతుందనే ఆలోచనతోనే ఈరోజు ఆలోచన చేసి నిధులు కేటాయిస్తూ పెద్దఎత్తున ముందుకు పోతున్నాము.

అధ్యక్షా, ఇక వీళ్లు పెండింగ్ పెట్టిపోయిన బిల్స్ ఇవి. నేను గతంలో ఒకసారి రూ. 40,000 కోట్లు అని చెప్పాను. ఏ, యే శాఖకు ఎంత పెండింగ్ పెట్టి పోయారో. అంటే బిల్ రడీ అయి వచ్చినవి ఈడకి. అవి కాకుండా మీకు చెప్పాను ఒకలక్షా అరవైవేల కోట్లు. మేము ఈ సంక్షేమం, వీటన్నింటినీ చేస్తూనే అందుబాటులో ఉన్నటువంటి ఆ రూ. 30,000 కోట్లతో ఈ రూ. 1,60,000 కోట్ల బిల్లుకు సంబంధించి సాధ్యమైనంత మేరకు క్లియర్ చేసుకొంటూ ముందుకు పోతున్నాము మాకున్న వెసులుబాటు ప్రకారం. ఈ భారం ఎవరిదీ అధ్యక్షా? ఈ వచ్చిన బిల్లులు ఎవరివీ అధ్యక్షా? మీ హయాంలో మీరు శాంక్షన్ చేస్తే మొదలు పెట్టి పోయినటువంటి పనులే తప్ప, మేము వచ్చిన తరువాత శాంక్షన్ చేసినటువంటి ఏ వర్క్ బిల్లులు ఇంతవరకు రాలేదు మాకు పే చేయడానికి కూడా. కేవలం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద ఆయా నియోజకవర్గాల అభివృద్ధి కోసం ఒక్కొక్క నియోజకవర్గానికి కొంత నిధులిస్తే వాళ్లు పెట్టిన బిల్లులు ఒక ఐదారు వందల కోట్లు వస్తే మాగ్జిమమ్ ఆ బిల్లుల వరకే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇచ్చింది. మిగతావి అన్ని మీరు శాంక్షన్ చేసినవి, మీరు చేసించుకున్న పనులు, మీవాళ్లకోసం ఇచ్చుకున్న పనులే అధ్యక్షా ఇవి.

ఈ బిల్లుల కోసం. రూ.1,50,000కోట్లు పెండింగ్ పెట్టిపోయి, వాళ్లకోసం కొద్దిమందికి ఇస్తే, మిగతా వాళ్లకు రాకపోతే వాళ్లకోసం తూతూలాడుతూ, తాపత్రయ పడుతూ లేనిపోని అభాండాలు వేయడం కోసం ప్రయత్నం చేస్తా ఉంటేనే ఈ లెక్కలన్నీ మీద్వారా, ఈ సభద్వారా చెప్పాను. ఇంకా చెబుతాను నేను. నేను ఒక మాట చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను.

నేను ఇన్ని చెప్పిన తరువాత కూడా వారు నిన్న మాట్లాడుతూ, మేం ఏమున్నాం, మేం ఏమున్నాం. బయట ఏదో మాట్లాడుతున్నారు. కాబట్టి, అన్నామని అంటున్నాం. అధ్యక్షా, బయట చాలా మాట్లాడుతుంటారు. మీరు చెప్పి పంపిస్తా ఉంటే, మీరు రిహార్సల్స్ ఇస్తే, మీరు రికార్డ్ చేపిస్తే, ఏదైనా మాట్లాడుతారు, ఏదైనా పోస్ట్ చేస్తారు. బాధ్యత లేనోళ్లు ఏదైనా చేస్తారు. అధ్యక్షా, ఇది చేయడమే కాకుండా. మాట్లాడుతున్నారు, అదే మేం చెబుతున్నామంటే. బయట మీ గురించి కూడా చాలా మాట్లాడుతున్నారు. మీ గురించి మాట్లాడే మాటలు మెకనుంచి మావాళ్లు చెబుతూనే ఉన్నారు. గంజాయి రాజు అని, లిక్కర్ రాణి అని రకరకాల మాటలు బయట మాట్లాడుతా ఉంటే మావాళ్లు కామెంట్ చేస్తా ఉంటే, వద్దు అటువంటివి మాట్లాడకూడదు, తప్పు అది.....

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అది తప్పు, సభలో సభ్యత ఉండాలి, సంస్కారం ఉండాలి మనం అట్ల మాట్లాడకూడదు అని నేను ఆపుతా ఉన్నాను. అధ్యక్షా. మీరు మాట్లాడితే, ఇవతల వాళ్లు మాట్లాడలేకుండా ఎవరూ ఉండరు అధ్యక్షా. అంతకంటే ఇంకా చాలా మాట్లాడేవి ఉన్నాయి. మాట్లాడుతుంటే కూడా సభలో అట్ల మాట్లాడకూడదు. తప్పు అది మీరు మాట్లాడకూడదు అని వాళ్లకు నచ్చజెప్పి నేను కూర్చోబెడుతున్నాను అధ్యక్షా. మీ ఒక్కలకే మాట్లాడటం కాదు అధ్యక్షా. మేము మాట్లాడటం మొదలుపెడితే మీకంటె ఎక్కువ మాట్లాడగలం.

అధ్యక్షా, వీరు మాట్లాడుతారు బడ్జెట్‌లో బ్రీఫ్ పుస్తకంలో. చాలాచోట్ల వీరు మట్లాడారు, వారు మాట్లాడారు. ఇద్దరు మాట్లాడారు. అధ్యక్షా, అప్పుల గురించి మాట్లాడుతూ, పదే పదే ఉటంకిస్తున్నారు. మీ పుస్తకాలు మీరే నమ్మరా? మీరు ప్రింట్ చేసిన పుస్తకంలోనుంచే మేము చదివి వినిపిస్తున్నాం. దానిని కూడా మీరు నమ్మరా అని చెబుతూ మాట్లాడారు. అధ్యక్షా, budget in brief పుస్తకంలో, budget at glance statementలో చూపించిన వడ్డీ చెల్లింపులు రూ.19,369కోట్లు. అసలు చెల్లింపులు రూ.15,848కోట్లు. మొత్తంగా రూ.35,217కోట్లు అని కేవలం చూపిస్తున్నారు. మీరేమో రూ.60,000కోట్లు అంటున్నారు. మీ పుస్తకాలు మీరే నమ్మరా అని అన్నారు.

అధ్యక్షా, నేను చాలా సందర్భాల్లో చెప్పాను. ఒక పుస్తకం కాదు, చాలా పుస్తకాలు ఇచ్చాను నేను. అన్ని పుస్తకాలు చదివితే అర్థం అవుతది మీకు. అధ్యక్షా, దీంట్లో కేవలం FRBM పరిధిలో ఉన్నటువంటి లోన్లు మాత్రమే ఉంటాయి. Off budget borrowings. ఉదాహరణకి Off budget borrowings సంబంధించి మిగతావి డివాండ్స్‌కి సంబంధించి ఇచ్చినటువంటి పుస్తకాల్లో ఉంటాయి. వాటిని చదువుకోండి, వాటిని చదివితే వాటిలో సమగ్రమైన సమాచారం ఉంటుంది. దాంతోపాటు పూర్తిగా మీకు సమాచారం వస్తది చూసుకోండని చెప్పాను.

8.30 రా. అయినా సరే, పదే... పదే..., మీరొకటి చెప్తున్నారు... పుస్తకంలో ఒకటుంది..., మీరొకటి చెప్తున్నారు... పుస్తకంలో ఒకటుంది... అధ్యక్షా, పుస్తకాలన్నింటినీ చదవమనండి. పూర్తిగా చూస్తే, వారికి అర్థమవుతుందని చెప్తున్నాను.

అధ్యక్షా, కె.టి.రామారావుగారు కొన్ని విషయాలు చెప్పారు.

(అంతరాయం)

నో రన్నింగ్ కామెంట్స్. వియ్ హావ్ టు షో సమ్...

మనకి కొంత డిగ్నిటీ ఉంది, కొంత సంస్కారముంది. దయచేసి, నో కామెంట్స్.

అధ్యక్షా, అక్బరుద్దీన్ గారు కూడా కొన్ని విషయాలు చెప్పారు. సరే, వారు లేరని చెప్తున్నారు...

(అంతరాయం)

హలో..., హలో సార్, ప్లీజ్..., రాజగోపాల్‌రెడ్డిగారూ, ప్లీజ్...

అధ్యక్షా, అక్బరుద్దీన్ గారు కూడా కొన్ని విషయాలు చెప్పారు. వారు గతంలో కూడా కొన్ని విషయాలు చెప్పారు. వాటన్నింటినీ పరిష్కారం చేస్తామని చెప్పాను. దాంతోపాటు నాంపల్లిలో ఫైర్ యాక్సిడెంట్‌లో చనిపోయినటువంటి వాళ్ళకి గతంలో సభలో హామీ ఇచ్చారుగానీ, అదింకా జరగలేదని వారు చెప్పారు. దట్ హాజ్ బీన్ క్లియర్డ్. అదొకసారి వెరిఫై చేసుకోండి. అది క్లియర్ అయిపోయింది. మాక్కూడా మానవత్వం ఉంది. పాపం, ఫైర్ యాక్సిడెంట్‌లో చనిపోయినటువంటి వాళ్ళ కుటుంబాలను ఆదుకోవాలనేటువంటి ఆలోచన ఉంది. మేము అనౌన్స్ చేశాం..., ఆ ప్రకారం చేశాము అధ్యక్షా. అలాగే, పాత గృహనిర్మాణ.., జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. గురించి అడిగారు. తప్పనిసరిగా అధ్యక్షా, ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అలాగే, ఫలక్‌నుమా వద్ద భూమార్పిడి గురించి కూడా అడిగారు. అది ముఖ్యమంత్రి గారి శాఖ. వారి పరిశీలనలో ఉంది. వారు చూస్తున్నారు.

అధ్యక్షా, అలాగే మహేశ్వర్ రెడ్డి గారు కూడా కొన్ని విషయాలు చెప్పారు. వారు చెప్పినటువంటి అంశాలను కొన్ని నేను రాసుకున్నాను. వారు అప్పుల గురించి అడిగారు. మిగతా విషయాలూ చెప్పారు. వారు చెప్పినవన్నింటినీ కూడా సాధ్యమైనంత వరకు ఈ బడ్జెట్‌లో అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తాం., ఈ అప్రాప్రియేషన్ బిల్లుపై నేను సమగ్రంగానే చెప్పానని అనుకుంటున్నాను. ఇంకా కావాలంటే మిగతా సమాచారం కూడా ఉంది. దయచేసి సభ్యులంతా కూడా దీనిని యాజిటీజ్‌గా ఆమోదించవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేశారు)

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- క్లారిఫికేషన్స్. హరీష్‌రావు గారూ...

శ్రీ టి.హరీష్ రావు:- థ్యాంక్యూ స్పీకర్ సార్. ఒక ఐదారు నిమిషాలు. ఎక్కువ టైమ్ తీసుకోను. ఫైవ్ టు సిక్స్ మినిట్స్...

అధ్యక్షా, గౌరవనీయులు భట్టి విక్రమార్క గారు, పోయినసారి బడ్జెట్‌లో రైతులకు రైతు భరోసా పేరిట 15 వేల కోట్ల రూపాయలు పెట్టారు. ఎంత ఖర్చు పెట్టారు? కేవలం రూ. 4500 కోట్లు ఖర్చు పెట్టారు. అంటే, దాదాపు 11 వేల కోట్ల రూపాయలు రైతు భరోసాలో ఘాటా. రుణమాఫీకి బడ్జెట్‌లో 31 వేల కోట్ల రూపాయలిస్తామని చెప్పారు. 20 వేల కోట్ల రూపాయలిచ్చారు, మరొక 11 వేల కోట్ల రూపాయలు రుణమాఫీలో ఘాటా. ఫసల్ బీమాకు 13 వందల కోట్ల రూపాయలు కట్టామని బడ్జెట్‌లో చెప్పారు, ఒక్క పైసా కూడా రిలీజ్ చేయలేదు. అంటే, ఒక్క రైతులకే పోయిన బడ్జెట్‌లో పెట్టిన డబ్బుల్లో 23 వేల కోట్ల రూపాయలు కోతపెట్టి రైతుల ఉసురు పోసుకున్నరు, రైతులకు అన్యాయం చేసిన్రు. నెంబర్-1.

(అంతరాయం)

ఇట్లనే చూస్తే, 23 వేల కోట్లంటే, ఐదేళ్ళలో లక్ష కోట్లు ఒక్క రైతులకే ఘాటా పెట్టారన్నట్లు... మీరు.

ఇక ఇండ్లు. 3500ల ఇండ్ల చొప్పున 4,50,000 ఇండ్లు కడతామని పోయినసారి చెప్పిన్రు. అంటే రూ. 22,500 కోట్లు. ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు. దీన్నిబట్టి చూస్తే, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ఈరోజు రూ. 22,500 కోట్లు నష్టం చేసినారు. మైనారిటీలకు రూ. 3000 కోట్లు పెట్టిన్రు. ఇచ్చింది కేవలం రూ. 1100 కోట్లు. మైనారిటీలకు రూ. 1900 కోట్లు కోత పెట్టిన్రు. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్‌లో కూడా 60 శాతానికి మించి నిధులు ఖర్చుపెట్టలేదు. ఎస్సీ ఎస్టీ బీసీలకు కూడా అన్యాయం చేసిన్రు. సో, ఇట్లా మేము చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి.

అధ్యక్షా, ఇకపోతే, రుణమాఫీ విషయంలో... గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడారు, వీళ్ళూ మాట్లాడారు. మేము 20 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని చెప్పారు. నరే. ఒక్కనిమిషానికి నిజమే అనుకుందాం. కానీ, జరిగిందేంది? వానాకాలం ఇయ్యాల్సిన రైతుబంధు రూ. 8000/-లు ఎగ్గొట్టిన్రు. యాసంగిలో రూ. 8000/- ఇయ్యాల్సుంటే, ఇప్పటికి రూ. 3500/-లు ఇచ్చిన్రు. అంటే ఇక్కడొక రూ. 4000/-లు ఎగ్గొట్టిన్రు. అంటే, ఎనిమిదీ... నాలుగూ... 12 వేల కోట్ల రూపాయలు ఇవాళ రైతు భరోసా డబ్బులు ఎగ్గొట్టిన్రు. అదే 12 వేల కోట్ల రూపాయలను ఇవాళ రుణమాఫీలో కలిపిన్రు. అంటే, 20 వేల కోట్లలో 12 వేల

కోట్లు తీసేస్తే, మీరిచ్చిన రుణమాఫీ కేవలం 8 వేల కోట్లు మాత్రమే. చెప్పింది 31 వేలు, చేసింది 8 వేల కోట్లు అధ్యక్షా.

అధ్యక్షా, ఒక్క విషయంలో నేను గౌరవనీయులు భట్టి విక్రమార్క గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు కూడా చెప్పాలనుకుంటున్నాను. మరి అది పొరపాటున చెప్పినో, గ్రహపాటున చెప్పినో గానీ, ఇప్పుడు తన స్పీచ్‌లో 7 గంటల 44 నిమిషాలకు మొత్తం 16 నెలల కాంగ్రెస్ హయాములో ఇంట్రెస్ట్ అండ్ రీపేమెంట్, మొత్తం అప్పులు కట్టడానికి రూ.88,564 కోట్లు ఈ 16 నెలల్లో ఖర్చు పెట్టామని చెప్పారు, ఎట్ 7.44 పి.ఎం. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈరోజు 3 గంటల 58 నిమిషాలకి ఇదే అసెంబ్లీలో ఏమి చెప్పినంటే, మేము 1,53,359 కోట్లు అప్పులు, మిత్తీల క్రింద చెల్లించామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. అంటే, నాలుగు గంటల్లోనే ఎంత మారిపోయిందో చూడండి అధ్యక్షా. అయితే, ఇక్కడ భట్టీ గారు చెప్పింది నిజం. ఎందుకంటే, వారు ఫైనాన్స్ మినిస్టరుగా చెప్పారు. ముఖ్యమంత్రిగారు కొంచెం ఏదైనా బురిడీ కొట్టించి మేము లక్షా యాభై ఎనిమిది వేల కోట్ల అప్పు తెచ్చినం, దీనిలో లక్షా యాభై మూడు వేల కోట్లు అప్పులకే కట్టినమని... కార్పొరేషన్‌లో లేని అప్పులు....

ఇయాల అప్పు అంటే అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి కన్సాలిడేటెడ్ ఫండ్ నుండి మనం ఏదైతే కడతామో, అది మాత్రమే రాష్ట్ర ప్రభుత్వ అప్పు. ఇది నేను చెప్తున్నది కాదు. ఇది కాగ్ రిపోర్టు చెప్తున్నది. ఇది (కాగ్ రిపోర్టు ప్రతిని గౌరవ సభాపతి గారికి చూపిస్తూ) ఇయాల మీరు అసెంబ్లీలో పెట్టిన కాగ్ రిపోర్టు. ఈ కాగ్ రిపోర్టులోని పేజి నెం.12లో చాలా స్పష్టంగా కాగ్ ఏమి చెప్పిందంటే, ప్రభుత్వం తీసుకున్న ఎఫ్ఆర్‌బీఎం అప్పులు, ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చి ప్రభుత్వమే చెల్లించే అప్పులను కూడా ఇందులో కలిపి చెప్పారు. ఎఫ్ఆర్‌బీఎం లో....,

(గౌరవ పర్యాటక శాఖామాత్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు గారు తాము స్పందించేందుకు మైకివ్వాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

సార్, లెట్ మీ కంప్లీట్ సార్.

మిస్టర్ స్పీకర్:-మంత్రి గారూ...

శ్రీ జూపల్లి కృష్ణారావు:- ఒక్కటే నిమిషం. అధ్యక్షా, హరీష్‌రావు గారు మాట్లాడుతూ ఎఫ్ఆర్‌బీఎం నిబంధనల క్రింద తీసుకున్నవి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వపు అప్పులు, మిగతావి కావు అనంటున్నారు. మీరు గతంలోనూ చెప్పారు, కేటీఆర్ గారూ చెప్పారు, మీరు మళ్ళీ ఇప్పుడు చెప్తున్నారు. అంటే, మీరు ఇరిగేషన్ ప్రాజెక్టుకి తీసుకున్నటువంటి అప్పు, అలాగే మిషన్ భగీరథకు తీసుకున్నటువంటి అప్పులు ఎవరు కడతారు? అంటే, రైతుల నుంచి వసూలు చేసి కడతారా? మంచినీళ్ళు త్రాగినటువంటి ప్రజల నుంచి వసూలు చేసి కడతారా? అది అప్పు కాదా? వాస్తవాలు మాట్లాడాలి. నిజాయితీగా మాట్లాడాలి. ఇవన్నీ కూడా అప్పులే కదా! ఇవి పక్కకు పెట్టి, కార్పొరేషన్‌లు తీసుకున్నవన్నీ కూడా మా అప్పులు కాదు, గవర్నమెంట్ అప్పులు కాదు, అంటే ఎవరు కడతారు? మరి.

శ్రీ టి.హరీష్‌రావు:- సార్, లెట్ మీ ఫినిష్..., మీరే చెప్పండి. ఐ విల్ ఫినిష్ ఇన్ టూ మినిట్స్. సార్, థ్యాంక్యూ భట్టీగారూ. మొత్తానికైతే ముఖ్యమంత్రి గారు చెప్పింది తప్పు. రూ.88,564 కోట్లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి అని స్పష్టంగా చెప్పారు.

(అంతరాయం)

సార్, లెట్ మీ ఫినిష్ ఇన్ టూ మినిట్స్... అయితే, మా గౌరవనీయులు జూపల్లి గారు కూడా లేచి ఒక డౌట్ అడిగిన్రు. మిషన్ భగీరథ అప్పులు, కాళేశ్వరం కార్పొరేషన్ అప్పులు... మొత్తం అన్ని రకాల కార్పొరేషన్ అప్పులు కలిపి నేను మాట్లాడుతున్నాను. ఏవైతే రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందో, రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లిస్తున్నామో అవన్నీ కాగ్ రిపోర్టు ప్రకారం... ఒకటి.

రెండు, భట్టీ గారు మొన్న బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు తన బుక్కులో పెట్టిన ఫార్మ్ బి-5 ప్రకారంగా కూడా చెప్తున్నాను. సో, కాగ్ రిపోర్టు ప్రకారంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాములో జరిగిన అప్పు మొత్తం రూ.5,17,000 కోట్లు... ఇది కాగ్ రిపోర్టు చెప్పింది. ఈ రూ.5,17,000 కోట్లలో రాష్ట్రం ఏర్పడక ముందున్న అప్పు, ప్రభుత్వరంగ సంస్థల అప్పు మొత్తం తీసేస్తే,

కాగ్ రిపోర్టు ప్రకారంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాములో జరిగిన అప్పు కేవలం రూ.4,18,284 కోట్లు మాత్రమే. ఈ రూ.4,18,284 కోట్లలో ఎఫ్ఆర్బీఎం అప్పుంది, కాళేశ్వరానిది ఉంది, మిషన్ భగీరథది ఉంది. అన్నీ కలిపి రూ.4,18,284 కోట్లు. పోనీ, మొన్న భట్టీ గారు ఫార్మ్ బి-5 పెట్టారు. దానిలో రిస్క్ వెయిటెడ్ మేనేజ్మెంట్ అని కార్పొరేషనే చెల్లించుకునే అప్పుల్లో కూడా మనకు రిస్క్ ఉంటుంది, కాబట్టి, 5% అంటే, అదొక 5 వేల కోట్లు కలిసింది. సో, భట్టీగారు పెట్టిన బడ్జెట్ ప్రకారంగా చూస్తే కూడా బీఆర్ఎస్ పదేళ్ళ హయాములో జరిగిన అప్పు రూ.4,22,674 కోట్లు. అంటే, ఏ రకంగా చూసినా, సంవత్సరానికి మా అప్పు...41 వేల నుంచి 42 వేల కోట్ల రూపాయలు. కానీ, ముఖ్యమంత్రి గారు సభలో చెప్పారు... మేము లక్షా యాభై ఎనిమిది వేల కోట్లు అప్పు చేసినం అని స్వయంగా ముఖ్యమంత్రి గారే చెప్పారు. మొత్తానికి ఒక్కటైతే మేలు జరిగింది, ఇవాళ రాష్ట్ర ప్రజలకు, ఈ సభకు కూడా ఒక క్లారిటీ వచ్చిందేందంటే, బీఆర్ఎస్ హయాములో అప్పు... అది కాగ్ రిపోర్టు ప్రకారమైనా, భట్టీగారు పెట్టిన బడ్జెట్ ప్రకారమైనా 41 వేల నుంచి 42 వేల కోట్ల రూపాయలు మాత్రమే. సంవత్సరానికి బీఆర్ఎస్ చేసిన అప్పు 41 వేల నుంచి 42 వేల కోట్ల రూపాయలయితే, కాంగ్రెస్ పార్టీ చేసిన అప్పు ఒక లక్షా యాభై ఎనిమిది వేల కోట్ల రూపాయలు. థ్యాంక్యూ వెరీమచ్.

8.40 రా. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క:-** అధ్యక్షా! హరీష్ రావుగారు ఎందుకో వాస్తవాలని ఒప్పుకోటానికి ఇష్టపడట్లేదు. వాస్తవాలను ఒప్పుకోటానికి ఇష్టపడకపోగా పదే పదే ఈ సభలో చెప్పినదాన్నే చెప్పి, చెప్పి రిజిస్టర్ చేయాలని ప్రయత్నం చేస్తా ఉన్నారు. ఈ అంకెలు, లెక్కలన్నీ కూడా నేను చెరిపేస్తే చెరిగేవి కాదు, వారు యాడ్ చేయగా నేను చెరిపేస్తే చెరిగేవి కావు.

(కాగ్ రిపోర్టు వివరాలను చూపుతూ బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం)

Everything is on record. మనకొక సిస్టం ఉంది, వ్యవస్థ ఉంది, RBI దగ్గర లెక్కలున్నాయి. అన్నీ పక్కాగా ఉన్న లెక్కలే. ఆ లెక్కలనే పుస్తకాల వారీగా స్పష్టంగా చెప్పాను. మొన్న చెప్పాను, నిన్న చెప్పాను, ఈరోజు చెప్పాను, ఇందాక ముఖ్యమంత్రిగారు కూడా పూర్తిగా వివరించి స్పష్టంగా చెప్పారు. నేను కూడా మళ్ళీ ఒకసారి మీకు చెబుతాను. వినే ఓపిక మీకుండాలి.

(అంతరాయం)

FRBM లోన్స్ని, off budget borrowings ని లెక్కేసుకోకుండా మీరు మాట్లాడుతా ఉంటే నేనేమి చెప్పేది..నేనిదే తొండి వాదన చేస్తాను, నేను చెప్పిందే కరెక్ట్ అంటే..ముందు క్రాప్ లోన్లో ఒకటి క్లారిటీ ఇచ్చి తరువాత మిగతావి చెబుతాను.. క్రాప్ లోన్ గురించి వారిప్పుడు రూ.8 వేల కోట్లో ఎంతో ఇచ్చారని అన్నారు.

(అంతరాయం)

